

## గాయత్రీ రామాయణము

గాయత్రీ మంత్రానికి సాధనాత్మకమైనటువంటి, ఆచ
నటువంటి వ్యాఖ్యానము వాల్మీకి రామాయణము.

దేవర్షి నారదుని ఔన్నత్యం ఎటువంటిది ? ఏలక్షణాలవ
సర్వశ్రేష్ఠుడు ?

'రాక్షసులు' అంటే ఎవరు ? కష్టసాధ్యమైన పనుల నెలా సాధి
కష్టాల నెలా ఎదుర్కోవాలి ?

జటాధారి రాముని, అనుగ్రహం ఎలా లభిస్తుంది?

కాలాన్ని సదుపయోగం చేసుకోవడమంటే ?

ప్రారబ్ధాన్ని మానవుడెలా ఎదుర్కోవాలి ?

ఆత్మజ్ఞానం ఎవరి వద్ద నేర్చుకోవాలి ? ఆ జ్ఞాన ఎలా
తెల్సుకోవాలి ?

సత్కర్మ, సద్జ్ఞానాలచే లవకుశులకు ఆత్మరూప వ్వడవ
సాధనా విధి విధానాలు కూలంకషంగా తమదైన
వైజ్ఞానిక, అధ్యాత్మికతతో - ఈ గాయత్రీ రామా
ఒకే విశ్వం, ఒకే ధర్మం, ఒకే భాష అన్న ఋషి గంగా
మాస్టర్ డా॥ఎమ్. శ్రీరామకృష్ణ గారిచ్చిన సా గాలు
ఇవి.

**తప్పక చదవండి !**

జై మహాకాల్ !

# గాయత్రీ రామాయణము

డా॥ యం. శ్రీ రామకృష్ణ M.Sc.

# గాయత్రీ రామాయణము



డా॥ యం. శ్రీ రామకృష్ణ M.Sc.

# గాయత్రీ రామాయణము

(ది. 6-9-98 నుంచి 8-9-98 వరకు నిరంతర గురు అనుగ్రహ
సాధనా శిబిరం, 50 సుకృతవిల్లా, వేణుగోపాలనగర్,
గుంటూరులో యిచ్చిన ప్రసంగములు)

mission R.K
SSS-Hyderabad.

మాస్టర్ డా॥ యం. శ్రీరామకృష్ణ M.Sc., P.hd.

ఋతుంభర పబ్లికేషన్స్
23-8-4, అదిశేషయ్య వీధి,
సత్యనారాయణపురం, విజయవాడ - 520 011

# గాయత్రీ రామాయణం

డా॥ యం.శ్రీ రామకృష్ణ

ప్రథమ ముద్రణ
జనవరి 1999

ప్రతులకు :-
ఋతుంభర పబ్లికేషన్స్,
23-8-4, అరికేపయ్య వీధి, సత్యనారాయణపురం,
విజయవాడ - 520 011. ఫోన్ నెం : 530448

శ్రీ.ఎ.వి.శివరామకృష్ణారావు (Retd) S.E. (R&B)
40-5-8/బి, టిక్కిల్ రోడ్, లబ్బీపేట,
విజయవాడ - 520 010 ఫోన్ : 473871

వెల 30/-
లైబ్రరీ ఎడిషన్ 60/-

టైప్ సెట్టింగ్ :
శ్రీ సత్యసాయి గ్రాఫిక్స్
విజయవాడ -2
ఫోన్ నెం :- 0866 - 434711

ప్రింటర్స్ :-
భావన ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ -10.
ఫోన్ 0866 - 481504

## తొలి పలుకు

వాల్మీకి రామాయణం గాయత్రీ మంత్రంలోని ఇరవైనాలుగు అక్షరాలకు - ఒక్కొక్క అక్షరానికీ ఒక వేయి శ్లోకాల చొప్పున సంపుటీకరణం చేయబడిన "కుండలినీ జాగరణ " కై వుద్దేశించిన సాధనాత్మక ఇతిహాసము . సనాతన ధర్మం యొక్క మొత్తం లక్ష్యం కుండలినీ జాగరణ మాత్రమే అని - ఋషి ప్రణాళిక అవతరణ కూటమి శిబిరంలో మాష్టారు అన్నారు.

సీతారాముల చరిత్ర మాత్రమే కాదు రామాయణం. దీని లోని ప్రతి పాత్ర సాధనలోని వివిధస్థితుల్ని , లక్ష్య సాధనలో సాధకుని స్థితిని తెల్పుతుంది.

జహిశత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ కామమే అన్నిటికన్నా బలమైన శత్రువని, జగద్గురువు శ్రీకృష్ణుడు చెప్పాడు. సాధనలన్నిటి లక్ష్యమూ ఆ రాక్షసుల్ని సంహరించడమే.

మరి రాక్షసుల్నెలా గుర్తిస్తాము ?

ప్రకృతిలో నిరంతరము జరిగే చక్రీయ గమనము కల్గిన - జ్ఞాన, కర్మల మధ్య సమన్వయం సాధించే ప్రక్రియ అయినట్టి యజ్ఞాన్ని పాడు చేసే వారే రాక్షసులు. యజ్ఞఘ్నాన్ అన్నాడు వాల్మీకి.

రాక్షస సంహారంకోసం అనేక దివ్యశక్తుల అవసరం ఎంతైనా వుంటుంది. గాయత్రీ మంత్రం ఆదివ్య శక్తుల్ని ప్రసాదిస్తుంది.

కారణ జగత్తు అంటే నిద్రా స్థితిలో ఎలా సాధన చేసుకోవాలో వివరిస్తూ-

ఋషి స్థాయి నుండి మహర్షి, రాజర్షి బ్రహ్మర్షి దేవర్షి స్థాయికి చేతనత్వం ఏ విధంగా పరిణమిస్తుందో తెల్పుతూ -

ఋషుల దర్శనానికి సాధకుడు చేయవలసిన ప్రయత్నాలను అజ్ఞాచక్ర రూప సీతామాతను గుర్తించడము.

ఈ. సందర్భంగా పైథాగరస్ సిద్ధాంత విశిష్టతనుగ్గడిస్తూ -

పంచ కర్మేంద్రియాలకు , పంచ జ్ఞానేంద్రియాలకు (ఈయనే దశరథుడు) మధ్య సమన్వయం కోసం యజ్ఞ కర్మచేయాలనీ, తద్వారా "రామ" తత్వం శరీర ధారిగా అవతరిస్తుందనీ - గాయత్రీ రామాయణం మొత్తం 24 శ్లోకాల్లో చెప్పినట్టి విషయాన్ని -

ఒకే ధర్మం, ఒకే విశ్వం, ఒకే భాష అన్న ఋషుల ప్రణాళికలో భాగంగా .... ఆర్ కె. మానవ జాతి కందించిన మణిపూస ఈ గాయత్రీ-రామాయణ ప్రసంగం.

# పూజ్య గురుదేవులను గురించి .......

మానవజాతిని దైవత్వం వైపుకి నడిపించేందుకు గాను -

అఖండమైన కాలంలో సంభవించే 'యుగ'ములకు కావలసినటువంటి జ్ఞాన విజ్ఞానాలని, ఆచరణ యోగ్యంగా అందించేటందుకు అనాదిగా, భూమిపై ధర్మాన్ని నిలిపేందుకు, ప్రవర్తింపచేసేటందుకు ధృవ నక్షత్రం కంటె పైన ఉన్నటువంటి సిరియస్ నక్షత్రం నుండి- హిమాలయాలలోని సిద్ధ క్షేత్రం లోని గురువులు కోరడంవల్ల, ఆశ్వయుజు శుద్ధ ద్వాదశి గురువారం (14-10-1948) మధ్యాహ్నం 2 గం 58 ని॥లకు కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో శ్రీమతి నక్కుబాయి, శ్రీరామరాజులనే పుణ్యదంపతులకు, పుడమి తల్లి పులకించగా శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణ అనేపేరుతో అవతరించి- బెనారస్ హిందూ విశ్వవిద్యాలయము నుండి రసాయనశాస్త్రంలో డాక్టరేట్ తీసుకున్న వీరు కాశీలో ఇరవై సంవత్సరాలుండి ముప్పైఎనిమిది మంది గురువుల వద్ద అనేక ఆధ్యాత్మిక సాధనలు చేసి -

1971 జూన్ 18న పరమపూజ్య గురుదేవులు. యుగద్రష్ట, వేదమూర్తి తపోనిష్ఠ **పండిత శ్రీ రామశర్మ ఆచార్యుల** దర్శనంతో -

మానవ జన్మ పరమావధి, యుగపురుషుల, ఋషుల యొక్క కార్యక్రమాల వివరణ, రాబోయే సంవత్సరాలలో మానవజాతి పరిణామాలు, ఈ మొత్తంలో భారతదేశపు పాత్ర అనే విషయాలను స్పష్టంగా అవగాహన చేసుకుని -

భారతమాత తిరిగి జగద్గురు పీఠాన్ని అధిరోహిస్తుంది అన్న తథ్యాన్ని సాకారం చేస్తూ -

త్రిమూర్తుల కంటే ఉన్నతుడైన 'గురువు' యొక్క సంప్రదాయాన్ని ఇంటింటా పునః ప్రతిష్ఠించేదుకు -

**21 వ శతాబ్దము ఉజ్వల భవిష్యత్తు** అన్న గురుదేవుల ఉద్ఘోషణము నిజము చేయడానికి -

**ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష** అన్నఋషుల ప్రణాళికకు కార్యరంగాన్ని సిద్ధంచేయడానికి గాను -

ఈ యుగ సంధికాలం గురించి, వేల సంవత్సరాలుగా కృషి చేస్తున్న గురు సంప్రదాయాల మధ్య సమన్వయతను -

ముఖ్యంగా గత రెండువందల సంవత్సరాలలో, ఈ ప్రణాళికకై జన్మించిన పరమ గురువులు, వారి సాంప్రదాయాల మధ్య గల సమన్వయాన్ని -

ముఖ్యంగా పన్నెండుగురు పరమ గురువులు పరిణామ క్రమంలో ఈ మానవ జాతి ఉద్ధరణకు కొరకు అందించిన

**భృక్త రహిత తారక రాజయోగ ప్రవర్తక మాస్టర్ సి.వి.వి., బ్రహ్మ విద్యా ప్రదాయిని మేడమ్ బ్లావెట్స్కీ; హంసయోగ అనుగ్రహకారక లాహిరి మహాశయ, క్రియాయోగప్రచారక పరమహంస యోగానంద; ఋషి ప్రజ్ఞ ఆలోక విస్తారక యోగి అరవిందో, మాతృసత్తా అనుగ్రహాభిషేక మాతృమూర్తి శ్రీమాత మిర్రా; ఋతుంభరా ప్రజ్ఞావతరణ కారక శ్రీరామశర్మ ఆచార్య, మూర్తీభవించిన సజల శ్రద్ధా స్వరూపిణి మాతా భగవతీ దేవి; సకల దేవతా అనుగ్రహప్రదాయక శ్రీరామకృష్ణ పరమహంస, శిష్య సముదాయ కర్మ విచ్ఛిన్న కర్త్రి శారదామాత; చంద్ర, సూర్య, అగ్ని తత్వ ప్రబోధనా సిద్ధ దత్తస్వరూప - షిర్డీసాయి, సత్యసాయిల సాధనాత్మక కృషిని తెలియచేస్తూ - జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయావస్థల కంటే పైన ఉండే మూడురకాల చేతనత్వస్థాయిలను, భూమిపై ఆవిష్కరింపచేసే జగజ్జనని శ్రీమహాయోగేశ్వరి దేవిని సాక్షాత్కరింప చేసుకుని 'అనుగ్రహమాలా మంత్రాన్ని' అందించి-**

విజ్ఞాన శాస్త్రము , దర్శనము, ధర్మముల యొక్క సమన్వయాత్మకమైన గుప్త విద్యను మానవజాతికి అందిస్తూ - మహాకాలుని ప్రణాళికను అనుసరించి, భూమాత దీక్ష తీసున్నటువంటి ఈ యుగసంధికాలంలో దైవత్వ సిద్ధి ప్రదాయిని, దేశకాలాతీతమైన ద్రష్టా స్థితికి (సమాధి) తీసుకు వెళ్ళగల్గే - ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్రపాద మహాకాల యజ్ఞాన్ని మానవజాతికి బహుమతిగా ఇస్తూ-

1996 గురుపౌర్ణిమనాడు అగ్ని విద్య నందించే శ్రీహంస రామ ఆశ్రమమును, అన్ని రకాల కోరికలు తీరడానికి, బాధలనుండి విముక్తికి, స్మర్తుగామి సిద్ధక్షేత్రములను కాకివాయి (నెల్లూరు జిల్లా)లో-

1998 ఏప్రియల్ 24న రేపల్లె వద్ద కొత్తపాలెంలో (గుంటూరుజిల్లా) చంద్రవిద్యా కేంద్రము-.

25-4-98 న నూతన విశ్వధర్మ స్థాపనకు చీరాల (ప్రకాశంజిల్లా) సమీపంలో వేటపాలెం వద్ద గురు సాంప్రదాయకేంద్రము-

26-4-98 న మేదరమెట్ల (ప్రకాశంజిల్లా) లో అంతర్జాతీయ సమన్వయ కేంద్రము

26-4-98 న మేదర మెట్లకు 5 కి॥మీ దూరంలో ఉన్న ఎర్రపాలెం వద్ద సూర్యకిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రాన్ని-

26-4-98 శ్వాస ద్వారా మన శరీరంలో పధ్నాలుగు భువనాలతో సంబంధాన్ని

ఏర్పరచుకునే విధానాన్నందించే శ్రీ జగన్మాతృకా పీఠం అద్దంకి సమీపంలోని సింగరకొండ వద్ద-

21-5-98 న భీమవరం (ప॥గో॥జి) దగ్గర 22కి॥మీ లలో చిన్న గొల్లపాలెం లో జగద్గురు పాదుకా క్షేత్రాన్ని 'సాధనద్వార సిద్ధి' అనే విధానాన్ని అందించడానికి-

చీరాలకు ఏడు కి॥మీ లలో వాడ్రేవు వద్ద శ్రీ సహ్యాద్రి దత్తా శ్రమాన్ని-

గుంటూరు జిల్లా చెరుకుపల్లిమండలం, కావూరు గ్రామంలో ఋషికల్ప వానప్రస్థానాశ్రమమును-

50 వేణుగోపాల్ నగర్ గుంటూరులో నిరంతర గురు అనుగ్రహ అనుభూతి సాధన శిబిరాన్ని నిర్వహిస్తూ -అన్ని సంప్రదాయాలకు మూలకందమైన ఒకే ధర్మాన్ని వివరిస్తూ ; తద్వారా ఎల్లలులేని ఒకే విశ్వస్థాపనకు అహరహమూ శ్రమిస్తూ యుగానుకూలముగా శ్రీ చక్రములో కావలసిన విశేషమైన మార్పులను కలుపుకుంటూ శ్రీ మహాకాల చక్రవర్తి యంత్రాన్నందించి,

వృత్తిరీత్యా గుంటూరు టి.జె.పి.ఎస్. కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా అనేక రంగాలలో కృషి చేస్తూ -

పూజ్య గురుదేవులు వేదమూర్తి తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య గారితో " నేను తిన్నదే తిను, నేను కట్టినదేకట్టు నా తరువాత అంతా నీదేగా " - అని అనిపించుకున్న వారు డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ గారు.

సాధకులను గురుస్థాయిలో నిలబెట్టడానికి వీలుగా ఋషులందించిన సూర్య నమస్కారములను, దత్తప్రదక్షిణలను, త్రిముఖీ గాయత్రీ ధ్యానమును వినూత్న పద్ధతిలో అందించడమేగాక -

గాయత్రీ మహావిజ్ఞాన్ ప్రసంగాలేకాక గుప్త విద్య, సూక్ష్మీకరణ సాధన, భగవద్గీత, లేఖావళి, అశ్వమేధ ఉపన్యాసాలు, సూర్యవిజ్ఞాన్ ఉపన్యాసాలు వంటి పుస్తకాలు -

మాస్టారి అధ్వర్యంలో నడిచే యుగసంధి ప్రబోధం , స్వర్ణయుగం, కాస్మిక్ విజన్ ( ఇంగ్లీషు), ఋషి దర్శనము - వంటి మాస పత్రికల ద్వారా ఋషి ప్రణాళిక అవతరణ కార్యక్రమాలను సంచాలనం చేస్తున్నారు.

- సీతారాం

# కృతజ్ఞతలు



శ్రీ గోపీ మోహనరావు



విజయకుమారి

దివితాలూకా, కృష్ణాజిల్లా అయ్యంకి గ్రామవాస్తవ్యులు శ్రీ పిట్టల కోటేశ్వరరావుగారి కుమారుడు - శ్రీ గోపీ మోహనరావు, విజయకుమారి - దంపతులు -

ఈ జ్ఞానదీపిక ముద్రణకు సంపూర్ణ సహాయ సహకారములు అందించినారు. వారికి ఋషికూటమి ఆశీస్సులు లభించుగాక!

- ప్రకాశకులు





# గాయత్రీ రామాయణము

## (తాత్పర్యసహిత పారాయణ శ్లోకములు)

1. తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్
   నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్ముని పుంగవమ్ (బాలకాండ -11)

భావము: తపస్సు, స్వాధ్యాయము చేసే సర్వమునులలో ప్రథముడైన నారదుని, తపస్వి వాల్మీకి అడిగినాడు.

2. సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః
   ఋషిభిః పూజితస్తత్ర యథేంద్రో విజయేపురా (బాలకాండ 20/24)

భావము : యజ్ఞనాశకులైన రాక్షసులందరినీ రామచంద్రుడు వధించాడు. అసుర విజయంకోసం ఇంద్రుని పూజించిన విధంగా, రాముని మునులు పూజించారు.

3. విశ్వామిత్రః సరామస్తు శ్రుత్వా జనక భాషితమ్
   వత్సరామ ధనుః పశ్య ఇతి రాఘవమబ్రవీత్ (బాలకాండ 68/12)

భావము : రామునితోపాటు విశ్వామిత్రుడు జనకుని మాటలు విన్నాడు. ఆయన రామునితో - వత్సా రామా ! ధనుస్సుని చూడు అన్నారు.

4. తుష్టావాస్య తథా వంశం. ప్రవిశ్యస విశాంపతేః
   శతనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత (అయోధ్యాకాండ 25/6)

భావము : రాజుగారి శయనాగారం వరకు అసుమంతుడు నడచి వెళ్ళాడు. అక్కడ వారి వంశాన్ని ప్రశంసించాడు.

5. వనవాసంహి సంఖ్యాయ వాసాంస్యా భరణాని చ
భర్తారమను గచ్ఛన్ త్యై సీతాయై శ్వశురో దదౌ (అయోధ్యకాండ 40/25)

భావము : వనవాసం చేసే దినాలను లెక్కించుకొని పతితో వెళ్ళే సీతకు దశరథుడు వస్త్రములు , ఆభరణములు ఇచ్చెను.

6. రాజా సత్యంచ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్
రాజా మాతా-పితా చైవ రాజా హితకరోనృణామ్ (అయోధ్యకాండ 67/35)

భావము : రాజుసత్యం మాట్లాడేవాడు, ధర్మం చేసేవాడు, కులీనుడు, తల్లితండ్రులతో సమానుడు మరియు మనుష్యులకు హితకారి.

7. నిరీక్ష్య సముహూర్త తు దదర్శ భరతో గురుమ్
ఉటజే రామమాసీనం జటామండల ధారిణం (అయోధ్య కాండ 66/25)

భావము : భరతుడు ఆ క్షణంలోనే జటాధారి యగు రాముని, ఆ కుటీరంలో కూర్చుని ఉండగా చూశాడు.

8. యది బుద్ధిః కృతా ద్రష్టుమగస్త్యంతం మహామునిమ్
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహామతే (అరణ్యకాండ 11/43)

భావము : ఓ బుద్ధిమతీ ! నీకు అగస్త్యుని దర్శించాలి అనే కోరిక ఉంటే, ఈ రోజే వెళ్ళు.

9. భరతస్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో
మృగః రూపమిదం దివ్యం విస్మయం జనయిష్యతి. (అరణ్యకాండ 53/21)

భావము : భరతునికి, మీకు, నా అత్తగార్లకు దివ్యమృగ రూపంలో ఉన్న బొమ్మ విస్మయం కలుగజేస్తుంది. దానిని సజీవంగా పట్టుకొనలేక పోయినా, ఏదో విధంగా సంపాదించండి. దాని చర్మము చాలా సుందరమైనది.

10. గచ్ఛ శీఘ్రమితో వీర సుగ్రీవం చ మహాబలమ్
వయస్యం తం కురు క్షిప్రమితో గత్వాద్యరాఘవ (అరణ్యకాండ 72/17)

భావము : ఓ రాఘవా! నీవు ఇక్కడ నుంచి వెంటనే సుగ్రీవుని వద్దకు వెళ్ళి త్వరగా అతనిని మిత్రునిగా చేసుకో.

11. దేశకాలౌ భజస్వాద్య క్షీయమాణం ప్రియాప్రియే
సుఖ -దుఃఖ సహః కాలే సుగ్రీవ వశగో భవ (కిష్కింధాకాండ 22/20)



భావము : దేశాన్ని, కాలాన్ని అర్థం చేసుకో. ప్రియ అప్రియాలను, సుఖ దుఃఖాలను భరించి సుగ్రీవుని అధీనంలో వుండు.

12. వందిత వ్యాస్తతః సిద్ధాస్తపసాం వీత కల్మషాః
ప్రష్టవ్యా చాపి సీతాయాః ప్రవృత్తిర్వినయాన్వితైః (కిష్కింధకాండ 43/31)

భావము : నిష్పాపులకు సిద్ధులకు తపస్వులకు నమస్కరించి, వారిని వినయ పూర్వకంగా సీతను గురించి అడగాలి.

13. స నిర్జిత్య పురీం లంకాం శ్రేష్ఠాం తాం కామరూపిణీం
విక్రమేణ మహాతేజా హనుమాన్ కపిసత్తమః (సుందరాకాండ 41)

భావము : కపికుల శ్రేష్ఠుడు, మహాతేజస్వియైన హనుమంతుడు పరాక్రమంతో కామరూపిణియగు లంకను ఓడించాడు.

14. ధన్యా దేవాః సగంధర్వాః సిద్ధాశ్చ యే మహర్షయః
మను పశ్యంతి యే వీరం రామం రాజీవలోచనమ్ (సుందరకాండ 26/37)

భావము : నా రాజీవలోచనుడైన రాముని చూడగలిగినందుకు దేవతలు, గంధర్వులు, సిద్ధులు, ఋషిగణాలు ధన్యులు.

15. మంగళాభిముఖీ తస్య తదాసీన మహాకపేః
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతీ హవ్యవాహనమ్ (సుందరకాండ 53/27)

భావము : అప్పుడా సతీదేవి ఆ హనుమంతునకు శుభము చేకూర్చదలచినది. విశాలాక్షి అయిన సీత అగ్ని దేవుని స్తుతించింది.

16. హితం మహార్థం మృదు హేతు సంహితం అతీతకాలాయతి సుప్రతిక్షణమ్
నిశమ్య యద్వాక్యముపస్థిత జ్వరః ప్రసంగవానుత్తరమే తద బ్రవీత్
(లంకాకాండ 10/27)

భావము : మూడు కాలాలలో హితకారి, కోమలము, అర్థయుక్తమైన విభీషణుని వచనములు విని, రావణునికి చాలా క్రోధం కలిగింది. ఆయన అన్నాడు.

17. ధర్మాత్మా రాక్షస శ్రేష్ఠః సంప్రాప్తోయం విభీషణః
లంకా శ్రేయమిదం శ్రీ మాన్ ధ్రువం ప్రాప్నోత్యకంటకం.(లంకాకాండ 42/69)

భావము : రాక్షస శ్రేష్ఠుడు ధర్మాత్ముడైన విభీషణుడు వస్తున్నాడు. అతడు మాత్రమే శత్రువిహీనమైన లంకారాజ్యాన్ని ఉపయోగించుకోగలడు.

**18. యో వజ్ర పాతానల సన్నిపాతాన్న చుక్షుభం నాపి చచాల రాజా**
**రాజా సరామ బాణాభిహతో భృశార్తశ్చ చాల చాపం చ ముమోచ వీరః**
(లంకాకాండ 59/39)

భావము : వజ్రపాతం, అగ్ని ప్రహారం వంటి వాటివల్ల చలించని రావణుడు, రాముని బాణాలకు చాలా బాధపడి తానూ బాణాలు కురిపించాడు.

**19. యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః**
**తం మన్యే రాఘవం వీరం నారాయణమపాతకమ్** (లంకాకాండ 72/11)

భావము : ఎవరి పరాక్రమం వల్ల రాక్షసులు చనిపోయారో - అలాంటి నిష్కల్మషవీరుడు - రాముడు ధన్యుడు.

**20. నతే దదృశిరే రామం దహన్తమపి వాహినీమ్**
**మోహితాః పరమాస్త్రేణ గంధర్వేణ మహాత్మనః** (లంకాకాండ 94/26)

భావము: మహాత్ముడగు రాముడు, దివ్య గంధర్వాస్త్రం ద్వారా రాక్షసులను మోహింపచేసాడు. అందువల్ల వారుసైన్యాన్ని నష్టంచేస్తున్న రాముని చూడలేకపోయారు.

**21. ప్రణమ్య దైవతేభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ**
**బద్ధాంజలి పుటా చేదమువాచాగ్ని -సమీపతః** (లంకాకాండ 119/23)

భావము: దేవతలకు, బ్రాహ్మణులకు సీత చేతులు జోడించి ప్రణామం చేసి అగ్ని వద్దకు వెళ్ళి చెప్పింది.

**22. చాలనాత్పర్వతస్యైతే గణాదేవస్య కంపితాః**
**చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్** (ఉత్తరకాండ 13/26)

భావము : పర్వతం చలించడంవల్ల శివగణాలు కూడా ఒణికిపోయినవి. పార్వతీదేవి కూడా శివుడిని అలింగనం చేసికొన్నది.


**23. దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదన -భోజనమ్**
**సర్వమేవా విభక్తంనో భవిష్యతి హరీశ్వరః** (ఉత్తరకాండ 34/41)



భావము: వానర రాజా! స్త్రీ , పుత్రులు, నగరము, రాష్ట్రము, భోగము, వస్త్రము, భోజనము మొదలైనవి మన అవిభక్త సంపత్తులవుతాయి.

**24. యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్**
**తామేవ రాత్రిం సీతాపి ప్రసూతా దారకద్వయమ్** (ఉత్తరకాండ 65/1)

భావము : ఏ రాత్రి శత్రుఘ్నుడు వాల్మీకి ఆశ్రమం యొక్క పర్ణశాలకు వెళ్ళాడో, ఆ రాత్రే సీత ఇద్దరు పుత్రులకు జన్మనిచ్చింది.



## ఈనాటి అవాంఛనీయ పరిస్థితులు విశ్వ ప్రణాళికలో భాగమే

ఇంత పెద్ద సృష్టిని సృష్టించి బ్రహ్మ మనిషిని సృష్టించుకున్నాడు పాపం. అతనే సృష్టించాడు. మనమేం సృష్టించమని అడగలేదు. అతను సృష్టించిన మనిషి ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నాడు అంటే చచ్చిపోవటానికి తన విధానాలను తను వెదుకుతున్నాడు. ఆటంబాబుల వల్లగాని, కాలుష్యం వల్లగాని, అతనంతట అతనే చంపుకునిగాని (టెర్రరిజమ్, సమాజంలో అవాంఛనీయ పోకడలు) ఖచ్చితంగా చచ్చిపోయే పరిస్థితిలో ఉన్నాడు అని అనేకమంది చెప్తున్నారు.

కాని సీక్రెట్ డాక్ట్రిన్, భవిష్య పురాణం, భారతీయ సంస్కృతి, మనలో ఉన్నటువంటి అనేకమంది మహానుభావులు ముఖ్యంగా అరవిందోలాంటి వాళ్ళు, వీళ్ళందరూ ఏం చెప్తున్నారు అంటే బ్రహ్మ సృష్టించినటువంటి మానవుడు పతనం యొక్క పరాకాష్టకి వెళ్ళిపోయాడు అనేది ఒప్పుకుంటున్నాం తప్ప నాశనం మాత్రం గ్యారంటీగా కాడు. ఎందుకు గ్యారంటీగా నాశనం కాడు అనే దాని గురించి సావిత్రిలో అరవిందో ఆయన వివరణ ఇచ్చాడు. బ్రహ్మపురాణంలో వ్యాసుడు ఆయన వివరణ యిచ్చాడు. రామకృష్ణ పరమహంస ఆయన వివరణ యిచ్చాడు. కీరో అనేటటువంటి ఒక అత్యద్భుతమైనటు వంటి హస్త సాముద్రికవేత్త ఆయన వివరణ యిచ్చాడు.

సీక్రెట్ డాక్ట్రిన్ మొదటి భాగం కాస్మొజెనెసిస్ (సృష్టి ఆవిర్భావం)లో 6,7 స్టాంజాల్లో రాబోయేటటువంటి తరం ఎలా ఉంటుందో ఎంతో అందంగా వర్ణిస్తాడు. అంత అందంగా వర్ణిస్తూ రేపు అటువంటి పరిస్థితులు రావటానికి ఈనాడు ఇలాగే ఉండాలి, ఇలా ఉండకపోతే అసలు ఆ పరిస్థితులు రావు అంటాడు. ఛాలెంజ్ అన్నమాట. మీరేదో గాబరాపడిపోయి మనిషి, ఛ, ఎందుకూ పనికిరాడు వీడు, వీడివల్ల ప్రపంచం నాశనం అయిపోతోంది అంటున్నారేమో, కాదు. ప్రపంచం యొక్క ఇంత అద్భుతమైనటువంటి ప్రణాళికలో ఇది కూడా ఒక భాగమే. ఎటొచ్చీ ఆ భాగంలో భాగం తీసుకొంటున్న మనం కూడా అది తెలుసుకోవటానికి ప్రయత్నం చేద్దాం.

-డా॥ యం. శ్రీరామకృష్ణ



# గాయత్రీ రామాయణము

## నిరంతర గురుఅనుగ్రహ అనుభూతి సాధనా - శిబిర ప్రసంగములు (యధాతధం)

Date : 06-9-98

ఓం......

ఓం......

ఓం......

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమః ॥

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః ॥

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాత బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

**గాయత్రీ మంత్రము** :- ఆ గాయత్రీ మంత్రంయొక్క విశేషమైనటువంటి, మనకి ఉపయోగపడేటటువంటి, సాధనాత్మకమైనటువంటి ప్రయోగాలు మనం అర్థం - చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు - యత్నాలలో భాగంగా ఇవాళ పొద్దున్న - గాయత్రి యొక్క ఋషులు, గాయత్రి యొక్క ఛందస్సు, గాయత్రి యొక్క

దేవతల గురించి మనం చదువుకున్నాం. ఒక విశేషమైనటువంటి శక్తిని మనం ఉపాసన చేస్తున్నప్పుడు, ఆ శక్తికి తగినటువంటి ఆహారనియమాలు, ఆశక్తికి తగినటువంటి వస్త్రధారణ, ఆ శక్తికి తగినటువంటి 'బాహ్యప్రపంచంలో' మన నడవడిక ఉండాలి. అవీ పొద్దున్న చదువుకున్నటువంటి విషయాలు.

గాయత్రీమంత్రం గురించి కొంతమంది కొన్ని విశేషమైనటువంటి ప్రశ్నలు వేస్తూంటారు. "గాయత్రీ మంత్రం శాపం పొందినదట కదా? గాయత్రీ మంత్రానికి బ్రహ్మశాపం, వశిష్ఠుని యొక్క శాపం, విశ్వామిత్రుని యొక్క శాపం ఉన్నాయికదా? ఆ శాపోద్ధారణ జరగకపోతే మనకి గాయత్రీ మంత్రం ఫలించదంటారు. మరి దాని కోసం మేం ఏం చేయాలి?"

'శాపం' అనే పదాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?శాపం అనేటటువంటి పదాన్ని- ముందు మన ఋషులు, మన మహర్షులు ఏ విధంగా అర్థం చేసుకున్నారో మనం తెలుసుకోవాలి. మనం ఏవిధంగా అర్థం చేసుకుంటున్నామో కాదు. ఋషులు ఏ విధంగా - ఆ శాపం, వరం అనేటటువంటి పదాలు - ప్రయోగించారో ముందు తెల్సుకుందాం.

ఇప్పుడు నేను కెమిస్ట్రీ లెక్చరర్‌గాపనిచేస్తున్నాను. నేను కూడా శాపగ్రస్తుడినే. ఒకడు జిల్లా కలెక్టర్‌గా ఉన్నాడు. అతను కూడా శాపగ్రస్తుడే. ఓ డి.ఐ.జి ఉన్నాడు. అతను కూడా శాపగ్రస్తుడే. ఈ "శాపగ్రస్తుడు" అనేటటువంటి పదాన్ని వింటే మీకు గాభరాగా ఉంది. "ఏంటి మాష్టారు ఇలా అనేస్తున్నారు? అందరూ శాపగ్రస్తులేనా?" కాని ఆశాపగ్రస్తము అంటే ఏమిటో తెలుసుకుంటే అంత బెంగ ఉండదు. నాకున్న శాపం ఏంటి అంటే - జూట్ మిల్లుకి ఎదురుగా ఉన్నటువంటి, కొంత స్థలంలో టి.జె.పి.ఎస్. కాలేజీలో మాత్రమే నేను కెమిస్ట్రీ చెపితే ఎవడైనా వింటాడు. ఇంకో కాలేజీకి వెళ్ళి నేను కెమిస్ట్రీ చెపుతానంటే ముందా ప్రిన్సిపాల్ నన్ను చెప్పనియ్యడు. చెప్పినా ఎవడూ వినడు. "శాపగ్రస్థత" అంటే అర్థం అయ్యింది కదా? కెమిస్ట్రీ వచ్చు. కెమిస్ట్రీ సర్వవ్యాపే. గాయత్రీ మంత్రం సర్వవ్యాపే. అందులో అనుమానం లేదు. కాని మనం - ఎప్పుడైతే ఒక చోట, కొన్ని దేశకాల పరిస్థితులకి, నిర్ధిత బంధనాలకి బంధింపబడిపోతామో



**అప్పుడు శాపగ్రస్తులం అయిపోతాము.** ఇంకోచోటుకి మీరు వెళ్ళలేరు. కాశీకి వెళ్ళిపోయి నేను చిన్నప్పటి నుంచి అక్కడే చదువుకున్నాను కదా అని ఏదైనా ఒక డిగ్రీ కాలేజీకి వెళ్ళి కెమిస్ట్రీ చెప్పటం మొదలు పెట్టేశాననుకోండి. చెప్పనిస్తారా? అసలు నేను చిన్నప్పుడు చదువుకున్న కాలేజీయే అవ్వొచ్చు, అది. ఓల్డ్‌స్టూడెంట్‌గా అయితే నాకు గుర్తింపు ఉంటుందికాని, కెమిస్ట్రీ లెక్చరర్‌గా నేను ఇప్పుడు పనిచేస్తూన్నటువంటి కాలేజీలో తప్ప ఇంకో కాలేజీలో ఏ విధమైనటువంటి Hold (పట్టు) ఉండదు. పట్టు లేనటువంటి చోట "శాపగ్రస్తులము" అంటాము. అంటే లిమిటేషన్స్ (హద్దు) డి.ఐ.జి.కీ అంతేగా? అతని పరిధులు అతనికున్నాయి. కలెక్టర్ (పరిధిలు)కీ అంతేగా? ఈ జిల్లా కలెక్టర్ వెళ్ళి ఇంకోచోటజిల్లా కలెక్టర్‌గా ఆర్డర్లు పాస్‌చేస్తానంటే ఎవడైనా వింటాడా? వినాలి అంటే ఏం చేయాలి? అంతకు ముందుగా అతను ఆ జిల్లాకి ట్రాన్స్‌ఫర్ అవ్వాలి. ట్రాన్స్‌ఫర్ అయితే ఇక్కడ పట్టుపోతుంది. **'శాపగ్రస్తము' అంటే అర్థం అయ్యింది కదా?**

ఆ విధంగా గాయత్రీ మంత్రం కూడా శాపగ్రస్తమే భౌతిక జగత్తులో. ఇప్పుడు మీకు శాపగ్రస్తం అంటే అర్థం అయ్యింది కదా? దానిని విశ్వామిత్రుడు శపించలేదు, వశిష్ఠుడు ఏం శపించెయ్యలేదు, బ్రహ్మ ఏం శపించలేదు దాన్ని. వాళ్ళు ఎవరూ ఏం శపించలేదు, **శపించింది మనం. ఎందుచేత? మనం బంధితులం కనుక. ఇరుక్కుపోయాం** కనుక. ఈ శరీరం యొక్క అవధిని దాటి వెళ్ళలేకుండా ఉన్నాం కనుక. మనలోకి - పాపం - ఆ గాయత్రీశక్తి వచ్చి శాపగ్రస్తురాలు అవుతుంది. అవిడకి ఎవరూ శాపం ఇవ్వలేరు. అవిడకి ఎవరు శాపం ఇస్తారు? ఆవిడ శక్తివల్లే ఋషులకీ మహాత్ములకీ శపించేటటువంటి, వరదానాలు ఇచ్చేటటువంటి శక్తి ఉంది. దానిని మనం ఎప్పుడూ మర్చిపోకూడదు. ఇది మర్చిపోవటం వల్ల మీరు గాయత్రి మంత్రానికి శాపోద్ధారణ చేయగలిగేటటువంటి వీరులయితే - ఇంక అసలు మీరు గాయత్రీ సాధన చెయ్యటం ఎందుకు? **అసలు ఆ అనుమానం ఎప్పుడైనా వచ్చిందా మీకు? గాయత్రీ మంత్రానికి మీరు శాపోద్ధారణ** చెయ్యగలరని? శాపోద్ధారణ మంత్రాలు అంటే అంతేగా? మీ ఉద్దేశ్యంలో మీరు గాయత్రీ మంత్రం యొక్క శాపోద్ధారణ మంత్రాలు అలాఅలా అలా చదివేసి...., ఇప్పుడు మనం చదవబోతున్నాం దాన్ని. అంటే మీకు అంత శక్తి

వచ్చేసింది అన్నమాట? గాయత్రీ మంత్రాన్ని - పాపం - వాడెవడో శపించగలిగాడు, అది మొదటి మూర్ఖత్వం. రెండవ మూర్ఖత్వం ఏంటి? ఆ ఋషి శపించగలిగితే, మనం ఇక్కడ చిన్న గ్లాసుతో నీళ్ళు తీసుకుని - భగవంతుడుకి తెలియాలి అవి ఏం నీళ్ళో, గంగనీళ్ళు కూడా కాదు - అవి వదిలేస్తాం మనం ధన్‌మని. విశ్వామిత్రుని శాపం ఎగిరిపోయింది. వశిష్ఠుని శాపం ఎగిరిపోయింది. బ్రహ్మశాపం ఎగిరిపోయింది. కాని మన జీవితాలలో ఉన్నటువంటి శాపాలను మాత్రం మనం ఏమీ చేయలేకపోతున్నాం. అది మన మూర్ఖత్వం. శాపం అంటే లిమిటేషన్స్, అవరోధం. ఆ అవరోధాలు ప్రకృతిలో ఉన్నటువంటి ప్రతి శక్తికి భౌతికజగత్తులోకి దిగితే వస్తుంది. కరెంటు ఉంది. ఈ విశాల అంతరిక్షంలో ఎక్కడో ఉంది. దాన్ని మనం విభిన్న రకాలైనటువంటి యంత్రాల సహాయంతో ఎక్కడో జనరేట్ చేసుకుంటాం. జనరేట్ చేసుకున్నాక, అక్కడ నుంచి ఇక్కడికి కరెంట్ తీసుకువచ్చాం మనం. ఎలా తీసుకువచ్చాం? రాగి తీగెల సహాయంతో తీసుకువచ్చాం. అంతేకానీ చాంతాళ్ళ సహాయంతో, పురికొసల సహాయంతో తీసుకువచ్చామా? వీటిని ఉపయోగిస్తే కరెంట్‌రాదు. కరెంట్ రావాలంటే ఏం చెయ్యాలి? రాగి తీగలు ఉండాలి, కండక్టర్స్ ఉండాలి. దాన్నే 'వాహకము" అంటాం మనం. కండక్టర్స్ ఉండాలి. కండక్టర్స్ (Conductors) ఉన్నాయి కదా? తీగెలు లాక్కువచ్చారు. శ్రీ శైలంనుంచో ఎక్కడినుంచో ఏదో డేమ్ (Dam) నుంచో, రాగి తీగలు అలా వేసుకుంటూ వచ్చి కరెంట్‌ను తెచ్చారు ప్రతీ ఇంటి వరకు. ఈ దారిలో ఎన్నిచోట్ల, ఎన్ని వేల మంది ప్రాణులు ఆ తీగెలను ముట్టుకునేటటువంటి పరిస్థితి వస్తుందోకదా! పాపం వాళ్ళు ముట్టుకుంటే ఏం అవుతారు? వాళ్ళు గ్యారెంటీగా శాపవిముక్తులు అయిపోతారు. అంతేకదా? వాళ్ళని శాపవిముక్తుల్ని మనం చెయ్యకూడదు కదా? మనం శాపోద్ధారణ మంత్రం చదవాలి. నీళ్ళు ఇలా ఇలా అనాలి. నీళ్ళు చల్లుతూ క్రింది మంత్రం చదువుతూ నీళ్ళు వదిలే విధానం చూపిస్తారు.

"గాయత్రీ త్వం వశిష్ఠ శాప విముక్తో భవ."

అన్నప్పుడు కదా అది శాపవిముక్తం అవ్వాలి. మరి ఆ మిగతా ప్రాణులు రాగితీగెను ముట్టుకున్నా, వాళ్ళకి షాక్ (Shock) కొట్టకూడదు. ఏం చెయ్యాలి? ఏదైనా ఉందా మన దగ్గర ? రాగితీగ మీద ఏం చుడతాం మనం? ఓ ప్లాస్టిక్ వైర్ చుట్టేస్తే



ఇంకేం అవదు. అంటే ఏం చేశాం ఇంతకీ? **అక్కడ మనం ప్లాస్టిక్ వైర్ చుట్టి కరెంట్ తీగెకి శాపం ఇవ్వాం.** అంతేగా? "నీ శక్తి పని చెయ్యదు పో అన్నాం" **నీళ్ళు చల్లికాదు ప్లాస్టిక్ తొడిగపెట్టి.** శాపం అంటే ఇప్పుడు అర్థం అయ్యింది కదా? కొన్ని శక్తులు కొన్ని చోట్ల మనకి అనవసరం. ఆ శక్తి అక్కడ ఉంటే మనకే ఇబ్బంది. అందుచేత దానికి అవరోధం కలిగించటానికి ప్రకృతిలో ఇంకో రకమైనటువంటి పదార్థాలు ఉన్నాయి. వాటిని "నాన్ - కండక్టర్స్" (Non-conductors) అంటారు. కొన్ని వాహకాలుగా ఉంటాయి. కొన్ని వాహకాలుగా పనిచెయ్యవు. కొన్నిటిలోంచి ఆ శక్తి ప్రవహిస్తుంది. కొన్నిటిలోంచి ఆ శక్తి ప్రవహించదు. ఈ విషయాన్ని కనిపెట్టినటువంటి ఋషులు, అవసరమైనప్పుడు దానికి శాపం ఇస్తుంటారు. అవసరం లేనప్పుడు దానికి శాపవిముక్తి కలుగచేస్తారు. ఓ చిన్న కుర్రాడు శాపం ఇచ్చేయవచ్చు. ట్యూబ్‌లైట్ టప్‌మంటుంది. ఏంచేస్తాడు వాడు? మెయిన్ స్విచ్ ఆఫ్ (Main swich Off). మొత్తం ఫ్యాన్స్, ట్యూబ్ లైట్స్ అన్నీకూడా శాపగ్రస్తం అయిపోతాయి. వాడికి మూడ్ వచ్చేసింది. ఏమిటి అది? ఏం చేస్తాడు వాడు?

**శాపవిముక్తోభవ - అనడు.** ఆ శాపవిముక్తోభవ అని అనటానికి కావలసినటువంటి ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి ఉంది. ఆ మానసికస్థితిలో వాడికి తెలియాలి, దేనివల్ల విద్యుచ్ఛక్తి (Current) వస్తోందో, దేని వల Current రాదో. ఈ శక్తి కలిగినటువంటి వాళ్ళు ఆ శక్తికి శాపమూ ఇవ్వగలరు, ఆ శక్తిని ఉపయోగించుకోనూ గలరు. కాని వాళ్ళు నిజంగా ఆ శక్తికి శాపం ఇచ్చారా? ఏం చెయ్యగలిగారు వాళ్ళు? ఆ శక్తికి ఆనకట్ట వెయ్యగలిగారు, అంతే. అడ్డు పెట్టగలిగారు. శక్తి అందులోంచి వెళ్తూనే ఉంది. అందుచేత గాయత్రీ శక్తికి 'ఏం అవదు'. కాని గాయత్రీ శక్తి మీకు అవసరం లేనిచోట పనిచెయ్యకుండా ఉండటానికి కావలసినటువంటి ఈ మూడు రకాలైనటువంటి పరిస్థితులు ఋషులు ఏర్పరచారు. సృజనాత్మకమైనటువంటి శక్తి గాయత్రి. గాయత్రి యొక్క **అనేక శక్తులలో - బ్రాహ్మీశక్తి - సరస్వతీ శక్తి అనే** రెండు **శక్తులు ఉన్నాయి.** దీన్నే ఏం అంటాం మనం? సృజనాత్మకమైనటువంటి శక్తి అంటాం. సృజనాత్మకమైనటువంటి శక్తిని మీరు ఎప్పుడు పడితే అప్పుడు ఉపయోగించుకోవడం మొదలు పెట్టారనుకోండి. ఏం అవుతుంది?

ఉదా:- ఈ పుస్తకం ఇలా ఉంది. ఇలా కాకుండా ఇలా పెడితే ఎలా ఉంటుంది అని దాన్ని తెంపి ఇలా పెట్టాను నేను. నచ్చలేదు. 6వ పేజీ ముందు పెట్టి , 7వ పేజీ వెనకాతల పెట్టి, మధ్యన 36వ పేజీ పెట్టికుట్టాను నేను. ఇదంతా ఏంటి? సృజనాత్మక శక్తి యొక్క చమత్కారములు. శక్తి పని చేస్తోంది. అవసరంలేదు. అర్థం అయ్యిందా చెప్పిందేదో?

వంట అయిపోయింది. పిల్లవాడు అమితమైనటువంటి ఆకలితో భోజనానికి కూర్చున్నాడు. అప్పుడే తల్లికి వసుంధరలోనో (ఈనాడు) దేంట్లోనో పడిన ఓ కొత్త వంటకం ప్రయోగం చెయ్యాలనిపించింది. "నువ్వు కూర్చో. నేను సృజనాత్మక శక్తిని ఉపయోగించి ఓ కొత్త వంటకం నీకు వండి పెడతాను" అంటే వాడికి ఎలా ఉంటుంది అప్పుడు? అన్ని చోట్లా సృజనాత్మకమైనటువంటి శక్తి అవసరంలేదు. కొన్ని చోట్ల ఉపయోగించాలి. కొన్ని చోట్ల ఉపయోగించకూడదు.

మరి గాయత్రి ఎలాంటిది? సర్వవ్యాపి అయినటువంటి శక్తి. అన్ని చోట్లా ఉన్నటువంటి ఆ శక్తిని మీరు ఆపలేరుకదా? మరి దాన్ని ఆపటానికి మీరేం చేయ గలరు? మీరు ఆ -సృజనాత్మక-అనేటటువంటి లక్షణం ('ఆలోచించటం అనేది') పోతే ఆవిడేం చేయలేదు. అంటే ఎవరి శాపం కావాలి మీకు? కావాలి, వద్దు , అనటంలే మీరు. అర్థం చేసుకోండి. ఎవరి శాపం కావాలి మనకి. బ్రహ్మయొక్క శాపం కావాలి. సరస్వతి యొక్క శాపం కావాలి. శాపం కావాలంటే ఏంటి? అది ఉపయోగపడకుండా మనకి ఉండాలి ఆ క్షణంలో. ఓ వాల్వు ద్వారా నీటిని ఆపవచ్చు . ఓవాల్వు ద్వారా నీరు ప్రవహిస్తోంది. ఓవర్ హెడ్ టాంక్‌లో నుంచి (over head tank) . రెండు టాప్స్ కుళాయి (Taps) ఉన్నాయి. నిరంతరమైనటువంటి ప్రవాహం. టాప్ ఓపెన్ (Tap open) చేసి వెళ్ళిపోయారు. ఏమవుతుంది? "ఓవర్ హెడ్ టాంకు" ఖాళీ . మరి ఏం చెయ్యాలి మీరు? శాపాన్ని ఇవ్వాలి. ఏమని శాపం ఇవ్వాలి? "టాప్ నుంచి నీళ్ళు రాకుండా ఉండుగాక ఈ క్షణం నుంచి" అనాలి.

ఏ క్షణంనుంచి? మీకు అవసరం అయిపోయినక్షణం నుంచి- మళ్ళా మీకు ఎప్పుడు అవసరమో అప్పటి వరకు. ఈటాప్‌కి ఏం ఇవ్వాలి? ఈ Tap లోంచి నీళ్ళు రాకుండా ఉండుగాక అని శాపం ఇచ్చారు. మీరు పంపుని శపించే సరికల్లా ఏమ య్యింది? హఠాత్తుగా అక్కడో అద్భుతం జరుగుతుంది. (సృజనాత్మకమైనటువంటి శక్తి ...) నిరంతరం ప్రవహిస్తున్నటువంటి ఆ నీరుని (సర్వవ్యాపకమైనటువంటి ఆ గాయత్రీ మంత్రంను) **మీరు శపించగలిగితే, టాప్ క్లోజ్ చెయ్యగలిగితే అది ఆగిపోతుంది.** ఒక్కొక్కసారి అద్భుతమైనటువంటి టాప్స్‌ని చూస్తాం మనం. మీరు శపిస్తూ ఉంటే ఇంకా నీళ్ళు బయటికి వస్తూంటాయి. అంటే అవి శాపవిముక్తులు అయ్యాయన్నమాట. మీరేం చేయగలరు? ఇంక ఆ Tap కి శాపవిముక్తి అయిపోయింది. మనం ఏం చెయ్యగలం ఇంక? అలాంటి శాప విముక్తి కావాలా మీకు? వద్దు. రెండూ కావాలి. వరమూ కావాలి. శాపమూ కావాలి. 'వరము' అన్నది జ్ఞాన పక్షము. 'శాపం' అన్నది **వామపక్షము.**



అందుకని సర్వత్రా ఉన్నటువంటి గాయత్రీశక్తి, బ్రహ్మ యొక్క సృజనాత్మక **ఆలోచనా ధోరణి - మీలో ఉన్నపుడే** ఆ మంత్రం పనిచేస్తుంది. ఆ ఆలోచన లేనివాళ్ళకి గాయత్రీ మంత్రం పనిచెయ్యదు. అంటే టాప్ ఇక్కడ మూసేశావు. అయితే ఓవర్ ఫ్లో అయిపోవచ్చుకాని, ఈ టాప్ లోంచి నీరు మాత్రం రాదు. ఎందుచేత? టాప్ కట్టేసి ఉంది. టాప్‌కి శాపం ఉంది. ఏం శాపం ఉంది? "సృజనాత్మక శక్తిగా నేను ఉపయోగించుకోను" అని మీరు మూతపెట్టేసుకున్నారు. అందుచేత గాయత్రీ మంత్రం మీకు పలకాలి అన్నపుడు ఏం చెయ్యాలి మీరు? **సృజనాత్మకమైనటువంటి కార్యక్రమాలు మీరు ఏమైనా చేస్తుంటే, నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు మీరు ఏమైనా చేస్తుంటే, మీ మానసిక స్థితి** ఆటో మాటిక్‌గా ఆన్ (On) అయిపోతుంది. (తనంతట తానే పని చేయడం మొదలు పెడుతుంది.)

అది (off) ఆగిపోయిందో లేదో చూడు. సరే! ఆ ధైర్యం చెప్పేకాదు నాకు. అందుకని చేసి వచ్చాను. ధైర్యం ఏంటి? దానికో శాపం ఉంది. దేనికి శాపంఉంది? నేనేదో పరికరం పెట్టాను అక్కడ. మీకు తెలియకూడదు. తెలిస్తే కష్టం. అందులో ఉన్నటువంటి పదార్థం తినటానికి తగిన స్థాయి వచ్చేసరికల్లా ఏమవుతుంది? ఆఫ్ (off) అయిపోతుంది. అంటే అంతవరకు ఏ శక్తి పనిచేసింది? నిర్మాణా త్మకమైనటువంటి బ్రాహ్మీ శక్తి పనిచేసింది. కదా! పని చెయ్యగానే మనం ఒక అద్భుతమైనటువంటి ప్రక్రియని కనిపెట్టేశాం. ఆటోమాటిక్‌గా అది ఏమయి పోయింది? శాపగ్రస్తు రాలయిపోయింది ఆ పెట్టిన మెషీన్ (Machine) . ఇంక అది సృజనాత్మకమైనటువంటి

శక్తిగా పనిచెయ్యదు. ఇది బ్రహ్మయొక్క శాపం గాయత్రికి. ఇంతకీ మీకు ఆ శాపం తెలిసి ఉండాలా? తెలిసి ఉండకూడదా? అది నాకిప్పుడు డౌట్. (అనుమానము) మీరేం చెపుతారు? శాపం ఉండాలంటారా గాయత్రికి, ఉండకూడదంటారా? ఉండాలి కదా! అందుచేత ఖంగారు ఏం పడిపోకండి. శాపం గాయత్రికి ఏంలేదు. **గాయత్రియొక్క ఉపయోగాన్ని అవసరమైనపుడు ఉపయోగించుకోవటం, అవసరంలేనపుడు మూసె య్యటం.**

ఉదా:- (torch) టార్చ్‌కి ఆన్ (on) అయితే అది వరము. అవసరంలేదు ఆఫ్ (off) అవటం లేదు. అప్పుడు ఏం చేస్తారు? ఆఫ్ అవదు (ఆగిపోదు) టార్చ్. ఏదో పోయింది. అడ్డు తగిలింది. వెనక్కి రావటం లేదు స్విచ్. అప్పుడు ఏం చేస్తారు? వెనకాతల ఉన్నటువంటి స్క్రూ విప్పి (Screw) సెల్స్ తీసిపారేస్తాం కదా? అంటే ఎట్లాగో అట్లా ఆ శక్తిని ఆపటానికి ప్రయత్నం చేస్తాం. అంటే ఆ శక్తికి ఏం ఇస్తున్నాం మనం? శాపం ఇస్తున్నాం. అందుచేత వరమూ కావాలి, శాపమూ కావాలి. **వర ప్రభావం తక్కువ ఉంటుంది. శాపప్రభావం ఎక్కువసేపు ఉంటుంది. అంతేకదా?** టాప్ (Tap) ఎక్కువ సేపు కట్టి ఉంటుందా? తెరచి ఉంటుందా? ఎక్కువసేపు కట్టే ఉంటుంది. కనుక ఏ మానసిక స్థితిలో మీరు మళ్ళా ఆ శక్తి ప్రవాహాన్ని 'ఆన్' (on) చేయగలరో అది మీకు వరదాయిని అవుంతోంది గాయత్రీ మంత్రం. దానిని తెలుసుకోవటమే బ్రహ్మ యొక్క శాపం, బ్రహ్మ యొక్క శాపోద్ధరణ. అర్థం అయ్యింది కదా? ఇది తెలుసుకుని ఈ మంత్రాన్ని చూడండి. **శాపోద్ధార మంత్రం.**

"ఓం అస్యశ్రీ గాయత్రీ శాపవిమోచన మంత్రస్య". గాయత్రికి ఏం చేస్తున్నాం మనం? శాపవిమోచనం కలుగచెయ్యగలుగుతున్నాం. అంటే మనం గాయత్రీ కంటే శక్తి వంతులం అయ్యామా? ఎలక్ట్రిసిటీని కావలసినపుడు (ఆన్) చేసుకోగలిగాం. అక్కరలేనపుడు "ఆఫ్" చేసుకోగలిగాం. అంటే ఎలక్ట్రిసిటీ (Electricity) కంటే మనకి శక్తి ఎక్కువ ఉందనా? అది మనం చెప్పిన మాటవింటోందనా? ప్రకృతిలో ఉన్నటువంటి కొన్ని పదార్థముల యొక్క విశేషమైనటువంటి లక్షణములు మనకి తెలుసు. ఆ లక్షణములను మనం ఉపయోగించుకుని అవసరం అయినపుడు ఆ శక్తి ప్రకటితం అయ్యేటట్లు, అవసరంలేనపుడు ఆ శక్తి లోపల ఉన్నా మనకి అడ్డు



తగలకుండా కరెంట్ తీగ మీద ప్లాస్టిక్ వైర్ పెట్టాం. హాయిగా పట్టుకు తిరిగేయవచ్చు మీరు. కరంట్ మిమ్మల్ని ఏం చెయ్యదు. ఎక్కడ అవసరమో, అక్కడ మీరేం చేసుకుంటారు? (Link) లింకు పెట్టుకుంటారు. అక్కడ మళ్ళా వరము, శాపము. ఈ సారి నుంచి మనం గాయత్రీ సాధకులం కనుక ఈ భాషని ఉపయోగిద్దాం. వరం ఇయ్యి,"కరెంట్‌కి శాపం" ఇయ్యి. కరెంట్‌కి వరం ఇవ్వడంఅంటే ఏంచెయ్యటం అన్నమాట.స్విచ్ ఆన్ (Switch on). కరెంట్‌కి మీరు శాపం ఇస్తున్నారు. స్విచ్ ఆఫ్ (Switch Off). ఇంతకీ మీరు కరెంట్‌కంటే ఎక్కువ శక్తివంతులు కారు. అందువలన శాపోద్ధరణ అదీ చెయ్యడమంటే ప్రకృతిలో ఉన్నటువంటి ఆ గాయత్రీ శక్తిని మనం ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకున్నాం. **గాయత్రీ మంత్రాన్ని మనం ఉపయో గించుకోలేకపోతున్నాం. ఇప్పుడు గాయత్రీ మంత్రం శపించబడింది.**

**ఓం భూర్భువః స్వః**
**తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి**
**ధియోయోనః ప్రచోదయాత్ ॥**

ఏం అయ్యింది? ఏం అవలేదు. కాని ఫస్ట్ వరల్డ్ వార్‌లో (Japan ) జపాన్‌లో (పల్లెటూరి పేరు నాకు గుర్తురావటంలేదు.) ఓ రెండు అంతస్థుల ఇల్లుంది. అందులో "రంఫా" అనేటటువంటి ఒక డాక్టర్ (doctor) ఉన్నాడు. (City Blockout) బ్లాక్ అవుట్ అయిపోయింది. కారుచీకటి అయిపోయింది ఆ నగరం అంతాకూడా. బాంబులు వేస్తారేమో, బాంబులు కురుస్తాయేమో అనే భయంతో ఆ డాక్టర్ గొప్ప యోగి కూడా. "ఛాన్స్ దొరికింది గదా అని మామూలుగా అయితే మనం ఏం చేస్తాం? గుర్రుపెడతాం. చీకటిగా ఉంది. ఇంకో పని చెయ్యటానికి వీల్లేదు. సిగరెట్టు కాల్చటానికి వీల్లేదు. బ్లాక్ అవుట్ (Block Out) అయితే ఎక్కడ లైట్ కనిపించినా వాళ్ళు బాంబులు వేసేస్తారేమో అని". అందుచేత ఈయన కూర్చుని గాయత్రీ మంత్రం జపం మొదలుపెట్టారు. దాన్ని శపించటం మర్చిపోయాడు. ఒక 5,6 ట్యూబ్‌లైట్స్ (Tube Light) వెలిగితే ఎంతకాంతి ఉంటుందో అంతకాంతి బంకర్ నుంచి బయటికి వచ్చింది. బంకర్ అంటే తెలుసుకదా? కాంక్రీట్ తో ఈ బాంబులు అవీ

పడినా వాళ్ళకి ఏం అవ్వకుండా రూమ్ లోపల పెట్టేస్తారు. అందులోంచి 5,6 ట్యూబ్ లైట్స్ కాంతి బయటికి వస్తే గాభరాపడి పరిగెట్టుకువచ్చారు సైనికులు.

సరే తలుపుకొట్టారు. ఇది కొట్టారు. అది కొట్టారు. ఏంటి లైట్ వేసి ఏం చేస్తున్నావ్? ఇంత వెలుతురు ఎక్కడనుంచి వస్తోంది? ఎవడున్నాడు? ఎవడూ లేడు. వాడొక్కడే కూర్చుని ఉన్నాడు. నింపాదిగా నుంచుని "ఏంలేదే" అన్నాడు. ఇక్కడ జపనీస్‌కి యోగశక్తి గురించి అవగాహన లేకపోవడం వల్ల బతికిబయట పడ్డాడు. ఆ కాంతి ఎక్కడనుంచి వచ్చింది? అతను జపం చేసుకుంటున్నాడు. ఆ మంత్ర జపానికి కావలసినటువంటి ఆచ్ఛాదన లేకపోతే, మంత్రజపానికి కావలసినటువంటి కవచము లేకపోతే మంత్రజపానికి కాలసినటువంటి న్యాసము లేకపోతే, జపంఅలా బయటికి వెళ్ళిపోతుంది. అదృష్టవశాత్తు అతడు శాంతికాముకుడే. ఏదో కళ్ళు మూసుకుని ధ్యానంలో ఉన్నాడు కనుక సరిపోయింది. దాన్నే వాడు ఇంకో ఏదో తాంత్రిక ప్రయోజనాలకి ఉపయోగించి ఉంటే ఆ బంకర్ ఏమయిపోయి ఉండేదో? అర్థం అయ్యింది కదా? అందుచేత గాయత్రీ మంత్ర జపం మీరు చేసుకుంటున్నపుడు **శాపోద్ధారణ అనే మానసిక స్థితి మీలో లేకుండా జపం చేసుకుంటే , మంత్ర జపం జరుగుతూ ఉంటుంది. బ్రాహ్మీ శక్తి కిందకి దిగదు. ఏం చేస్తే దిగుతుంది?**

"బ్రహ్మ ఋషిః"... ఋషి అంటే ఏం చెప్పుకున్నాంమనం పొద్దున్న? - ఒక మానసిక స్థితిని అని. "గాయత్రీ ఛందో" - నడక గాయత్రీ నడకే = గాయత్రీ ఛందస్సు "వరుణో దేవత. వరుణుడు దేవత బ్రహ్మశాపవిమోచ.వినియోగః" అంటే బ్రహ్మయొక్క గాయత్రీ మంత్రాన్ని మీరు నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలకి ఉపయోగించ దలచుకుంటే వీటిని జాగ్రత్తగా గుర్తుంచుకోండి. **మీ మానసిక స్థితి బ్రహ్మవలె ఉండాలి. బ్రహ్మ వలె ఉండాలి అంటే** సృజనాత్మకమైనటువంటి శక్తి యొక్క పరాకాష్ఠ. సృష్టికి ముందు ఏమీలేదు. కేవలం నీరే నీరు. నారాయణ తత్వం తప్ప ఇంకేం లేదు. కళ్ళు తెరచి చూశాడు. సృష్టి చెయ్యమన్నాడు. .... ఏముంది అక్కడ సృష్టి చెయ్యడానికి ? పాపం ఏమీలేదు. అప్పుడు అతను గాయత్రీ మంత్ర జపం చేసి ఈ పదునాలుగు భువనాలలోనూ ఉన్నటువంటి - ఆ బ్రహ్మకీటజనని, బ్రహ్మ దగ్గరనుంచి కీటకం వరకు ఉండేటటువంటివి సృష్టించగలిగేదాన్ని, అద్భుతమైనటువంటి శక్తిని -ఆ బ్రాహ్మీ శక్తి ఇస్తుంది అని గుర్తుంచుకుంటూ



"గాయత్రీ ఛందో"- మూడు పాదములు ఉన్నాయి గాయత్రికి. మనకి కూడా మూడు పాదములు ఉన్నాయి. అంటే మూడు కాళ్ళు ఉన్నాయి అనికాదు. మూడు పాదములు ఉన్నాయి అంటే, అందులో **మొదటిది మనమాట**. ఒక మాట మనం మాట్లాడుతాం. మీరేమి ఖంగారు పడకండి, రేపు సాయంత్రానికి నేను మీ ఇంట్లో ఉంటాను అంటాం. ఎప్పుడు? రేపు సాయంత్రం. వాక్కు కదా? ఈ వాక్కు ఆచరణలో పెడతామా మనం ? పెట్టమా? డౌట్ ఫుల్లే! (Doubt ful) ఎందుకని డౌట్. వాడు వస్తాను అని ఖచ్చితంగా చెప్పి 99.9 శాతం అంటాడు. 99.9 శాతం ఒక మనిషి వచ్చి శాతం రాకుండా ఎలా ఉంటాడో ఇప్పటికీ నాకు అర్థంకాదు. చాలాసార్లు నేను Confuse అవుతాను. 99.9 శాతం వస్తాను అని చెప్పి రాడువాడు. అంటే రాడు అనేది శాతం రాడావాడు. 100శాతం రాలేడా? భలే మేజిక్కులు. అంటే **వాక్కుకి , ఆచరణకి మధ్య సామ్యంలేదు. వాక్కుకి భావానికి మధ్య సామ్యం ఉండదు.** ఎవడో స్నేహితుడు వస్తాడు (అంటాడు) ఇంటికి. "ఇప్పుడే నీ గురించి అనుకుంటున్నాను' '. వాడింక ఆనం దించేసి "నా గురించి నువ్వు అనుకుంటున్నావు అని నేను అనుకుంటున్నాను. నాకు అంతర్జ్ఞానము (Intution) పనిచేసింది. గాయత్రీ మంత్ర సాధకుడిని గనుక నువ్వు అనుకోగానే నేను వచ్చేశాను" అంటాడు. కాని అసలు ఏం అనుకుంటున్నాడు వాడు? నిజమే వాడి గురించే అనుకుంటున్నాడు. ఎలా అనుకుంటున్నాడు? వాడు వస్తే, ఎలారాబాబు అని. 'వాడు రాకముందే నేను బయటికి వెళ్ళిపోతేబావుండును" అనుకునేలోపల వాడు దిగబడ్డాడు. అది. అందుచేత మీ భావం ఏంటి అసలు? రాకూడదు అని. నోటితో ఏం చెపుతున్నావు? నీ గురించే ఆలోచిస్తున్నాను అని. ఇలాగ గాయత్రీ ఛందస్సు, నడక (3) మూడు ఒకే లాగలేవు. **వాక్కు-భావాలు-ఆచరణ - మూడు ఒకే లాగ ఉంటేనే మీరు సృజనాత్మకమైనటువంటి పనులు చేయగలరు.** లేకపోతే సృజనాత్మకమైనటువంటి పనులు చేయలేరు.

అది గాయత్రీ ఛందస్సు. గాయత్రీ ఛందస్సు తర్వాత వరుణోదేవత -

**వరుణుడు** ఏ తత్వానికి ప్రతీక? - జల తత్వానికి. జలంలో ఉన్నటువంటి గొప్పతనం ఏంటి? అంకురింపచేస్తుంది. సంస్కారములు లోపల ఉంటే, ఏ బీజం మీలో ఉన్నాకూడా ఆ బీజాన్ని సంస్కరింపచేయగలదు. ఎవరిలో? క్రిందనున్న

వాళ్ళను క్రిందకి దిగి వారిని సంస్కరించాలి. గొప్పవాళ్ళు ఎప్పుడూ సంస్కరింపబడే ఉంటారు. వాళ్ళని మీరేంటి సంస్కరింప చేసేది?

నిర్మాణాత్మకమైనటువంటి, రచనాత్మకమైనటువంటి కార్యక్రమాలు చెయ్యదలచుకున్నటువంటి, తనకన్నా తక్కువ స్థాయిలో ఉండేటటువంటి వ్యక్తుల వరకు ప్రవహించి వెళ్ళి సంస్కరించాలి. వాడొస్తేనే కదా నే చెప్పేది? అనుకుంటే వీడు వాడి దగ్గరికి వెళ్తాడా? అసంభవం.

మానస సరోవరం ఒకసారి విపరీతమైనటువంటి అసూయతో మండిపడిందట. మానససరోవరానికి అసూయ - గంగ మీద వచ్చింది. గంగ చాలా పవిత్రమైనది. గంగాస్నానం చేస్తే మంచిది. ఇదీ, అదీ చెయ్యండి గంగలో అంటారు మన వాళ్ళు. "నేను 'మానససరోవరాన్ని' కైలాసంలో ఉన్నాను. ఎవడూ నా దగ్గరికి రాడు. ఈమధ్య ఎవరో చాలా తమాషా ముక్కు ఉన్నవాళ్ళు చాలా మంది నా చుట్టూ చేరారు. వచ్చే వాళ్ళని కూడా రానివ్వకుండా చేశారు". ఇదీ ఆవిడ ఆవేదన. లింక (link) ఉందిగా డైరెక్ట్‌గా (direct) దేవతలకి. మధ్య ఉండేటటువంటి (watch) వాచ్‌మాన్ ఎప్పుడూ ప్రెసిడెంట్ (President) తో మాట్లాడేయవచ్చు. మనం అయితే మాట్లాడలేం కాని. కదా! ప్రెసిడెంట్ కుక్ (cook) అయితే ఇంక వాడి ఇష్టం. ఎంతసేపు కావాలంటే అంతసేపు మాట్లాడతాడు. డిష్ (dish) ఇవ్వడు ప్రెసిడెంట్‌కి "ఉండండి సార్. ముందు నా మాట.వినండి తర్వాత కదా మీకు తీసుకువచ్చేది" అంటాడు.

సరే! మానససరోవరం కైలాసంలో ఉంది. ఆవిడకి అడ్డేంటి? నేరుగా (direct) శివుడి దగ్గరికి, విష్ణువు దగ్గరికి, వాళ్ళ దగ్గరికి వెళ్ళిపోయి తన మనస్సులో మాట చెప్తుంది. "మేం ఏం చెయ్యలేమమ్మా. 'గంగ' కిందకి దిగుతుంది . దిగి అనేక ఊళ్ళకి , అనేక ప్రాంతాలకి వెళ్ళి అక్కడున్నటువంటి వాళ్ళ సేద తీరుస్తుంది. అసలు నువ్వు ఎప్పుడైనా కైలాసం నుంచి కిందకి దిగావా? నీ గురించి వాళ్ళకి అర్థం అవ్వటానికి? మమ్మల్నేం చేయమంటావు? ఖర్మ" అన్నారు. అందుచేత ఆ **వరుణ తత్వం-అంటే అర్తుల దగ్గరికి వెళ్ళటం.** మనం అర్తుల దగ్గరికి రెండు రకాలుగా వెళ్ళవచ్చు.

ఈ గుంటూరులోనే ఒక అనుభవంనాకు. వచ్చిన కొత్తలో ఒక సంస్థ, ఇంకా కొన్ని సంస్థలు కలసి ఆర్తుల దగ్గరికి వెళదాం అన్నారు. ఆర్తులని మీరు ఎలా గుర్తిస్తారు?



అని అడిగాను? చూస్తే తెలుస్తుందిగా- 'అంత ఈజీగా చెపుతామా' అన్నారు వాళ్ళు. సరే-మరి ఆర్తులను గుర్తించటం చాలా అవసరం కదా, ఆర్తి తీర్చాలి అంటే. సరే, రెండవ రోజు వాళ్ళ ఇంటికి వెళ్ళాను. "ఎన్ని గంటలకి రావాలంటే" 10 గంటలకి రావాలన్నారు. ఖచ్చితంగా నా అలవాటుప్రకారం 10 గంటలకి వెళ్ళిపోయా. అందరూ వచ్చారు, సంస్థలో ఉన్న సభ్యులు , ప్రెసిడెంట్ అంతా. టైమ్ (time) 10 గంటలు అయ్యింది. 10.30 అయ్యింది, 11 అయ్యింది, 11.30 అయ్యింది. కదలరే వాళ్ళు? నాకు వాళ్ళందరూ కూడా కొత్తే . అడిగేను చాలా సార్లు. ఇంక ఒంటిగంటయ్యింది-నేను ఆగలేకపోయాను. అసలైనవాడు రాలేదు "రామకృష్ణ" అన్నారు. ఎవడా అసలైనవాడు? చెప్పలే వాళ్ళునాకు. పోనీ మీరు ఆర్తులని ఎలా గుర్తిస్తారో చెప్పండి అంటే "ఏంలేదు, (general) జనరల్ హాస్పిటల్ ఉందికదా? అందులో జనరల్ వార్డ్‌కి వెడతాం. అక్కడున్నటువంటి వాళ్ళందరికీ పుస్తకాలు, ఫ్రూట్స్ అవీ పంచిపెడతాం" అన్నారు. చివరికి వాళ్ళు వెళ్ళలేదు. ఎందుకంటే-అసలైనవాడు రాలేదు కనుక. అసలైనవాడు ఎవడు? - ఫొటోగ్రాఫర్ (Photographer). అదో రకమైన సేవ-ఆర్తులకి చేసేటటువంటిది.

ఆర్తులకి చేసే ఇంకోరకమైన సేవ. పంద్రెండు గంటలకి తలుపుకొడతాం. తలుపుకొట్టి - "గాయత్రీ ఉపాసన చేసుకోండి మీరు" అంటాం. వాళ్ళకి ఏ కష్టాలు ఉన్నాయో మనకి అనవసరం. ఏం చెపుతాం మనం వాళ్ళకి? "శ్రీ రామశర్మ ఆచార్య చాలాగొప్ప గురువు. ఇంక అలాంటి గురువు - నభూతోనభవిష్యతి." అసలు 12 గంటలకి మనం వెడితే కాస్తయినా బుర్ర ఉంటే తలుపు తియ్యడు వాడు. తలుపు తీశాడు. తీశాక మనం ఏం చెపుతాం? గాయత్రీ మంత్రం యొక్క విశిష్టత ను గురించి చెప్తే, రెండవరోజు మనం రోడ్డు మీద కనిపిస్తే - వాడసలు ఆ రోడ్డు మీదక్కూడా రాడు ఈ జన్మలో. ఇది రెండవ రకమైనటువంటి ఆర్తత్రాణత. ఇదీ వద్దు మనకి. **'ఫొటోగ్రాఫర్లు' వద్దు**, గాయత్రీ మంత్రం ప్రచారమూ వద్దు. మరి ఆర్తత్రాణపరాయణత అంటే ఏమిటి? వాడికేం కావాలో అది ఇవ్వడం. **"మంచినీళ్ళు కావలసినటువంటి వాడికి మంచినీళ్ళు ఇవ్వండి, అన్నం కావలసిన వాడిని అన్నం పెట్టండి, గాయత్రీ మంత్రం అంటే ఏంటో తెలుసుకోవాలి అని ఆర్తి ఉన్నవాడికి గాయత్రీ మంత్రం చెప్పండి."**

"ఇదంతే నా తపస్కాయ నాభక్తాయ కదాచన"? (గీత 18 అ - శ్లో. 7)

భక్తులు కానటువంటి వాళ్ళకి కాని, తపస్వీలు కానటువంటి వారికి కాని చెప్పవద్దు అంటాడు. మళ్ళీ అందరికీ చెప్పు అంటాడు. గురువులతో వచ్చిన గొడవ అది. అడ్డదిడ్డం మాస్టర్స్ అంటే అడ్డదిడ్డంమాస్టర్సే. వాళ్ళు అందరకీ చెప్పి- ఏం అంటారు? ఆర్తి వస్తేతప్ప చెప్పకు అంటారు. ఎలా తెలుస్తుంది ఆర్తి ఉందని? అంకురించగలిగితే-మీ సమక్షంలో ఏదో ఒక మాట విసిరి, మీరు గాయత్రీ అనగానే వాడిలో ఆర్తి ఉంటే వాడు ఠపీమని పట్టుకుంటాడు. వాడు పట్టుకోలేదనుకోండి- క్యాజువల్ టాక్‌గా (casual talk) మాట్లాడినట్టు మాట్లాడేయటం, ఇంకో విషయానికి వెళ్ళిపోవటం. అంతే తప్ప వాడిని కూర్చోబెట్టి వాడికి సుత్తి వేసేసి చెప్పక్కర్లేదు, చెయ్యవద్దు, **ఇదీ వరుణతత్వం అంటే**. రాయిమీద పడినటువంటిబీజాన్ని నీరు కూడా అంకురింపచెయ్యలేదు. సవ్యమైనటువంటి భూమిలో పడినటువంటి బీజాన్నే వరుణదేవుడు అంకురింప చెయ్యగలుగుతాడు. మీకు నిజంగా చేద్దాం అని ఉంటే- కావలసినటువంటి పరిస్థితులు, కావలసినటువంటి సంస్కారం, ఆ భూమిలో ఉన్నటువంటి కలుపు మొక్కలుపీకి, కావలసినటువంటి ఎరువులూ అవీ వేసుకోవటం **ఇదంతా వరుణ తత్వము.**

ఇది ఎప్పుడైతే చేస్తారో, అప్పుడు "మీరు ఏం అంటారు? - మీరు గ్రాయత్రీ మంత్రం అనేసరికల్లా , ధన్‌మని ఓ పెద్ద చప్పుడుఅవుతుంది- గాయత్రీ మంత్రం - (మీరు ఊహించవచ్చుగదా సినిమాల్లో ఏమవుతుందో, ధన్‌మని చప్పుడైతే). ఇంక గాయత్రీ మాత ప్రత్యక్ష్యం అయిపోతుంది. ఏంచెపితే అది. చేసేస్తూ ఉంటుంది.

కాని అదిఎప్పుడు ?

ఈ మానసిక స్థితి ఉంటే. ఇది అర్థం చేసుకోండి. ఈ మానసిక స్థితి లేకపోతే మాత్రం బ్రహ్మశాపం నుంచి విముక్తి కాదు. అంటే **బ్రహ్మ శాపం నుంచి విముక్తి అవ్వాలంటే - ఏం చెయ్యాలి?**

**మీలో సృజనాత్మకమైన మనస్సు ఉండాలి. అననుకూలపరిస్థితులు ఉన్నా పరికరాలు లేకపోయినా మీరు నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు చేపట్టాలి.** బ్రహ్మవల. చేపట్టిన తర్వాత మీ యొక్క వాక్కు, మీ యొక్క భావము, మీ యొక్క ఆచరణ,



మనోవాక్కాయ కర్మలు. అంటే 'త్రికరణ శుద్ధి' అంటాం వీటిని. ఈ త్రికరణ శుద్ధినే గాయత్రీ అంటాం. మూడు పాదములు ఒకేలాగ ఉంటాయి. మనస్సు,వాక్కు, **ఆచరణ**. మనస్సులో ఏం ఆలోచిస్తామో అదే వాక్కు రూపంలో చెపుతాం. ఏది వాక్కు రూపంలో చెప్తామో అది ఆచరణలో పెడతాం. ఈ లక్షణములు మనం పెంపొందించుకోవలసినవి. ఇవి పెంచుకుంటూ మనం వెళ్తున్నపుడు-ఎక్కడయినా దీనికి తగిన బీజాలు కనిపిస్తే - ఆ బీజాలకి కావలసినటువంటి నీరు పోయటమే. ఈ మూడు లక్షణములు కనుక మన దగ్గర ఉంచుకుంటే, మీరు ఎవరైనా గాయత్రీ మంత్రాన్ని బ్రహ్మ యొక్క శాపం నుంచి విముక్తి చేసి ఉపయోగించుకోగలుగుతారు. అదే విధంగా వశిష్ఠుడి యొక్క శాపము కూడా.

ఇందాక, గాయత్రీ మంత్రాన్ని దేనికి ఉపయోగించుకున్నాం మనం? నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలకి మాత్రమే ఉపయోగించుకున్నాం. ఇప్పుడు దేనికి ఉపయోగించుకోవాలి? **ఒక విశిష్టమైనటువంటి పనికి.**

గురుదేవులు విశిష్టమైనటువంటి పనులు అంటే ఏమిటో చెప్పారు. ఆయన జేబులో నయాపైసా లేదు. ప్రణాళికలు వేసేవాడు కోట్లరూపాయలకి. చెయ్యగలమా మనమాపని? చెయ్యలేం. కాని విశిష్టమైనటువంటి వ్యక్తులకి ఆ దమ్ము ఉంటుంది. ఎందుచేత ఆ దమ్ము ఉంటుంది వాళ్ళకి? మేం చేస్తున్నటువంటి పని అందరికీ ఉపయోగింపబడేది కనుక, ప్రతి ఒక్కరూ కూడా ఆ పనిలో సహకారి అవుతారు.

ఓ గవర్నమెంట్ 200 కోట్ల రూపాయల ప్రాజెక్ట్ 6 నెలలలో పూర్తి చెయ్యలేదు. రాయలసీమలో వాటర్ లైన్స్ వేయటం, నీళ్ళు తెప్పించడం. సత్యసాయి గ్రూప్ వాళ్లు, ఏం చెయ్యగలిగారు? వేసి చూపించారు (వాళ్ళు) టాప్ ఓపెన్ చేసి. ఎలాగ చెయ్యగలిగారు ఆ విశిష్టమైటువంటి కార్యక్రమాన్ని?

అందరి సహకారంతో. ఒక్కళ్ళే అయితే సాయిబాబా కూడా ఏం చెయ్యలేడు. ఆయన ఒక్కడే ఏంచేస్తాడు? **పరస్పర సహకారాన్ని కూడ గట్టుకునేటటువంటి వ్యక్తిత్వాలు కావాలి.** సృజనాత్మక శక్తి ఉంది. ఉంటే సరిపోదు.

1920లో అమెరికాలో ఒక డైలీ దినపత్రిక పేపర్‌లో "రాకెట్స్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్ళవచ్చుని"గెడాల్డ్" అనే ఒక సైంటిస్ట్ చెపుతున్నాడు. "సైన్స్ మీద రీసెర్చ్ చేసి చేసి

ఆయనకి పిచ్చి పట్టి ఉంటుంది. ఆయనంత మూర్ఖుడు ఎవడూ ఉండడు. ఆయనని ప్రెసిడెంట్ షిప్ ఆఫ్ ఆ పర్టిక్యులర్ ఆసోసియేషన్‌కి తీసేయండి" అని వ్యంగ్యంగా రాసింది. తర్వాత ఏమయ్యిందో నాకు తెలీదు. చనిపోయాడు ఆ 'గెదార్డ్'అనేటటువంటి సైంటిస్ట్ . 1960లో తిరిగిఅదే పత్రిక "మేం 1920లో మా మ్యాగజైన్ డైలీన్యూస్ పేపర్‌లో ప్రచురణ చేశా-. "రాకెట్స్ వల్ల అంతరిక్షంలోకి వెళ్ళలేం" అని, అది మూర్ఖత్వం అని. మేము ఆ సైంటిస్ట్‌కి క్షమాపణ కోరుకుంటున్నాం", అని ప్రచురించింది. ఆ వ్యక్తిత్వాలు చూడండి. ఆ వ్యక్తిత్వం ఇప్పుడుందా ఎక్కడయినా? 1920 లో ఉన్న ఎడిటర్ 1960లో గ్యారెంటీగా ఉండి ఉండడు. అప్పుడు వాళ్ళు చేసినటువంటి తప్పుని - అప్పుడు అది రైటు అనుకున్నారు వాళ్ళు, ప్రింట్ చేశారు పేపర్‌లో. "మూర్ఖుడు, ఇలా చెయ్యకూడదు. ఇలాంటి వాళ్ళు సైన్స్‌కి అధినేత ఏంటి? ప్రపంచాన్నంతా తప్పుదోవ పట్టిస్తాడు" అని. నిజంగా రాకెట్స్ ద్వారా అంతరిక్ష యాత్ర సంభవం అయినపుడు ఆ ఎడిటర్ ఎవడున్నాడో అప్పటి కొత్త ఎడిటర్- మా పత్రిక అపుడు అలాగ చేసింది", ఆ ఎడిటర్‌ది తప్పు అనలే "మాది తప్పు" అన్నాడు. "దానికి మేం ఆ చనిపోయినటువంటి సైంటిస్ట్‌కి క్షమాపణ కోరుకుంటున్నాము." అని రాశారు. అదీ - "విశిష్ట తత్వము" అంటే. అంటే 40 సం॥ల తర్వాత కూడా చేసిన తప్పుకి క్షమాపణ చెప్పుకోవడం. క్షమాపణ కోరుకొనగలిగేటటువంటి విశాల హృదయం ఖచ్చితంగా ఆ సైంటిస్ట్ యొక్క కుటుంబ సభ్యులు ఉండి ఉంటే, ఆ న్యూస్ పేపర్ మీద వాళ్ళ ఒపీనియన్ ఎలా ఉంటుంది? మీకెలా అనిపిస్తోంది ఇప్పుడు? పరస్పర సహయోగము, ఆకర్షించుకోవటానికి కావలసినటువంటి, నమ్రత. అలాంటి మానసిక స్థితిని కలగటాన్నే **"విశిష్టత్వం" అంటాం.** ఒక విశేషమైనటువంటి గుణం అది (అలవరుచుకోవచ్చు ఆ గుణాన్ని, దానికేముంది?) అలాంటి విశిష్టమైటువంటి గుణం కలిగినటువంటి వాడు - "అనుష్టుప్ ఛందో" -

నడక ఎలా ఉండాలి? అనుష్టుప్ ఛందస్సులో ఉండాలి. అనుష్టుప్ ఛందస్సు యొక్క గొప్పదనం ఏంటో మీకు తెలుసా? అనుష్టుప్ ఛందస్సే లేకపోతే -రామాయణమే లేదు. రామాయణం మొత్తం (దేనిమీద ఉంది?) అనుష్టుప్ ఛందస్సులోనే, ఆ శ్లోకంలోనే ఉంది. ఆదికవి మొట్టమొదటిసారి రామాయణం రాయటానికే అనుష్టుప్ ఛందస్సు వచ్చింది.దాని తర్వాత కావలసినటువంటి అనుష్టుప్ ఛందస్సుని రాసుకున్నాం.



రామాయణాన్ని మర్చిపోయాం. అందుచేత **ఆ అనుష్టుప్ ఛందస్సుకి, రామతత్వానికి మధ్య గొప్ప అవినాభావ సంబంధం ఉంది.**

ఏంటి రామతత్వం అంటే? దశరథుడి యొక్క కొడుకు కాదు. సర్వాంతర్యామి అయినటువంటి, అందరి హృదయాలలోనూ రమిస్తూన్నటువంటి ఆ రామతత్వము - జాగ్రత్, స్వప్న,సుషుప్తావస్థలకి ద్రష్టగా ఉండేటటువంటి ఆ తురీయస్థితి - అంటే దానికి 4 పాదములు. ఇందాక గాయత్రికి 3 పాదములు అని చెప్పుకొన్నాం కదా? 3×8 =24. అనుష్టుప్ ఛందస్సుకి 4×8=32 . ఎనిమిదెనిమిది అక్షరములు, నాలుగు పాదములు ఉంటాయి ఛందస్సులో. అంటే (ఏంటి?) **మీరు ద్రష్టగా కూడా జీవించగలిగేటటువంటి విశిష్టత్వం.** మామూలు వ్యక్తి వశిష్టుడుగా ఉండలేడు. "ఆ శ్రీ కృష్ణ" తత్వంలో ఉండగలిగేటటువంటి 'నేను- యుద్ధం చెయ్యను. నేను ఎలా ఉంటాను?' ద్రష్టగా ఉంటాను. ఇంట్లో కూర్చుని కాదు యుద్ధరంగం మధ్యలో ఉండి. ఇంట్లో కూర్చుని ద్రష్టగా ఎవడైనా ఉంటాడు. రథాన్ని నడపాలి యుద్ధరంగంలో. అక్కడ ద్రష్టగా ఉండటం, అంతపెద్ద కష్టమైన పని కాదు కాని - పెద్ద కష్టంకాదు. ఆ స్థితిలో ఉన్నటువంటి విశిష్టత్వాన్ని అర్థం చేసుకుంటూ, -

"వశిష్టశాప విమోచనే వినియోగః

ఓం అర్క జ్యోతిరహం బ్రహ్మజ్యోతి రహం శివః!

శివజ్యోతి రహం విష్ణుః జ్యోతిః శివః పరః

గాయత్రీ త్వం వశిష్ఠ శాపాద్విముక్తా భవః"-

ఏంటా మంత్రంలో చెపుతున్నాడు? - "ఓం అర్కజ్యోతిరహం"- సూర్యుడి యొక్క కిరణాన్ని నేనే- అంటే ఏం తెలియాలి - విశిష్టత్వం రావాలి. అంటే సూర్యకిరణములు పదార్థములుగా ఎలా మారుతాయో మీకు తెలియాలి. తర్వాత "బ్రహ్మజ్యోతి రహం శివః"

బ్రహ్మయొక్క జ్యోతి అయినటువంటి శివుడిని 'నేనే' అనేసరికల్లా సీన్ (దృశ్యము) ఎలా మారాలి? ఇటునుంచి సూర్యకిరణములు వస్తున్నటువంటి సీన్ ఎలా మారుతుంది? అకస్మాత్తుగా పాములు..... అదా? శివః అంటే? పాములతో శివుడి

వేషం వేయటం కాదు. శివత్వం అంటే మంగళకరము శివశక్తి గురించి, శాంభవీశక్తి గురించి నేను చెప్పాను కదా! పాములని కూడా మెడలో వేసుకుని తిరగగలిగేవాడు. చితాభస్మమును - పాండ్స్ మేజిక్ టాల్కం పౌడర్- (ponds magic Talcum Powder)లాగ రాసుకునేవాడు. "శివత్వము". ఆ మంగళకరమైనటు వంటి శక్తి. విశిష్టత్వానికి ఇవన్నీను. ఎవరిని పడితే వాళ్ళని కాకుండా, ప్రతీవాడిని హృదయానికి హత్తుకోగలిగేవాడు. సూర్యుడు యొక్క కిరణములతో పదార్థములను తయారు చేసుకోగలిగేవాడు. -

**"శివజ్యోతిరహం విష్ణుః"**

శివజ్యోతి - శివుడి యొక్క ఆ జ్యోతినే నేను. విష్ణు స్వరూపుడిగా ఉన్నాను. విష్ణుస్వరూపం అంటే (నేను చెప్పానుకదా) గరుడవాహనం. గరుడవాహనం ఏం చేస్తుంది?. ఎక్కడో దూరంగా ఫ్లైట్‌లో ఎగురుతూ ఉంటాడు కంపెనీ ఎగ్జిక్యూటివ్. ఇక్కడ పాములు తినేస్తూ ఉంటాయి కంపెనీని. దాన్ని వాడు గమనించుకోకపోతే ఏ మవుతుంది కంపెనీ? అందుచేతవాడు ఎక్కడో ఫ్లైట్‌లో ఉన్నాకూడా క్రింద చూస్తుండాలి ఎవరైనా తినేస్తున్నాడేమోనని. తినేస్తున్నాడని తెలియగానే ఏం చెయ్యాలి? ధన్‌మని దూకాలి వాడి మెడమీదికి ఇంక వాళ్ళని ఉద్యోగంలోంచి పీకెయ్యాలి. గరుడుడు కూడా అదే చేస్తాడు. ఎక్కడో పైన ఆకాశంలో ఎగురుతూ ఉంటాడు. దూరంగా అడవిలో, విశాలంగా ఏపుగా పెరిగిన గడ్డిమధ్య పాము వెడుతూ ఉంటుంది. అక్కడనుంచి గమనిస్తుందది. కిందికి దిగుతుంది. అంతే సంగతులు. ఆ విష్ణుతత్వం అంటే మీరు ఎక్కడ ఉన్నా కూడా "సర్వాంతర్యామిగా" ఎక్కడ ఏం జరుగుతోందో తెలుసుకోగలిగేటటువంటి శక్తిలేకపోతే మీతో విశిష్టత్వం వృద్ధి కాదు. మీరు సూపర్ స్పెషల్ ఎలా అవుతారు అందరి లాగ ఉంటే? అందుచేత ఆ విష్ణుతత్వాన్ని తెలుసుకొని -

**"విష్ణు జ్యోతిః శివఃపరః"**

కాని ఇంతగా ఉన్నా కూడా "శివము" - మంగళకరమైనటువంటి పనులే మీరు చేయండి. ఇంకోళ్ళకి హాని కలగటానికి పనికివచ్చే పనులు చేయటానికి ప్రయత్నించకండి. అని అంటూ-



"గాయత్రీత్వం వశిష్టశాపవిముక్తాద్భవ"

అంటే వశిష్టుడి యొక్క శాపం నుంచి మీరు విముక్తం చెయ్యాలి గాయత్రిని అంటే- మీరు ఈ మానసిక స్థితిని పొందండి. దాంతర్వాత మూడవది విశ్వామిత్రుని శాపం.

"ఓం విశ్వామిత్ర శాపవిమోచన మంత్రస్య, విశ్వామిత్ర ఋషిః

అనుష్టుప్ ఛందః అద్యదేవతా, విశ్వామిత్రశాప విమోచనే వినియోగః."-

విశ్వామిత్రుని శాపవిమోచనం ఎక్కువగా నేనేం చెప్పఖ్ఖరలేదు. విశ్వామిత్రుడు- అంటే ఏంటి? ప్రపంచం అంతా మన యొక్క మిత్రులే. విశ్వచేతనత్వము (Universal consciousness). ఒకే ప్రపంచం, ఒకే మతం, ఒకే భాషగా కలిసిమెలసి ఉండగలిగేటటువంటి మానసికస్థితి కలిగి నటువంటి వాళ్ళుకూడా, విశ్వామిత్రుని శాపవిమోచనం కోసం చదవవలసినటువంటి మంత్రము.

**"ఓం అహోదేవి మహాదేవి దివ్యే సంధ్యేసరస్వతి**
**అజరే అమరేచైవ బ్రహ్మయోని ర్నమోస్తుతే**
**గాయత్రి త్వం విశ్వామిత్ర శాపాద్విముక్తా భవ"-**

**అందుచేత ఈ మూడు శాపోద్ధారణ మంత్రాలు మనం అప్పుడప్పుడు అయినా కనీసం వారానికి ఒక్కసారి అయినా చదువుకుంటూ ఉంటే గాయత్రీ మంత్రశక్తి మనలో దిగుతున్నప్పుడు, మంత్రజపం వల్ల మీ శరీరంలో కదలికలు ఏర్పడినపుడు, ఆకదలికలు సవ్యమైనటువంటి మార్గంలో వృధా (వేస్ట్)కాకుండా ఉండాలి అంటే**

"సృజనాత్మకమైనటువంటి, పరిపాలనాత్మకమైనటువంటి, మంగళకరమైన టువంటి, ప్రపంచం అంతా కూడా మిత్రత్వాన్ని తెచ్చేటటువంటి" వ్యక్తులు గా మనం మారతాము. అది ఈ శాపోద్ధారణ వెనకాతల ఉన్నటువంటి రహస్యము. తర్వాత గాయత్రీ రామాయణానికి వెడదాం. కొంచెంగప్ ఇచ్చి వెళదాం. దాంతో గాయత్రి శాపోద్ధరణ మంత్రోలు పూర్తవుతాయి.

వేదాలను, గాయత్రీ మంత్రాలను పాటిస్తూ ఏ విధంగా జీవించాలి? నిజంగా **ఆచరణాత్మకంగా అడుగుఅడుగునా గాయత్రీ మంత్రజీవితం ఎలా ఉంటుందో తెలిపేదే "రామయణము"**

వాల్మీకి రామాయణాన్ని, దశరథుడి పుత్రుడు అయినటువంటి 'రాముడు' చరిత్ర రాయటానికి మాత్రమే యత్నించలేదు. ఆ చరిత్ర వల్ల గాయత్రీ మంత్ర సాధకుడు ఎలా జీవించాలి? ఆ సవితా తేజస్సులో రావణాసురుడుని ఎలా చంపాలి? అన్నది కూడ చెప్పాడు. **"ఆదిత్యహృదయం" అన్నా "గాయత్రీ హృదయం" అన్నా ఒకటే.** ఎందుచేత? **ఆదిత్యుడే గాయత్రి** కనుక. ఇక్ష్వాకు వంశపు రాజులందరూ సూర్యోపాసకులు. కాని ఆ సూర్యోపాసకులలో దశరథుడు ఒకొక్క ఇంద్రియము ఒకొక్క రథంగా మలచుకొని, ఇంద్రియములను ఒకేసారి పది రథాలుగా నడపగలగటం. ఏకరథి, ద్విరథి, మహారథి.. మహాభారతంలో చదువుతాం.

(మహారథి అంటే - మహా - స్థాయిలో ఉండి 'అ సంఖ్యా'కమైనటువంటి - (వివరణ మనం తర్వాత ఆలోచించుకుందాం.) దాశరథి - దశరథుడి యొక్క పుత్రుడు. అంటే ఏంటి అన్నమాట? పది ఇంద్రియముల యొక్క సమన్వితమైనటువంటి స్వరూపం. ఇందాక నేను చెప్పినట్టే. మనం త్రిపదాకాదు. సామాన్యుని వాక్కువేరుగా ఉంటుంది. మనస్సు వేరుగా ఉంటుంది. ఆచరణ వేరుగా ఉంటుంది. మనస్సు ఏం చెపుతుంది? గాయత్రీ మంత్రం ఓ మూడుగంటలు చేస్తే అద్భుతంగా ఉంటుంది కూర్చుందాం అంటుంది. వాక్కు రూపంలో వచ్చే సరికల్లా అసలు మూడుగంటలా... వద్దు ఒకగంట. ఫిల్టర్ అయ్యింది. మూడుగంటలు బదులు, వాక్కుఏం వచ్చింది? ఒకగంట అని. కూర్చున్నారు. "ప్చ్... ఇవాళ అష్టమో, షష్టో తిథి బాగాలేదు. లేకపోతే జపం చేసేసుకుందును గాని తిథి చూసి చేద్దాం. లేచిపోతాం." మనస్సులొంగలేదు. ఏమయ్యింది అక్కడ? మనస్సు, వాక్కు, ఆచరణలకి అభిప్రాయము (Will) కుదరలేదు. రామతత్వము, గాయత్రీమంత్ర తత్వం ఏంచెపుతుందీ అంటే పది ఇంద్రియములకు సమన్వయము (Link) కుదరాలి. ఇటు కర్మకి అటు జ్ఞానానికి. ఈ రెంటికి మధ్య సమన్వయము కుదరాలి. ఆ ఆ సమన్వయమునకి వెనకాతల సావిత్రి - ఆద్యశక్తి అనేటటువంటి దైవీశక్తులతో సంబంధము (Link) పెట్టుకోవాలి. లేనిచో పదియే మిగులుతాయి మన దగ్గర, జంటలు. అందుచేత ఈ విధమైనటువంటి దాశరథీ తత్వము - ఐదు జ్ఞానేంద్రియములు + ఐదు కర్మేంద్రియములను ముందు ఉపయోగించటం నేర్చుకోవాలి. ఉపయోగించటం నేర్చుకోవటమే కాకుండా-ఆ



ఉపయోగించు కున్నటు వంటి ఇంద్రియాలను మనకి కావలసిన డైరెక్షన్(దిశ)లో పంపించగలగాలి. ఆ కావలసినటువంటి డైరెక్షన్ ఎలా ఇవ్వాలి అన్నది కూడా మనం గాయత్రీ మంత్రంలో చదువుకున్నాం. ఇదంతా గాయత్రీ మంత్రంలోని ఇరువదినాలుగు శక్తులలో భాగాలే కాని ఏ జ్ఞానేంద్రియానికి ఏ కర్మేంద్రియానికి ఏ విధమైనటువంటి సంబంధము (Link) పెట్టుకొని, సాధనలు చెయ్యాలో, ఆ విధమైనటువంటి సాధనలు చెయ్యటం వల్ల.

**పరా, పశ్యంతి, మధ్యమాస్థితిలో ఉన్నటువంటి కౌసల్య, సుమిత్ర, కైకేయి. పిల్లలు లేరు వాళ్ళకి అంటే వైఖరీస్థితిలో ఏం లేదు. వాక్కు అంతా ఎక్కడ ఉంది?**

పశ్యంతీ స్థితిలోని వాక్కు అసలు మనకి వినిపించదు. మధ్యమా స్థితిలో ఉన్నటువంటి వాక్కు మనకసలు వినిపించదు. 'పరా' స్థితిలో ఉన్నటువంటి వాక్కు మనకి అసలు వినిపించదు. ఏమన్నా వినిపిస్తే ఏ వాక్కు వినిపిస్తుందీ? స్థూల జగత్తులో వైఖరీవాక్కు మాత్రమే వినిపిస్తుంది. ఆ వైఖరీవాక్కు దిగలేదు దశరథుడుకి. ఇంద్రియముల మధ్యసంపూర్ణ సమన్వయము కుదరలేదు. కుదరాలి అంటే ఏకర్మ చెయ్యాలి? యజ్ఞకర్మ చెయ్యాలి. పై మూడు వాక్కులు యుజుర్వేద ఆధారంతో, సూర్యకిరణముల యొక్క ప్రభావాన్ని తెలుసుకుంటూ ఏ పదార్థాన్ని ఆహుతులుగా వేస్తే ఏవిధమైనటు వంటి మేఘాలు ఏర్పడతాయి? ఆ మేఘాలు తిరిగి ఏవిధమైనటువంటి వర్షంగా పడుతుంది (అని కదా మనము చదువుకున్నాం. గాయత్రీ హృదయంలో) అనే దాని గురించి సంపూర్ణ అవగాహన ఉండి యజ్ఞం చేసినటువంటి వాడికి 'పరా' స్థాయి నుంచి క్రిందికి **దిగినటువంటి దేవత్వం- 'రామ' శరీరధారిగా భౌతిక జగత్తులోకి దిగుతాడు. ఆ భౌతికజగత్తులోకి దిగేటటువంటి మొత్తం ప్రక్రియ ఇరువదినాలుగు శ్లోకాలలో చెప్పాడు. దాన్నే మనం "గాయత్రీ రామాయణం" అంటాం.**

ఇంక ఈ గాయత్రి రామాయణాన్ని వివరించటానికి వాల్మీకి ఒకొక్క శ్లోకానికి వెయ్యి (1000) శ్లోకాలు వివరణగా రాశాడు, అందుచేత 24 శ్లోకాలకి, 24,000 శ్లోకాలతో రాశాడు రామాయణాన్ని. ప్రతీ 1000 శ్లోకాల తర్వాత "గాయత్రీ మంత్రాక్షరంతో మొదలయ్యేటటువంటి ఒక శ్లోకాన్ని పెట్టాడు. దాన్నే "సంపుటీకరణం" అంటాం మంత్రవిద్యలో. అందుచేత ప్రతీ 1000 శ్లోకాల తర్వాత ఏం చేశాడన్నమాట? గాయత్రీ మంత్రాక్షరములతో దానిని పొదిగాడు - రామాయణాన్ని.

అందుచేత మొత్తం రామాయణం చుట్టూరా ఏ శక్తి ఆవరించుకుని ఉందీ అంటే- "గాయత్రీ శక్తి"- ఆవరించుకుని ఉంది. ఆ గాయత్రీశక్తి ఆవరించుకుని ఉన్నా కాలగర్భంలో రామాయణం యొక్క గాయత్రీసాధనా పరంగా, విశేషం తెలియకపోవటం వల్ల కొన్ని శ్లోకాలలో గందరగోళం ఏర్పడింది. కొన్ని శ్లోకాలు నచ్చలేదు అనుకోండి ఎవరికయినా. ఇవి రాముడు చెప్పలేదు, ఇది అలా ఉండదు, ... అని నచ్చిన శ్లోకాలు పెట్టడం, నచ్చని శ్లోకాలు తొలగించటం జరిగింది. ఈ జరగటం వల్ల ఏమయ్యిందీ అంటే, ఈనాడు మనకి లభిస్తున్నటువంటి రామాయణంలో ఖచ్చితంగా 24,000 శ్లోకాలు లభించటం లేదు. అంతేకాకుండా గాయత్రీ రామాయణంలోని గాయత్రీ మంత్రాక్షరంతో మొదలుపెట్టేటటువంటి (correct) సరిమైన 1000 శ్లోకాలకి మధ్య "సంపుటీకరణం" కూడా చెందటం లేదు. ఎప్పుడైనా, ఎవరైనా పండితుడు విశేషమైనటువంటి శ్రమచేసి లభిస్తున్నటువంటి రామాయణాలన్నింటిని, సంస్కృతంలో ఉన్నటువంటి మూలగ్రంథములనన్నింటినీ కూడా అధ్యయనంచేసి దాన్ని వ్యవస్థీకరించగలిగితే అదో అద్భుతమైనటువంటి సేవ అవుతుంది. కాని అది ఒక వ్యక్తితో రెండు, మూడు రోజులలో అయ్యే పనికాదు. కొంతమంది మహాపండితులు కేవలం ఇదే లక్ష్యాన్ని పెట్టుకుని ఓ పది, పదిహేను సం॥ల పాటు నిరంతరం శ్రమిస్తే "వాల్మీకి' 'వ్రాసి నటువంటి గాయత్రీమంత్రముతో సంపుటీకరణం చెందినటువంటి - గాయత్రీ రామాయణాన్ని - విపులమైనటువంటి రామాయణంగా మనం చూడగలుగుతాం (అని ఆశిస్తూ గాయత్రీ రామాయణాన్ని మొదలు పెడదాం.)



## నిరంతర గురుఅనుగ్రహ సాధనా శిబిరము, గుంటూరు
## ప్రసంగము : తేదీ 06-9-98

ఓం......
ఓం......
ఓం......
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం ఏన తస్మై శ్రీ గురవేనమః ॥
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాత బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

"తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీవాగ్విదాం వరమ్
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకేర్మని పుంగవమ్" (బాలకాండ-11)

నేను మీకు మన ఋషి సాంప్రదాయం చెప్పాను. అది ఎప్పుడూ 'డైలాగే.' ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ. మౌద్గల్యుడు, మైత్రేయి సంవాదము. నారాయణుడు, బ్రహ్మ సంవాదము. రకరకాల స్థాయిలు కలిగినటువంటి వ్యక్తుల మధ్య సంవాదము. ఇక్కడ ఎవరి మధ్య సంవాదం జరుగుతోంది.?

## నారదుడు - వాల్మీకి

నారదుడికి మూడు విశేషాలు చెప్పారు అక్కడ. "తపస్స్వాధ్యాయ నిరతం, తపస్వీ, వాగ్విదామ్ వరమ్". తపస్సు, స్వాధ్యాయ నిరతం - నారదుడికి ఇచ్చినటువంటి రెండు విశేషణాలు. నారదుడు ఋషి - (ఋషేనా?) దేవర్షి. అంటే ఋషి, ఋషి నుంచి మహర్షి, మహర్షినుంచి రాజర్షి, రాజర్షినుంచి బ్రహ్మర్షి, బ్రహ్మర్షినుంచి 'దేవర్షి' స్థాయికి వెళ్ళినటువంటి వాడికి ఇచ్చినటువంటి (Adjectives) 'విశేషణములు' చూస్తే "తపస్స్వాధ్యాయనిరతం"

నిరంతరము - ఒక రోజుకాదు, రెండు రోజులుకాదు - ప్రతిరోజూ ఆయనరెండు పనులు చేస్తూవుంటాడు. తపస్సు, స్వాధ్యాయం. మనలాగే నిరంతరం ఎక్కడా బ్రేక్ లేకుండా ఏ విధమైనటువంటి అనుమానం, అవరోధం లేకుండా నిరంతరమూ మనము ఎలాగైతే తపస్సు,స్వాధ్యాయం చేసుకుంటున్నామో, అలాగ.

తపస్సు ఎలా చెయ్యాలి,నిరంతరం? (ఇన్నాళ్ళు మనం "గాయత్రీ" గురించి చదువుకున్నాం. దాదాపుగా (Almost) వారం రోజులు అయినట్టుంది. లాస్ట్ సన్‌డే (ఆదివారం) మొదలుపెట్టాం ఇదే టైముకి సడన్‌గా. ఇప్పుడు మనం హిమాలయాలకి వెళ్ళిపోదాం తపస్సు చెయ్యటానికి అన్నాననుకోండి. కొంతమంది ధైర్యంగా వచ్చేస్తాం అంటారు. అంటే వాళ్ళ ధైర్యం ఏంటంటే - మాష్టారు అంటారుగాని వస్తారా? కాని నిజంగా వెళితే తపస్సు చేద్దామని, నేను ఏమీ ప్రణాళిక ఇవ్వకుండా (వెళ్ళాంమనం) ఓ 10రోజులు హిమాలయాలలో తపస్సు చేసుకువద్దాం అంటే ఎలాచేస్తారు? అది తపస్సు అవుతుందా? అవదు.తపస్సు అనేది ఋషిత్వానికి Starting Point (మొదలు), Ending Point (చివర) కూడా. తపస్సు అనేది ఒక నిరంతర ప్రక్రియ అందుచేత ఒక రోజు ఉండి, చేసి, ఒకరోజు మానేసేది కాదు,(విద్య) "ఎడ్యుకేషన్" వాటిలాగ ఒక నిరంతరమైనటువంటి ప్రక్రియ. ఆప్రక్రియ ఎప్పుడు మీరు తగ్గించుకున్నా మళ్ళా అప్పుడు మీస్థాయి తగ్గిపోతుంది. అందుచేత 'తపస్సుకి' రెండు చేతులు కావాలన్నాం. రెండు **ఆయుధాలు** - (1) శ్రద్ధ, (2) విశ్వాసం.

శ్రద్ధ :- **లక్ష్యం**- మరి మీరు తపస్సంటున్నారు. ఏలక్ష్యంతో తపస్సు చెయ్యబోతున్నారో నాకు చెప్పలేదు. తపస్సు 'చెయ్యాలనిచేస్తే' అర్థం ఉందా దానికి?



దాన్నే మంటాం అంటే "మార్నింగ్ వాక్" అంటాం. కాని దానికీ ఓ లక్ష్యం ఉంది Health(ఆరోగ్యము) విషయంలో. అంటే Health కావాలని కూడా ఆలోచించకుండా నడిచేనడక - అంటే సిగిరెట్టు తాగుతూ, మధ్యలో పానీయాలు సేవించుకుంటూ నడిచాం అనుకో - అప్పుడు హెల్త్ గ్యారెంటీగా రాదు కనుక. అలాంటి నడక అనుకుందాం. అది తపస్సు అవదు. ఎందుచేత తపస్సు అవదు? **లక్ష్యం లేదు కనుక.** మరి మనం ఇప్పుడు హిమాలయాలకి వెళ్ళిపోయి ఏలక్ష్యంతో తపస్సు చేద్దామో చెప్పండి. అది మీ లక్ష్యం అవ్వాలి. పుస్తకంలో "శ్రీరామ శర్మ ఆచార్య" చెప్పాడు గనుక చేస్తాను, వాడెవడో చెప్పాడు కనుక చేస్తాను అంటే ఒప్పుకోను. మీకేంకావాలి?

గ్యారెంటీగా మొట్టమొదట హిమాలయాలకు వెళ్ళగానే మీకు కావలసింది ఏంటంటే ""హీటరు". హీటర్ కోసం తపస్సు చేస్తారు. రెండవది, భోజనం కోసం తపస్సు చేస్తారు. అవి ఎక్కడ దొరుకుతాయి? ఆతపస్సులు మళ్ళా నేను ఒప్పుకోను.

ఇది ఎందుకు చెప్పాను అంటే - **లక్ష్యరహితమైనటువంటి జీవితాలు** మనవి. **లక్ష్యమని అడిగితే ఇదీ నాలక్ష్యం అని చెప్పలేకుండా ఉన్నాం.** ఎందుకు మనం చెప్పలేకుండా ఉన్నాం? ఎందుకు మనకు ఏవిధమైనటువంటి లక్ష్యమూలేదు? ఆ లక్ష్యహీనమైన జీవితాలవలెనే మన జీవితాలలో ఆనందమూ, శాంతీలేవు. **లక్ష్యం ఉంటే ఎప్పుడూ శాంతి ఉంటుంది.** ఇందాక నేను, రామసుబ్బయ్య వెళ్ళి వస్తున్నాం డాక్టర్ దగ్గరికి. వర్షం కురుస్తుంది. వర్షం చినుకులు పడుతున్నాయని మేం పరిగెట్టాం షెల్టర్ (Shelter) కోసం. కాని ఆ సినిమా హాలులో ఒక్కళ్ళూ కదలలే. కనీసం ఒక్కడైనా కదల్లే! అద్భుతమైనటువంటి లక్ష్యసాధన. అదే తపస్సంటే. ఒక్కడూ కదలలే. ఎండాకాలంలో కూడా కదలడు. **లక్ష్యం పట్టుకోండి ముందు.** అందుకు "తపస్స్వాధ్యానిరతం" - ఇది ఉండాలిముందు. ఏంటి? లక్ష్యం ఉండాలి. ఆ లక్ష్యం కోసం తపన ఉండాలి.

ఆ తపస్సుకు కావలసినటువంటి స్వాధ్యాయం ఉండాలి. అది "దేవర్షి" కే తప్పలేదు. ఇంక మనకి ఎక్కడ తప్పుతుంది? "దేవర్షి" స్థాయిలో ఉన్నటువంటి నారదుడికే తప్పలేదు. అది లేకుండా కుదరదు . కానీ స్వాధ్యాయం అంటే "మేం చేస్తూనే ఉన్నాం మాష్టారు. భగవద్గీత చదువుతున్నాం. గాయత్రీ హృదయం, గాయత్రీ

రామాయణం చదువు తున్నాం. గాయత్రీ -- అమ్మోమిగతా వాళ్ళు అసలు ఆపేర్లు కూడా వినలేదు మాష్టారు, మాకు పేర్లు తెలిశాయి (అని అంటున్నారు)". అవి ఎంత గొప్పదైనా మీకు లక్ష్యం లేకపోతే అది అంతా వేస్టే (దండుగే). అంతా వేస్టే. ఎందుకు?

అది అర్థం చేసుకోండి ముందు, ఎందుకు మనకు అధ్యాత్మిక సాధనలో అభిరుచి కలగటం లేదు, ఎందుకు ఆధ్యాత్మిక సాధకులని చూస్తే అంత ప్రేమో మనుష్యులకి. "నాయనా చెడిపోతావ్ వచ్చేయ్" అంటాడు, మంత్రం జోలికి పిల్లవాడు వెళ్ళాడంటే. (Tension) (అణుచుకొనియుండు మనస్తాపము). నేను ఎప్పుడూ ఓ ఉదాహరణ చెపుతూఉంటాను. మాకాలేజీలో ప్రహ్లాద చరిత్రమీద రీసెర్చ్ చేస్తూన్నటువంటి ఒక వ్యక్తి నాదగ్గరకొచ్చి కళ్ళంట నీళ్ళు పెట్టుకొని- "మాష్టారూ ఎంత అన్యాయం? చిన్న కుర్రాడు. నారాయణ, నారాయణ అని భజన చేస్తూంటే ఆ తండ్రి, ఆరాక్షసుడు, దుర్మార్గుడు (ఇంకా ఏవేవో నాకు తెలీదు, అద్భుతమైనటువంటి పదజాలం ఉపయోగించాడు, కొడుకును నానా హింసపెట్టాడు" అని నాముందు వాపోయాడు. దానికి నేను "మీఅబ్బాయి ఏం చేస్తున్నాడు?" అడిగాను. ఇంజనీరింగ్ కాలేజీలోనో ఎక్కడో చేర్పించాట్ట. "మానిపించేయి వాడిని, నారాయణ, నారాయణ అనిపించు. నీకు తెలియకపోతే ఎలా అనిపించాలో నేను బాధ్యత తీసుకుంటాను ట్రైయినింగ్ ఇస్తాను ఏంవుంది సినిమాలుచూస్తే? "నారాయణ నారాయణ" అంటం అలవాటు అయిపోతుంది ఆ విశేషమైనటువంటి ఉచ్చారణతో". అన్నా నేను. "ఒప్పుకోం మాష్టార్యూ, మావాడు ఇంజనీరింగ్ అవ్వాల్సిందే" పట్టుబట్టాడు.

ఇలా ఉంటుంది మన మానసికస్థితి.

మీకు దేని మీద తీపి ఉంది- నారాయణ, నారాయణ అనటం మీద. ఇంజనీర్ అవ్వటం మీద. డాక్టర్ అవ్వటం మీద. ప్రమోషన్ మీద, అమ్మాయిల పెళ్ళిళ్ళమీద, అబ్బాయిల ఉద్యోగాల మీద? అది అర్థం చేసుకోండి. తపస్సు - **తపస్సు చేయ్యాలీ అంటే మీకు లక్ష్యం ఉండాలి.** అసలు మీరు ఏలక్ష్యం కోసం అయితే తపస్సు చెయ్యబోతున్నారో? ఏలక్ష్యం కోసం ముందు మొదలెట్టమన్నాను నేను? మీరు ఖంగారు పడకుండా మొదట ఒక లక్ష్యం పెట్టుకోండి. "**ప్రకృతి మనల్ని ఏపరిస్థితుల్లో ఉంచిందో, ఆపరిస్థితుల్లో ఏవిధమైనటువంటి మానసికమైనటువంటి వ్యగ్రత లేకుండా,**



**ఒక చిన్మయ అవస్థలో ఒక శాంతి పూర్ణమైనటువంటి అవస్థలో నేను జీవిస్తాను.** (No complaints) (**ఫిర్యాదులు లేవు.అదీ తపస్సు**). కంప్లెయింట్స్ ఉండకూడదు. గాయత్రీ వల్ల లాభం వచ్చింది. ఆనందం ఉండకూడదు. గాయత్రీ చేయటం వల్ల దుఃఖం వచ్చింది, దుఃఖం ఉండకూడదు. తపస్సు అంటే అది. 'సుఖ దుఃఖే సమేకృత్వాలాభా లాభౌ జయాజయౌ'ఏంటి మనలక్ష్యం ఇప్పుడు? రోజూ ప్రొద్దున్న నిద్ర లేచాను. రాత్రి నేను చనిపోతున్నాను. మెలుకువగా ఉన్నటువంటి ఈ కొలది గంటలు- మనం లేచేదే 7.30 కో ఎప్పుడో, పాలవాడు రావడం లేటవుతుంది. పని మనిషి రావటం లేటవుతుంది. గిన్నెలు తోమకపోతే పాలు వెచ్చపెట్టలేం. పాలు వెచ్చపెట్టకపోతే కాఫీ ఉండదు. ఇవంతా తయారయ్యే సరికి తొమ్మిది. తొమ్మిది అయ్యాక మరి ఆఫీస్‌కి వెళ్ళాలి. డ్రస్ చేసుకోవాలి. ఏడ్రస్? ఏదో బటన్ ఉండదు. అది ఉంటే ఇది ఉండదు. ఇది ఉంటే అది ఉండదు. ఇల్లంతా గల్లంతుచేసి, పీకి పందిరి వేసి, అతి కష్టం మీద ఇంట్లో వాళ్ళందరిని ఎంత ఆనందమయస్థితిలో ఉంచగలమో! అంటే ఏంటి? రివర్స్ గేర్‌లో- వాళ్ళని ఏడిపించి పిల్లల్ని ఏడిపించి వీళ్ళందర్నీ ఏడిపించేసి. ఎందుకు? వాళ్ళకి నేర్పుతున్నామన్నమాట మనం- సాధన- **దుఃఖానికి అతీతంగా ఎలా ఉండాలీ** అని. బయలు దేరాడు ఆఫీసుకి. ఆఫీసుకి వెళ్ళి ఆఫీసర్‌నో కొలీగ్‌నో ఏడిపించాలి. ఏడిపించిన తర్వాత మళ్ళా ఇంటికి రావాలి. పని చేయకూడదు. ఇలాంటి గందరగోళమైనటువంటి పరిస్థితుల్లో కూడా నువ్వు - ప్రకృతి నిన్ను ఎక్కడ **ఉంచిందో** అక్కడ- మనస్ఫూర్తిగా హండ్రెడ్ పర్సంట్ (నూటికి నూరు శాతం) బాధ్యతతో జీవించగలగటం తపస్సు. అదే లక్ష్యం పెట్టుకోండి. మళ్ళా అడక్కండి లక్ష్యం ఏంటని. మా లక్ష్యం ఇదే. గాయత్రీ ఉపాసకుడికి మొట్టమొదటి లక్ష్యం ఇదే. No asking (అడగటాలు లేవు), No comments (వ్యాఖ్యానాలు లేవు.) ఎక్కడ ఎలా ఉంటే అలాఒప్పుకోవాలి. అందుకే ప్రహ్లాదుడు గొప్ప. "కొండమీదకి ఎక్కితోసేస్తావా? నిప్పుల్లో పడేస్తావా? పడేయ్! ఏనుగులతో తొక్కిస్తావా? తొక్కించు. విషం తాగమంటావా? తాగేస్తా". అదొక్కటే మనం కొంచెం కొంచెం చేయగలుగుతున్నాం. విషం సిగిరెట్ల రూపంలో ఏవిధమైనటువంటి బాధలేకుండా ఎటొచ్చి- ఆకాలకూటవిషాన్ని మనం తాగలేక పోవచ్చుగానీ- ప్రహ్లాద స్థాయిలో కొంత భాగాన్ని మాత్రం చాలాబాగా సాధన

చేసుకుంటున్నాం. తపస్సు. అందులో అగ్నికూడా ఉంటుంది అక్కడ. కళ్ళంట నీళ్ళు అవీ వస్తూంటాయి. ఒక్కోసారి తపన కూడా బాగానే వుంటుంది. సిగరెట్టు దొరక్కపోతే అదీ తపస్సే కానీ ఆతపస్సు వద్దు మనకు. "మాష్టారు చెప్పారు. కావాలంటే టేప్‌లో వినండి" అంటే ఇది కూడా వినిపిస్తాను నేను. ఇదితపస్సుకాదు. ఏవిధమైనటువంటి ఇంద్రియలోలత్వానికీ బానిస కాకుండా తరువాతిస్థితి (Next condition) ఉండ కూడదు. ఒక చిన్న అలవాటు మానుకోలేనివాళ్ళు, మీరు ఋషులు ఏమవుతారు. అనవసరమైన ప్రగల్భాల జోలికి మనం వెళ్ళే ముందు ఇది ప్రాక్టీస్ చేద్దాం. నవరాత్రికి ముందు మీకు ఏవైనా వ్యసనాలు ఉంటే, ఖచ్చితంగా దాన్ని మానేయ్యాలి. ఏక్షణం నుంచి? రేపటినుంచి కాదు. ఈ క్షణంనుంచీ, అది ముందు. అదీ తపస్సు అవుతుంది. "ఇంక చూసుకోండి అది మానెయ్యమన్నారు మాష్టారు. అనవసరంగా ఈరోజు వచ్చాను. నిన్న మొన్న అసలు ఇవి చెప్పలేదట, వ్యసనాలు అవి మానెయ్యమని. అప్పుడు వెళ్ళుంటే పోయుండేది. ఇప్పుడు నేను ఏం చేయాలి?" ఇదీ ఒక తపస్సే. కానీ ఈ తపస్సు ఒప్పుకోను. అర్థం అయింది కదా!

1. **ప్రకృతికి అనుగుణ్యంగా మనం ఎక్కడ ఉన్నామో అక్కడ ఏవిధమైనటువంటి కంప్లైయింట్ (ఫిర్యాదు)లేకుండా, సుఖంగా ఉన్నా దుఃఖంగా ఉన్నా, జీవించటం ఏవిధమైనటువంటి కోరికలు లేకుండా జీవించటం, ఇంద్రియాలకు బానిసత్వం కాకుండా జీవించటం - ఇదీ తపస్సు యొక్క మొదటి మెట్టు.** స్వాధ్యాయం అంటే పుస్తకం చదవటం ఒకటి. ఎటువంటి వాళ్ళ పుస్తకాలు చదవాలి. ఆధ్యాత్మిక స్థాయిలో ఉన్నతమైనటువంటి స్థితికి వెళ్ళినటువంటి వాళ్ళు వ్రాసినటువంటి పుస్తకం చదివితే. ఎవరో వ్రాసిన కామెంట్రీలు చదివితే వాడికున్న జ్ఞానమే మనకు వస్తుంది. అంచేత నోకమెంట్రీస్ డైరెక్ట్‌గా (నేరుగా) మూలానికి వెళ్ళటం. మన అదృష్టవశాత్తు అవి సంస్కృతంలో ఉన్నాయి. అంచేత అర్థం కావు. అర్థంకావు గనక ఆచరణలో పెట్టం. మనతప్పుకాదు. అవి ఎంచేత సంస్కృతంలో ఉన్నాయి? అంచేత ఆ తప్పు సవరించటానికి ఏంచేస్తాం. అంటే వ్యాఖ్యనాలు చదవద్దు అన్నాను గానీ దాని యొక్క ప్రతి పదార్థం ఇస్తాడు. తాత్పర్యం. ఇంకా ఏమంటాం దాన్ని. ప్రతి పదార్థం సంస్కృతం మాట- దానికి తెలుగు అర్థం అది చదువుకోండి. అవి చదువుకొని ఆ శ్లోకం ఏం చెప్తుంది అదేగా ఇప్పుడు మనం చేస్తున్నది. గత ఎనిమిది రోజులనుండి మనం చేస్తున్నటువంటిది



స్వాధ్యాయమే కానీ అది స్వాధ్యాయం ఎలా అవుతుందంటే పుస్తకంలో చదివితే కాదు. పుస్తకంలో **చదివిందానిమీద అధ్యయనం చేసుకోవాలి.** ఈ శరీరమే ఒక ప్రయోగశాల, మీకొక్కొలే ఒక ప్రయోగశాల, మీ మనస్సే ఒక ప్రయోగశాల, Experiment (ప్రయోగము) చెయ్యండి. ఎంత అద్భుతమైనటువంటి రిజల్ట్స్ (ఫలితాలు)వస్తాయో. కొంత మందికి కొత్త వంటకాలు ఏవైనా పేపర్‌లో చదివి ప్రయోగం చేసి ఇతరుల మీద ప్రయోగించటం అలవాటు. మీరుకూడా ఈ సాధనలో కొత్త సాధన లేవైనా కనిపిస్తే మీమీద మీరు ప్రయోగం చేసుకోండి. **మీమీద మీరు చేసుకొనేటటువంటి ప్రయోగాల్నే స్వాధ్యాయం అన్నాడు.** నారదుడికి ఈ లక్షణాలు ఉన్నాయి. 'తపస్స్వాధ్యాయనిరతం' - నిరంతరం ప్రయోగాలు చేస్తూనే ఉంటాడు. చాలాజాగ్రత్తగా గమనిస్తూ ఉంటాడు. ఎంత ఆనందంగా గమనిస్తాడో చూశారుగదా! టి.వి. సీరియల్ "శ్రీకృష్ణలో", ఎంత ఆనందమో. అసలు అంతా గమనిస్తూ ఉంటాడు. ఏం జరిగినా ఫరవాలేదు అతనికి. మనం అనుకుంటూ ఉంటాం. శ్రీకృష్ణ పార్టీ అనుకుంటాం. ఆయన ఎవరి పార్టీకాడు. ఇటు శ్రీకృష్ణుడికి చెప్పేస్తూ ఉంటాడు. నాయనా బలరాముడిని చూస్కో' అని. అటువాడికీ చెప్తాడు, 'నాయనా నువ్వుగంగలో దిగబోతున్నావు జాగ్రత్త' అని. "సుఃఖ దుఃఖే సమేకృత్వా లాభాలాభౌ జయజయౌ", ఎవడు గెలిచినా ఒకటే. ఎవడు గెలవకపోయినా ఒకటే. కానీ తనుమాత్రం నిరంతరం ఏం చేస్తూ ఉంటాడు? **తపస్సు, స్వాధ్యాయం.** మీ తపస్సు, మీ తపస్సు ఏంటి? ప్రకృతికి అనుగుణ్యంగా ఏ విధమైనటువంటి కంప్లైంట్ లేకుండా ఏ విధమైనటువంటి కోరికలు లేకుండా, కళ్ళు తెరిచిన క్షణం నుంచి రాత్రి వరకు (నిద్రపోయేవరకు) చచ్చిపోయేంత వరకు. మళ్ళీ అది గుర్తుంచుకోండి- రాత్రి మీరు నిద్రపోవటం లేదు. రాత్రి మీరు ఏమవుతున్నారు? హాయిగా ఒప్పుకోండి. ఏం ఫరవాలా! అది వినకూడని మాట ఏంకాదు. మీరు ఖచ్చితంగా రాత్రి చచ్చిపోతున్నారు. 'హర్ దిన్ నయా జన్మ్ హర్ రాత్ నయీ మౌత్' . అంచేత మిమ్మల్ని ఎన్ని రోజులో నేను చేయమంటల్లా కదా? ఈ ఒక్కరోజుకి చేసేయండి మళ్ళీ రేపులేస్తారు. ఆ ఒక్కరోజుకి చస్తారు. ఆ ఒక్కరోజుకే చేసేయండి. మిమ్మల్నేం ఎక్కువసార్లు చెయ్యమంటల్లా. కేవలం ఒక్కరోజు. అదికూడా నిద్రలేచిందగ్గరనుంచి మళ్ళీ రాత్రి పడుకోబోయేవరకు. అసలు కష్టమేలేదు. ఈతపస్సు నిరంతరం చేసుకుంటూ ఉంటూ, 'వాగ్విదాం వరం'. నారదుడికి ఇంకోలక్షణం ఉంది.

**వాగ్విదాం- వాక్కు గురించి తెలుసుకున్నవాడు.** పదము, పదముయొక్క అర్థము, పదార్థము. ఈ మూడు తెలియాలి. మనం మాట్లాడుకుంటున్నాం కదా! పదార్థము- పదము యొక్క అర్థం గురించి. వాక్కు యొక్క ఆ సరస్వతీ శక్తి, వాక్కు యొక్క ఆ బ్రాహ్మీ శక్తి, సృజనాత్మకమైనటువంటి శక్తి, వాక్కు యొక్క వైష్ణవీ శక్తి, వాక్కు యొక్క దుర్గా శక్తి, వాక్కు యొక్క లయకారిణీ శక్తి. ఇది వాక్కు గురించి తెలుసున్న వాళ్ళకి తెలుస్తుంది. అందువల్లనే వాళ్ళు శాపానుగ్రహ సమర్థులవుతారు, ఋషులు. కానీ మహానుభావులు నారదుడుంగారు ఎవరు? వాగ్విదాం వరం. నిపుణుడు (Expert) అందులో. వాగ్విదాం, వాక్కును గురించి తెలుసున్న వాళ్ళలోకి గూడా అలాంటి నారదుణ్ణి వాల్మీకి అడిగాడు. మళ్ళీ మామూలు వాల్మీకి అడిగితే సరిపోదు. దానికిముందు విశేషణము (adjective) ఉంది. ఎవరది 'వాల్మీకేనిపుంగర్ముంవం' మౌనంగా ఉన్నవాళ్ళల్లో నిపుణుడు (Expert). మీరేదైనా ఒక ప్రశ్న అడిగారనుకోండి. దానికి జవాబు వింటేకదా! మీకేదైనా తెలిసేది. మనం మౌనంగా ఉన్నాం అనుకుంటాం. కానీ మీ మనస్సు ఎక్కడో ఉంటుంది. మీరు చాలాసార్లు చూడండి, చెప్తున్న దానిమీద మీ మనస్సు ఉండదు. మీ మనస్సు ఇంకోచోట ఎక్కడో ఉంటుంది. మీరు మౌనంగా లేరు. అంచేత వాల్మీకి ఎలాంటి వాడు? ప్రశ్న అడిగాడు. ప్రశ్న అడిగిన తర్వాత మౌనంగా ఉండగలిగే వాళ్ళలో పుంగవం. శ్రేష్టుడు. ఈ కాంబినేషన్ జరిగినపుడు గాయత్రీ రామాయణం జరుగుతుంది. మరి ఈ కాంబినేషన్ ఎలా? మన దగ్గరికి ఎలా వస్తుంది. నారదుడు మన దగ్గరికి ఎలావస్తాడు? అంటే మనం "వాల్మీకి" అయితే "నారదుడు" ఆటోమాటిక్ గా వస్తాడు. అంతేకదా! బొమ్మ బొరుసు ఉంది నాణానికి. నాణెంలో బొమ్మ బొరుసులో ఒకటి మీ వైపు ఉందనుకోండి. ఖచ్చితంగా రెండవవైపు ఏముంటుంది. అంచేత మీరు వాల్మీకి అయిపోయారనుకోండి. రెండవవైపు ఎవడుంటాడు, అంతేకదా? దాన్ని వేరు చేయలేం మనం. గురుశిష్య సంబంధం ఆధ్యాత్మికతలో ఎప్పుడూ గూడా ఒకటే. నరనారాయణులను వేరు చేయలేరు మీరు. గురుశిష్యుల్ని మీరు వేరు చేయలేరు. అంచేత మీరు మౌనంగా ఉండగల్గితే వాల్మీకి రామాయణంలో ఉండేటటువంటి నారదుడు మీ ప్రశ్నలకి జవాబు చెప్తాడు. అంచేత మీ తపస్సులో- ఏం చెప్పాను నేను మీకు- మౌనంగా ఉండండి. మౌనంగా గనక మీరు ఉంటే 'వాగ్విదాం వరం' అనేటటువంటి ఆపోజిట్ పార్టీ మీవద్దకే వస్తుంది. సరే



అడిగాడు. అంటే, మొదటి శ్లోకంలో మీకు అర్థం అయిందికదా! తపస్సు ఎలా చెయ్యాలో చెప్పా, స్వాధ్యాయం ఎలా చేసుకోవాలో చెప్పాం. **తపస్సు, స్వాధ్యాయం చేస్తూ మీరు మౌనంగా ఉండాలి,** అని చెప్పాం. ఇప్పుడు మీకు డౌట్ (అనుమానం) రాదు కదా! హిమాలయాలలోకి వెళ్ళిపోయినా ఏం చెయ్యాలో మీరు, తపస్సు ఎలా చెయ్యాలో తరువాత (Next).

**II సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః ।**
**ఋషిభిః పూజితస్తత్రయథేంద్రో విజయే పురా ॥** బాలకాండ-20/24

'సహత్వా రాక్షసాన్ సర్వాన్ 'యజ్ఞఘ్నాన్' అంటే **యజ్ఞమును నాశనము చేసేవాళ్ళు.** అంటే ఫస్ట్‌పాయింట్. రాక్షసులు ఎవరు? రావణాసురుడు రాక్షసుడు, కుంభకర్ణుడు ఒక రాక్షసుడు, ఇంకా రాక్షసుల్ని ఎలా గుర్తిస్తాం మనం. కోరలుండాలి. హా... హ... హ అని నవ్వాలి. మామూలుగా నవ్వకూడదు. కొంచెం బొజ్జ ఉంటుంది వాళ్ళకి. అది కరెక్ట్ అవునో కాదో నాకు తెలియదు. ఇంకా, తమాషా అయిన జుట్టు, తలమీద కొమ్ములు. ఎలా గుర్తిస్తారు రాక్షసులని మీరు? ఈ శ్లోకంలో ఏం చెప్పాడో చూడండి మీరు. మళ్ళీ చదువుతాను. పట్టుకోగలరేమో? 'సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందన'. రాక్షసులకి ఒక విశేషణం పెట్టాడు. యజ్ఞఘ్నాన్-యజ్ఞమును నాశనము చేసే వాళ్ళ రాక్షసులు. ఇంక రాక్షసత్వానికి వేరే ప్రాతిపదికేం లేదు. మరి యజ్ఞము. మనలో మనమేం యజ్ఞమునాశనం చేయటంలా. కదా? అంటే యజ్ఞం చేస్తున్నాం మనం. ప్రొద్దున 3.30 గం॥, సాయంత్రం 3.30 గంట (నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరంలో ఈ యజ్ఞాలు చేస్తున్నాం) అంటే మొత్తం 7 గంటలు, అంటే ఒక్కొక్క ఋషికి ఒక్కొక్క గంట. అంతకంటే ఋషులకి ఒక్కొక్కళ్ళకి గంట గంట కావాలా ఏంటి? మరి యజ్ఞం మనం చేస్తున్నామా లేదా? చిన్న పాప, మెడలో స్టెతస్కోప్ వేసుకొని- చెవులకి కూడా తగిలించుకోదు. మెడలో వేసుకుంటుంది- మెడలో వేసుకొని వాళ్ళనాన్నగారు డాక్టర్, ఆయన స్టెతస్కోప్ వేసుకొని ఆయన గుండెల మీద పెట్టి "గ్లైకోడిన్" ఏదో చెప్తుంది. రాసి పారేస్తుంది. తాను డాక్టర్ కాదు. వాళ్ళ నాన్న కూడా అలాగే చూస్తాడు. ఎటొచ్చి చెవులో పెట్టుకుంటాడు స్టెతస్కోప్‌ని- అప్పుడు ఆయన గ్లైకోడిన్‌నో ఏదో రాస్తాడు. మనం చేసేటటువంటి యజ్ఞం ఏ విధమైన

యజ్ఞం? అది నాకు చిన్న డౌట్. అది చిన్న పిల్లలు చేస్తున్నటువంటి యజ్ఞమా? నిజంగా యజ్ఞం యొక్క మొత్తం ప్రొసీజరు (యజ్ఞ విధానము) తెలిసి చేస్తున్న వాళ్ళమా? నిజంగా మనకి యజ్ఞం యొక్క "**మొత్తం ప్రొసీజర్ తెలిసినట్లు చేసిన**"- మనం యజ్ఞం చేసినట్టా? లేక యజ్ఞఘ్నాన్ అయినట్టా? చిన్న అనుమానం, అంతే, అంతకంటే ఇంక ఏం లేదు. సరే దాన్ని పక్కన పెడదాం.

సరే, మనం నిజంగానే యజ్ఞం చేస్తున్నాం. అందులో మామూలు వ్యక్తి చెప్పినటువంటి యజ్ఞమా అది. ఈ యుగపు వశిష్టులయినటువంటి శ్రీరామశర్మ ఆచార్య చెప్పినటువంటి యజ్ఞం చేస్తూ ఉంటే- యజ్ఞఘ్నాన్ అనటానికి వీల్లేదు. అఫీషియల్ (అధికార) ముద్ర ఉందికదా! సరే, పోనీ ఇంకొకరకమైనటువంటి యజ్ఞం. యజ్ఞం ఎప్పుడూ కూడా ఒక చక్రీయక్రమం (cyclic process) లో జరుగుతూ ఉంటుంది. చక్రీయ క్రమం ఉంటుంది. యజ్ఞము ఎప్పుడూ కూడా ఒక ఆవృతిలో ఉంటుంది. సూర్యకిరణాలు భూమిమీద పడతాయి. భూమి మీద ఉన్న నీరు పైకి ఎక్కుతుంది. సూర్యకిరణాల ద్వారా పైకి ఎక్కినటువంటి నీరు, సూర్యకిరణాలు పడినటువంటి నీరూ- రెండూ ఒకటేనా? ఏంటీ తేడా? పైకెక్కినటువంటి నీరు పవిత్రమయ్యాయి. మురికిలో ఉన్నటువంటి నీరు, గంగలో ఉన్నటువంటి నీరు, సముద్రంలో ఉన్నటువంటి నీరు, మనం బట్టలు ఆరేసుకుంటే అందులో ఏముంటుంది (నీరు), అదంతా కలిసి ఉన్నటువంటి నీళ్ళు। ఇవంతా కూడా ఆ సూర్యకిరణాల వల్ల ఏమవుతాయి? పైకెక్కుతాయి. కానీ ఏ రూపంలో ఎక్కుతాయి. మురికి నీళ్ళు, గంగనీళ్ళు అన్నీ కూడా పరమ పవిత్రమైనటువంటి నీరుగా మేఘాలుగా పైకి ఎక్కుతాయి. పైకి ఎక్కాక మేమంతా పైకి ఎక్కాం గదా అని మేఘాలుగా పైనే ఉండి పోతాయా? తిరిగి క్రిందికి వస్తాయా? అవి మళ్ళీ కిందికి తిరిగి వస్తాయి, వర్షిస్తాయి కదా. ఈ సైక్లిక్ ప్రాసెస్ యజ్ఞంలో కూడా అదే జరగాలి అని చెప్తున్నాను నేను. పదార్థాలు ఆహూతులు వేశాం. ఆ ఆహూతులు సూక్ష్మీకరణ చెంది, మేఘము వలెనే సమాన **ధర్మం కల్గిన కణాలన్నీ పైకి వెళ్ళి ఏకత్రితమవుతాయి.** అవన్నీ ఏకత్రితమై అదంతాకూడా మళ్ళీ తిరిగి వర్షించాలి. అది వర్షించినప్పుడు తిరిగి ఈ యజ్ఞం పూర్తవుతుంది. ఈ యజ్ఞం అంతవరకూ కొనసాగించాలి. పూర్వకాలంలో పదిహేడు రోజులు, ఇరువది రోజులు, నలుబది రోజులు, సంవత్సరాల తరబడి - యజ్ఞాలు అందుకు జరిగేవి.



దానికి టైమ్ పీరియడ్ ఎందుకు చెప్పేవారంటే నియమము (Condition) అది. యజ్ఞం చేశాం మనం. యజ్ఞం యొక్క ప్రాతిపదిక ఏంటి? మేఘంగా మారింది. ఏ మేఘంగా? నీటి అణువలన్నీ ఒకేచోట చేరి మేఘంగా మారాయి. అంతేగా. మేఘంలో ఏమి ఉన్నాయి? నీటి అణువులు ఉన్నాయి. అంటే ఏమయ్యాయి. మేఘం అంటే సజాతీయమైన కణాలన్నీ కూడా ఒకే రకమైనటువంటి కణాలన్నీ కూడా ఒకచోట చేరతాయి. అది ప్రకృతి నియమం. 'లైక్ ఎట్రాక్ట్ లైక్' మీకు ఉదాహరణ కూడా చెప్పాను. భూమిలో ఇనుపకణాలన్నీ కూడా ఒకచోట చేరతాయి. రాగికణాలన్నీ ఒకచోట చేరతాయి. దాన్నే ఏమంటాం మనం- ఖనిజాలంటాము. ఇక్కడొక రాగి కణం, అక్కడొక రాగి కణం ఉంటే చచ్చాం అన్నమాట - మనం దాన్ని పట్టుకోవడానికి. వేరు చేయలేంగా. ఎక్కడని వేరుచేస్తాం. ఇక్కడొక రాగి కణం. అక్కడొక రాగికణం. అంటే ఖనిజాల రూపంలో (like attrcts like) అనే రూపంలో సమానధర్మం కల్గినటువంటి వ్యక్తులు కూడా ఒకచోట చేరతారు. అంతేకదా! ఇది కూడా మేఘముగా అభివృద్ధి (develop) అవుతోంది మెల్లిగా. మరి మేఘం వర్షిస్తుందో గాలివాటానికి ఎగిరి పోతుందో చూడాలి మరి. ఏర్పడ్డానికి మాత్రం ఏర్పడుతోంది. ఇక్కడకూడా సమానధర్మం అయినటువంటి, సమాన లక్షణాలు అయినటువంటి వ్యక్తులు కూడా మేఘావృతమే. కానీ మేఘం ఏమవ్వాలి? వర్షించాలి. ఎప్పుడు వర్షిస్తుంది? మేఘాలు వచ్చాయి. నీటి మేఘాలు కురవాలవి, వర్షించాలవి. ఎప్పుడు వర్షిస్తుంది? అక్కడ ఉన్నటువంటి నీటి అణువుల సంఖ్య ఒక పరిమాణాన్ని చేరుకోవాలి. దాన్నే సాంద్రత అంటాం. కారు మేఘాలంటాం చూశారా? మేఘాల రూపంలో కిందకి దిగిపోతుంది. ఎందుకు కిందికి దిగిపోతుంది? బరువు ఎక్కువైపోయి, ఆ కణాలన్నీ కూడా ఒక చోట చేరి. ఎలాంటి కణాలు? సమానధర్మం గల కణాలు. **తపస్సు అంటే అది.**

మనలో విజాతీయ ధర్మాలేవైనా ఉంటే కూడా పోగొట్టేసుకోవాలి. కలిశాం అందరం. కానీ **మనలో ఒకే రకమైన ధర్మం తక్కువగా ఉంది. విజాతీయ ధర్మాలు ఎక్కువగా ఉన్నాయి. పనికిరానటువంటి ధర్మాలు.** ఖనిజాలన్నిటిలో కూడా అదే చేస్తాం కదా! పనికిరానటువంటి ధర్మాలన్నిటినీ ఏం చేస్తాం. గాలికొలిమి (blast furnace) లో పడేస్తాం. మట్టి ముద్దను తీసికెళ్ళి కొలిమిలో పడేస్తే దెబ్బకది కరిగి రావల్సిన రూపంలో బయటికి వస్తుంది. మన తపస్సేంటి? మీరేం తపస్సు చేస్తున్నారు?

మర్చిపోకండి అది. ఏం తపస్సు చేయమన్నాం మిమ్మల్ని? అది మీరు 'రకా'మని చెప్పలేకపోతే, ఇంక ప్రాక్టీస్ ఏం చేస్తారు? మీ లక్ష్యం అది. అదీ తపస్సు. ప్రకృతినిన్ను **ఎక్కడ ఉంచిందో అంతకంటే అద్భుతమైన స్థలం మరిలేదు.** "పునర్మూషికోభవ" కథ తెలుసుకదా? మీకు తెలియదా? సరే! ఒక ఎలుక, ఎలుకకి ఏదో స్థల మహత్యం. క్షేత్రమహత్యం - ఏదో ఒక విశేషమయినటువంటి శక్తి వచ్చింది. "నువ్వు ఏదనుకుంటే అది అయిపోతుంది". పిల్లిపడింది దానిమీద. ఛత్ ఎలుకగా ఉంటే ఏం లాభం? నేను పిల్లిగా మారాలి అనుకుంది. పిల్లి అయిపోయింది. పిల్లి అయిపోగానే ఎవరుపడ్డారు దానిమీద? కుక్క పడింది. కుక్క పడేసరికల్లా ఏమనుకుందది. కుక్కగా మారిపోవాలని. కుక్కగా మారిపోవాలనుకునే సరికల్లా ఎవరు పడతారు దానివెంట? మనిషిపడ్డాడు. మనిషిగా మారిపోవాలనుకుంది. మనిషిగా మారిపోవాలనుకుంటే మనుషుల వెంట ఎవరు పడతారు. రాజు పడతాడు. టాక్సలని ఇదని, అదని, అంచేత ఏమనుకుందది? రాజై పోవాలనుకుంది. రాజు అయిపోతే, రాజు యొక్క ధాన్యాగారంలో ఒక ఎలుక నానా అవస్థాపెట్టి భీభత్సం చేసేస్తుంటే ఆయనకు ఏమీ చేతకాక ఒక సమావేశం పెట్టాడు. ఎలుకల్ని పారద్రోలటం ఎలా? చేతకావటం లేదు. అప్పుడు ఏమనుకుందది. పునర్మూషికోభవ.

Nature is always right (ప్రకృతి ఎప్పుడూ నిర్దుష్టమే)- చెప్తున్నాను నేను. నేచర్ (ప్రకృతి) మిమ్మల్ని ఎక్కడ ఎలా పుట్టించింది. ఒక వేళ మీరు మార్చుకుందా మనుకున్నా మారి మారి మారి తిన్నగా ఎక్కడికి వస్తారు. మళ్ళీ అక్కడికే వస్తారు. అన్నిసార్లు మారి అక్కడకి రావడం బదులు- "ఈ లోపల కాలం దాటిపోతుంది కదా- అలాంటి పరిస్థితులు లేకుండా"- మనం ఏం చేసుకోవాలి? ఎక్కడ ఉన్నామో అదే కరెక్ట్. ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. అదే నేను చెప్పేది. నోటితో అనటం కాదు. ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. "మా గురువుగారు ఏం చెప్తే అదే చేస్తాం సార్". అసలు గురువు ఏమంటున్నాడో కూడా వీళ్ళకి తెలియదు. అసలు ఆ గురువు, "వీళ్ళు నా శిష్యులు" అని ఒప్పుకున్నాడా! ఒప్పుకొని వీళ్ళకి గైడెన్స్ ఇస్తున్నాడా? లేదా? తెలియదు. మీకు మీరు ఆలోచించుకోవాలి. మీరు చెప్తున్నటువంటి చేతలు, మాటలకి వెనకాల ఆ గురువు యొక్క అనుగ్రహం ఉందా, లేదా? అని మీరు గురువును అడిగితే - నిజంగా గురువే గనక మీకు - గైడెన్స్ ఇస్తే ఖచ్చితంగా ఏదో విధంగా నిరూపణ చేస్తాడు.



అంచేత ఎక్కడ మీరు ఉన్నారో, ఎలాంటి పరిస్థితుల్లో మీరు ఉన్నారో - ఆ పరిస్థితుల్ని ఒప్పేసుకోవడమే మీరు. ఒప్పేసుకున్నాక ఏంచేయాలి? తపస్సు. రెండవతపస్సు. **మౌనంగా ఉండాలి.** 'నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్' నేను అలా జీవిస్తున్నాను అని ఒక పది మందికి చెప్పకుండా మౌనంగా ఉండాలి. ఎందుకు మౌనంగా ఉండాలి? మీకు తర్వాత ఏం జరగాలి, ప్రక్రియ? ఇంద్రియాల ద్వారా మీకు లభిస్తున్నటువంటి సందేశం ఏమిటి? **ప్రకృతే మీకు గురువు.** ఇది మీరు నిరంతరం ప్రాక్టీస్ చేసుకోవాలి. తపస్స్వాధ్యాయనిరతం. ఈ సైక్లిక్ ప్రాసెస్ సమానధర్మంగల్గినటు వంటి కణాలు అన్నీ కూడా ఒకచోట ఏ విధంగా అయితే చేరతాయో- "యజ్ఞం చేస్తూ ఉంటారు. పదార్థాలు వేస్తూ ఉంటారు. మామిడికర్ర అయిపోయింది. అప్పుడు ఏంచేయాలి? ఇంకొక కర్ర వేశారు. ధర్మాలు మారతాయి. యజ్ఞాన్ని మీరు ఏం చేశారు. నాశనం చేశారు. సర్వనాశనం చేశారు. మీరేం ఖంగారు పడకండి. మీరు ఏ లక్ష్యమూ లేకుండా చేస్తున్నారు. అంచేత అక్కడ ఏం వచ్చినా ఒకటే మనకి. అసలు నిజంగా యజ్ఞం చేస్తూ ఉన్నప్పుడు - యజ్ఞఘ్నాన్ ఎలా అవుతుందో చెప్తున్నాను. కానీ మనం సద్బుద్ధిదాయకంగా చేస్తున్నపుడు అక్కడ ఏం వేసినా పరవాలేదు. "అంచేత మళ్ళీ ఇక్కడ ఆపాదించుకొని ఇన్నాళ్ళు చేసిన శ్రమ వేస్ట్ అయిపోయింది మాస్టారు. మీరు ముందే చెప్పొంటే." ఏవో అప్పుడు చెప్పొంటే ఏం చేద్దురో? అప్పుడు ఇంకో వంక పెడుదురు. అంచేత ఖంగారు పడకుండా, మీరు తప్పు చేస్తూ ఉండుంటే గ్యారంటీగా నేను సరిచేస్తా. నా బాధ్యత అది కదా! చెప్తున్నా ఇంకా మీరు పర్ఫెక్ట్ కావాలని, ఇంకా ఇంకా మీరు ఎదగాలని. ఈ నవరాత్రుల్లో కాలాగ్ని అనేటటువంటి విద్య, యోగాగ్ని అనేటటువంటి విద్య, ప్రాణాగ్ని అనేటటువంటి విద్య మనం నేర్చుకోబోతున్నాం. ఈ మూడింటికి కూడా సమాన ధర్మాలైనటువంటి లక్షణాలు కల్గిఉన్నటువంటి పరిస్థితులుండాలి. మీరు యోగాగ్ని సాధనచేసన్తా, ప్రాణాగ్ని కలిపారనుకోండి అందులో. పానకం తయారుచేస్తున్నారు, మర్చిపోయి ఉప్పు వేస్తారు. ఏమీ అవ్వదు. అది పానకం అవ్వదు. అవ్వదు. అంటే అంతే అంచేత ఆ కాలాగ్ని, ఆ ప్రాణాగ్ని, దాని తర్వాత యోగాగ్ని- దాని గురించి ఈ విశేషమైనటువంటి శ్రమ తప్పయితే మీరు చేస్తున్నటువంటిది 100 శాతం కరెక్ట్. మీరు ఖంగారు పడకండి. మీరు యజ్ఞఘ్నాన్ కాదు. కానీ తర్వాత మనం చేయబోయేటటువంటి సాధనలో ఇది జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. ఆవునెయ్యి

వేస్తున్నామా? డాల్డా వేస్తున్నామా? నువ్వులనూనె వెయ్యచ్చు. ఆవునెయ్యి వెయ్యచ్చు. డాల్డా వెయ్యచ్చు. వేయచ్చు. "కేవలం సద్బుద్ధి దాయకమైనటువంటి గాయత్రీ మంత్రం నేను చేస్తున్నాను" అంటే ఏదైనా వెయ్యొచ్చు.

కానీ ఒక విశేషమైనటువంటి లక్ష్యంతో మీరు కనుక యజ్ఞం చేస్తుంటే, అంటే ఆ పదార్థం మళ్ళీ సూక్ష్మీకృతమైనప్పుడు, అది సమానధర్మం కలిగినటువంటి అలాంటి ఆలోచనా కణాలనే పట్టుకుతీసుకు రావాలి కనుక, మీరు అది జాగ్రత్తగా చేసుకోవాలి. ఒకవేళ ఏదొయినా మార్పు చేయదలుచుకున్నా, దరిదాపుగా అదే రంగు ఉన్న గుడ్డ ముక్క వేస్తాం కదా! మ్యాచింగ్ సెంటర్‌లో నాల్గు ,ఐదు ట్యూబ్ లైట్స్ పెట్టి మ్యాచింగ్ చేసి మరీ పంపిస్తాడు. మీరు బయటికి వచ్చేసరికి అది వేరుగా వుంటుంది. అది మీ ఖర్మ. వాడు ఏం చేస్తాడు. మీరు రాత్రి వెళ్ళకూడదు. ట్యూబ్‌లైట్‌లో చూడకూడదు. అంచేత ఆ మ్యాచింగ్ ప్రాసెస్ - **పదార్థం యొక్క గుణాలు, పదార్థం యొక్క లక్షణాలు**- ఇవి సూక్ష్మజగత్తులోకి వెళ్ళి మళ్ళీ వెనక్కి తిరిగి వచ్చేటటువంటి ప్రాసెస్‌లో ఎక్కడ ఏ విధమైనటువంటి ఇరకాటం పడినా, అది రాక్షసత్వం. ఎంచేత రాక్షసత్వం అంటే ఫలితం రాదు. ఫలితం రాకపోవడమే కాకుండా మనం ఏంచేశాం. **వాతావరణంలో సమానమైనటువంటి కణాలమధ్య అసమానమైనటువంటి కణాలను** ప్రవేశపెట్టాం. **దాన్నే వాతావరణ** కాలుష్యం అన్నాం. అంచేత అసలైన వాతావరణ కాలుష్యం దీనివల్ల రావటంతో భౌతికజగత్తులో మీరు ఏవైనా చెయ్యండి. ఏమీ అవ్వదు. అసలు వాతావరణ కాలుష్యం ఎందుకు వస్తుందో? అర్థం చేసుకోండి. గురుదేవులు యజ్ఞవిద్యను ఎందుకిచ్చారో అర్థం అవుతుంది. **వాతావరణ కాలుష్యం ముందు** ఎక్కడ ఏర్పడాలి. **పరాస్థితిలో** ఏర్పడాలి. **పరాస్థితి నుంచి పశ్యంతీ స్థితికి దిగాలి. అది పశ్యంతి స్థితి నుంచి మధ్యమాస్థితికి దిగాలి. మధ్యమా స్థితినుంచి, వైఖరీస్థితికి దిగితే అప్పుడు** కాలుష్యం **అర్థం అవుతుంది.** కానీ అసలు కాలుష్యం ఎక్కడుంది? పరాస్థితిలో ఉంది. ఎక్కడో పరాస్థితిలో ఉన్న కాలుష్యాన్ని పట్టుకోవాలీ అంటే పరాస్థితిలోకి తీసుకువెళ్ళే సూర్యకిరణాల మార్గము తప్ప ఇంకొక మార్గము లేదు. **సూర్యకిరణాల ద్వారానే** మీరు **కాలుష్యాన్ని పోగొట్టగలరు.** చెట్లు నాటితే కాలుష్యం పోతుంది. ఎందువల్ల? చెట్లవల్లకాదు. చెట్లమీద పడేటటువంటి సూర్యకిరణాల వల్ల. సూర్యకిరణాలు పడకపోతే చెట్లవల్ల మాత్రం కాలుష్యం పోదు- ఈ సైక్లిక్ ప్రాసెస్, ఈ చక్రీయ గమనం అర్థం చేసుకోకుండా


మీరు ఏంచేసినా అది వాతావరణ కాలుష్యాన్ని పెంచుతుందే తప్ప కాలుష్యాన్ని తగ్గించదు. కనుక ఇలాంటి రాక్షస సమూహంనుండి జ్ఞానం ఇచ్చి- ఇది రాక్షసత్వం.

యజ్ఞవిధానం యొక్క ఆంతర్యం అర్థం చేసుకోండి. యజ్ఞములో పరమోత్కృష్ట యజ్ఞం- యజ్ఞానాం జపయజ్ఞోస్మి, ఇప్పుడు అర్థమైందా? జపం ఎందుకు శ్రేష్టమైనదో. ఏ విధమైనటువంటి కల్మషము (Impurity) లేకుండా(Correct) సరియైనభావాలు, ఒకే మంత్రాక్షరాల కూర్పుతో ఏ విధమైనటువంటి భేదమూ లేకుండా నిరంతరం ఆకాశములోకి వెళ్తాయి. ఇంక అంతకంటే ప్యూర్ (పవిత్రమైన) యజ్ఞం ఏదైనా ఉంటుందా? యజ్ఞ ప్రక్రియ యొక్క రహస్యం తెలిస్తే, జపము అద్భుతమైనటువంటి యజ్ఞం ఎందుకయిందో అర్థం అవుతుంది మీకు. లేకపోతే జపయజ్ఞం అంటే, ఏంటో అనిపిస్తుంది. అంచేత మనకు యజ్ఞం అంటే స్వాహా. అంచేత ఈ రాక్షసత్వము మనలో పోవాలీ అంటే ఏం చేసుకోవాలి? యజ్ఞంలో ఉత్కృష్టమైనటువంటి యజ్ఞం. జపయజ్ఞం. మంత్రాలలో ఉత్కృష్టమైనటువంటి మంత్రం గాయత్రీ మంత్రం. అంచేత పరమోత్కృష్టమైనటువంటి మంత్ర జపయజ్ఞము, గాయత్రీ మంత్ర జపముకదా! అది మనలో ఉన్నటువంటి రాక్షసత్వాన్ని పారద్రోలుతుంది. ఈ పారద్రోలుతున్నటువంటి రాక్షసత్వాన్ని ఎవరైనా పారద్రోలగల్గితే "ఋషిభిః పూజిత స్తత్ర" ఎవరైనా మంచి పని చేస్తున్నటువంటి వాడిని ప్రశంశించడం నేర్చుకోండి, ముందు మనకు వచ్చిన పెద్ద గొడవ అది. మంచిపని చేసిన వాడ్ని ఎప్పుడూ ప్రశంసించం. చెడుపని చేసిన వాడ్ని తిడితే తిడతాం. అది బానే ఉంది. దాని అపొసిట్ కూడా ప్రాక్టీస్ చేయండి. ఎవరైనా మంచి పని చేస్తే వాళ్ళని ప్రశంసించడం నేర్చుకోండి. 'ఏ విధంగా' "యథేంద్రో విజయాపురా"- పూర్వకాలము ఇంద్రుడు రాక్షసులమీద గెలిచినపుడు ఏవిధంగా ఋషులందరూ గూడా ఇంద్రుణ్ణి ప్రశంసించారో అలాగే యజ్ఞీయ ప్రవృత్తిని ఎక్కడ ఎక్కడ మనుష్యులు పెంపొందించటానికి ప్రయత్నం చేస్తున్నారో అక్కడక్కడ మీ యొక్క 'గారడీవిద్య' ఏంటో, word- నాభావం అర్థం అయిందా! చాలు అయితే. ఆ దృష్టి ఉపయోగించి అక్కడ మీరేం చెయ్యాలి. వాళ్ళని ప్రోత్సహిస్తూ ఉండాలి. "ఋషిభిః పూజితస్తత్ర- యథేంద్రో విజయా పురా". 'స'తర్వాత'వ'.

III విశ్వామిత్రః సరామస్తు శ్రుత్వా జనక భాషితమ్ ।

వత్సరామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్ ॥ (బాలకాండ 68/12)

తపస్సు, స్వాధ్యాయము, మౌనము తర్వాత ఏం నేర్చుకున్నాం. యజ్ఞప్రక్రియ యొక్క చక్రీయ గమనము. ఆ చక్రీయ గమనంలో జపము యొక్క విశిష్టత. గాయత్రీ మంత్రం యొక్క జపం యొక్క విశిష్టత. ఇలాంటి మరెన్నో పనులు చేసేవాళ్ళని ప్రోత్సహించుట. "గాయత్రీ చేస్తున్నావా? నువ్వు చెయ్యటం లేదు కదా!" కనీసం చేసేవాళ్ళను చెయ్యనివ్వండి. కనీసం అదయినా, అదీ ప్రోత్సహించటం అంటే. మంచి పని చేస్తున్నారు. ఇది చెయ్యకూడదు. వాళ్ళు చెయ్యకూడదు. ఇది చెయ్యకూడదు అని ఎందుకు వాళ్ళని ఖంగారు పెడతారు. మీరు ఒకవేళ ఎవరైనా ఖంగారు పడుతూ ఉంటే మీరు వాళ్ళ ఖంగారుని ఆపండి. రాక్షసులని చంపినట్టే మీరు. మళ్ళీ మళ్ళీ మనువు వచ్చి అక్కర్లా. మీరున్నారుగా. ఎవరో ఖంగారు పెట్టారు, గాయత్రీ చేయకూడదండీ అని. మీరేం చెయ్యాలి? చెప్పేసి ఉన్నారు మా గురువుగారు రామశర్మ ఆచార్య? మీకేంటి ఖంగారు. ఏమీ గాభరాపడకండి. ఒక ఉత్తరం హరిద్వార్‌కి రాసేయండి. ఖచ్చితంగా గ్యారెంటీగా మీకు రిప్లై (జవాబు) వస్తుంది. వాళ్ళు హాయిగా నిశ్చింతగా గాయత్రీ చేసుకోండి అని "యజ్ఞఘ్నాన్ రాక్షసాన్ సర్వాన్" మీరు కూడా రాక్షసుల్ని నాశనం చేసినట్టే అలాంటి ఉత్సాహాన్ని పొందుతూ మూడవ శ్లోకానికి వచ్చాం. 'తత్ 'స' తర్వాత 'వి'.

**విశ్వామిత్రః సరామస్తు శ్రుత్వా జనక భాషితమ్ ।**

**వత్సరామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్ ॥**

పూర్వకాలంలో ఋషులందరూ కూడా వాళ్ళవాళ్ళ యొక్క అంతేవాసుల్ని, వాళ్ళ వాళ్ళ యొక్క శిష్యులను రాజర్షుల దగ్గరకు పంపించేవారు ట్రైనింగ్‌కి. పూర్వం రాజులు ఆ స్థాయిలో ఉండేవారు - రాజర్షులు మహర్షుల పైస్థాయి. అంచేత ఋషులు, మహర్షులు వాళ్ళయొక్క శిష్యులను ఎవరిదగ్గరకు పంపిస్తారు? ఎక్స్పర్ట్ (నిపుణుడు) కావాలంటే రాజర్షుల దగ్గరికి పంపించేవారు. జనకుడి దగ్గరికి కూడా అలాగా చాలామంది ఋషులు వచ్చారు, మహర్షులు వచ్చారు. మనకి ఋషులకి మహర్షులకి మధ్య తేడా తెలియక, రాజర్షులు బ్రహ్మర్షులకి మధ్య తేడాతెలియక, బ్రహ్మర్షులు దేవర్షులకి మధ్యతేడా తెలియక కన్ఫ్యూస్ (confuse) అవుతున్నాము. అంచేత ఇక్కడ విశ్వామిత్రుడు రాజర్షియొక్క మాటలు విన్నాడు. మరి విశ్వామిత్రుడు ఎవడు? అటు రాజర్షికాడు, ఇటు బ్రహ్మర్షి కాడు. మధ్యలో ఉన్నటువంటి వాడు.



చివరికి బ్రహ్మర్షి అవుతాడు. అది వేరే విషయం కానీ ఇన్ బిట్వీన్ స్టేజ్ (మధ్యస్థస్థితి) అతనిది. విశ్వామిత్రత్వం అనేటటువంటిది. అటురాజర్షి స్థాయిని మించిపోయాడు. ఇటు బ్రహ్మర్షి స్థాయికి ఇంకా రాలేదు. బ్రహ్మర్షి స్థాయికి వస్తే ఆ ఋషిని ఏమంటాం మనం? వశిష్ఠుడంటాం. మీరు ఆ పదాలు అర్థం చేసుకోండి. ఆ పదాలే సర్టిఫికేట్స్. ప్రొఫెసర్, డాక్టర్ అన్నట్టే విశ్వామిత్ర అనేది ఋషి యొక్క ఒక స్థాయి. వశిష్ఠ అనేది ఋషి యొక్క ఇంకొక స్థాయి. వశిష్ఠ స్థాయిలో ఉన్నటువంటి వాళ్ళందరూ బ్రహ్మర్షులే. విశ్వామిత్ర స్థాయిలో వున్నటువంటివాళ్ళు అందరూ గ్యారంటీగా రాజర్షిస్థాయిని దాటిపోయారు. బ్రహ్మర్షి స్థాయికి వెళ్ళదలచుకుంటున్నారు. ఈ రాజర్షి, బ్రహ్మర్షి స్థితికి వెళ్ళినటువంటి వాళ్ళ యొక్క కోరిక ఏంటి? **వాళ్ళ అంతరాళాలలో వాళ్ళ హృదయాలలో నివసిస్తున్నటువంటి రాముడిని దర్శించటం.** అంచేత రాముడితో పాటు విశ్వామిత్రుడు, జనకుడు చెప్పినటువంటి మాట విన్నాడు. విని ఊరుకున్నాడా? జనకుడు ఏం చెప్పాడు? "నాకు ఒక అమ్మాయి ఉంది. హిస్టరీ అంతా చెప్పుకొచ్చుంటాడు. చెప్పుకొచ్చి పెళ్ళి తలపెట్టాను నేను. పెళ్ళి తలపెట్టాలి అంటే స్వయంవరం చెయ్యాలి. ఆ స్వయంవరానికి నేనొక కండిషన్ పెట్టాను." అని ఆ హిస్టరీ అంతా చెప్పుకొని వచ్చుంటాడు కదా? అప్పుడు విశ్వామిత్రుడు రాముడితో ఏ మన్నాడో అతి జాగ్రత్తగా గమనించండి.

"వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్" రాముడితో అన్నాడు, హే వత్సా! నువ్వు ఈ ధనస్సుని చూడు. ఎందుకు చూడు అన్నాడు. **పశ్యంతీ స్థాయిలో గనుక నువ్వు ఏదైనా ఒక సంఘటనని కరెక్ట్‌గా దర్శించగలిగితే నువ్వు ఏమీ చేయక్కర్లా. భౌతిక జగత్తులో అది జరిగిపోతుంది.** జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఋషులు కనిపెట్టినటువంటి అద్భుతమైనటువంటి రహస్యం అది. జపం మొదలెడతారు రాక్షసులు. ఒక పది వేల సంవత్సరాలు, ఓ 20 వేల సంవత్సరాలో. ఏమంటారు? "ఓ బ్రహ్మదేవా! దర్శనమివ్వు. బ్రహ్మదేవా! దర్శనమీ. అంతేగా ఒకరోజు రెండు రోజులు కాదు ఎన్నాళ్ళు అన్నారు. ఎంతవరకు అంటూ ఉంటారు? వాళ్ళు దర్శనం ఇస్తే తప్ప వదిలేలా లేరని ఇస్తారు. పశ్యంతో స్థాయి అంటే అది. దర్శించగల్గితే మీరు - గాయత్రీ చిత్రావళి - మీకు అందచేసింది. అందుకు. మీరు దాన్ని కరెక్ట్‌గా అర్థం చేసుకోగల్గితే. ఆ చిత్రావళి, చిత్రావళికాదు. అద్భుతంగా మీ యొక్క, సమస్యలని సాల్వ్ (పరిష్కారము) చేస్తుంది.

అంచేత రాముడికి హింట్ ఇచ్చాడు విశ్వామిత్రుడు . 'బలా అతిబలా' అనేటటువంటి రెండు విద్యలు నేర్పిమరీ పంపించాడు. జనక మహారాజు దగ్గరికి వచ్చేటప్పటికి అప్పుడే అతను యాగ సంరక్షణ చేసేశాడు. మారీచ , సుబాహులని తాటకిని వాళ్ళని కూడా పంపించేశాడు. అప్పటికీ కదా! అంచేత అతనికి బల, అతిబల అంటే ఏంటి? ఆదిశక్తి సావిత్రి అద్య శక్తి, జ్ఞానపక్షము గాయత్రి యొక్క, సావిత్రి యొక్క జ్ఞాన పక్షము. అంచేత ఈ పశ్యంతీ స్థాయి దర్శనం గనుక మీరు చేయగల్గితే, అలాగే మనస్సులో ఉంచుకోగల్గితే ఏ విధమైనటువంటి సందేహాలు లేకుండా- అది ఎలా సంభవము అని మీరు అడక్కుండా జరిగిపోతుంది. మీరు జాగ్రత్తగా పశ్యంతీ స్థితిలో ఉండగల్గితే తక్షణమే జరిగిపోతుంది. ఉదాహరణకి లాహిరీ మహాశయ జీవితం చరిత్రలో,' సాయంత్రం 6.30-7.00 గంటల ప్రాంతాలకి హిమాలయాలలోని ఆయన గురుదేవులు బాబాజీఉన్నటువంటి గుహలోకి వెళ్ళాడీయన. తెలుసుకదా కథ మీకు చెబుతా నాయనా అది చూస్తున్నావా" అన్నాడు. ఏం ఉందక్కడ ? కమండలం ఉంది. దండం ఉంది. ఒక మృగ చర్మం ఉంది. "చూశాను" అన్నాడు. "ఏమి అర్థం అయింది" అన్నాడు. "ఏం అర్థంకాలేదు " అన్నాడు. " ఏం అర్థం కాకపోయినా క్రిందటి జన్మలో నువ్వు ఉపయోగించుకున్నవి అవి. మధ్యలో నాకు చిన్న పని పడింది. నిన్ను పంపించాను. అంతే వెళ్ళిన వాడివి మళ్ళీ తిరిగి రాలేదు".

ఎప్పుడైనా అంతే. గురువు దగ్గర నుంచి తప్పించుకున్నవాడు, మళ్ళీ గురువు వెంటబడి పట్టుకుంటే తప్ప గురువు దగ్గరికి రాడు. గురువుల చరిత్ర అంతేకదా చెప్తుంది. వాళ్ళు మళ్ళా వెంటబడి 'నాయనా' 'బాబు' అని భూతంలాగా దర్శనంఇచ్చి దా..దా..దా... అని పిలిస్తే ఏ భూతమో ఏదో పట్టుకుంది. అని భయపడుతూ వెళ్తారు. శిష్యుల్ని అంతలా గడగడలాడిస్తారు గురువులు. సరే! దాదా గురుదేవులు, లాహిరీ మహాశయ యొక్క ఆ జన్మలో గురుదేవులు. బాబాజీ "సరే నాయనా. ఇది నీయొక్క అసనం. దీని మీద నువ్వు తపస్సు చేశావు. తపస్సు చేస్తూ చేస్తూ ఉండగా, దర్శనం చేస్తూ చేస్తూ ఉండగా నీ మనస్సులో ఇంకొక ఆలోచన వచ్చింది. ఒక విశాలమైనటువంటి బంగారు రాజప్రాసాదంలో గనుక ఉంటే ' ఆహా' ఏంటీ హిమాలయాలు ఈ కందరాలు" అనుకున్నాట్ట. కేవలం ఆ సాధన చేస్తునపుడు మనిషి శరీరమే కదా! సాధకుడు అనుకున్నాట్ట. ఇక్కడే కూర్చుని అనుకున్నావు. నాయనా ! నువ్వు అలా



స్నానం చేసిరా అన్నాట్ట. " స్నానం చేసి వచ్చేసరికి అక్కడేం ఉంది. బాబాజీ లేడు, ఆ కొండ గుహలేదు. ఏమీలేదు. అక్కడేం ఉంది. రాజ ప్రాసాదం ఉంది. బంగారు రాజప్రాసాదం. రాత్రల్లా అక్కడ తిరిగాడు అతను. ఏమేవైతే కోరుకున్నాడో అవంతా అనుభవించాడు. బ్రాహ్మీ ముహూర్తం వచ్చింది. గురువులతో అదే గొడవ. ఇస్తారు కానీ, మళ్ళీ దాన్ని "టైమ్ అయింది నాయనా" "రా" అన్నాడు. కూర్చోబెట్టి ఆ బంగారు రాజప్రాసాదంలో క్రియా యొగదీక్ష ఇచ్చి, "ఇది ప్రపంచానికి అందచెయ్యి" అన్నాడు. అంచేత దర్శనంలో మీరు చేస్తున్న టువంటి దర్శనం కాకుండా ఇంకోటేదయినా వచ్చిందనుకోండి. మధ్యలో కెమెరా నొక్కుతున్నారు మీరు. కెమెరా కంటితో దర్శిస్తున్నారు. ఎలాగా తీస్తే షాట్ బాగుంటుంది. అంతా బాగుంది. ఆ క్షణంలో ఇంకెవడో చెయ్యి ఇలా పెట్టాడు. ఏమవుతుంది. చెయ్యి కూడా పడుతుంది. ఆ చెయ్యే మన ఖర్మ చాలక మన ముక్కు మీదో . నోరుమీదో ఉందనుకోండి. మన నోరు మూసేసి నట్టు పడుతుంది. పశ్యంతి స్థాయిలో 'వత్సరామధనుః' పశ్య ఇతి రాఘవమబ్రవీత్ స్పష్టంగా ఆలోచించ గలగటం నేర్చుకుంటే స్పష్టంగా మీరు ఆలోచనతో పాటు, రాబోయే బాధలను కూడా ఊహించుకుంటారు. అది చెయ్యకండి.

పశ్యంతి స్థాయిలో ఉన్నపుడే నాకు మాష్టారు అలా అనకండి. మీరు అనేస్తే జరిగిపోతుంది. చాలా బాగుంది. నేననేస్తే జరిగిపోతే మిమ్మల్నందర్నీ 'దేవర్షులు' అనేస్తాను నేను, వశిష్ఠుడు వాళ్ళలాగా. అసలు అలాంటి వేం లేవు. టెస్ట్లు పెట్టడం, మీరాస్థితికి ఎదిగారు, నా సొమ్ము ఏం పోయింది మీరందరుదేవర్షులు అయిపోతే. నేనే మౌతాను. దేవర్షులకు గురువు అవుతాను. అంతేగదా! ఒకడన్నాడు "శంకరాచార్యులే నా జగద్గురువు నేను కూడా జగద్గురువును అవుతాను సార్ " అన్నాడు. "గురువుగారి దగ్గరికి వచ్చి " అయిపో, దానికేముంది" అన్నారట. "ఎటొచ్చి నెలకు రు.30 లేక 40లు ఖర్చు పెట్టాలి" అన్నారట. "40 - 30 నెలకు ఖర్చు పెట్టి జగద్గురువు అయిపోదల్చుకుంటే అది చాలా సింపుల్ థింగ్" అన్నాట్ట. ఓ పని చెయ్యి , ఒక అబ్బాయిని పిల్చుకో, రోజుకి గంట నాముందు కూర్చోవాలయ్యా నువ్వు ఎవరు వచ్చినా ఏం చెప్పాలి. "ఈయన నా గురువు" అని చెప్తూ ఉండాలయ్యా అని చెప్పు వాడికి. కుర్చీ నుండి వాడి పనివాడు చేసుకుంటూ ఉండని. ఎవడైనా అడిగితే ఏం చెప్పాలి. ఈయన నాగురువు అని. ఆ అబ్బాయికి మాత్రం నువ్వు పేరు పెట్టు. మరి దీక్ష అదీ ఇచ్చినపుడు మరి పేరు మారుస్తారు కదా! ఏమని పేరు పెట్టాలి. జగత్ అని

పెట్టెయ్యి వాడికి. అప్పుడు నువ్వు ఏమవుతావు? సో సింపుల్ అన్నాడు. అలాగే మీరందరూ కూడా దేవర్షులు అయిపోతానంటే నాకేమి అబ్జెక్షన్ లేదు.

ఈ క్షణంనుంచి దేవర్షులు అయిపోండి. కానీ ఆ పశ్యంతీ స్థాయిలో మీరు ఏ లక్ష్యాన్ని పొందదలుచుకున్నారో ఆ లక్ష్యం ఎంత మారిపోతుందో చూడండి. ఒకసారి ట్రై చేసి చూడండి. మీరు ఒక లక్ష్యం పెట్టుకోండి. లక్ష్యాన్ని చూసి మీరు ఏదో ఒక కలెక్టర్‌గా , మీరు ఒక కుర్చీలో కూర్చోవాలి అని అనుకున్నారనుకోండి. మీకు పెద్ద ఇబ్బంది. ఏ జిల్లా కలెక్టర్ కావాలన్న ఆలోచనే తగదు. ఒక వేళ జిల్లా కలెక్టర్ అయ్యారనుకోండి. మీరు మొదలెట్టారు. ఆ జిల్లాలో ఆ రౌడీ ఎవడో ఉన్నాడు. వాడితో ఇబ్బంది పడలేను. ఈ జిల్లా వద్దు. అంటే ఏంటి? కలెక్టర్ అవ్వాలి కానీ, దానితో వచ్చేటటువంటి బాధలు రాకూడదు. అది ఎలా సంభవం అవుతుంది. పశ్యంతీ స్థాయిలో రాముడిని, విశ్వామిత్రుడు చూడమన్నది అది. నాయనా! నువ్వు కూడా ఈ స్వయంవరంలో పాలుపంచుకోవాలీ అంటే ఆ కార్యం యొక్క గంభీరతను చూడు, అది సాధ్యమే నీకు.డౌట్ ఏంలేదు. కానీ సాధ్యమైన తరువాత నువ్వు సీతను పెళ్ళి చేసుకోవల్సి వస్తుంది. పెళ్ళి చేసుకున్నతర్వాత హాయిగా యువరాజులాగా ఉండలేవు. ఏం చెయ్యాల్సి వస్తుంది. పదునాలుగు ఏళ్ళు అడవిలోకి వెళ్ళాల్సి వస్తుంది. అడవిలోకి వెళ్ళాక సరిపోతుందా! రావణాసురుడు వస్తాడు. మీ సీతను ఎత్తుకు పోతాడు. వాడు మామూలు వాడా! వాడ్ని నువ్వు చంపాల్సి వస్తుంది. ఇదంతా నువ్వు చూస్కో. వద్దు అనుకున్నా వనుకో, అసలు దాని జోలికే వెళ్ళకు. వెళ్ళకుండా ఉండి ఉంటే అసలు మనం గాయత్రీ రామాయణం చదివి ఉండాల్సిన అవసరం ఉండి ఉండేది కాదు. కానీ తపస్సు అంటే అర్థం అయింది కదా! మీరు రెండు వైపులా చూస్కో గలగాలి-మీరు ఒక ఉచ్చదమైనటువంటి స్థితి ఒక అద్భుత మైనటువంటి శక్తి కావాలీ అని కోరిక ఉంటుంది. కానీ ఆ శక్తితోపాటు బాధ్యతలు ఉంటాయి. బాధ్యతలు లేకుండా శక్తి కావాలి. అది ఈ నాడు మనం చేస్తున్నటువంటి తప్పు.

అది జరగకుండా 'తప్సరామాతనుః' - ఆ ధనస్సును చూడు. ఆ ధనస్సు అనే రకమ లైనటువంటి బాధ్యతలతో పాటు అనేక రకములైనటువంటి దివ్య శక్తులు జీవితంలోకి తీసుకు వస్తుంది. మీ జీవితాలలోకి కూడా గాయత్రీ మంత్రం అనేది అనేక దివ్య శక్తులు తీసుకు వస్తుంది. అని ఆశిస్తూ చెప్పింది చేయకూడదు కనుక, త్రిపథా సాధకుడిని నేను కాదు కనుక, అయిపోయేంత వరకు చెప్తాను, అన్నా చేయను కనుక.

# నిరంతర గురుఅనుగ్రహ సాధనా శిబిరము, గుంటూరు

## ప్రసంగము : తేదీ 07-9-98

ఓం......

ఓం......

ఓం......

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం ఏవ తస్మై శ్రీ గురవేనమః ॥
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాత బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

1. తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరం।
   నారదం పరిప్రపచ్ఛ వాల్మీకర్ముని పుంగవమ్॥

గాయత్రీ రామయణం ప్రకృతికి అనుగుణంగా జీవిస్తూ మౌనంగా ఇటువంటి వ్యక్తి నిరంతరం తపస్సు స్వాధ్యాయం చేస్తున్నటువంటి వ్యక్తిని మాత్రమే అడగాలి.

2. సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందన ।
   ఋషిభిః పూజితస్తత్ర యథేంద్రో విజయీపురా॥

రాక్షసులని గుర్తించటం బయట ప్రపంచంలో ఉన్నటువంటి రాక్షసుల్ని గుర్తించి వారిని సంహరించేటటువంటి బాధ్యత మనది కాదు. అవతారాలది. కారణజన్ములది. మరి ఏ రాక్షసుల గురించి ఇక్కడ చెప్తున్నాడు. మన శరీరంలో ఉన్నటువంటి రాక్షసులు. ఎలాంటి రాక్షసులు? యజ్ఞీయ ప్రక్రియను సంహరించేటటువంటి వాళ్ళు. యజ్ఞీయ ప్రక్రియ అంటే చక్రీయ క్రమములో మన శరీరంలో జరుగుతున్నటువంటి ఏ యజ్ఞాన్ని అయినా కూడా మనం కరెక్ట్‌గా పట్టుకోకపోతే దాన్ని రాక్షసీ సంపద అంటాం ఆ రాక్షసత్వాన్ని నాశనం చేయడానికి కావలసినటువంటి టెక్నిక్స్ (కార్యసూక్ష్మత) తెలుసున్న వాళ్ళు ఋషులు. వివేకశీలురు, అయినటువంటి వాళ్ళు . ఆ ఋషిత్వాన్ని మన శరీరంలో ప్రోత్సహింప చేస్తారు.

3. **విశ్వామిత్రః సరామస్తు శ్రుత్వా జనక భాషతమ్।**
**వత్సరామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్॥**

చాలాసార్లు పెద్దపెద్ద వాళ్ళు చేయలేనటువంటి పని, మనమేం చేయగలం అనేటటువంటి నిరాశ ఏర్పడుతుంది. పెద్ద వాళ్ళు చేయలేనటువంటి పని ఒక్కొక్కసారి చిన్న వాళ్ళు చాలా సులభంగా చేసేస్తుంటారు. ప్రశ్న ఏంటంటే చూడాలి ఆ సమస్యని (ప్రొబ్లమ్) ని అన్ని రకాల దృష్టి కోణాల నుంచి. అన్ని వైపుల నుంచి వత్సరామ ధనుః పశ్య అంతవరకు చదువుకున్నాం మనం.

4. **తుష్టా వాస్య తథా వంశం ప్రవిద్య సవిశాంపతేః**
**శతనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత**

సుమంతుడు రాజుయొక్క సేనాగారము. బెడ్‌రూమ్ వరకు వెళ్ళిపోయాడట. వెళ్ళి పోయి అక్కడేం చేశాడు. ప్రశంశ చేశాడు. సాధనలో మనముకూడా సేనాగారము వరకు వెళ్ళాలి. - దురదృష్టమేమంటే (Unfortunate) ఏంటంటే ఎన్ని రకాలుగా తిప్పి తిప్పి చెప్పినా, చెప్పింది చేయడం మనకి చేతకావడంలాకదా! బిసిడి (B,C,D) స్థాయిలో ఉన్నటువంటి మన సభ్యులు ఎక్కడ ఉన్నాసరే వాళ్ళ పేర్లు సాయంత్రం లోపు తెలియచేయాలి. అని చెప్పాను. ఆ సాయంత్రం ఇంతవరకు రాలా. ఎంచేతంటే వీధిలో వాళ్ళ పేర్లేఏకత్రితం చెయ్యాలి. వాళ్ళ పేర్లు ఇచ్చుకోవచ్చు గదా! చెయ్యలేం మనం అది . చెప్పింది చెప్పినట్టు ఎంతవరకు చెయ్యాలో అంతవరకు చెయ్యటం



అనేది మాత్రం ఎప్పటికీ రాదు. అది వస్తే వాడు ఋషి అయిపోతాడు. ఆ యాంగిల్ . ఏం చెప్పారు సాధకులకి ఇంకేటి చెప్పాను. నేను నీళ్ళు పోయండి బాగా పాల బదులు అని. నీళ్ళ చుక్క గూడా రాలా . పాలు రావడం మానేసి నీళ్ళు ఒక్క చుక్క కూడా రాలా . ఎంచేత? చెప్తున్నదేంటి కాదు మీరు వింటున్నది, మీకేం నచ్చిందో అది వింటారు. అందుకే, మౌనంగా ఉండమనేది. అంతకంటే ఇంక ఏంలా? మీరు చెయ్యలేరు. చెయ్య గలుగుతారు. చాలా టైమ్ పడుతుంది. మనిషి తన్నుతాను వశం చేసుకొని ఆధ్యాత్మిక జగత్తులో మొదటి అడుగు వేయడానికి ఇంకా రెండు, మూడు, జన్మలు పట్టవచ్చు మనకి . ఎందుచేతంటే **మొదటి అడుగు ఆధ్యాత్మిక జగత్తులో** ఏంటి అంటే **చెప్పింది తక్షణమే చేసెయ్యటం.** శయనాగారం వరకు వెళ్ళగలగటం. శయనాగారం వరకు వెళ్ళి తర్వాత ఏంచేశాడు. 'తుష్టావాస్య తదావంశం' వంశాన్ని కీర్తించాడు. మన వంశం ఏంటి. ఫలానా వాళ్ళ తల్లిదండ్రులం. పుట్టాము. ఫలానా గోత్రంలో పుట్టాము. అదంతా తర్వాత వస్తుంది. అసలు మనం పుట్టింది ఆత్మ యొక్క వంశంలో. శక్తి మనలో ఉంటుంది అని ఎంత నిరంతరం చెప్పినా మళ్ళీ మొదటికి వస్తాం మనం. మన కోరికలు కానీ, మన ఆలోచ నల సరళి కానీ. నిన్న ఒక చిన్న ఉదాహరణ నాకు భలే ఆనందాన్ని ఇచ్చింది. ఒకళ్ళు ఏదో ఒకటి తీసుకొద్దామని చెప్తే అది నాకు తెలియకూడదు. నాముందు చెప్తావా? ఎక్కడొస్తుంది అంటే గందరగోళం అక్కడ - మనము ఎందుకొచ్చాం ఇక్కడికి , ఏం నేర్చుకోవడానికి వచ్చాం. అది మర్చిపోతుంటాం మనం విస్మరణ.అందుకని నేను నిరంతరం మీకు గుర్తు చేస్తుంటాను. ఇక్కడకు వచ్చింది ఎందుకు? ఏం నేర్చుకోవడానికి వచ్చారు ఇక్కడ? ఎంత అనుమానమో చూడండి. ఆత్మ విద్య, బాబోయ్ ప్రకృతి మిమ్మల్ని ఎక్కడ ఏ పరిస్థితుల్లో ఉంచిందో అక్కడ అది కరెక్ట్. అది కదా నిరంతరం నేను చెప్పకొస్తున్నాను. అది మీకు చేయటం ఇష్టంలే. అందుకని అది గుర్తు ఉండటంలామీకు. ఆత్మ విద్య గుర్తుంటుంది మీకు. దేవుడికి తెలియాలి. ఆత్మ విద్య విద్య ఏంటో నాకు ఇంత వరకు బోధ పడలా. ఏంటి ఆత్మవిద్య . కరెక్ట్ ఆన్సర్. మీరు సిగ్గుపడాల్సిన పనిలా. మనందరం కలిసే ఆ విద్యను నేర్చుకోవడానికి వెళ్తున్నాము. కానీ ఆ విద్యను నేర్చుకోవడానికి వెళ్తునప్పుడు కావాల్సినటువంటి అధారభూత మైనటువంటి మౌళిక తత్వాన్ని మర్చిపోయి, మీరు ప్రకృతికి అనుగుణ్యంగా జీవించమంటే అర్థం ఏంటి. ప్రకృతి మిమ్మల్ని ఎలాంటి

పరిస్థితిలో ఉంచుతుందో . ఎలాంటి వ్యక్తుల మధ్య ఉంచుతుందో, ఏది ఇస్తుందో అయాచితంగా ఏది ఇవ్వదో దానికి అనుగుణ్యంగా జీవించటం ఇక్కడ నేర్చుకోవాలి. అంటే ఇక్కడ మీరు ఏం కోరు తున్నారు. అంటే మీకు అనుగుణ్యంగా పరిస్థితులు మారాలి. అని గురువుగారు "మొదటి హిమాలయ యాత్రకి నేను నేర్చుకొన్నది ఏంటి అంటే పరిస్థితులను నువ్వు ఎలాగా మార్చుకోలేవు. (ఏం చెయ్యమన్నాడాయన.) పరిస్థితులకు అనుగుణ్యంగా నువ్వు మారిపో." ఇంక గొడవేముంది? మొదటి పాఠం ఆధ్యాత్మిక సాధనలో హిమా లయాలకి వెళ్ళి నేర్చుకో అక్కరలేదు అది. క్రూరజంతువుల మధ్య ఉండఖర్ల. మన మనుష్యుల మధ్య ఉంటే క్రూర జంతువుల కంటే భయానకమైన పరిస్థితుల మధ్య ఉన్నామని తెలుస్తునే ఉంది కదా!

అన్ పార్చ్యునేట్ ఏంటీ? (దురదృష్టకరమైనదేమంటే) అంటే "ప్రకృతి మనల్ని ఎక్కడ ఉంచింది. అక్కడే నేను ఉండాలి తప్ప, ఆ పరిస్థితి మారాలి అని నేను కోరుకోకూడదు. దాని తర్వాత స్టెప్ అక్కడే ఉంది. ఏంటీ నేను చెప్పింది రెండవ ఘట్టము. మౌనంగా ఉండండి. మౌనంగా ఉండటం అంటే పట్టీ వేసుకొని నోటికి ప్లాస్టర్ వేసుకొని ఉంటే ఏం లాభం, మౌనంగా. రిపీటెడ్‌గా ధర్మం అంటే ఏంటి? అని నేను చెప్తున్నాను. ఏంటి చెప్పండి ధర్మం అంటే? తప్పు అవుతే ఫరావాలా. మిమ్మల్ని అదేదో కించపరిచేసి తెలిసిందా లేదా, నాకు తెలియాలి కదా! ఎంచేతనంటే నాకు రిప్లై రావటంలా. నేను చెప్పుకుంటూ పోతున్నాను. ఋషి ప్రణాళికా అవతరణ కూటమిలో కూడా. నేను ధర్మం అంటే ఏంటో చెప్పా. కంఠతా పట్టించా- అదే తప్పుచేస్తారు. మీరు దయచేసి ధర్మానికి ముందు ఒక విశేషణం కూడా పెట్టు. గొప్పదైనా ధర్మం అనా, విశిష్టమైన ధర్మం అనా, హిందూధర్మం అనా, ఆధ్యాత్మిక ధర్మం అనా. ఏధర్మం? ఏంలా. ఆ చప్పుళ్ళు నాకు వినిపించడంలా? ఏ ధర్మం ఆ సనాతన ధర్మం. సనాతనం అంటే రెండుమూడేళ్ళు పాతదా! కాదా! యుగాలుగా ఉన్నటువంటి ధర్మం. O.K. ఏ ఒకే ధర్మం. నువ్వు కాస్త గట్టిగా చెప్పాలి. గట్టిగా చెప్పకపోతే నాకు వినిపించదు. మిమ్మల్ని రుబ్బి నవరాత్రి ..... లోపల అసలు లక్ష్యం వరకు తీసుకు వెళ్ళాలి. **సనాతన ధర్మంలో సనాతనత్వం ఏంటి, అంటే పరిణామ క్రమంలో రకరకాలైనటువంటి ప్రాణులు ఏర్పడతారు. మానవ శరీర ధారులుగా కూడా పరిణామ క్రమంలోని ఒక అంశమే.** వీళ్ళు పాటించవలసింది ఏంటి? సనాతన ధర్మాన్ని, సనాతన ధర్మం కొన్ని యుగాలుగా



అలాగే ఉంది. అంటే అర్థం ఏంటీ అని! అది మంచి లక్షణమా. చెడు లక్షణమా అని నాకు చాలా అనుమానంగా ఉంది. సనాతనంగా , యుగయుగాలుగా, కోట్లాది సంవత్సరాలుగా ఆ ధర్మం మారటంలా (మారటంలేదు)! ఎందుకు మారటం లేదంటే- ఇంచేతే - రకరకలుగా తపస్సంటే ఏంటి? అంటే మీరు ఆచరణ చేయకపోవడం వల్ల - ప్రకృతికి అనుగుణ్యంగా నిరంతరం అవేర్‌నెస్ ( ఎఱుక) లో జీవిం చడానికి ప్రయత్నం చేస్తూవుంటే- మీరు రకామని చెప్తారు "నేను అది చేస్తున్నాను" అని.

అంచేత ఈ సనాతన ధర్మం ఏం చెప్తుంది. అంటే మన శరీరంలో **ఉన్నటువంటి మన వశంలోకి తెచ్చుకోవడానికి కావల్సినటువంటి పరిస్థితులు దానికి కావలసినటువంటి శక్తి.** అంచేత మొత్తం సనాతన ధర్మం యొక్క మొత్తం లక్ష్యం కుండలినీ జాగరణ **మాత్రమే** అని ఋషి అవతారణ కూటమిలో (చెప్పినట్లు) నాకు ఖచ్చితంగా గుర్తుంది. ఆ టేప్ ఉందో లేదో తెలియదుకాని, మీ చేత అందరి చేత అనిపించాను. "సనాతన **ధర్మం అంటే ఏంటి?** కుండలినీ జాగరణ , అని చెప్పించాను. సనాతన ధర్మం అంటే ఏంటి? కుండలినీ జాగరణ. మళ్ళీ ఎక్కడికి వచ్చాం మనం? మళ్ళీ యుగయుగాలుగా అదే ప్రశ్న, అదే జవాబు, అదే వ్యక్తులు కూడా. శరీరాలు మాత్రమే మార్చు కుంటారు. ఒకసారేమో ముస్లిం ధర్మంలో పుడతారు. ఒకసారేమో క్రిష్టియన్ ధర్మంలో పుడతారు. ఒకసారేమో హిందూ ధర్మంలో పుడతారు. ఒకసారి ఒక జాతిలో పుడతారు. ఇంకోసారి ఇంకో జాతిలో పుడతారు." ఏ జాతిలో పుట్టినా, ఈ ధర్మాన్నిమాత్రం మేము గుర్తుంచుకోము. ఎందుకు గుర్తుంచుకోము." ఒక్కసారి కుండలినీ జాగరణ మీ ధర్మం అని తెలిస్తే, అదితప్ప ఇంకొక లక్ష్యంలేదు అని తెలిస్తే, దానికోసం గదా మీరు వెంపర్లాడాలి. మనం దేనికోసం వెంపర్లాడతాం? 'నాకీ కష్టాలు వచ్చేశాయి' మాష్టారు జలుబుచేసింది. అది పెద్ద కష్టం. నిజమే అదిచాలా పెద్దకష్టం. జలుబు చేస్తే అది పది రోగాల పెట్టు.అంటే కొటేషన్స్ కూడా చెప్తాం మనం. దానికేముంది. లేకపోతే నా కొడుకు నా మాట వింటంలేదు. నా భార్య నా మాట వింటంలేదు. "నీ శరీరమే నీ మాట వినటంలేదు. బయటవాళ్ళ గురించి ఎందుకు మీకు గందరగోళాలు". వంశం అదీ కూడా చెప్తున్నారు. గాయత్రీ రామాయణంలో 'తం' అనేటువంటి అక్షరం చాలా కష్టమని. ఏంటీ చాలా కష్టం? ఇది గుర్తుంచుకోవడం- అసలు నేను జీవించి ఉన్నాను అని. అసలు మీకు ఎప్పుడైనా గుర్తొస్తుందా అని?- నీవు జీవించే వున్నావని (That

*you are alive)* అనంత మైనటువంటి నిద్రలో మనం కొట్టుమిట్టాడుతున్నాం. జీవించినటువంటి వ్యక్తి, ఎంత జాగరూకతతో ఉండాలి? ఎప్పుడీ జాగరూకత- ఎప్పుడు వస్తుందో తెలుసా? స్కూటర్ మీద వెళ్ళి పోతూ ఉంటే, గబుక్కున ఎవరైనా అడ్డం వస్తే, టప్ అని బ్రేక్ వేస్తాం. అప్పుడు ఒక్కసారి ఉలిక్కిపడి - ఓహ్ - నేను స్కూటర్ డ్రైవ్ చేస్తున్నానా!" మీకు అనుభవం వచ్చిఉంటుంది. అది బద్దలు కొట్టుకోండి ఇక్కడ. **ఆ బంధాలు మీ బాహ్య పరిస్థితులు, మీ కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నాయో**- ఇక్కడ అనవసరం. కాలేజీకి వెళ్తున్నారు. పాఠం చెప్తున్నాడు. "ఉండండి సార్ మాకీ ప్రాబ్లెమ్స్ ఉన్నాయని" చెప్తామా అక్కడ. మీ ప్రాబ్లెమ్స్ ఏవో బయట చూసుకోండి. మీ గందరగోళాలేవో బయట చూసుకోండి. ఇక్కడ మీరు నేర్చుకోండి. ఏం నేర్చుకుంటామని చెప్తున్నామ్ గాయత్రీ అనేటువంటి ఏకైక లక్ష్యం. ప్రాణాలను రక్షించేటటువంటి ఏకైక లక్ష్యం ఎప్పుడు వస్తుంది? మీలో మార్పు- అంటే- నిద్రలో వస్తుంది. అందుకే నేను నిరంతరం చెప్తున్నాను. "ప్రతి రోజు రాత్రి నేను మృత్యువులోకి వెళ్తున్నాను" అంటే ఏమిటి? చచ్చిపోమనా మిమ్మల్ని? **చచ్చిపోయే ఉన్నాం** ఇప్పుడు మనం. ఏం జీవించిలేం. మీరు అనుకుంటున్నారు, "మేం జీవించి ఉన్నామని. జీవచ్ఛవాల కంటే ఘోరం. ఎందుకు ఘోరం అంటున్నానంటే, మీరు మీరు ఏమనుకుంటున్నారో", ఏం సాధన చెయ్యాలనుకుంటున్నారో కొన్ని సంవత్సరాల బట్టి. మేం డిస్కస్ (చర్చ) చేస్తున్నా, అసలు లక్ష్యం గుర్తుండటంలా. ఎందుకు గుర్తుండటంలా? అసలు లక్ష్యం శయనాగారం వరకూ వెళ్ళటంలా. ఏదీ కూడా నిద్రలోకి వెళ్ళడంలా. కారణ జాగత్తులోకి వెళ్ళడంలా. కారణ జగత్తులో గనుక బీజాలు పడితే- ఏమని చెప్పాను నేను- మీరు ఇక్కడ నిద్రపోతే ఎక్కడైనా లేవచ్చు. "మీరు. శరీరాన్ని ఇక్కడ వదిలేస్తాడు. ఎక్కడ నిద్రలేస్తాడు? ఇంక తల్లి గర్భంలో నిద్ర లేస్తాడు. ఎందువల్ల నిద్ర లేచాడు. ఇక్కడ చచ్చాడు కనుక." కానీ చావుని ఆధ్యాత్మిక జగత్తులో నిద్ర అంటాం, అంతే. అంతకంటే ఏంలా? నిద్రలో మరి మీరు ప్రతిరోజూ చచ్చిపొమ్మని గురువుగారు కోరితే- ఆయన ఉద్దేశ్యం ఏంటని? ఇంకోచోట నిద్రలేవాలని. అంతేగా, ఇంకోచోట నిద్రలేస్తున్నామా! అది చెప్తున్నాడు సుమంతుడు. రాజుగారి యొక్క శయనాగారం వరకూ వెళ్ళి, మనం ఎవరి చుట్టూరా ఉండటానికి ప్రయత్నం చేస్తాం. మనల్ని ప్రశంశించేవాళ్ళ దగ్గర. మనల్ని తిట్టే వాళ్ళ దగ్గరికి మనం గారంటీగా వెళ్ళంగా



.అంచేత ఏం చేశాడు సుమంతుడు? రాజుగారి శయనాగారం వరకు వెళ్ళి ఆయన వంశాన్ని కీర్తించాడు. వంశాన్ని కీర్తించడం అంటే మన యొక్క వంశం, ఏంటి ఎక్కడ నుండి పుట్టాం? - బ్రహ్మ యొక్క మానస పుత్రులనుంచి మనువుల యొక్క సంతతిగా పుట్టిన మనము- ఆచరణ ఎలా ఉంది? జంతువుల కంటేకూడా హీనంగా ఉంది. జంతువులకైనా, ఒక నిర్ణీత మైనటువంటి కార్యక్రమాలు ఒక నిర్ణీతమైనటువంటి వ్యవస్థ ఉంటుంది. పనిచేసినా- ఆహారాన్ని దాని కడుపు నిండిపోయాక పెట్టించండి- చూద్దాం. ఏ జంతువు చేతనైనా తినిపించండి. చూద్దాం. మనం మిగిలి పోయిందని అంటాం.

నిజమైనటువంటి శక్తిని గుర్తించాలి. కానీ నిజమైన శక్తిని ఎలా గుర్తిస్తాం మనం? చెప్తూన్నటువంటి విషయాన్నే 'ఏంటానికి' ఏకాగ్రత రాదు. ఇంక సాధనలో ఏం ఏకాగ్రత వస్తుంది? మనస్సు ఎక్కడెక్కడో పోతూ వుంటుంది. గాయత్రీ మంత్రజపం చేస్తారు గంటసేపు చెయ్యమంటే. నాకు తెలిసీ ఒక్క మంత్రమూ ఏకాగ్రతతో పూర్తిగా లక్ష్యముతో ఎవడూ ఉచ్ఛారణ చెయ్యడు. ఆ గంటలోనే ఎక్కడెక్కడో తిరిగి వచ్చేస్తూ వుంటుంది. కాని ఏం చెప్తారు? గంట జపం చేసాను మాష్టారూ. జపం యొక్క లక్ష్యం ఏమిటి మనకు? గురువుగారు $7^1/_2$ గంటలు $6^1/_2$ గంటలు జపం మొదలెడితే అలారం పెట్టుకుని జపంలోకి వెళ్లిపోయేవారు. మళ్ళీ ఎప్పుడాయనకు తెలిసేది, జపం ఆపాలని? అలారం కొడితే. అలారం By chance (ఒకవేళ) కొట్టలేదనుకో, ఇంక ఆయన బయటకి రారు. ఎందుచేత అంటే అంతరుచికరంగా వుంటుంది. మనకి ఓం భూః తర్వాత తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్- అసలు అన్నామో లేదో గూడ తెలీదు. చాలామంది నాతో చెప్తారు "అసలు మంత్రం మేం అంటున్నామో లేదో అనేటువంటి స్థితిలో పడిపోతున్నా" మాష్టారూ అని. చాల మంచిది. అంత జాగరూకతతో వున్నారన్నమాట. మంత్రోచ్ఛారణ చేసెయ్. ఎందుచేత అలాంటి లక్షణాలు వస్తున్నయ్? **నిజము (Fact) ఏంటి అంటే అభిరుచి లేక.** ఇది కూడ ఒక నల్లమందులాంటిది అని చెప్తాడు కారల్‌మార్క్స్. నల్లమందులాగ మీరు వుపయోగించుకున్నారూ అంటే చాల కష్టాలు వస్తయ్ మీకు. రెండిటికీ చెడ్డవాళ్ళు అవుతారు. ఉభయ భ్రష్టత్వం అంటారే - ఇటు భౌతిక జీవితంలో మీరెందుకూ

పనికిరారు. రెండు- ఆధ్యాత్మిక జీవితంలో అసలు ఎక్కడ కెళ్లాలో తెలీని వాళ్ళు అసలు ఎందుకు పనికి వస్తారు?

అంచేత -

**"తుష్టా వాస్య తథా వంశం ప్రవిశ్య స విశాంపతే**
**శతనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత్"**

నిద్రను ఉపయోగించుకోవటం నేర్చుకోండి. శయనాగారం వరకు వెళ్ళటం- కాని నిద్రను ఉపయోగించుకోవటం ఎప్పుడు కుదుర్తుంది అంటే జాగ్రదావస్థను మీరు నూటికినూరుపాళ్ళు వుపయోగించుకుంటేనే. ఒక్క క్షణము కూడవ్యర్థముగా పోకూడదు. ఒక్క క్షణము కూడా వ్యర్థముగా పోకూడదూ అంటే ఒక టైంటేబుల్ వుండాలి. ఒక కాలపరిమితికి ఒక నిర్ణీతమైనటువంటి టైము వుండాలి. ఆహారానికి నిర్ణీతమైన టైముండదు. టిఫిన్ వస్తుంది. అందరూ కలిసి ఒకేసారి తినలేరు ఎందుకు తినలేరు. ఒకేసారి అంటే- చాలబిజీగా వున్నారు. ఎంత బిజీగా వున్నారూ అంటే అసలు వాళ్ళా పని చెయ్యకపోతే ఇంకేం వుంది అసలు- ప్రళయం వచ్చేస్తుంది. ప్రళయాన్ని ఆపటం ముఖ్యమా, టైం ప్రకారం తింటం ముఖ్యమా. ఎన్నిసార్లు మనం చెప్పుకుంటే ఏం లాభం? ఒక వ్యవస్థీకృతిమైనటువంటి జీవితం- ఇక్కడ కూడా జీవించలేకపోతే అందరూ కలసి ఒకే విధంగా జీవించలేకపోతే! ఆహార నియమాలూ అంటే అర్థం ఏంటి? మంచినీళ్ళుతాగితే అందరూ ఒకేసారి తాగండి. టిఫిన్ తింటే అందరూ ఒకేసారి తినండి. ఉన్నవాళ్ళు ముగ్గురు తింటే టైము ఆరు. అది గూడ మళ్ళీ సగం సగం. ఎందుచేత అంటే "మేం చాల బిజీగా వున్నాం" కుదరదు. శయనాగారం వరకూ వెళ్ళాలీ అంటే 4వ శ్లోకంలోనే గాయత్రీ రామాయణం అడ్డుకుంటుంది. మీకు మింగుడు పడదు ఆ శ్లోకం.

నిద్రాస్థితిలో కూడ మీరు సాధన చేసుకోవాలీ అంటే "యానిశా సర్వభూతేషు, తస్యాం జాగర్తి సంయమి" మన లక్ష్యం అదే- మీకు తెలీటంలా (తెలీటంలేదు) మీ లక్ష్యం ఏంటో." రెండుసార్లు గాయత్రీ మంత్రం చేసాం, మూడుసార్లు గాయత్రి మంత్రం చేసాం, నాలుగు పదాలు మనం కంఠతా పట్టేసాం." కుదర్దది. 24 గంటలూ నిరంతరమైనటువంటి సాధన- గురువుగారు చెప్పింది. అంతకంటే తక్కువ చేస్తే



వాడు సాధకుడు కాదు. వాడు సాధనా మార్గంలో వున్నాడు తప్ప 'సాధన ఆరూఢుడు' కాలేదు వాడు. ఆ సాధనా రూఢుడు అవటానికి ఇక్కడ జాగ్రదావస్థలో మీరు నిద్రలేచిందగ్గరనుంచి పడుకునేంతవరకు కూడా, ప్రతి సెకండు ఒక వ్యవస్థగా- ఒక నిర్ణీతమైనటువంటి లక్ష్యాన్ని పొందటానికి, వుపయోగించుకోవాలి. నిర్ణీతమైనటువంటి లక్ష్యం పొందటానికి వుపయోగించుకోవటానికి తరువాత చూద్దాం. ముందసలు ఒక విశేషమైనటువంటి టైంటేబిల్ పెట్టుకుని- ఇక్కడ పెట్టుకోవటానికే- ఇంట్లో అవుతే కుదర్దు. ఇక్కడెందుకు మీరు టైంటేబిల్ ప్రకారం చేసుకోలేకపోతున్నారు. ఎవరిష్టం వాళ్ళది. ఎవరిష్టారాజ్యాలు వాళ్ళవి. అది కుదరదు. ఎందుకు కుదరదూ అంటే, నాకు కుదురుతుందా, నీకు కుదురుతుందా అని కాదు. ప్రకృతి ఒప్పుకోదు. ప్రకృతికి వ్యవస్థ చాలా ఇష్టం. మనిషి తప్ప మిగతావన్నీ కూడ ప్రకృతిలో చాల నియమబద్ధంగా జీవిస్తాయి. అఖరికి గాయత్రీ మంత్రం యొక్క అధి దేవత సూర్యుడు కూడా 2001 సం॥లో డిశంబరు 6వ తారీకున ఎన్ని గంటలకు రావాలీ? నువ్వు ఇప్పుడు లెక్కవేసి చెప్పేస్తే, సరిగ్గా (Correct గా) అన్ని గంటల అన్ని సెకండ్సుకు వస్తాడు. మనము తీసుకోవలసిన ఆహారాన్ని ఒకే టైముకు తీసుకోలేకపోతున్నాము. రాయవలసిన టేప్స్ వున్నా అవివున్నా ఒకే టైముకి మొదలుపెట్టి ఒకే టైముకి ఆపలేకపోతున్నారు. పరస్పరమైనటువంటి సంతులన, పరిస్పరమైనటువంటి అవగాహన, వంశము, వంశాన్ని ప్రశంసించాడూ అని వ్రాస్తున్నాడు గదా. "తుష్టా వాస్య తథావంశం". వంశం అంటే ఒకడా? మొత్తం. అసలు కోరిక ఏంటి? ఆధ్యాత్మిక లక్ష్యం. మనం, ఎనిమిది వందలకోట్ల మానవ శరీరధారులు కూడ ఒకేలాగ జీవించాలని ఒకేభాష, ఒకే ధర్మము, ఒకే విశ్వము. నలుగురుంటే నాలుగురకాలుగా జీవిస్తే, పది మంది వుంటే పదిరకాలుగా జీవిస్తే, ఇంకా ఆ వాతావరణాన్ని మనం ఎలా నిర్మించగలం? దాన్ని గురించి మనం తప్పు చేస్తున్నామా? ఒప్పుచేస్తున్నామా. దాన్ని గురించి గాభరా పడకండి, నేను కూడా ఆ ప్రయత్నంలోనే వున్నాను. జారిపోతూ వుంటాను. మళ్ళీ ఇలా కాదు అలా, ఇలా చేస్తే బాగుంటుందేమో, అలా చేస్తే బాగుంటుందేమో. కాని లక్ష్యము Clear (స్పష్టము)గా వుంటే ఎలా చేస్తే బాగుంటుందో మీరే నిర్ణయించుకోవచ్చు. ఆ లక్ష్యాలు క్లియరుగా లేకపోయేసరికి "మాష్టారూ మీరు చెప్పండీ." కాని గందరగోళం ఎక్కడ

వస్తున్నదీ అంటే - మాస్టారు ఏ వుద్దేశ్యంతో ఆ లక్ష్యం చెప్పారో-ఆ లక్ష్యం మీకు తెలీదే. మరి ఎలా ఇప్పుడు? గందరగోళం అక్కడొస్తోంది. దాంతో మొత్తం వ్యవస్థ ఏమైపోతూంది?

ఏది నిర్మాణం చేద్దామనుకున్నా, ఏ పనిచేద్దామనుకున్నా, ఇద్దరికీ **సమానమైనటువంటి లక్ష్యాలు లేవు.** వంశంలో అన్నీ కూడ ఒకటే జీన్సు. జీన్సు మారవుగదా. తెలిసిపోతుంది గదా! వీడు ఏ వంశానికి చెందినవాడో , వాడు ఏ వంశానికి చెందినవాడో- ఆ జీన్స్ ఇక్కడ ఒకలాగ లేవు. జీన్స్ అంటే ఏంటి? శరీరాకృతి గురించి మనం మాట్లాడటంలా. శరీరాకృతి ఒకే వంశంలో ఒకేలాగ వుండదు. కాని వాళ్ళ ఆలోచనా సరళి మాత్రం ఆ జీన్స్ పట్టేస్తాయి మనకి. కదా! ఒకేలాగ ఆలోచిస్తారు, ఒకేలాగ మాట్లాడతారు. ఒకే విధమైనటువంటి ఉదాహరణలు, ఆ నోట్లోంచి వస్తూవుంటాయి ఆ కుటుంబంలో పుట్టిన వాళ్ళకి. ఇక్కడ మరి ఈ గాయత్రి కుటుంబంలో పుట్టినవాళ్ళకి ఏ విధమైనటువంటి లక్ష్యాలుండాలి. మళ్లీ చెప్తున్నాను నేను. **అదీ ప్రశంస అంటే.** దేన్ని గురించి మనం ప్రశంసించుకుంటున్నాం. మనము **ప్రకృతికి అనుగుణ్యంగా జీవిస్తాము.** రెండు- **మౌనంగా వుంటాము.** మూడు- **ఆ మౌనములో ప్రకృతి మనకి ఏ సందేశాన్నిస్తొందో దాన్ని పట్టుకుంటాము. ఈ మూడు తప్ప మిగతా వన్నీ** చేస్తున్నాం మనం. ఎన్నిసార్లు మనం అనుకున్నా కూడా, ఈ మూడూ కుదరటం లేదు. "మౌనంగా వుండలేం, మౌనంగా ఎందుకుండాలీ?" బిగదీసేసుకుని, Irritation (కోపము) వచ్చేసి, కోపంగా వచ్చేసి, "మాస్టారు మౌనంగా వుండమంటారా? ఇంక చూసుకో 40 రోజులు మేం మాట్లాడం." కోపంతో మాట్లాడటం మానెయ్యవచ్చు, దానికేంవుంది. విసుగుతో మాట్లాడటం మానెయ్యెచ్చు, దానికేంవుంది. అర్థం చేసుకుని మాట్లాడటం మానెయ్యాలి. ఎందుకు మాట్లాడటం మానెయ్యమంటున్నాను మిమ్మల్ని? ప్రకృతి మీకు ఏంచెప్తోంది? ప్రకృతి మీకు ఏంచెప్తోంది అన్నప్పుడు ఎదుటివాడు నీ యిష్టానుసారం మాట్లాడాడా లేదా? నువ్వు ఏది కరక్టు అనుకున్నావో దాన్ని చెప్పాడా లేదా కాదు.

**ప్రకృతి నీకేదో చెప్తోంది, అద్భుతగులుతే అక్కడ?** దాని ప్రకారం, నువ్వు నిర్ణయించుకో. ఆ నిర్ణయాలు తప్పు కావచ్చు. సైంటిస్టులు చేసే కొన్ని వేల ప్రయోగాలలో కొన్ని లక్షల ప్రయోగాలలో ఏదో ఒక ప్రయోగమే సఫలం అవుతుంది. మిగతాదంతా Failures (భంగము) కదా! కాన్సర్‌కి మందు కనిపెట్టాలనుకుంటున్నారు.



ఎన్ని సంవత్సరాలబట్టి ప్రయోగాలు చేస్తున్నారు. ఎన్ని లక్షల ప్రయోగాలు, కోట్ల ప్రయోగాలు ఈ పాటికి అయిపోయి వుంటాయో. కాని అవంతా వేస్టే (దండుగే) అంటారా మీరు. కాదు. ప్రతీ ప్రయోగము మిమ్మల్ని ఆ లక్ష్యానికి దగ్గరగా తీసుకెళ్తూ వుంటుంది. ఎన్నిసార్లు మనం జారాం. అది ఇంపార్టెంటు (ముఖ్యం) కాదు. ఎన్నిసార్లు మనం నిలబడి మళ్ళీ ప్రయత్నాన్ని కొనసాగిస్తామన్నది చాల ఇంపార్టెంటు(ముఖ్యము). మీరు ప్రయత్నం కొనసాగించకపోతే కుదరదు. జన్మజన్మలబట్టి **కూడ ఆ ప్రయత్నాన్ని కొనసాగించేటటువంటి లక్ష్యమే శయనాగారం వరకు వెళ్ళటం.** ఇవాళ ఇంతవరకు వచ్చాను. నిద్రపోయాను. మళ్ళా రేపు ఎక్కడ వదిలామో అక్కడే మొదలెడుతున్నాం గదా. మరి మృత్యువు తర్వాత ఏమవుతున్నదని. లాజికల్‌గా(తార్కికంగా) ప్రకృతియొక్క నియమాలు అన్నీ గూడ ఒకేలాగ వుంటాయిగదా! మరి ఇవాళ రాత్రి ఇక్కడ నిద్రపోయాము. రేపు నిద్రలేచారు. ఏ ఏ పనిని మీరు ఎక్కడెక్కడ ఆపారో అక్కడక్కడ నుంచే మొదలెట్టాల్సి వస్తుంది గదా. మీకోసం ఎవడూ వ్రాసెయ్యడు. కొంతమందికి వ్రాస్తాడు మళ్ళీ. ఎప్పుడు వ్రాస్తాడూ? బుర్ర బద్దలుకొట్టుకుని పోతన, వాళ్ళకి, 'వ్రాసినటువంటిది' అర్థయుక్తంగా లేదు అని- వాళ్ళు వ్రాసి వ్రాసి వ్రాసి బుర్ర వేడెక్కిపోయి అలసిపోయి అలా బయటకి వెళ్లారు వాళ్ళు. అది మాత్రం సినిమాలో కరక్టుగా చూపిస్తారు. డైరక్టర్లు అన్నీ తప్పు చెయ్యరు. ఈ లోపల ఇక్కడ ఏమవుతుందీ - మళ్ళీ అతనే వ్రాస్తాడు, అదే రూపంతో వచ్చి కావలసింది సరిచేసి వెళ్ళిపోతాడు. అలా ప్రతిరోజూ జరిగిందా పోతన జీవితంలో? అతనికి బదులు రాముడు వచ్చి వ్రాసేసాడా? వ్రాయడు. మీరు అలసి పోగలుగుతే కార్యక్రమాలలో- నిరంతరం ఆ ప్రకృతికి అనుగుణ్యంగా జీవించటం, ప్రకృతియొక్క గురుత్వాన్ని స్వీకరించటం, మౌనంగా వుండగలగటం మనం చెయ్యగలిగినపుడు- ఆ నిద్రాస్థితిలో ఆ తంద్రాస్థితిలో గురువు ప్రవేశిస్తాడు.

V **"వనవాసంహి సంఖ్యాయా వాసాంస్యా భరణానిచ**
**భర్తా రమను గచ్ఛన్ త్యై సీతాయైశ్వశురోదదే"** (అయోధ్యకాండ -40/25

వనవాసమున్న రోజులను లెక్కపెట్టి భర్తతోపాటు అడవికి వెళ్ళుచున్నటువంటి సీతకు ఆమె యొక్క మామ - అంటే దశరథుడు వస్త్రాభూషణాదులు ఇచ్చెను. వాల్మీకి

వ్రాస్తున్నాడు, నారదుణ్ణి అడిగి వ్రాస్తున్నాడు- అది మనం గుర్తుంచుకోవాలి. మత్సమ పాతకీ నాస్తి పాపఘ్నీ తత్సమానమే". "నా అంత పాపి ఎవడూ లేడు. నీ అంత పాపాలు నాశనం చేసేవాడూ ఎవడూలేడు" అని ఒక వ్యక్తి అన్నాడు. కాని అన్న వ్యక్తి ఎవరు? నేను కాదు. మీరు కాదు, శంకరాచార్యులవారు. ఆయన నా అంత పాపిలేడు అంటంలో మనయొక్క పాపాలు, ఆయన యొక్క పాపాలు చాల తేడా వుంది దృష్టికోణంలో. ఆ తేడా మీరు వూహించి చెప్పగలరా నాకు? శంకరాచార్యులవారు "మత్సమఃపాతకీనాస్తి" "నా లాంటి పాపిలేడు." ఆయన వ్రాసుకున్నదే గదా? మనం అంటూ వుంటాం, మనం అనం అసలు. నేనెప్పుడూ అనలా . ఈ శ్లోకం వచ్చింది గనక అన్నాను గాని లేకపోతే నేనెప్పుడు గూడ నేను పాపిని అనొద్దని గూడ చెప్తాను నేను చాలమందికి. ఇంతకీ శంకరాచార్యులవారు ఎందుకనుంటారు? ఏ దృష్టిలో అనుంటాడు? **నేను ఆత్మను అని నాకు దర్శనమైనా కూడ ఈ శరీరం ఇంకా వుంది.** అంటే అర్థం ఏంటి? మళ్ళా మీరు శంకరాచార్యులవారు అబ్బే ఎందుకూ పనికిరారు, మా మాష్టారు చెప్పారు అసలు కాదు ఆ పాయింటు అర్థం చేసుకోండి. **అన్న వ్యక్తి యొక్క స్థాయినిబట్టి, ఆ స్థాయికి ఎదిగి మనం ఆలోచించగలగాలి.** ఇక్కడ మామూలు పాపాలు గురించి అసలు మాట్లాట్టమేలేదు. ఎప్పుడు మీకు ఆత్మ విస్మృతి కలుగుతుందో, ఎప్పుడు ఎప్పుడు 'నేను ఆత్మని' అని మీరు మర్చిపోతారో, అప్పుడు మీరు పాపం చేసినట్టే. ఆసలు పెద్ద పాపం అది. **ఆత్మ విస్మృతి.** ఇప్పుడంతా అదే పాపంలో వున్నాం మనం. నిరంతరం పాపం ఏంటీ అంటే నేను ఆత్మని అని మీరు నోటితో అంటున్నారే తప్ప, ఆత్మకు కావలసినటువంటి ఏ లక్షణాలు వుండాలో- ఆ లక్షణాల గురించి అనేసరికల్లా మీకు బోరుకొడుతుంది. ఉద్యోగలొచ్చేస్తాయ్, డబ్బులొచ్చేస్తాయ్, బంగారు మహల్లు వచ్చేస్తాయ్- ఇదంతా చెపుతుంటే ఎంత ఉషారుగా వుంట్ఝంది, ఇంకా, ఇంకా మాష్టారు ఇంకా ఏమి వస్తాయో అని. ఇంక ఇవి రావు. మీకు ఆత్మజ్ఞానం తప్ప మిగతాది ఏమి వచ్చినా గూడ చాల ప్రమాదమే. అందుచేత **ఆత్మజ్ఞానము రానటువంటి రోజులు కూడా వనవాసమే.** వనవాసమంటే గాయత్రి రామాయణంలో చెప్పబడు తున్నటువంటి వనవాసం. రాముడు, సీత వెళ్ళినటువంటి వనవాసం గురించి చెప్ప టంలా. మనం అందరం గూడ వనవాసంలో వున్నటువంటి వాళ్ళమే. ఎందుచేత? మనమందరం వనవాసంలో వున్నాం. **అనంతమైనటువంటి రాజ్యానికి వారసులై,** ఏ



**రాజ్యానికి-ఆత్మయొక్క రాజ్యానికి, భగవంతుడి యొక్క రాజ్యానికి, భగవంతుడియొక్క శక్తికి కూడ మనం వారసులమే.** మనం ఎంత త్యాగమూర్తులమంటే- ఆ రాజ్యం వద్దనుకున్న రాముడు వద్దన్నాడందుకే, నేను బాబోయ్ రాజ్యం చెయ్యను. మనలాంటి వారందరికీ అందుకే రాముడు ఆరాధ్యదైవమయ్యాడు. మంచిపనిచేసాడో, చెడ్డపనిచేసాడో అది వేరే విషయం. ఖచ్చితంగా రాజ్యం వద్దన్నాడు.

మనం గూడ ఆత్మరాజ్యము వద్దు, "నేను అడవిలోనే వుంటాను. కాయ కూరలు తింటాను. తిని ఏంచేసాడు, పోనీ వనవాసంలో వుండి? వనవాసంలో వున్నటువంటి వనంలో వున్నటువంటి రాక్షసులందర్నీ సంహరించుకుంటు వచ్చాడు. ఒకళ్ళ తర్వాత ఒకళ్ళని, ఒకళ్ళ తర్వాత ఒకళ్ళని. మనం గూడ ఈ శరీరంలో వున్నటువంటి రాక్షసుల్ని సంహరించుకోవాలి. మొట్టమొదట మన శరీరంలో వున్న రాక్షసులు ముఖ్యంగా భారతీయ శరీరంలో వున్నటువంటి రాక్షసుడేంటీ అంటే పోస్టుపోన్‌మెంట్ **(వాయిదా)**. ఏ పని చేయదలచుకున్నా తరువాత చేద్దాం. నేను మీకు వుదాహరణ కూడ చెప్పాను. ఒక అగ్గిపెట్టె కావాలీ అంటే రాత్రి ఒంటిగంటకు ఎనిమిది కిలోమీటర్ల దూరం నడిచి అక్కడంతా షాపులంతా తెరిపించుకుని నానా అవస్థపడి తెచ్చుకుని వచ్చాను నేను. మీకు చాల ముఖ్యమయినటువంటి పనికి కూడా తక్షణమే చెయ్యాలనిపించదు. మొన్న అమ్మ వచ్చింది. కనకమ్మగారు వచ్చారు చూసారు గదా. ఆవిడ రుమాలులో వందరూపాయల నోటు మర్చిపోయింది. ఆ వందరూపాయల నోటు అందరూ కళ్ళకద్దుకున్నారు. కాని ఆ క్షణంలో ఆశ్రమానికి తీసికెళ్ళి ఇవ్వాలనిపించలా? ఎప్పుడిస్తామన్నారు వాళ్ళు? రేపు. చేతిరుమాలులో డబ్బు వుందీ అంటే, అదేదో అవసరానికే తెచ్చుకుని వుంటారు గదా వాళ్ళు. ఖచ్చితంగా ఆ అవసరం ఆగిపోయి వుంటుంది గదా. వాళ్ళు వెతుక్కుంటూ వుండి వుంటారు గదా? మనం చూడగానే ఏంచేయాలీ? తప్పులెలా జరుగుతాయో చూశారా? చెప్పేదేంటి ఇక్కడ? **తక్షణమే- మంచిపనైతేనే.** తిట్టాలనిపించింది గనక తక్షణమే మొదలెట్టి తిట్టొద్దు. మళ్ళీ తక్షణమే అనేది, దానికి వుపయోగించుకోకండి. ఇలాంటి తప్పులు ఎందుకు జరుగుతున్నయ్? ఇక్కడ కూడ మనం వనవాసంలోనే వుంటాం. ఎవరి వనంలో వాడుంటాడు. ఆ వనమే వాడికి చాల కష్టంగా వుంటుంది. అక్కడున్న పెద్దపులులు అక్కడున్న వాటినే భరించలేకుండా వుంటే, సాయూహికంగా ఏం జీవించగలుగుతాడు వాడు. అక్కడ

కావలసినటువంటి వస్త్రాలు, అక్కడ కావలసినటువంటి ఆభరణాలు, ఇవ్వబడ్డాయి. ఎవడిచ్చాడూ? వస్త్రాలు అభరణాలు ఇక్కడ ఎవరికెవరిచ్చారు శ్లోకంలో? దశరధుడు సీతకిచ్చాడు. సాధారణంగా మామ అనేసరికల్లా చందమామ గుర్తొస్తాడు. యూనివర్సల్ (విశ్వమంతటికీ) మామ కదా. చందమామ యొక్క లక్షణమేమిటి? **పితృదేవతలకు అధిపతి.** పితృదేవతలయొక్క ఆశీర్వాద బలంతోనే మనకీ శరీరాలు నిర్మించబడతాయి. పితరులవల్లనే కదా ఈ శరీరాలు వచ్చాయి. ఈ పితృదేవతల యొక్క అధిపతి చంద్రుడు గనక, మామ కనక బట్టలిస్తాడు. మనకి పితృదేవతలు ఇంగ్లీషులో దాన్ని లూనార్ గాడ్స్ అంటాం. దానే భగవద్గీతలో- చంద్రకిరణాలద్వారా వెళ్ళినటువంటి యోగి మళ్ళీ భూమిమీదకు రావలసిందే. ఇంకోదారిలేదు. "తత్ర చాంద్ర మాసం యోగి"- చంద్రుని యొక్క మార్గము యాన్సిస్ట్రల్ మార్గము, హేరార్కి, వస్త్రాలు ఇస్తాడు. ఏం వస్త్రాలు ఇచ్చాడు మనకి? శరీరమే.

**"వాసాంసి జీర్ణాని, యథా విహాయ**
**నవాని గృహ్ణాతి నరోపరాణి,**
**తథా శరీరాణి విహాయ జీర్ణా**
**అన్యాని సంయాతి నవానిదేహీ"**

నాశనం అయినపోయినటువంటి, జీర్ణమైపోయినటువంటి బట్టలను వదిలేసి, కొత్తబట్టలు ఎంత ఆనందంగా ధరిస్తాం మనం! కాని జీర్ణమైపోయినటువంటి ఈ "బట్ట"ను వదిలెయ్యాలంటే ఎంత బాధపడతాం మనం! ఎందుకాబాధ? వనవాసంలో వున్నాం గనక, తెలీదు గనక- చిరిగిపోయినటువంటి బట్టని ఏ క్షణంలో మనం వదిలేస్తామో ఆ క్షణంలో ఏమవుతుందీ? కొత్తబట్టలు సహజంగానే మీకు లభిస్తాయి. అంచేత గురుదేవులు ఇచ్చినటువంటి ఆ ఫార్ములా (సూత్రము) గనక మీకు అర్థం అవుతే- ప్రతిరోజు కొత్త జన్మ ప్రతి రాత్రి కొత్త మృత్యువుఅనలా? **నయీ మౌత్** అంటే **నిద్రలేచేటప్పుడు మీరు కొత్త బట్టలతో నిద్రలేస్తారు ప్రతిరోజు.** ప్రతిరోజు మీకు కొత్తబట్టలు. అదీ ఆ గురువు యొక్క గొప్పతనం. ఇంతా అద్భుతమైనటువంటి గురువుని మీరు ఎక్కడా పొందరు. కాని చెప్పింది చేస్తే కదా! "వనవాసం హి సంఖ్యాయ" ఎన్ని శరీరాలు మీరు మార్చేసుకోవచ్చు. ప్రతిరోజు మీరు ఒక కొత్త శరీరాన్ని ధారణచేయవచ్చు. కాని శరీరం మారుతూ వుంటే ఏం లాభం? శరీరంతోపాటు ఇంకేం ఇచ్చాడు?



**ఆభరణానిచ** ఆభరణాలంటే, ఆ శరీరానికి వుపయోగపడేటటువంటి పరిస్థితులు, ఆ శరీరానికి వుపయోగపడేటువంటి పనిముట్లు. అవన్నీ కూడ ఇచ్చాడు. ప్రకృతి మనకి ఇచ్చిందదే. రామాయణంలో వాళ్ళు చెప్పింది- సీత యొక్క మామ సీతకు బట్టలు, ఆభరణాలు ఇస్తే నీకూ నాకూ ఏంలాభం? ఇక్కడ కూర్చొని చదువుకోటానికి. నిజమే ఇచ్చివుండొచ్చు. ఆయనకి చాల ప్రేమ వుంది కోడలిమీద. ఇచ్చాడు. నీకు నాకు ఏంలాభం? కథ చదువుకోటానికి తప్ప. కాని దాంట్లో వున్నటువంటి **అంతరార్థం,** దాంట్లో వున్నటువంటి సాధన, దీని ముందు శ్లోకంలో సాధనా మార్గంలో ఎక్కడికి చేరుకోవాలని చెప్పుకున్నాం మనం? శయనాగారం. నిద్రలోకి జారుకోవాలీ అని చెప్పుకున్నాం. నిద్రలోకి జారుకున్న తర్వాత ఏంచేయాలీ? ప్రశంసించాలి. ఏ విధమైనటువంటి ప్రశంస కావాలి మీకు? నిద్ర లేచింతరువాత, సాధన చేసింతరువాత, ఏవిధమైనటువంటి వస్త్రాలుండాలి? ఏవిధమైనటువంటి ఆభరణాలు వుండాలి? కాని వస్త్రాలు, ఆభరణాలు, దేన్ని బట్టి అతను ఇచ్చాడూ? 'భర్తారమను గచ్ఛంతి' భర్తతోపాటు అడవిలోకి వెళుతున్న ఆ సీత యొక్క అవశ్యకతను గుర్తించి. ఇది మీరు చాల జాగ్రత్తగా అండర్‌లైన్ చేసుకుని **ఆవశ్యకత అంటే** Necessity. **అది లేకపోతే ఇక పనిజరగదు అనేటువంటి పరిస్థితులకు మాత్రమే మీరు తలొగ్గాలి తప్ప అది కావాలీ, ఇది కావాలీ, అంటే ఒప్పుకోదు ప్రకృతి.** ఎలాంటి ఆభరణాలు కావాలి మనకి? ఆహారం కావాలి. ఎలాంటి ఆహారం కావాలి? ఏది ఎప్పుడు దొరికితే అయాచితంగా లేకపోతే ఎలాంటి ఆహారాన్ని మనం మన స్థాయికి లగ్గట్టు సంపాదించుకోగలమో, వండుకోగలమో ఆ స్థాయికి, కాని ఆహారం దేనికోసం తింటున్నాం మనం? ఆహారం ఎందుకు తినాలి సాధకుడు? భోజనం మానేస్తే ఏం వాడు? ఆహారం ద్వారా, ఆహారం దేనికోసం తింటాడు? శక్తి, బలము, ఇంకా **ఆహారమే మనస్సుగా మారుతుంది.** Mind. అది. మనం తిన్న ఆహారం యొక్క సూక్ష్మభాగము **మనస్సుగా మారుతుంది. స్థూలభాగము మలముగా మారుతుంది.** అందువల్లే మళ్ళీ మలముగా మారినటువంటి అది ఆహారానికి, బలముగా పనికివస్తుంది. మెన్యూర్ (ఎరువు) అంటాం గదా! ఎరువుగా అందుచేత **ఆహారాన్ని మనస్సు మార్చుకోటానికి వుపయోగించుకోవాలి మీరు.** "భర్తస్య అభరణానిచ' వస్త్రాలు. అభరణాలు రాత్రి మీరు నిద్ర పోతూన్నపుడు, మీ సాధనాత్మకమైనటువంటి చేతనలో ఏ ఆహారాన్ని ఎందుకు తీసుకుంటున్నాం? దానివల్ల మీ మనస్సు ఎట్లా

మారుతుంది? సంస్కారవంతమైన మనస్సు ఎలాఏర్పడతుంది? అలాంటి వస్త్రాలు, అలాంటి ఆ భూషణాలు, ప్రతిరోజు రాత్రి మీరు రాసుకుంటూ వుండాలి. గుప్త విద్య (Secret doctrine) గురించి మీకు చెప్తున్నప్పుడు, మీరు వెళ్తోన్నటువంటి చోటకి వెళ్ళే పని సఫలం అవ్వాలీ, అవ్వకూడదు, మీరే నిర్ణయించుకుంటే, **మీరు చేసే టిఫిన్ బట్టి అక్కడికి వెళ్ళిన పని కంట్రోలు చేసుకోవచ్చు** అని రెండు మూడుసార్లు చెప్పినట్టు గుర్తునాకు, కొంతమంది మనుష్యులకి. ఇక్కడ ఎవర్నో కలుసుకోవటానికి వెళుతున్నారు మీరు. ఏదో అడగటానికి వెళుతున్నారు మీరు. మీ కోరిక ఏంటీ? ఆ అడిగింది అతను ఇచ్చెయ్యాలని. అప్పుడు మీరు తీసుకునేటటువంటి టిఫిను, లేదూ, ఇంకొటుంది మీరు వెళ్ళి అడుగుతాను నేను కాని వాడు అది ఒప్పుకోకపోతే బాగుండును. అప్పుడు మీరు తీసుకున్న ఆహారం మార్చుకుని వెళితే అక్కడ రిజల్ట్సు మారుతాయి. ఇలాంటివి చెప్పకుండా ఏంటో.శయనాగారం, ఏంటో అక్కడ నిద్రలు, వస్త్రాలు, ఆభూషణాలు నేను చెప్పనది. ఎందుకు చెప్పనూ అంటే చెప్పెయ్యటానికి ట్రైచేసా (ప్రయత్నము చేశా)ఐదార్లుసార్లు నేను. సీక్రెట్‌డాక్ట్రిన్ క్లాసుల్లో వాళ్ళకి చెప్పాకొన్ని- మీరిలా ఎక్స్‌పరిమెంటుచేసి చూడండి ఆహారంలో ఎలాంటి మార్పులొస్తాయో- మళ్ళీ రాలా వాళ్ళు. వింటానికి చాలా బాగుంటయ్. చెయ్యటానికి బావుండవు అవి. అంచేత రాత్రి నిద్రబోయేటప్పుడు ఆరోజు చేసుకున్నటువంటి, తిన్నటువంటి ఆహారము మీ మనస్సు మీద ఎలాంటి ప్రభావం చూపించిందో కూడ మీరు గుర్తుంచుకోవాలి. అందుకే చెప్తున్నాను. **అధ్యాత్మిక సాధనలో ఏ క్షణమూ వృథాకాదు వాడికి. ప్రతిదీ వాడికి** ఇంపార్టెంటే (ముఖ్యమే). అనుక్షణము ఇంపార్టెంటే వాడికి. ఏ ఆహారం తిన్నాను ఇవాళ, ఈ పరిస్థితి వచ్చిందీ, ఇంక ప్రతీదీ ఆహారం మీదే పెట్టుకుని, ఇంక ఆహారాన్ని వాడికి కావలసినట్టు మార్చుకున్నాడనుకో. ఇంక ప్రకృతి వాయించేస్తుందివాణ్ణి. మీకోసం కాదు, నువ్వు ఎలా జీవించాలీ? ప్రకృతినిన్ను ఎక్కడ **పెడుతుందో అక్కడే. నువ్వు గమనిస్తావు అంతే.** ఇది తింటే ఇలా జరుగుతోంది, అది తింటే అలా జరుగుతోందని, దానివల్ల శరీరం ఏర్పడుతూ వుంటుంది. దానివల్ల అభరణాలు అంటే మానసిక స్థితులు ఏర్పడుతూ వుంటుంది. ఆ మానసిక స్థితులు, ఆ శరీరాలవవల్ల, వనవాసంలో ఆత్మవిద్యకి మనం దూరంగా వున్న ఈ కాలాన్ని సుఖంగా మనం గడుపుకోగలుగుతాం. దూరంగానే వున్నాం ఇప్పుడు. ఆత్మసాక్షాత్కారం అయిపోయేక



ఈ గందరగోళం అంతా అక్కరలా. కాని **ఆత్మవిద్యలో మనం నిష్ణాతులం కానంతవరకు, వనవాసంలో వున్నంతవరకు మనకి రెండు కావాలి. వస్త్రాలుకావాలి, ఆభూషణాలు కావాలి. వస్త్రాలంటే శరీరము. ఆభూషణాలంటే, ఆ శరీరాన్ని వుపయోగించుకునేటటువంటి మనస్సు.** అంచేత ఆ శరీరము ఆ మనస్సు, ఏ విధంగా మార్చుకుంటూ వెళ్తావుంటే, మనకి కావలసినటువంటి లక్ష్యం దగ్గరకి చేరుకుంటామని చూచుకుంటూ

VI "**రాజా సత్యంచ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్**

**రాజా మాతా-పితాచైవ రాజాహితకరో నృణామ్** (అయోధ్యకాండ - 67/35)

రాజే సత్యం, రాజే ధర్మము. కులవంతులయొక్క కులము, తల్లి, తండ్రీ రాజే. మనుష్యులకి కూడ అతను హితము చేకూర్చేవాడే. ఇదంతా ఏ దృష్టికోణంతో చదువుతున్నామో దాన్నిబట్టి అర్థం చెప్పుకోవాలి. ఇప్పుడు చెప్పిన 'మత్సమ పాతకినాస్తి' అని శంకరాచార్యులవారు అంటేనో, ఓ ఖూనీకోరు అంటేనో, లక్ష్యంలో తేడా చాలవుండి ఖూనీకోరు ఏం తప్పుచేసానని అనుకుంటున్నాడతను. ఫలానావాళ్ళని చంపేసాను. తప్పుచేసాను అనుకుంటున్నాడు శంకరాచార్యులవారి తప్పేంటి? నాకు ఆత్మవిస్మృతి కలిగిందే కొన్ని క్షణాలు, 'కొన్ని క్షణాలు నేను ఆత్మను అని గుర్తుంచుకోలేకపోయానే' - ఆస్థాయిలో అతను ఆమాట అన్నాడు. అందుచేత ఇక్కడ గాయత్రి రామాయణంలో నారదుణ్ణి వాల్మీకి అడిగాడు.

**"తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్**

**నారదం పరిప్రపచ్ఛ వాల్మీకిర్ముని పుంగవమ్**

మౌనంలో వున్నటువంటి అథారిటీ- తపస్సు, స్వాధ్యాయము, వాక్కు యొక్క శక్తిని తెలుసుకున్న వాళ్ళల్లో శ్రేష్ఠమైనటువంటి- వాణ్ణి అడిగాడు. అడగ్గానే ఏం జరిగిందక్కడ రెండవశ్లోకంలో. రాక్షసులెవరో గుర్తించు. మన శరీరంలో వున్నటువంటి యజ్ఞ కార్యక్రమాలకు అడ్డుతగిలేటటువంటి వ్యక్తుల్ని నిర్మూలించు, నిర్మూలిస్తే **ఇంద్రుడు-** మనస్సు ఆ విజయాన్ని చాలా ఆనందంగా స్వీకరిస్తుంది. దాని తరువాత మూడవశ్లోకంలో ఏంచెప్పుకున్నాం మనం. "ధనుఃపశ్యా" చూట్టానికిది చాల కష్టంగా వుంటుంది. ఇంతపెద్దపని మనం ఎక్కడ చెయ్యగలం. పెద్ద ఋషలే దాన్ని చేయలేకపోయారు. ఋషులు చేయలేనటువంటి అంత అద్భుతమైనటువంటి పన్లు - ఆ

మాల అవధూతమ్మ చివటం అమ్మ చీరాలలో వుండేటటువంటి అవధూత, వాళ్ళంతా సాధన చేసారు గదా. పెద్ద పెద్ద ఋషులు ఏమి సాధన చేసారో మనకి తెలీదు. కాని మనకళ్ళముందే అతి సాధారణ జన్మెత్తినటువంటి, అతి సాధారణ శరీరాలలో, అతి సాధారణమైనటువంటి బాక్‌గ్రౌండ్ కలిగినటువంటి ఒక వెంకయ్యసామి, వీళ్లందరూ సాధించగలుగుతే మనం ఎందుకు సాధించలేము? "వత్సరామ ధనుః పశ్యా" అధనుస్సును చూడు అని. చూశాడు సరే. చూసాక నీకు కావలసినటువంటి మార్పులు జాగ్రదావస్థలో రావాలి గుర్తుంచుకోండి. నిద్ర ఎందుకు అవసరమో చాల జాగ్రత్తగా ఆలోచించండి. ఎంత కోటీశ్వరుడైనా, ఎంత రాజైనా, వాడు ఎంత సామర్థ్యం కలిగినటువంటి వాడైనా నిద్రపోయి తీరాలి. వాడు నిద్రపోకపోతే మూడు రోజులు చుట్టుపక్కలవాళ్ళను నిద్రపోనివ్వడు. పిచ్చెత్తిపోయి. అందుచేత ఆ నిద్రయొక్క గొప్పతనం ఏమిటి? అక్కడ మీకు కావలసినటువంటి రెస్టు (విశ్రాంతి) ముందు దొరుకుతుంది. రెస్టు దొరకటమే కాకుండా, మీరు కరక్టుగా (సరియైన) ప్రశంసాపూర్వకమైనటువంటి, కార్యక్రమాలేమైనా చేయదలచుకుంటే, దాని యొక్క బీజాలు నాటుకోవచ్చు. ఆ బీజాలు నాటుకోవటమే కాకుండా దానికి కావలసినటువంటి వస్త్రాలు, అభరణాలను కూడ మీరు సమకూర్చుకోవచ్చు. ఇంతవరకు వచ్చిన తరువాత ఈ శ్లోకం చెప్పుకుంటున్నాం మనం.

**"రాజా సత్యంచ ధర్మశ్చ రాజాకులవతాంకులమ్**
**రాజా మాతా-పితా చైవ రాజాహితకరోన్నృణామ్"**

ఏ రాజును గురించి చెప్తున్నాడిక్కడ? ఇక్కడ స్వరాజ్యం గురించి చెప్తున్నాడు. అదే కిరణము చాలా తేజస్సుతో సూర్యుని నుంచి భూమిమీదకు దిగుతోంది. నిన్న జన్మాష్టమినాడు చెప్పాను గదా? ఆ కిరణమే స్వరాజ్యము. స్వరాజ్యం అంటే ఏంటి? ఇండిపెన్‌డెన్స్. స్వాతంత్ర్య దినోత్సవంనాడు మనమే మనకు కావలసినటువంటి జీవితాన్ని మార్చుకోవచ్చు. అంతేకదా? గవర్నమెంటును అంటే ప్రజలే ఇచ్చుకుంటారు. నచ్చలేదు. ప్రజలే దింపించుకుంటారు. అ రాజత్వము - ముందు మీ శరీరం మీద సంపాదించుకోండి. ఏమని చెప్తున్నాడూ "రాజా సత్యం" మన ఆత్మ 'ఓం భూః ఓం భువః ఓం స్వః ఓ మహః ఓం జపః ఓం తపః ఓం సత్యం ది లాస్ట్ (ఆఖరిది) సత్యలోకం అని చెప్పుకుంటాం గదా! అంచేత మన శరీరాలమీద మనయొక్క అనేక శరీరాలున్నాయె



మళ్ళీ, ఒక స్థూల శరీరమే మనకు అర్థం అవుతోంది, స్థూలశరీరము యొక్క నియమాలను మాత్రమే మనము తెలుసుకోగలగుతున్నాం. కానీ మనమీద మనకు ఒక పూర్తి ఆధిపత్యం రావాలీ అంటే ఒక స్థూల శరీరం మీద ఆధిపత్యం వుంటే సరిపోదు. మన యొక్క కోరికలు ఎక్కడ ట్రిగ్గర్ అవుతున్నాయి, రకరకాలైన కోరికలు వస్తున్నాయి మనకి. ఆ కోరికలయొక్క నిజమైనటువంటి కేంద్రము ఎక్కడుంది? సిగరెట్టు ఒకడు తీసి వెలిగిచ్చాడు ఇక్కడ. అందరికీ సిగరెట్ తాగాలనిపించదు. ఎవరికి సిగరెట్ తాగాలనిపిస్తుంది? ఆ అలవాటు వున్నవాడికి తాగాలనిపిస్తుంది. అలవాటులేనివాళ్ళకి.. అంతేగా! అంచేత భౌతిక కక్ష్యలో సిగరెట్ తాగటం అనేటువంటి చిన్న యాక్ట్(పని) మీకామమయ శరీరంలో వున్న పరిస్థితులను బట్టి విపరీతమైనటువంటి కోరికల్ని కలగజేస్తాయి కొందరికి. వాళ్ళు కూడా సిగరెట్ తాగాలనిపిస్తే కొందరికి సిగరెట్ తాగుతున్న వాణ్ణి చూచి కూడా, "దూరంగా వెళ్ళిపోదాం, ఆ వాసన మనం భరించలేకపోతున్నాం, అది భౌతికశరీరం యొక్క ఇది కాదది." అలవాట్లు, కామము, కోరికల యొక్క, సూక్ష్మశరీరం యొక్క లక్షణం. సిగరెట్ తాగుతున్నాడు. "అన్యాయంగా చచ్చిపోతాడు. పాపం కాన్సర్ వస్తుందేమో వాడికి, ఎంతధైర్యం వాడికి, నాకూ తాగాలని వుంది. నేను తాగలేకపోతున్నాను. వాడు మొదలెట్టాడు గదా. నేను కూడ తాగుతా.' ' ఈ ఆలోచనలు, ఇవి ఎక్కడనుంచి వస్తున్నయ్, మనోమయకోశం నుంచి వస్తున్నయ్. సిగరెట్ కాల్చాము. పక్కనున్న వాడికి సిగరెట్ పడదు. వీడిని లేపెయ్యాలి ఇక్కడనుంచి. ఏంచేద్దాం? తీద్దాం సిగరెట్టు. కాల్చకపోతే కాల్చకపోవచ్చు. సిగరెట్ తియ్యటం చూడగానే వాడికి పడదు కాబట్టి ఏంచేస్తాడు... పొగతాగని వాడు ఏమవుతాడు దున్నపోతైపుట్టున్ అన్నాడు. అహా! ఆనందమయ కోశం వుందే- ఏ స్థాయిలో అయినామీరు జీవించుకోవచ్చు. కాని ప్రతీచోట మీరు రాజవ్వాలి. 'రాజా సత్యం' మీరు నిర్ణయించాలి. ఇది చెయ్యొచ్చా. చెయ్యకూడదా, అలవాట్లకి బానిసలయిపోయి చుట్టుపక్కల వున్న వ్యక్తుల యొక్క ఆలోచనలకి బానిసలయిపోయి, ప్రకృతియొక్క నియమానికి లొంగిపోయి విజ్ఞానమయకోశం చెయ్యకూడదు మీరు. మీరేపని చేసినా ఎలా చెయ్యాలి? రాజుగా లైక్ ఎ కింగ్. అందుకే నేను ఒక రాజ్యానికి వారసత్వం ఇస్తున్నానూ అంటాడు క్రైస్టు-ఏ రాజ్యానికి వారసత్వం ఇస్తున్నాడూ? ఏ రాజ్యానికి అతను రాజు? వినేవాళ్ళు ఖంగారు పడ్డారు. భౌతికజగత్తులో రాజైపోతాడేమో ఎత్తి

పారేయండని శిలువ వేశారు. భౌతిక జగత్తులో రాజౌతారో మీరు ఎలావుంటారో అనవసరం. కాని **ఆధ్యాత్మిక సంపదకు వారసుడైనటువంటి వాడు నిరంతరమూ రాజే. రాజాధిరాజు** అని అందరు కూడ అతని కాళ్ళదగ్గరకు రావటం మనం గమనిస్తూనే వుంటాం గదా. ఇదీ సత్యము. రాజాసత్యం 'ధర్మశ్చ' ఆ రాజు యొక్క ధర్మము ఏమవుతుందప్పుడు. అది మీరు చాల జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. కాలేజిలో వాచ్‌మెన్ వున్నాడు. వాడో చిన్నతప్పుపనిచేస్తాడు. లెక్చరర్ వున్నాడు. వాడొక తప్పుచేస్తాడు. ప్రిన్సిపాల్ వున్నాడు. ఆయనొక తప్పుచేస్తాడు. ఎవరి తప్పు చాల భయంకరమైన పరిణామాలకు దారితీస్తుంది? వాచ్‌మెన్ చేసిన తప్పు వున్నదనుకో, వాడివరకే. లెక్చరర్ తప్పు చేసాడనుకోండి వాడు, వాడి క్లాసు స్టూడెంట్స్‌వరకు. ప్రిన్సిపాల్ తప్పుచేస్తే మొత్తం ఇన్‌స్టిట్యూషన్ దెబ్బ తింటుంది. అంచేత ధర్మం- ఎప్పుడైతే నువ్వు భౌతిక శరీరమే కాదు, ఈ అన్ని కోశాలమీద ఆధిపత్యం వహించి నిర్ణయాలు చేస్తున్నప్పుడు, ధర్మయుతంగా లేకపోతే- నువ్వు చేసేటటువంటి నిర్ణయం ఎక్కడైనా గాడితప్పిందనుకో- ఏమవుతుంది? ఆ మొత్తం వ్యవస్థ నాశనం అయిపోతుంది.. సాధనలో జాగ్రత్తగా వుండండీ అని చెప్పేదెందుకంటే- భౌతికజగత్తులో మీరు చేసేటటువంటి తప్పు. మీ ఒక్క శరీరానికే బాధ కలగజేస్తుంది. **కామమయ జగత్తులో మీరు చేసేటటువంటి తప్పు మీలాంటి కోరికలు గలిగినటువంటి శరీరాలు,** ప్రపంచంలో ఎక్కడవున్నా - **అక్కడ తప్పు** కలుగచేస్తుంది. ఇది చాల జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఏంచెప్పా? ఇక్కడొకడున్నాడు, అక్కడొకడున్నాడు. వీడిక్కడ సిగరెట్ వెలిగించాడు. అక్కడ వాడికి సిగరెట్ తాగాలని కోరిక వున్నవాడైతే, ఈ సిగరెట్ వెలిగించటం వల్ల, నువ్వు నాశనం అయిపోవటమే కాకుండా, పరిణామాలు చాల తీవ్రంగా వుంటాయి. ఆలోచన్లు ఇంకా ప్రమాదం. ఒక వ్యక్తి వ్రాసినటువంటి ఆలోచనలు- కొత్త ప్రపంచానికి కొత్త ధారనిస్తుంటాయ్. కారల్‌మార్క్స్ కమ్యూనిజం అనేటువంటి ఒక ఆలోచనా పదాన్ని అలా పడేసాడు. ఎలా పడేశాడూ? లండన్‌లో వున్నటువంటి బ్రిటిష్ లైబ్రరీలో పుస్తకాలుచదువుతూ వ్రాసుకుంటూ వుండేవాడు నోట్సు. చీకటి పడిపోతే లైబ్రరీ నుండి అతన్ని విసిరేవాళ్ళు బయటికి. అలా చదివేవాడు. నేను చెప్పాను గదా! మరి అలా చదివితేనే ఆ ఆలోచనలకి ఎఫెక్టు (ప్రభావము). అతని భార్య అతన్ని ఏమీ అనేదికాదు. పిల్లలకి బట్టలు కుట్టాలి, బట్టలు లేవు. ఏంచేసేదో తెలుసా కారల్‌మార్క్స్ యొక్క భార్య?



వాళ్ళ పిల్లలకి బట్టలు లేకపోతే బట్టలు కుట్టటానికి, చెత్తకుండీలు వుంటాయి కదా? అందులో పారేస్తుంటాం గదా అలుకుగుడ్డలు అవీ అవన్నీ తీసుకువచ్చి ఉతికి ఆరేసుకుని వాటినన్నిటిని కలిపి అదోరకం గుడ్డగా తయారుచేసేది. ఇప్పుడైతే అదోరకం ఫాషనే అయిపోయుండేది. కాని ఆ టైములో అది ఫాషన్ అవలా (కాలేదు). స్టోన్ వాష్, డ్రైవాష్, ఏదో రకరకాల పేర్లేమో చూశాను. స్టోన్‌వాష్, రాయిమీద అరగదీసినట్లుగా వుంటుంది. పాచ్‌పాచ్‌పాచ్‌లుగా, ఆ పాంటు తమాషా పాంటు అది. అది కారల్‌మార్క్స్ భార్య గనక చూసివుంటే ఎంత ఆనందించేదో అసలు. పేటెంటు వుంటే పేటెంటు ఆవిడకు రావాలి. ఈ అలుకుగుడ్డలన్నీ తీసుకువెళ్ళి కుట్టుకుని ఎలాగో అలా పోషించేది. కాని అతనియొక్క ఆలోచనలు ఈనాడే మవుతున్నాయి? ఆల్‌మోస్ట్ (దాదాపు) ప్రపంచం అంతటినీ కుదుపుతున్నయ్ ఇప్పటికి కూడ. అందుచేత ఆలోచనలు ఎంతశక్తి వంతమైవుంటయ్యో! మన ఆలోచనలు మనల్నే కుదపటంలా (లేదు). ఇంక ప్రపంచాన్నేం కుదుపుతయ్? ధర్మం - మన ఆలోచనలు మనల్ని ఎందుకు మార్చలేకపోతున్నయ్. మనం అనుకుంటున్నాం గదా- ఇలా చెయ్యాలీ, అలా చెయ్యాలీ అని పది పదిహేను సంవత్సరాలబట్టి. ఎందుకు కుదపలేక పోతున్నయ్ అంటే, ఆ మానసిక శరీరము యొక్క ధర్మాలు మనకి తెలీటంలా. How to use it? (దానిని ఎలా వుపయోగించాలి) మనోమయ కోశాన్ని ఎలా ఉపయోగించుకోవాలో మనకి తెలీటంలా. కాని అవంతా తెలియాలీ అంటే మొట్టమొదట మీరు చెయ్యాల్సిందేంటంటే, ఈ భౌతిక శరీరాన్ని (రగడాయించి, గంధంలాగ అరగదీసి), అనునిత్యము కూడా, ఒక నిశ్చితమైనటువంటి, కార్యక్రమానికి, కార్యప్రణాళికకి గంధంగా అరగదీయాలి. కానీ మీరు చేస్తున్నటువంటి పనికి లక్ష్యం వుండాలి. లక్ష్యహీనంగా వుండకూడదు. ఏ పని మనం చేసినా **ఆఖరకి ఆహారం తీసుకున్నాకూడ లక్ష్యం ఏంటీ? మనస్సు మారాలి.** మరి మనస్సు మారాల్సినటువంటి ఆహారాన్ని మీరు తీసుకోదల్చుకుంటే ఏ ఆహారాన్ని బడితే ఆ ఆహారాన్ని తినెయ్యగలమా? ఎవర్ని పడితే వాళ్ళని ముట్టేసుకోగలమా? ఎవరో వండినటువంటి ఆహారాన్ని తినెయ్యగలమా? గాంధీగారు జైల్లో వున్నప్పుడు ఆయనకి ఓ వంటవాణ్ణిచ్చారు. ఆరోజు రాత్రి ఆహారం తీసుకుని ఆయన నిద్రపోతే తన తల్లిని చంపేసినట్లు కలొచ్చిందాయనకి. అహింసా వ్రతధారికదా. ఇలాంటికల నాకు రావటమేమిటీ అని గమనించుకున్నాడు. మనం

మన కలల గురించి ఇలా గమనించుకోం. ఏ కలవచ్చినా ఓ.కే మనకి. శయనాగారం **వరకూ వెళ్ళం** గదా. అసలు ఆ కల ఎందుకు వచ్చింది? మనం ఏంచేసాం? అలాంటి కల రావటానికి అని గమనించుకున్నాడాయన. గమనించుకుంటే, ఆరోజు ఆయనకి వంటచేసి పెట్టినతను తన తల్లిని చంపి మరణశిక్షను పొందబోవటానికి రెడీగా వున్నతను వండాడు. మరి అప్పుడు ఎవర్ని బడితే వాళ్ళని ముట్టుకొనిచ్చేస్తామా? అసలు. కాని ముట్టుకోనివ్వటానికి, ముట్టుకోకూడదూ అంటానికి కారణం - **మడికాదు, ధర్మం.** ధర్మం అంటే హిందువులు అలాగ, ముస్లింలు అలాగ అని కాదు. ప్రకృతి **యొక్క ధర్మం.** ఏ సంస్కారాలు మీకు కావాలో ఆ సంస్కారాలు కావలసినటువంటి నియమావళిని మీరు ఆచరించగలగటము. "రాజా సత్యంచ ధర్మశ్చ రాజాకులవతాం కులమ్" -ఆత్మయొక్క మన శరీరంలో ఆధిపత్యం వున్నటువంటి, ఆ ఆత్మ, ఈ అన్ని కులాలకి కారణం. **కులం అంటే విజ్ఞానమయకోశము ఒక కులము. మానసిక కోశము ఇంకొక కులము.** ఇంకొక గ్రూపు. **స్థూల శరీరాలు వేరొక కులము.** "కులవతాం కులమ్' ' -వీటన్నింటినిగూడ, ఈ కులాన్నిచ్చేటువంటి లక్షణం దేనివల్ల వచ్చింది. ఆత్మవల్ల వచ్చింది. ఆత్మ అక్కడుంటే ఆనందమయకోశాలు ఏర్పడతాయ్, విజ్ఞానమయ కోశాలు ఏర్పడతయ్, మనోమయ కోశాలు ఏర్పడతయ్, సూక్ష్మ శరీరాలు ఏర్పడతయ్, స్థూలశరీరాలు గూడ ఏర్పడతయ్. **ఈ స్థూల శరీరాలన్నిటికి, మనోమయ శరీరాలన్నిటికి, ఈ విజ్ఞానమయ శరీరాలన్నిటికి, ఈ ఆనందమయ శరీరాలన్నింటికి ఒకే ఆత్మ కారణం.** కదా! ఒకే ఆత్మ ఇన్ని రకాల శరీరాలకి ఎలా కారణమవుతోందీ? "కులవతాం కులమ్' ', దాన్ని తెలుసుకోవటము లక్ష్యం మనకి. ఈ కులాలన్నిటికి కులమైనటువంటి, ఆధారభూత మైనటువంటి ఆ ఆత్మకి ఈ లక్షణాలన్నీ వుంటే కదా వచ్చేది. కాని ఆత్మకి ఈ లక్షణా లన్నీ ఎందుకోసం వస్తున్నాయ్? ఎలా వస్తున్నాయి? అది తెలియాలీ అంటే తర్వాత స్టెప్ (ఘట్టము) చెప్పాడు. 'రాజా మాతా-పితా చైవ, రాజా హితకరోన్నృణామ్' '. ఆ ఆత్మ, ఆ రాజు, ఎప్పుడూ కూడ మీ హితాన్నే కోరుతుంది. ముందు అది అర్థం చేసుకోండి. ప్రకృతిలో లీనమైపొండి అని చెప్పటంలో వుద్దేశ్యం అదే. ఈ భౌతిక శరీరము, **ఈ భారతదేశంలో ఫలానా తల్లితండ్రులకి ఫలానా బాంధవ్యాలు ఎంతసేపుండాలో ఎంతకాలం వుండాలో, ఆ బంధాలన్నీ నిర్ణయించేటటువంటిది ఎవరు? ఆత్మ.** దానియొక్క శక్తిముందు మనశక్తి ఎంత? మీరు ప్రార్థన చేస్తే తన నిర్ణయాన్ని అది మానేసిందనుకో.



మీ ప్రార్థన గొప్పా? తను గొప్పా? మీ ప్రార్థనలు ఏవి చెయ్యవు. (The moving fingers write and having it move on). రాస్తొన్నటువంటి చెయ్యిరాస్తూ వుంటుందట. రాసి వూరుకుంటుందా? (Moves on) మళ్ళీ రాస్తువుంటుంది. నువ్వు ఏమిచేసినా, ఏమి అన్నా వినదు. కాని నువ్వు దాని యొక్క ధర్మాన్ని, తెలిసి మార్చ టానికి ట్రై (ప్రయత్నము) చేస్తే ఖచ్చితంగా మారిపోతుంది. అదీ! ఒకే ఒక ధర్మము అని మనం మాట్లాడుకుంటున్నది. ప్రపంచం అంతటా కూడ ప్రతి మానవ శరీరధారికి ఈ కులాలున్నయ్. కులాలు! ఏ కులాలు గురించి మనం ఇప్పుడు చెప్పుకున్నాం? స్థూల **శరీరధారులకి మాత్రమే వుండేకులము, స్థూల శరీరంతో పాటు సూక్ష్మ శరీరం గూడ ఉన్నదీ అని తెలుసుకున్నటు వంటి కులము, ఇంకొ కులము ఏంటి?** స్థూల, సూక్ష్మ, మానసిక **శరీరములతో పాటు విజ్ఞానమయ శరీరం వున్నదని కూడ తెలుసుకున్నటువంటి కులము,** ఎన్ని కులాలయ్యాయి? **నాలుగు వర్ణాలు** - చాతుర్వర్ణము. మయాసృష్ట్వా, గుణకర్మ విభాగశః, కులవతాం కులమ్" **స్థూల శరీరం మాత్రమే నేను.** ప్రస్తుతం మనం **ఆ కులానికి చెందినటువంటి వాళ్ళం.** మెల్లిమెల్లిగా కామమయ శరీరంపై ఆధిపత్యం తెచ్చుకోగలుగుతే రెండో కులానికి చెందుతాం. **ఈనాడు సంపూర్ణ మానవజాతి ఈ స్థాయిలో వుంది.** వాడి కోరికల్నివాడు గ్యారంటీగా అదుపులో పెట్టుకుంటాడు. సమాజంలో వున్నంతవరకు ప్రతివాడు గూడ వాడి కోరికల్ని అదుపులో పెట్టుకుంటూనే వున్నాడు గదా? ముఖ్యంగా వాళ్ళ ఆఫీసర్స్ దగ్గర గ్యారంటీగా అదుపులో పెట్టుకోగలుగుతున్నాడు గదా. సమాజం అద్భుతంగా మనకి ట్రైనింగ్ ఇస్తుంది. కుటుంబంలో కాని, వాట్లోగాని- పూర్తిగా మనం ఆ రెండో కులానికి చెందినటువంటి వాళ్ళం. అంటే ఏంటి? కోరికల్ని అదుపులో పెట్టుకోగలుగుతున్నాం. కాని మూడవ కులానికి వెళ్ళాలీ అని మన కోరిక. ఏంటి మన మూడో కులం అంటే? ఆలోచనలని అదుపులో పెట్టుకోవాలి. ప్రయత్నిస్తున్నాం దానికి. **ఆ మూడో స్థాయిలో వున్నాం మనం.** అందుకని గాయత్రి మంత్రంలో మూడు వ్యాహ్రుతులు వాడతాం మనం. ఓం భూః ఓ భువః ఓ స్వః ఎందుచేత అంటే ఆ కులంలోకి వెళ్ళాక తర్వాత మహాకులం, మహర్షికులం. ఎందుచేత - స్వః తరువాత వచ్చే పదం ఏంటి? మహః, మహర్షి. అందుచేత మహర్షి తరువాత చూద్దాం.

**ఋషిత్వము :** ఆలోచనలు అదుపులో వుంటే లైట్ వెయ్యగానే బల్బ్ వెలిగినట్టు, లైట్ ఆఫ్ చేయగానే ఎలాగవుతే ఆగిపోతుందో వెలుతురు- అలాగ మీరు కావలసి వచ్చినప్పుడు ఆలోచనలను ఆపుకోగలగాలి, ఆవసరం లేనపుడు ఆలోచనలను పూర్తిగా ఆపేసుకొని, అవసరం వచ్చినప్పుడు మళ్ళీ దాన్ని ఒక పనిముట్టులాగ ఆలోచించగలగాలి. కాని మనకి ఎలా వుంటయ్ ఆలోచనలు, ఏద్దైనా ఒక బాధ వచ్చిందనుకోండి. ఆ బాధా నివృత్తికి మనకి మార్గమూ తెలియదు, చెయ్యవలసినటువంటి ప్రయత్నాలూ చెయ్యం. బాధపడుతూ కూర్చుంటాం. బాధపడుతూ కూర్చోవటం లేదని మన ఇంట్లో వాళ్ళకిబాధ. చెప్పాగా మీతో, ట్రిక్ ఒకటి. మీరేది చెయ్యక్కర్లా బాధనివారణకి- అయ్యో ఇంత బాధ వచ్చేసింది ఏం చెయ్యాలో తెలీటం లేదని చెప్పారనుకోండి పదిమంది తోటి ఇంట్లో- ఎంత బాధ్యత అంటారు. మీరు చెప్పకుండా దాన్ని సవరించుకోవటానికి ట్రై చేసారనుకోండి. అప్పుడు మీరు ఏవీ చెయ్యటం లేదంటారు, చేసినా ఎందుచేత? **ఆలోచనల స్థాయిలో జీవించటం లేదు మనం. కోరికల స్థాయిలో జీవిస్తున్నాం.** ఆలోచనల స్థాయిలోకి గనక మనం వెళ్ళగలిగితే, ఆలోచనలను మనం ఆపుకోగలుగుతే (ఎక్కడ మన ఆలోచనలు ఆగుతయ్ చెప్పగలరా మీరు) **మీరు ఏవీ ఆలోచించకుండా వుండేటువంటి స్థితి-** శయనాగారంలో నిద్రపోతే ఆలోచనలు వుండవు. కాని ఆలోచనలు లేకపోతే తమాషా ఏంటంటే - మీకు సృష్టికూడా లేదు. ఎందుచేత లేదు? ఆలోచనల వెనకాతల వున్నటువంటి విజ్ఞానమయకోశం మనలో పనిచెయ్యటం లేదు కనక. ఆలోచనా రహితస్థితి. మనకి అర్థరహితమైన స్థితి, శూన్యస్థితి, ఖాళీగా వుండేటుటవంటి స్థితి. అందుచేత ఈ కులాలన్నీ జాగ్రత్తగా చూసుకోమని ఒక వర్ణవ్యవస్థ ఏర్పడితే, ఏ - వర్ణవ్యవస్థకి మనం వచ్చాం. శూద్రుడు, **శూద్రుడంటే చెప్తే చేస్తాడు. వాడంతట వాడేం నిర్ణయం తీసుకోడు.** కొందరు అతి తెలివైన సేవకులుంటారు. నేను చెప్పాగదా కథ. రాత్రి భార్యాభర్తలు వంటింట్లో, రేపు మన పనివాణ్ణి వైజాగ్ పంపించాలీ అనుకుంటున్నారు. రెండవరోజు పొద్దున ఆ సేవకుడు లేడక్కడ. ఇంతమంచి సేవకుడు లేడే, చెప్పిన పనిచేసేస్తుంటాడే అని బాధపడ్డాడు. మూడు రోజుల తర్వాత వాడొచ్చాడు. మీరు చెప్పిన పనిచేసేసా సార్ అన్నాడు. ఏంటన్నాడు? నిన్న రాత్రి, మొన్నరాత్రి మీరు మాట్లాడుకుంటున్నారు గదా వైజాగ్ పంపించాలని, వైజాగ్ వెళ్ళి



వచ్చేసా. శూద్రత్వము అంటే అది. **లక్ష్యము తెలీకుండా మీరే** పనిచేసినా మీరు శూద్రులే. అందుకే వర్ణము, వర్ణవ్యవస్థ ఎలా ఏర్పడ్డాయని చెప్తాడూ! గుణ, కర్మ, విభాగశః చివరకి మనం ఏ స్థితిలోకి వచ్చాం? మనము ఎక్కడ పుట్టామో! స్థూలశరీరము, దాని వలన మనము వర్ణాశ్రమ వ్యవస్థ లేర్పరచుకుని కొట్టుకుచస్తున్నాం. కళ్ళులేనివాళ్ళు కళ్ళులేని వాళ్ళతో కొట్టుకుచస్తున్నారు. Spiritualism (అధ్యాత్మికత) కి బెర్నాడ్‌షా ఒక అద్భుతమైన టువంటి ఉదాహరణ ఇచ్చాడు. ఆధ్యాత్మిక వేత్తలు ఎలాంటి వాళ్ళు? అమావాస్యనాడు కారుచీకటి, (అమావాస్యనాడైనా నక్షత్రాలుంటాయి గదా?) - ఆరోజు కారు మేఘాలు కమ్ముకున్నాయట ఆకాశంలో- బెర్నాడ్ షా చెప్తున్నాడు మన్నిగురించి. చీకటిగా వున్నదిట. ఎక్కడా ఏమీ లేదట. కటిక చీకటి. అందులో గుడ్డివాడు వీడు. కళ్ళు లేవు వీడికి. వాడు వెతుకుతున్నాడు నల్ల పిల్లిని. ఎలాంటి నల్లపిల్లిని; అసలు నల్లపిల్లి లేదక్కడ. ఎందుచేత? తపస్సు అంటే ఏంటి? ఏం చేస్తున్నాం? జవాబులేదు మనదగ్గర. మనం ఏ లక్ష్య సాధనకోసం ఏం చేస్తున్నామో, దేనికోసం చేస్తున్నామో ఏమీ తెలీదు. ఈ స్థితిని ఆ నల్లరంగుతో పోలుస్తాం. యజ్ఞకుండంలో అంధకారం మొత్తం అజ్ఞానం, ఎందుకు చేస్తున్నాం ఇది? ఎందుకీ గందరగోళం అంతా? ఏమీ తెలీదు. **ఈ స్థాయినే శూద్రస్థాయి అంటాం.** చెప్పాడు, చేస్తున్నాం. చెప్పాడు, చేస్తున్నాం. అంతే చెప్పకోపోతే చెయ్యలేం. కాని చెప్పింది చెప్పినంతవరకు చెయ్యగలిగినా, చెప్పింది మాత్రమే చేసినా కూడా, ఒక అద్భుతమైనటువంటి వీరత్వం వస్తుంది. హనుమంతుడు చెప్పకపోతే చెయ్యలేదు. చెప్తే చేశాడు. అంతేగా! కాని అందరికీ కూడ పూజనీయుడయ్యాడు ఎక్కడ పుట్టినా. ఆఖరికి మానవ శరీరధారి కూడా కాదు గదా? అతను కోతి అయినా కూడా! ఎందుచేత? **శూద్రత్వంలో వున్న పరాకాష్ఠ.** శూద్రత్వం అంటే మళ్ళీ ఈ శూద్రులనుకోకండి మీరు. నేను చాలసార్లు చెప్పాను. మీరు మాటల గారడీలో పడిపోయారంటే! మళ్ళీ ఈ శూద్రులగురించి మాట్లాడుకోవటంలే, ఏ శూద్రుల గురించి మనం మాట్లాడుకుంటున్నాం. **అజ్ఞాని, లక్ష్యహీనుడైనటువంటి,** భౌతిక శరీరం యొక్క **అవసరాలు తప్ప మిగతావేవి తెలీనటువంటి వాడు శూద్రుడు.** ఈ నిర్ణయానికి అనుసారంగా మనమే స్థితిలో పడతామో ఆలోచించుకోండి. **భౌతిక** శరీరావసరాలకంటె ఎక్కువ మీరు

**తీసుకున్నారనుకోండి, శూద్రుడికంటె జారిపోయినవాళ్ళు** మీరు. కనీసం శూద్రుడు చెప్పినంతవరకే చేస్తాడు, చెప్పినంతవరకే తీసుకుంటాడు. దాని తరువాతిస్థితి.

**కామమయ శరీరం, కోరికలు :** ఆ కోరికలు తీరటానికి వాడు తన బలాన్ని ప్రయోగిస్తాడు. ఆ బలాన్ని మంచిమార్గాన, మంచికోరికలను తీర్చుకోవటానికి వుపయోగించుకోవచ్చు లేకపోతే తన స్వకేంద్రీకృతమైనటువంటి కోరికలు తీర్చుకోవటానికి, ఈ గుణకర్మ విభాగం వున్న వాళ్లని ఏ జాతికి చెందిన వాళ్ళంటాం మనం. బలాన్నుపయోగించే వాళ్ళు క్షత్రియులు. ఆ క్షత్రియత్వం గురించి మాట్లాడుకోవాలి మనం. ఇంకోళ్ళుంటారు. ఆలోచిస్తారు వాళ్ళు. ఇక్కడ ఇది లేదు కదా? ఇక్కడ లేనటువంటి వస్తువును ఇక్కడకు తీసుకువచ్చి పెడితే, అక్కడ లేనటువంటి వస్తువును అక్కడ తీసుకువెళ్ళి పెడితే, వీడికి కావలసింది వీడికి దొరుకుతుంది, వాడికి కావలసింది వాడికి దొరుకుతుంది (మరియు) ప్లస్ మధ్యలో వీడి అవసరాలు కూడ తీరిపోతుంటయ్. స్థితి పెరిగింది. ఇతరుల గురించి ఆలోచించటం మొదలెట్టాడు. ఇక్కడ బియ్యం చౌకగా దొరుకుతోంది. (నాకు బిజినెస్ గురించి తెలీదు. అంచేత ఉదాహరణలోని అంతరార్థం తీసుకోండి తప్ప, బియ్యం, పప్పులు పట్టుకోకండి) అందుచేత ఏంచేస్తాడు వాడు? ఇక్కడున్నటువంటి బియ్యం అక్కడికి తీసుకువెళతాడు. అక్కడున్నటువంటి పప్పు ఇక్కడకు తీసుకువస్తాడు. తీసుకురావటంలో వాడు వాడి లాభం కోసమే తెచ్చుకుంటున్నాడు పాపం. కానీ ఆ పనిలో ఏమౌతోంది? కొన్ని వందలమందికి వేలమందికి వాడు వుపయోగపడుతున్నాడు.

<u>**వైశ్యకులం :**</u> కాని అక్కడేమయింది ఇంకా. కోరికలు లేవు, బియ్యమేకావాలి, పప్పేకావాలి, అనడు వాడు. ఆలోచిస్తాడు. అవతలవాళ్ళకి ఏది అవసరమో అది వాడు సప్లయి చెయ్యటానికి తయారుచేస్తాడు. ఈ బిజినెస్‌లో రెండవట్రిక్ వుంది ఇంకోటి. అవసరాన్ని సృష్టించి దాన్ని వాళ్ళకి బానిసగా చేసి అమ్ముకోవటం. సిగరెట్లు అవి. బానిసత్వమేగా అది. ఆ బానిసత్వము యొక్క మన యొక్క శూద్రత్వాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాడు వాడు. మనకంటె ఎన్నిస్థాయిల పైనున్నాడు? **బానిసత్వము, అవసరానికి లొంగిపోవటం, శూద్రత్వం.** వాడేం చేస్తున్నాడూ? **దాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాడు.** ఇది <u>వైశ్యగుణం</u>. గుణకర్మ విభాగశ. ఇదంతా కాకుండా, ఆలోచనల పరిధికూడా దాటి,



విజ్ఞానమయ శరీరంలో కేవలము జ్ఞానము, నిజమైనటువంటి జ్ఞానాన్ని తను అధ్యయనం చేసుకుంటూ, ఇతరులకి చెప్పేటటువంటి లక్షణము, బ్రాహ్మణత్వము. అందుచేత గాయత్రీ మంత్రము ఏం చెప్తుంది మనకి? ఓం భూర్భువః స్వః - ఈ మూడు కులాలను దాటేసి విజ్ఞానమయ కోశంలో జీవించగలిగేటటువంటి స్థాయి. ఆ విజ్ఞానమయ కోశంలో జీవించేటటువంటి స్థాయికి వెళ్ళటానికి కావలసినటువంటి Steps (క్రమము) ఇక్కడ చెప్పింది. "**రాజా సత్యం**" - సత్యాన్ని అర్థం చేసుకోండి. విజ్ఞానమయకోశంపై నున్నటువంటి ఆనందమయకోశంపైన ఆ సత్యం వుంది. తరువాత ఏం తెలుసుకోవాలి? **రాజా-ధర్మం.** ఈ కోశాలయొక్క ధర్మాలు తెలుసుకోండి. ఒక్కొక్క ధర్మము ఎంత విశాలమైనటువంటి ప్రభావాన్ని చూపిస్తుందో గూడ అర్థం చేసుకోవాలి. పనికిరాని ఆలోచనలు, మీరు ఆలోచిస్తూ కూర్చున్నారు. ఏమైంది దానివల్ల? **మానసికమైనటువంటి ప్రపంచంలో వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. మంచి ఆలోచనలు మీరు ఆలోచించారు. మానసిక ధరాతలంలో మంచి వాతావరణం ఏర్పడుతుంది.** గాయత్రీ మంత్రాక్షరాలు కలగజేసేటటువంటి ఆలోచన్లకంటె, ఉత్తమమైన ఆలోచనాతరంగాలు ఏర్పడవుగదా? అందుచేత మనం ఏ పనీ చేయనప్పుడు ఏమని చెప్తాడు- మంత్ర జపం చేసుకుంటూ వుండండి. మీ మనోమయ కోశము పవిత్రపడటమే కాకుండా, శుద్ధి పడటమేకాకుండా, మీవల్ల ప్రపంచానికి ఏవిధమైనటువంటి హానీ కలగదు. "రాజా కులవతాం కులమ్. రాజా మాతా పితాచైవ రాజా హిత కరొన్నృణామ్" - ఆ రాజు, ఆ ఆత్మ తల్లి తండ్రి వలె మిమ్మల్ని ఎక్కడ పెట్టినదో, హితకరమే మీకు, మీకు మంచే జరుగుతుందేతప్ప చెడు జరగదు అనేటటువంటి ధృఢమైనటువంటి విశ్వాసాన్ని కలుపుతూ.



## నిరంతర గురుఅనుగ్రహ సాధనా శిబిరము, గుంటూరు
## ప్రసంగము : తేదీ 07-9-98

ఓం.....

ఓం.....

ఓం.....

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం ఏన తస్మై శ్రీ గురవేనమః ॥
అయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాత బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

VII "నిరీక్ష్య సముహూర్తం తు దదర్శ భరతొగురుమ్
ఉటజే రామ మాసీనం జటామండల ధారిణం" (అయోధ్యకాండ 66/25)

భరతుడు ఆ క్షణములోనే జటాధారి - రాముణ్ణి - పర్ణశాలలో కూర్చుని ఉండగా చూశాడు. మూడు పదాలున్నాయి ఇక్కడ. భరతుడు, జటాధారి రాముడు, కుటీరము. ఆధ్యాత్మికసాధనలో ఈ స్థాయివరకు మనం వస్తే - ఏ స్థాయి వరకు మనం రావాలి? అసలు ఆత్మ, ఆత్మ యొక్క ఐదుకోశాలధర్మాలు, ఆ ఐదుకోశాల యొక్క ధర్మాలు



ఎప్పుడు, ఎక్కడ, మీలో వున్నాయో, Permanent (శాశ్వత) శూద్రత్వం వుండదు. Permanent వైశ్యత్వం వుండదు. Permanent క్షత్రియత్వం వుండదు. Permanent బ్రాహ్మణత్వం గూడ వుండదు. ఆహారం కావాలి మీకు, ఆహారం తీసుకున్నారు. ఆ క్షణంలో కేవలం సూక్ష్మ శరీరం గూర్చి మాత్రమే ఆలోచిస్తున్నారు శూద్రుడు. వెళ్ళాలి సాధన చెయ్యాలి. సాధన చెయ్యాలి అనేటటువంటి కోరిక కలిగింది. మీ శరీరము ఇంకొక గంటపడుకుని లేద్దాం అన్నారు. మీరొప్పుకోలేదు. ఏం చేశారు మీరు? కర్ర పట్టుకున్నారు. నాలుగు ఉతుకులు వుతికారు. శరీరాన్ని లేపి కూర్చోబెట్టారు. అప్పుడు మీరు ఏ గుణాన్ని ప్రదర్శించారు? క్షాత్రగుణాన్ని ప్రదర్శించారు. తంతాను నువ్వు చెయ్యకపోతే అని. రకరకాలైనటువంటి ఆలోచనలు వస్తున్నయ్. కొన్ని మంచి ఆలోచన్లు వున్నాయి. కొన్ని ఉపయోగపడేటటువంటి, కొన్ని చాల వుపయోగపడేటువంటి ఆలోచనలున్నాయి. అందులో ఏ ఆలోచనలను స్వీకరిస్తాం మనం? చాల ఉపయోగపడేటటువంటి ఆలోచన్లను స్వీకరించే లక్షణం ఏ జాతి లక్షణం? అంతేకదా! అందుచేత **సాధకుడు అన్ని స్థాయిలలోను జీవిస్తాడు. అన్ని కులాల్లోను జీవిస్తాడు. అన్ని వర్ణాలలోను జీవిస్తాడు. ఏ వర్ణంలో ఆ క్షణంలో జీవిస్తాడో-అది వాడి వర్ణమౌతుంది.** పనికిరాని ఆలోచనలన్నీ వాడు జేర్చుకుంటున్నాడు. బిజినెస్ చెయ్యటం రాలా వాడికి. అస్సలు పనికిరాని ఆలోచనలను మాత్రమే వాడు చేసుకుంటున్నాడంటే అర్థం ఏమిటి? అరేబియన్ కంట్రీస్ వెళ్ళి పెట్రోలు అమ్మటంలాగ. అక్కడవాళ్ళకి పెట్రోలు అక్కరలే, వాళ్ళకక్కడ మంచినీళ్ళుకావాలి. కావల్సినంత పెట్రోలు వాళ్ళే మనకి ఇవ్వగలరు. గల్ఫ్ కంట్రీస్‌కి వెళితే అంతేకదా. అందుచేత వీడికి సవ్యంగా ఆలోచించటం చేతకాలా బిజినెస్ చెయ్యటం చేతకాలా. అలాగే మనం కూడ Correct (సరియైన) గా సవ్యమైనటువంటి ఆలోచనలు చెయ్యటం చాతకాలా (చేతకాలేదు). ఆలోచనలు, చెయ్యగలుగుతే పూర్తిగా అదుపులో పెట్టుకోగలిగితే, మంచి వైశ్యులమవుతాం మనం. ఆ తరువాత ఆలోచనలన్నింటిని కూడ మన వశంలోకి తీసుకుని కోరికలన్నింటికి కూడా కావలసిన రీతిలో దండన ఇస్తూ శరీరం మనం చెప్పినట్టు చేసుకున్న తర్వాత, విజ్ఞానమయ కోశంలోకి ప్రవేశించగలం. అంతకంటే ముందు విజ్ఞానమయ కోశంలోకి ప్రవేశించలేం. విజ్ఞానమయ కోశంలోకి వెళ్ళాం మనం. ప్రవేశించాం. ప్రవేశిస్తే అప్పటివరకు మనలో వున్న ధర్మం ఏమైంది? బ్రాహ్మణధర్మం అయింది.

ఆ క్షణంలో నిశ్చింతగా హాయిగా, ఇంతకంటె అద్భుతమైనటువంటి జీవనలక్ష్యం యొక్క పరమావధి లేదు అని వాడు కూర్చుని ఈ ఆలోచనలన్నింటిని నిగ్రహించుకుని, భరత స్థితికి వస్తే, ఇప్పుడు మనం చెప్పుకుంటున్నటువంటి శ్లోకంలో మూడు పదాలున్నాయని చెప్పాను గదా? **భరతుడు, జటాధారియైనటువంటి రాముడు, కుటీరంలో వున్నవాడు.** భరతుడు అంటే అర్థం ఏంటి? గతి 'భ' మీద, 'భ' అంటే వెలుగుమీద, విజ్ఞానమయకోశంలో, అనంతమైనటువంటి వెలుగు నిండివుంటుంది. దానిమీద మాత్రమే అతనికి ఆసక్తి కలిగి వుంది. రాముడు కావాలితప్ప, రామరాజ్యం అతనికి అఖ్ఖర్లా. అంటే ఏంటి రామరాజ్యం అంటే? రాముడి వల్ల లభించేది. అక్కడకూడ పెద్ద Selfishness (స్వార్థము) ఏ కులం లక్షణం అది? ఈ ఆలోచన- రాముణ్ణి మనం పట్టేసుకుంటే ఎలాగు రామరాజ్యం మనకు వస్తుంది. ఇది ఏ కులం యొక్క ఆలోచన? వైశ్యం. క్షత్రియుడంటే తంతానంటాడు. ఇక్కడ తన్నటం ఏమీలేదు. ఆలోచన్లు, అంతే. సవ్యంగా వాణ్ణి పట్టేసుకుంటే మిగతా పన్లన్నీ జరిగిపోతయ్. భరతుడు ఎవర్ని చూశాడు? జటాధారియైనటువంటి రాముణ్ణి చూశాడు. జటలు, ఒక రాజున్నాడనుకో. వాడికి గడ్డం, మీసాలు తగిలించి జటాధారిగా వేషం వేస్తే ఒప్పుకోం గదా. కిరీటం పెట్టాలి. ఆ రాజుకే గడ్డం పెట్టేసి జుట్టు ముళ్ళు వేసేసి పెట్టేస్తే మనకి ఎవడు గుర్తొస్తాడు? ఋషి గుర్తువస్తాడు. జటాధారియైనటువంటి రాముడు, **రాజు అయినటువంటి రాముడక్కర్లా సాధకుడికి.**

**ఋషిత్వము :** ఆ ఋషిత్వములో ఉన్నటువంటి విభిన్న స్థాయిల్ని గుర్తించి- **కుటీర అంటే అయాచక, అపరిగ్రహ వ్రతము పాటించేటటువంటి స్థలం.** నేను చెప్పాను గదా బ్రాహ్మణత్వము అంటే. ఎలా వుంటుంది వాళ్ళ వంటిల్లు? అన్నీ వుంటయ్ వాళ్ళ వంటింట్లో పడుకునేముందు వరకు. నిద్రపోయే ముందు ఏంచేస్తారు వాళ్ళు? మొత్తం వంటిల్లు ఖాళీచెయ్యాలి. ఏమీ వుండదు. ఆఖరికి కట్టె పుల్లలు కూడ ఉంచరు వాళ్ళు. మొత్తం అలికేసి, ముగ్గులేసి పడుకుంటారు. మరి రెండోరోజు పొద్దున్నే ఏమవుతుంది? తెలీదు. మరి మన ఆశ్రమాలలో? కుటీరాలనవచ్చాపీటిని? కుటీరాలయొక్క మానసిక స్థితియైనా కనీసం మనం తెచ్చుకోగలుగితే! కాని ఏమవుతోంది! మెల్లిమెల్లిగా కుటీరాల పేరుతో, భవంతులు నిర్మించబడుతున్నయ్. అది జాగ్రత్త పడండి సాధకులు. మీరు



ఆశ్రమాల పేరుతో భవంతులు నిర్మించుకుంటారేమో!, మీరు సాధన పేరుతో అహం **పటాటోపం చేసుకుంటారేమో! మీరు చాలా జాగ్రత్తగా వుండండి.**

జటాధారియైనటువంటి రాముణ్ణి, కుటీరంలో వుండే రాముణ్ణి మాత్రమే మీరు కోరుకోండి కానీ, రాజమహల్లో, రాజవ్యవస్థలో, కిరీటధారియైనటువంటి, రాముడు గొప్పవాడే కాని - ఆ రాముడు మాత్రము మిమ్మల్ని కొంప ముంచుతాడు. భార్యని తీసికెళ్ళి ఎక్కడ పడేశాడు? అడవిలో పడేశాడు. భార్యనే అడవిలో పడేసిన వాడు, మిమ్మల్ని ఎక్కడపడేస్తాడు? గ్యారంటీ లేదు. అందుచేత కుటీరంలో వున్న రాముడైతే ధైర్యం. రాక్షసుల్ని సంహరిస్తాడు, కష్టాలొస్తే ఆదుకుంటాడు, ఆఖరికి చెట్లచాటునుంచైనా, చెట్లచాటున నిలబడియైనా సరే మీ శత్రువును సంహరిస్తాడు- అడవిలో వున్నటువంటి రాముడు, కుటీరంలో వున్నటువంటి రాముడు.

కానీ అయోధ్యలో రాజారాముడు ఏం చేస్తాడు? భార్యను కూడాతీసికెళ్ళి పిల్లలు పుట్టినా పిల్లల్ని గుర్తించలేడు- వాళ్ళతో యుద్ధం చేశాడు. యుద్ధం చేశాక కూడ, యుద్ధం చేస్తున్నప్పుడు కూడ, తెలీదు "వాళ్ళు నా పిల్లలేనే" అని పాపం!! అర్థం అవుతున్నది గదా? ఎంత భయంకరమైనటువంటి సిట్యుయేషనో (పరిస్థితో).

కుటీరాలు కావాలో, రాజమహల్ కావాలో నిర్ణయించుకోండి. చాల జాగ్రత్తగా వుండండి. ఎందుకని జాగ్రత్తగా వుండమంటున్నానో? ఈ శ్లోకంలో అంటే ఇంతకంటె ముందు ఏం చదువుకున్నాం మనం? స్థూల శరీరం యొక్క ధర్మాలు, కామమయ శరీరం యొక్క ధర్మాలు, మనోమయ కోశంయొక్క ధర్మాలు, విజ్ఞానమయ కోశం యొక్క ధర్మాలు మీకు తెలిసిపోతే- ఎంతశక్తి మీ చేతిలోకి వస్తుంది? అనంతమైనటువంటి శక్తి మీ చేతిలోకి వస్తుంది. ఆ శక్తి చేతిలోకి రాగానే గురుదేవులు ఆత్మకథలో "నిజం ఒప్పుకుంటే మంచిది. నాక్కూడ ఒక కోరిక వచ్చిం"దన్నాడు. అసలా ఆలోచనలేవీరావు ఆయనకి. ఆయన మనసులో, ఆయన ఆలోచనలు అంటూ ఏం వుండవు. ఎవరాలోచనలు వుంటాయ్? జటాధారి వున్నాడు. ఇక్కడ చెప్పున్నది ఆయన ఆలోచనలు మాత్రమే, ఆయన శరీరంలో ఆయన గురువుయొక్క ఆలోచనలే. ఆయనకు కుటీరం గూడ లేదు పాపం. డేరా వుంటుందక్కడ, అంతే! మూడు రోజులై పోగానే ఆయన నోట్లోంచి ఒకే ఒక్క మాట వస్తుంది." డేరాదండ ఉఠావ్" అని. ఎక్కడకు పోతాడో,

మళ్ళీ ఆ భగవంతుడికే తెలియాలి. ఎవరా అదృష్టవంతులో, ఏ క్షేత్రానికివాళ్ళు వెళతారో, అందుచేత ఈ అనంతమైనటువంటి సామర్థ్యం ఎప్పుడైతే మన దగ్గరకు వస్తుందో, గురువుగారిక్కాడ ఒక్కసారి అనిపించింది- "నేను గూడ బాబానైపోతే" - , ఆశ్రమాలు అవి నిర్మించేసుకుందాం. ఏముంది చాల సింపుల్, గాయత్రీ మంత్ర సాధకుడికి. ఇతరుల కోరిక తీర్చుకోవటానికి, అందులో మనం కోరే కోరికలు అర్థం పర్థం లేని కోరికలు, ఆ కోరికలు తీర్చటానికి వాళ్ళకసలు శ్రమే వుండదు. ప్రకృతే చేస్తుంది అదంతా. డాక్టరు ఇప్పుడు మనరోగాలు నయం చేస్తున్నాడు. డాక్టరేం చెయ్యటంలా. డాక్టరేమన్నా ఋషా? డాక్టరు మనరోగాలు ఎలా నయం చేయగలుగుతున్నాడూ? ప్రకృతి యొక్క ధర్మం తెలుసుకున్నాడు. స్థూలశరీరాన్ని దానికి కావలసినటువంటి ఆ రెండు మూడు పదార్థాలేవో మన నోట్లో కుక్కుతాడు. ప్రకృతిలో వున్న పదార్థాలు కుక్కి డబ్బు లాగేస్తాడు. మరి గాయత్రి మంత్ర సాధకుడికి అది ఎంత సులభమో మీరు వూహించుకోండి. మరి అదంతా మనం చెయ్యటం మొదలెడతామేమొ జాగ్రత్త.

"నిరీక్ష్య సముహూర్తం తు దదర్శ భరతో గురుమ్
**ఉటజే రామ మాసీనం జటామండల ధారిణం"**

భౌతిక జగత్తులో కుటీరము ఎక్కువ Paraphernalia (ఉపకరణము) పెంచుకోకండి. లేకపోతే "నేనూ ఒక బాబానైపోదాం. నేనూ ఒక ఆశ్రమాన్ని పెట్టేద్దాం అని వచ్చింది నాకా ఆలోచన".

అయన కుటీరంలోనేవున్నాడు. ఆయన చుట్టూ ఆశ్రమం డెవలప్ అయింది. అది అర్థం చేసుకోండి. ఆ శ్రీరామశర్మ ఆచార్య యొక్క గొప్పతనము. మిగతా వాళ్ళ యొక్క గొప్పతనమో, తక్కువతనమో, వాళ్ళని మనం అంచనా వేసే స్థితిలో లేం. వాళ్ళు అలాగే చేసుకుంటున్నారేమో ఆశ్రమాలు. కాని ఆయన మాత్రము, ఆయన గదిలో ఒక బల్ల మాత్రం వుంటుంది. కనీసం ఫాన్ కూడ వుండదు. ఆయన గదిలో వుండేది ఒక బల్ల, గురు దేవుల యొక్క గురువుగారు, దాదా గురుదేవుల యొక్క చిత్ర పటము. బయట సోఫాలుంటయ్, వచ్చే వాళ్ళెవరయినా వుంటే పాపం ఫానేసి కూర్చొబెడతాడు, వాళ్ళు వెళ్ళి పోగానే మళ్ళా ఫాన్ ఆపేస్తాడు. తను మాత్రం ఎప్పుడూ



ఫాన్ వేసుకోడు. నేను, మాతమ్ముడు అలా కొంత మందిమి వెళ్ళి కెమెరా తెచ్చుకున్నాం మేం, ఫొటో తీస్తాం అన్నాం. చూశాడాయన కెమెరా తీసుకుని, ఇలా ఇలా తిప్పిచూసాడు. ఇక్కడ రాదుగా ఫొటో అన్నాడు. గదిలో రాదుగా, డబ్బా కెమెరా తీసుకు వెళ్ళాం మేము అని. ఆయన బయట తన కుర్చీ, మాకుర్చీ ఇంకా కావలసిన రెండు కుర్చీలు, ఆయన మోసుకు వెళ్ళాడు. వేసి మళ్ళీ కుర్చీలు సెట్ చేసాడు కరక్టుగా. ఇలా పెడితే బాగా వస్తుందీ అని చెప్పి. కుటీరంలో జీవించేటటువంటి వ్యక్తి అపని చేయగలడు. రాజమహల్‌లో జీవించే వ్యక్తి! - వాడు చెయ్యాలన్నా చెయ్యనివ్వరు మనుష్యులు కదా! ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అంటే ఏంటి? ఉన్నత ఆలోచనలు (high thinking.) సింపుల్‌గా ఈ శ్లోకం యొక్క అర్థం మనం తెలుసుకొవాలీ అంటే సామాన్యంగా జీవించటం (Plain living) సింపుల్‌గా జీవించటం, 'సాదాజీవన్ ఉచ్ఛ విచార్' ఆచరణలో దాన్ని చూపించుకుంటూ ఇంకొకటి ఏం చెప్పాడు? ఎప్పుడైతే మీరు ఈ Plain living మొదలు పెడతారో, ఉచ్ఛతరమైనటు వంటి ఆలోచనలు మీ శరీరంలొకి ప్రవేశిస్తాయో, అదే ముహుర్తంలో ఆ రాముణ్ణి మీరు దర్శించ గలరు.'నిరీక్ష్య సముహుర్తంతు' - ఎప్పుడోకాదు, ఎప్పుడైతే ఈ విధమైనటు వంటి జీవన సరణికి మీరు లొంగి పొతారో అక్షణంలో మీరు మీలో వున్నటు వంటి ఆ ఆత్మతత్వాన్ని దర్శించు కోగలుగుతారు. ఎనిమిదవ అక్షరం - భూర్భువఃస్వః తత్సవితుర్వరేణ్యం. ఆ ఎనిమిదవ అక్షరం యొక్క స్థూలజగత్తుకు సంబంధించినటువంటి గాయత్రీ పాదానికి మొదటి పాదానికి సంబంధించినటు వంటి **అక్షరము**'ణ్యం'.

VIII శ్లో॥ **యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యంతం మహామునిమ్।
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహామతే॥** (అరణ్యకాండ11/43)

హే మహామతే! మీకు నిజంగా అగస్త్యుణ్ణి దర్శించాలని కోరికగా వుంటే ఇవాళే వెళ్ళాలి. మన ఫార్ములా ఏంటి దీనికి? **తక్షణమే**. అగస్త్యుడు మూడేమూడు ఆచమనాలు చేశాడు. అంతే!! సముద్రం ఎండి పోయింది. మొత్తం సముద్రాన్ని మూడు ఆచమనాలు - ఓం భూర్భువః స్వః - అని ఆచమనం చేసాడు. ఓం అమృతోపస్తరణమసిస్వాహా - తర్వాత ఏంటి శ్లోకాలు - ఓం అమృతాపిధానమసి స్వాహా, ఓం సత్యం, యశః శ్రీర్మయిశ్రీః శ్రయతాం స్వాహా అన్నాడు. సముద్రం

అయిపోయింది. ఇంక మళ్ళీ ఆచమనం చెయ్యటానికి నీళ్ళులేవు ప్రపంచంలో ఎక్కడా కూడా. అలాంటి అగస్త్యుణ్ణి గనక మీరు చూడదలచు కుంటే, ఎప్పుడు మీరు చూడాలను కున్నారో అక్షణంలో బయలుదేరి పొండి మీరు. ముహూర్తాలు చూసుకొని, టైంటేబిల్ వేసుకొని, రైల్వేగైడ్లు చూసుకొని, ఆ ట్రైన్‌టైమ్ కరక్టుగా మీకు సూటు అవుతుందా? లేదా? రిజర్వేషన్ దొరుకుతుందా? లేదా? ఇవంతా మీరు ఆలోచించకుండా- కళ్యాణ ప్రదమైనటువంటి అగస్త్యుణ్ణి మీరు దర్శించదలచుకుంటే- ఇవాళే బయలుదేరండి. ఎక్కడికి? అగస్త్యుడి లాంటి వ్యక్తిని మీరు దర్శనం చేసుకోవాలీ అంటే శ్రీశైలం అడవుల్లో వస్తూ వుంటాడట అప్పుడప్పుడూ. శ్రీశైలం వెళ్ళిపోదామా? లేకపోతే పట్టుకుందామా, అగస్త్యుణ్ణి. చాలాసార్లు నేను మీకు చెప్పాను. **అగస్త్యుడు ఈ ఋషులు వీళ్ళందరు కూడ మూడు లక్షణాలు** కలిగి వుంటారు. అందులో ఒక లక్షణం ఏంటీ? సర్వవ్యాపకత్వం మీరు చూడగలగాలీ అన్న ప్రయత్నమే చెయ్యాలి తప్ప, మీకు ఇక్కడే కనిపిస్తాడు. నన్ను చాల మంది అడుగుతారు జూలై 4న ఋషులు వచ్చారుట గదా మాస్టారూ, మాకు చూపించండి అని. నన్ను చూపించమంటే నేనెక్కడ చూపించేది? ఎందుకంటే లాహిరి మహాశయలాంటి వ్యక్తే తప్పు చేసాడు. నువ్వు ఎప్పుడు పిలుస్తే అప్పుడు నీకు కనిపిస్తాను అన్నాడు ఆయన గురువు. ఈయన ఎప్పుడు పిలిచాడూ- ఎందుకూ పనికిరాని ఆధ్యాత్మికత అంటే అవగాహన లేని వ్యక్తులు" మేం నమ్మం" అన్నారు. వాళ్ళ నమ్మకం వీళ్ళకెందుకుట? వాళ్ళు నమ్మితే ఎంత? నమ్మకపోతే ఎంత? అని అనుకోలేక పోయాడ-. పిలిచాడు. పిలిచిన మరుక్షణం ఆయనేమన్నాడూ, ఇంక నువ్వు పిలిస్తే నేను రాను. నీకు అవసరం అవుతే నేనే వస్తాను. ఎప్పుడు అవసరం అవుతుంది? సర్వవ్యాపియైనటు వంటి గురువు, ఎప్పుడు మీకు ఏది అవసరమో తక్షణమే ఇచ్చేటటు వంటి గురువు యొక్క అవసరం నీకెప్పుడైనా వస్తుందా? గురువు యొక్క అవసరం వచ్చి నువ్వు పిలిస్తే తప్ప. అవసరం తీర్చలేని గురువు ఉన్నాడనుకో ఆ గురువు ఎందుకు మనకు? అంచేత మళ్ళా ఎదురెదురు పళ్ళేదు వాళ్ళు. అంచేత మీరు చూడాలి అంటే వాళ్ళిష్టపడాలి. **మీకు కనిపించటానికి ఇంకొకళ్ళు ఎవరూ చూపించలేరు.** ఇంకొకళ్ళెవరు చూపించగలుగుతే అచూపించిన వాళ్ళు మాత్రము ఖచ్చితంగా ఋషియై వుండడు. **మీరు అగస్త్యుణ్ణి చూడదలచుకుంటే మీ జీవిత విధానాన్ని ఎప్పుడు మార్చుకోవాలి,** ఇప్పుడర్థం అయిపోయి వుంటుంది కదా? ఇంక



ఇప్పటినుంచి మారి పోయి మీరు బ్రాహ్మణత్వంలోకి - గాయత్రీ మంత్ర సాధన మొత్తం కూడా బ్రాహ్మణత్వంలోకి - అంటే ఏకోశజాగరణ గురించి మీరు ప్రయత్నం చేయాలి? **విజ్ఞానమయ కోశంలో నిరంతరం వుండటం-** అంటే మనస్సు యొక్క ఆలోచనల పరిధి దాటాలి, కోరికల పరిధి దాటాలి. స్థూల శరీరం యొక్క లిమిటేషన్స్ దాటాలి, వీటిని గనక మనం గుర్తు చేసుకుంటూ గాయత్రి మంత్రం యొక్క మొదటి పాదము -

గాయత్రి రామాయణం మనకిచ్చినటు వంటి సందేశం మనం అర్థం చేసుకొని, ఆ గాయత్రీ మంత్రం యొక్క శక్తి మీకు లభించాలీ అంటే, నేను మీకు చెప్పాను మొన్ననే. మంచినీళ్ళు అయినా పొయ్యండి పాలుకాకపోతే అన్న ఆ బొమ్మ ఇంతవరకురాలా. ఈక్షణమే చూడండీ అంటె చెప్పిమూడు రోజులయింది. అంతకంటే ఒకరోజు ముందు ఎ, బి, సి,డి లు రాసుకురండన్నాను. ఎ, బి, సి, డి లు రాసుకురాలేకపోతే - ఇంకాస్త గొప్పవాళ్ళం మేం చదువులో అంటే ఎఎ, బిబి, సిసి, డిడి ఏంటంటారు జంట స్వరాలా? అవి. అవైనా రాసుకురండన్నాను. వీధిలో వాళ్ళది కాదయ్యా బాబూ మీది రాసుకురండీ, నాకు తెలియాలీ స్పష్టంగా, టైముంది ఇంకా. నెక్స్ట్ బర్త్ బెటర్‌లక్ అనుకుందాం. నెక్స్ట్ డే అనొద్దు మనం, కాని మనకి నెక్స్ట్ బర్త్ **(మరుజన్మ) ఎప్పుడూ? ఈక్షణమే.** మళ్ళీ ఎప్పుడో అని గాభరాపడిపోయి ఏంచేస్తాం అనికాదు. ఎప్పుడు మీకు అర్థం అవుతే **ఎప్పుడు మీరు నిద్ర లేస్తే, ఆరోజు అప్పుడే మొదలు అవుతుంది.** 5.30 కి నిద్రలేచిన వాడికి 5.30 కి మొదలవుతుంది. 8.30 కి నిద్రలేచిన వాడికి 8.30 కి మొదలవుతుంది. అంచేత 8.30 కి నేను నిద్రలేచానే అని కూర్చుంటే ఎట్లా? లేచిన దగ్గరనుంచయినా మీరు ఆయాకార్యక్రమాలను సవ్యంగా అర్థముచేసుకొంటే - ఇంకొక కార్యక్రమం చెప్తాను మీకు. రోజుకి ఎన్నిసార్లు గాయత్రీ చెయ్యాలి మీరు? మూడు వేల గాయత్రీ చెయ్యాలి. టైము సరిపోదు మీకు. ఓ మూడు గంటలు ముందు లేవండి. ఇంక ఇఫ్స్, బట్స్ (Iffs. Buts) వల్ల మీరు ఎక్కడికీ వెళ్ళలేరు. చెయ్యగలిగితే చెయ్యటం, లేకపోతే పక్కకి వెళ్ళిపోవటమే. ఇంక మనం చెయ్యగలిగేది ఏమీ లేదు, మీరు కలిసి ప్రయాణించగలిగితే ఎ, బి, సి, డి,లు రాసి నాకివ్వండి. ఎ, బి, సి, డిలే - దాని తరువాతి అక్షరాలు నాకక్కరలేదు. చాతుర్వర్ణ్యం కదా. ఆ ఎ, బి, సి, డిలే జంట స్వరాలుగా రాస్తే నేను ఇంకా ఆనందపడతాను. కాని

నాకు జంటస్వరాలు వ్రాయటం రాదు. ఏ స్థాయిలో కూడా నేనుండలేను. నేను మాత్రం బి, ఎ. నా అక్షరం మాత్రం 'బి' యే మరి. మీ అక్షరాలేంటి? అలాంటి వెయ్యిమంది పేర్లు ఇవాళ్టి సాయంత్రానికి నాకు ఇవ్వగలిగితే, ఎలా వస్తాయి ఈ పేర్లు సాయంత్రానికి, వేయి మందిని నేను కలుసుకోవాలా, - కలుసుకోక్కర్లా, మీరు మీ చుట్టు పక్కల వున్న వాళ్ళకి చెప్తే ఇది చెయ్యగలరు అని నమ్మకం వుంటుంది గదా?

కొంతమందికైనా మీరు చెప్తే, వాడా 'ఎ' నుంచి 'డి' వరకు స్థాయిలో ఎక్కడో అక్కడ పడతాడు వాడు. అలాంటి వాళ్ళందరి పేర్లు నాకు తక్షణమే కావాలి. తరువాత ఇంకొకటి ఏమడిగాను మిమ్మల్ని. పాలు పొయ్యమంటే నీళ్ళు పోశారు అందరు, ఇక్కడ నీళ్ళు కూడా నాకు కనుపించలా, ఒక్క చుక్క కూడా. ఎవరికి వాళ్ళు ఆ బొమ్మ గీసుకుని రమ్మన్నా అదే రాలా. ఫరవాలేదు. ఈ శ్లోకాన్ని గుర్తుంచుకుంటే "యది బుద్ధిః కృతాద్రష్టం" మీ బుద్ధికి అంటే విజ్ఞానమయ కోశానికి, "యది బుద్ధిః కృతాద్రష్టం **అగస్త్యంచ మహామునిం**", ఆ అగస్త్య మహామునిని మీరు దర్శనం చేసుకోవాలి అని గనక అనుకుంటే, **"అద్యైవగమనే బుద్ధిం రోచయస్వ మహామతే"**, **ఇవాళే నేను ఈ క్షణమే నేను ఈ పనిచేస్తాను అనేటటువంటి నిర్ణయాన్ని తీసుకోండి.** కాని ఈ క్షణమే అనేది మనకి కష్టం కొంచం. ఉద్యోగ ధర్మాలుంటాయి, మిగతా ధర్మాలుంటాయే, అవన్నీ వుంటాయి. కాని రాత్రి పడుకునే ముందు, కనీసం పూర్తి చేసుకుని ఆ కార్యక్రమాన్ని, **పొద్దున్న వెయ్యి గాయత్రీ అయితే తప్ప టిఫిన్ చెయ్యం, మధ్యాహ్నం వెయ్యి గాయత్రీ అయితే తప్ప మధ్యాహ్న భోజనం చెయ్యం, సాయంత్రం వెయ్యి గాయత్రీ అవుతే తప్ప సాయంత్రం భోజనం చెయ్యం** – అనేటటువంటి నియమం ఏ రోజు నుంచి తీసుకుంటారు మీరు? ఈ క్షణం నుంచి. అంచేత మీరు టిఫిన్ తినుంటే వెయ్యి చేసేసుకోండి. టిఫిన్ తినకపోతే వెయ్యి గాయత్రి చేసుకున్నాకే టిఫిన్ తినండి. కొంచం మీ శరీరాన్ని లొంగదీయండి. అదీ! ఎంత కబుర్లు చెప్పినా ఎంత అద్భుతమైనటువంటి విషయాలు మాట్లాడుకున్నా ఆ ఆచరణలోకి రాకపోతే వేస్ట్. ఆచరణలోకి వస్తే - ఒక్కటే ఆచరణలో పెట్టేసుకున్నా కూడా మనం సఫలీకృతులం అయిపోతాం. కనుక ఈ క్షణం నుంచైనా, చాలామంది మీలో వెయ్యి గాయత్రీ చేసి వుండరు. కూర్చొండి, పూర్తి చేశాకే వెళ్ళండి. కండిషన్ ఏంటి? బాధ్యత. ఆఫీసు టైము అయిపోయిందనుకోండి, నేను గాయత్రీ జపం చేస్తున్నాను అంటే కుదరదు. పిల్లల్ని స్కూల్లో డ్రాప్ చేయాలి, డ్రాప్



చేసిరండి. చేసాక పూర్తి చేసుకోండి. కొంచెం స్ట్రిక్టుగా నవరాత్రి కంటే ముందు మీరు మిమ్మల్ని మీరు మలుచుకోగలిగితే కొంచెం నేను మీకు చెప్పినటువంటి నియమాలు మీకు నచ్చుతాయి. శరీరం వినదు. మీకు నచ్చకపోతే వినరుగా ఇక్కడకు వచ్చి కూర్చుని. నచ్చుతున్నాయి గాని మీ శరీరం వినటల్లా. **మీరు ఏవయస్సులో వున్నా వింటుంది శరీరం.** మీ వయస్సు వంకపెట్టుకొని ఎగరగొడితే ఒప్పుకోను నేను. గంటసేపు గాయత్రి మంత్రజపం చేసుకోవటానికి మీరు చెయవల్సినటువంటి ఘనకార్యాలేంటి? ఏంలా, కళ్ళుమూసుకు కూర్చేవటమేగా! అంతకంటే పెద్ద పనేం వుంది. ఏ వయసులో వున్నా. అందుచేత దీన్ని మనస్సులో వుంచుకుంటూ సాయంత్రం 6-30కి మనం కంటిన్యూ చేద్దాం. గాయత్రి రామాయణం కావాలనే నేను స్లోగా చెప్తున్నాను. ఎందుచేతంటె గాయత్రి రామాయణం, ఒక విధంగా రామాయణం మొత్తం అధ్యయనం చేసినట్లే. **రామాయణాన్ని ఏ విధంగా అధ్యయనం చేస్తున్నాం, సాధనాపరంగా.**

**గాయత్రి రామాయణం :** ఒక విధంగా గాయత్రి రామాయణం యొక్క నిత్య అర్థసహిత పారాయణ. ఉత్తినే శ్లోకాలు చదవడం కాకుండా, ఆ శ్లోకాలలో వుండేటటువంటి అంతరార్థాలను తెలుసుకుంటూ వాటిని ఆచరణలో పెట్టటానికి ప్రయత్నం చేస్తూవుంటే, ఇంక **అంతకంటె బ్రహ్మర్షి స్థాయికి వెళ్ళటానికి అనుకూలమైనటువంటి సాధన, అంతకంటె గొప్పసాధన, అంతకంటె గొప్ప విధానం, మీకు ఇంకెక్కడా దొరకదు.** సింపుల్ అనిపిస్తుందది. 24 శ్లోకాలు. కాని ఒక్కొక్క శ్లోకంలో ప్రాక్టికల్‌గా మీరు ఆ శ్లోకాలు కాస్త జాగ్రత్తగా గమనిస్తే ఆ శ్లోకాలలో థియరీ ఎక్కడ చెప్పినట్లుగా లేదు. సంఘటనల్ని వివరించాడు. ప్రాక్టికల్ యాస్పెక్ట్సు, మొదటిది చూడండి.

**1. "తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్**
**నారదం పరి ప్రపచ్ఛ వాల్మీకి ర్ముని పుంగవమ్"**

వాల్మీకి నారదుణ్ణి అడిగాడు. అంటే మీరు వాల్మీకి స్థాయిలో అంటే వాల్మీకి ఎలాంటి వాడు మొదట? అతి క్రూరమైనటువంటి హంతకుడు కదా! అలాంటి వాణ్ణి కూడా నారదుడు మార్చగలిగాడూ అంటే మనం వాల్మీకి కంటె చాలా ఎత్తులో వున్నాం.

అంచేత మీరు వాల్మీకి ఎదిగిన ఎత్తుకంటే చాలా ఎత్తుకు ఎదగగలగాలి. వాల్మీకికి ఇచ్చిన ఉపదేశం గదా రామాయణం అంతా కూడా. అంచేత ఫస్ట్ పాయింటు అది. మీరు అర్థం చేసుకోవలసింది. మొదటి శ్లోకంలో

**"తపస్స్వాధ్యాయ నిరతం, తపస్వీ వాగ్విదాం వరమ్**
**నారదం పరిప్రపచ్ఛ వాల్మీకిర్మని పుంగవమ్"**

పాపాలలో పూర్తిగా కూరుకుపోయినటువంటి వ్యక్తికూడా, ఆ నారదుని యొక్క వాక్కు వల్ల "వాగ్విదాం వరమ్" దాని వల్ల పైకి తేవగలిగాడు. రెండో దాంట్లో ఏం చెప్పుకున్నాం.

2. **"సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః**
**ఋషిభిః పూజిత స్తత్ర యథేంద్రో విజయేపురా"**

రాక్షసులను రాముడు చంపాడు. సంఘటనల్ని చెప్తున్నాడంతే. చంపితే ఏమయ్యాడు? ఋషులాయన్ని కీర్తించారు. ఏ విధంగా కీర్తించారు? ఇది వరకు ఇంద్రుణ్ణి కీర్తించినట్టు వృత్రాసుర వధ తర్వాత. మళ్ళీ అక్కడ మూడు కండిషన్సు చెప్తున్నాడు. మొట్టమొదట ఏంటి? యజ్ఞం అంటే ఏంటో తెలుసుకోవాలి. **మన జీవితమే యజ్ఞమయం అయిపోవాలి.** త్యాగమయం అయిపోవాలి. గివ్, గివ్, గివ్, అంతా ఇవ్వటమే. రెండోది ఎప్పుడైతే నువ్వు ఇవ్వటం మొదలెడతావో ప్రకృతిలో తిరిగి రావటం మొదలెడుతుంది. నాటుకో కోసుకో. ఆ ప్రిన్సిపుల్ నువ్వు తప్పించుకో లేవు. అందుచేత ఎప్పుడైతే మీరు ఇవ్వటం మొదలెడతారో - యజ్ఞమయ జీవితం అంటే టు గివ్, ఆ ఇవ్వటం ఎప్పుడైతే మొదలెడతారో మెల్లి మెల్లిగా మీలో వున్నటువంటి రాక్షసులు మాయమౌతారు. ఏంటి మనలో వున్నటువంటి రాక్షస **గుణాలు?** మొట్టమొదట **నేను మనిషిని, నాకు ఈ ఇంద్రియ సుఖాలు కావాలి.** నా వాళ్ళు సుఖంగా వుండాలి. అర్థరహితమైనటువంటి కోరిక. **మీరు ఎవర్నీ సుఖపెట్టలేరు. ఎవరి సుఖదుఃఖాలికి ఎవరు బాధ్యులు? వాళ్ళే బాధ్యులు. ఎవ్వరూ ఏమీ చేయలేరు.** అన్నటువంటి అవగాహన ఎప్పుడైతే వస్తుందో - లేనిపోని ఆవేదనలు, లేని పోని మోహాలు, లేనిపోని తలనొప్పులు, ప్రతిరోజూ రాత్రి కొనితెచ్చుకోం. మా అమ్మాయి ఎలావుందో? అనవసరం అది. నువ్వు ఆలోచించినా, ఆలోచించక పోయినా జరగవలసినట్టే జరుగుతుంది. నువ్వు



నాటుకోవటం నేర్చుకుంటే, యజ్ఞం చెయ్యటం గనక నేర్చుకుంటే- రాక్షసుల్ని, అవరోధం కలిగించేటటువంటి పరిస్థితుల్ని తారుమారు చెయ్యొచ్చు. కాని రాక్షసులంటే ఎవరనుకుంటున్నావ్ నువ్వు? నీకు రోగం వచ్చింది ఆ రోగం తగ్గాలి. కొడుక్కు చదువు రావటం లేదు కొడుక్కి చదువు రావాలి. వ్యాపారం బాగాలేదు, వ్యాపారం బాగా అవ్వాలి. **ఇది మాత్రము ప్రకృతి నీకోసము సృష్టించలేదు.** నీ యొక్క సామర్థ్యాన్ని బట్టి నువ్వు ఎంత పొందగలిగితే ప్రకృతిలో పొందు. నువ్వు దున్ను, బీజాలు వేసుకో, కోసుకో. అంతే తప్ప నీకోసం అని స్పెషల్‌గా **నాలుగు పూజలు చేస్తే నాలుగు మంత్రాలు చదివేస్తే మాత్రము పరిస్థితుల్ని మార్చదు.** దానితరువాత

3. శ్లో॥ **"విశ్వామిత్రః సరామస్తు శ్రుత్వా జనక భాషితమ్**
**వత్సరామ। ధనుః పశ్యా ఇతి రాఘవ మబ్రవీత్"**

చాలాసార్లు మనం పరిస్థితుల నుండి తప్పించుకోవటానికి ప్రయత్నం చేస్తాం. పోస్ట్‌పోన్ చాలాసార్లు వాళ్ళ దగ్గరికి వెళితే వాళ్ళేమంటారో పెద్ద ఆఫీసర్స్ వాళ్ళు, 90%-కేసెస్‌లో మీరు వెళ్తే అసలేం జరగదు. అప్పటికే నవ్వేసి వూరు కుంటారు. నిజంగా గందరగోళం జరిగిందీ, ఖర్మ భరించటమే. అంచేత **పరిస్థితి నుంచి మీరు పారిపోకండి.** ఇది వరకు చాలామంది చాలా బలవంతులు ఎత్తలేనటువంటి ధనస్సు, చెప్పుకుంటూ వస్తాడు గదా, వీళ్ళు ట్రై చేసారు, వాళ్ళు ట్రై చేసారు, జనకుడు చెప్తాడు, విశ్వామిత్రుడికి. అందుకోసం ఇంత సర్కస్ ఫీట్ చెయ్యగలిగిన వాడికి నా కూతుర్నిస్తాను అంటే నేనెక్కడ చెయ్యగలను బాబూ ఇదంతాను, నేను చాలా చిన్న వాణ్ణి, ఎంత? పదహారు, పదిహేడు ఏళ్ళవయసప్పుడు రాముడికి అని నువ్వు భయపడతావేమో. ఎంత పెద్ద పనైనా, ముఖ్యంగా మన సాధన, '' గాయత్రి సాధన మనం ఎక్కడ చేస్తాం. మనతో ఎక్కడౌతుంది? ఇంత సాధనలు మేం ఎక్కడ చేస్తాం? అసలు చెప్పిందే అర్థం కావటం లేదు.'' **అర్థం కాకపోవటమే మీరు సాధకులని ప్రూవ్ చేస్తున్నది.** అర్థం అయిందనుకోండి ఇంక మీరు సాధన చెయ్యరు, ఇంక ఆ అర్థాన్ని గురించే అలా ఆలోచించుకుంటూ కూర్చుంటారు. అందుచేత **అర్థం అవటంగాదు ముఖ్యం అక్కడ. ఏం చెయ్యాలో అది చెయ్యటం ముఖ్యం.** తరువాత ఇంకొకటి కూడా చెప్పాను నేను. మీరు తప్పు చేసారనుకోండి, సైంటిస్టు లందరు ముందు తప్పుచేస్తారు. చివర ఎక్స్‌పరిమెంటు ఒక్కటే సక్సెస్ అవుతుంది. మిగతా అన్ని ఎక్స్‌పరిమెంట్స్ తప్పే.

ఇప్పుడు కాన్సర్ మీద రీసెర్చి చేస్తున్నారు. ఎన్ని ఎక్స్‌పరిమెంట్స్ చేస్తూ వుండి వుంటారు వాళ్లు, లక్ష, లక్షల ఎక్స్‌పరిమెంట్లు చేస్తున్నారు వాళ్ళు, కోట్ల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. అవన్నీ తప్పేగా, కరెక్టు అయితే కాన్సరుకి మందు దొరికింది అంటాం. అలాగే మన సాధనలో, **సాధన కరెక్టుగా చేసామా, సవ్యంగా చేసామా అని ఆలోచించాల్సిన పనిలేదు. మొదలెట్టెయ్యటమే ఎక్కువింపో అక్కడ అన్నది ఈ శ్లోకం చెప్తూంది.** తరువాత

4. శ్లో॥ **"తుష్టా వాస్య తథా వంశం ప్రవిశ్యసనిశాంపతే**
**శతనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత"**

నిద్ర యొక్క ప్రాముఖ్యత తెలుసుకోండి. రిపీటెడ్‌గా ఆధ్యాత్మిక వేత్తలు, నిద్రా శక్తిని ఉపయోగించుకోండి. అందుకే నవరాత్రిళ్ళు, శివరాత్రి, అంతా కూడా రాత్రి ఒకేపదం వస్తుంది. మనం పగలు పూజ చేస్తాం, రాత్రి పూజ అసలు చెయ్యనే చెయ్యం. పేరేం చెప్తాం? నవరాత్రిళ్ళకు పూజలు చేస్తున్నాం అని. ఎప్పుడు చేస్తాం, ఉదయం పూట చేస్తాం. మరి అది నవరాత్రి ఎందుకయింది? అని కూడా ఎవడూ అడగడు. ఒకరూఅడగలేదు అసలు నన్ను. **శివరాత్రి, జన్మాష్టమి, ఎక్కువ వినాయకచవితి కూడా సూర్యాస్తమయ్యాక చేసుకోమని శాస్త్రాలు చెపుతున్నాయ్.** చంద్రోదయం ముందు చవితినాడు కొంచెం లేటుగా చంద్రోదయం అవుతుంది. చంద్రోదయానికి ముందు స్టార్ట్ చెయ్యమంటాడు. మనం ఎప్పుడు చేస్తాం. పొద్దున్నే చేస్తాం. ఈ తప్పులో ఇదీ చెప్తోందిక్కడ శయనాగారం వరకు వెళ్ళండి రాజును కలుసుకోవాలి. దశరథుణ్ణి కలుసుకోవటానికి మంత్రి బుద్ధి, శయనాగారం వరకు వెళ్తోంది. మీ బుద్ధి నిద్రలో అసలైన మాజిక్కులు చేస్తుంది. అక్కడా జరిగేది తతంగం అంతా కూడా. కాని దాన్ని పట్టుకొమ్మని ఎన్నిస్సార్లు చెప్పినా ఎన్నిరకాలుగా చెప్పినా మీ కలలని రాసుకోండి అని చెప్పినా, మళ్ళీ మొదలెట్టండి మళ్ళా చెప్తున్నాను నేను. **కలలన్నీ మీరు రాసుకోవలసిందే. ఆరు నెల్లపాటు మీరు రాసుకున్న తర్వాత ఆలోచిద్దాం, ఆ కలల యొక్క అంతరార్థమేంటో.** రాసుకోగానే ఈ కలయొక్క అంతరార్థమేంటీ అని అడుగుతారు. యం.బి.బి.యస్. లో మా అబ్బాయి చేరిపోయాడు, రండీ పేషంట్స్ అందరూ, ఎక్కడికి వెళ్ళకండీ, ఇవాళే జాయిన్ అయ్యాడు ఫీజు కట్టాడు. మా కుర్రాడు డాక్టరు మరి మందు పుచ్చుకోమంటున్నారా? మరి మీరే తీసుకోరు మందు. పోవాయ్ బచ్చా నువ్వేం చేస్తావ్



అంటాం. కాని **ఆధ్యాత్మిక జగత్తులో మాత్రం సాధన మొదలెట్టగానే, కలలు ఆరు నెలలు ముందు రాబోయే భవితవ్యాన్ని గ్యారంటీగా సూచిస్తాయి.** అందులో సందేహం మాత్రం ఏం లేదు. అందులో ఆచరణ చేసినటువంటి వాళ్ళు, దాన్ని వుపయోగించుకున్నవాళ్ళు. ఎట్లైనను (ఇర్ రెస్పెక్టివ్) వాళ్ళు ఆధ్యాత్మిక సాధన చేస్తున్నారా? చెయ్యటం లేదా? గాయత్రి మంత్రోపాసకులా? ఇవేమీ అక్కర్లా. కేవలము రాత్రిపూట వాళ్ళకి ప్రతిరోజు వచ్చేటువంటి కలలని వాళ్ళు రికార్డు చేసుకుంటే ఆరు నెల్ల తరువాత వాళ్ళకే అర్థం అవటం మొదలుపెడుతుంది. ఆ కలల యొక్క అంతరార్థమేమిటో, ఆరునెలలు కాకముందే అడిగేస్తారు. అదిగూడా నన్ను అడుగుతారు, వాళ్ళ కలల యొక్క అంతరార్థం. రమణ మహర్షి అంటూ వుండేవాడట. రమణ మహర్షి దగ్గరికి వెళ్ళి ఇంతకీ 'నేనెవర్నని' నీకే తెలీకపోతే, నేనెక్కడ చెప్పేదయ్యా అన్నాడు. అలాగే మీ కలల యొక్క అంతరార్థం మీకే అర్థం కాకపోతే - నాకెక్కడ అర్థం అవుతుంది? విధానం చెప్పగలను. ఆలోచించే విధానం, ఎప్పుడూ? ఆరునెలలు నిరంతరము మీరు, కలలను రాసుకుంటే, కలలను రాసుకోవాలీ అంటే మీలో చాలామందికి, ఒక సలహా నేనిచ్చేదేమిటంటే **తలగడా పక్కనే ఒక పేపరు పెన్సిలు పెట్టుకోండి. మీరు లేచే లోపల కల ఎగిరిపోతుంది. కావాలంటే మీరు చూసుకోండి. పక్కనే పెట్టుకుని కళ్ళు తెరవకుండా, కల ఒకసారి గుర్తుచేసుకొని రాయటం మొదలెట్టండి.** ఎక్కడో వుంది లైటు వెలిగించుకుని మీరు వెళ్ళి వెతుక్కుని పెన్ ఎక్కడుందో, నిన్న ఇక్కడ పెట్టానే ఇక్కడ లేదే అని ఇంట్లో వాళ్ళమీద అరిచేసి పెట్టిన చోట ఏమీ పెట్టరు ఛీ, ఛీ అనుకుంటూంటే కల ఎగిరిపోతుంది. అందుచేత ఈ విధానాన్ని ఈ శ్లోకం చెప్తోంది కలల యొక్క, నిద్రాస్థితి యొక్క మహత్యము. భగవద్గీత కూడా అదే చెపుతుంది. మీ చరమ స్థితిలో "అంతకాలేచ మామేవ" - అంతకాలంలో నువ్వు ఏమి ఆలోచిస్తావో, ఖచ్చితంగా అదే యోనిలో జన్మిస్తావు నువ్వు, గ్యారంటీ అది. మరి రాత్రి నిద్రపోయేటప్పుడు నువ్వు ఏం ఆలోచిస్తావో కరెక్టుగా నువ్వు ఆలోచిస్తావు. అయితే ఏం అవ్వాలి నువ్వు? ఖచ్చితంగా ఆ స్థితిలో లేస్తావు నిద్ర. ఏమీ డౌట్ లేదందులో, ఆ ట్రిక్ పట్టుకోవాలంతే. ఋషులు పట్టుకున్నటువంటి ట్రిక్కది. ఖచ్చితంగా మీరు రాత్రి ఇక్కడ పడుకొని ఇంకో చోట మేలుకోవచ్చు. థియోసాఫికల్ సొసైటీలో అనేక మంది ఆ సాధన చేసారు.

మహేష్ యోగి ఇన్‌స్టిట్యూట్ వుంది గదా! వేద విజన్ అని వస్తోంది. టీ.వీ.లో

మన ఆంధ్రాలో మన గుంటూరులో ఎందుకివ్వటం లేదో వాడు తెలీదు. ఎందుచేతనంటే అలాంటి మంచివి ఇవ్వడు వీడు స్టార్ న్యూస్‌లు అలాంటివి ఇస్తాడు తప్ప. అక్కడ **మీరు ఒకచోట మీరు కూర్చుని ఆ శ్వాసమీద మీరు దృష్టి పెట్టుకుని ఎగిరి అక్కడ పడొచ్చు మీరు. చూపిస్తాడు వాడు మీచేత ఎగిరించి.** ఇదంతా మీరు చెయ్యాలీ అంటే ఆ నిద్రా స్థితి, ఛేంజ్ ఆఫ్ కాంక్షస్‌నెస్ (చేతనత్వము లోని మార్పు,) నిద్రా స్థితిని మీరు ఎందుకు పట్టుకోలేక పోతున్నారూ అంటే నిద్రా స్థితి, కలలో టైము ఎంత ఫాస్టుగా వెళుతోందో మీకు తెలుసు గదా! కలచూస్తారు వాళ్ళు. చిన్నప్పుడు అలా వున్నాను తర్వాత ఉద్యోగస్తుణ్ణి అయ్యాను, ఉద్యోగస్తుణ్ణయ్యాక 15 ఏళ్ళు వర్క్ చేసాను. ఇంకో 15 ఏళ్ళు ఇంకోచోట చేసాను. రిటైర్ అయిపోయాను. రిటైర్ అయిపోయాక నాకు సన్మానం జరుగుతోంది. అని 15 ఏళ్ళ కుర్రాడు కల చూస్తాడు. ఎన్ని సంవత్సరాలు గడిచిపోయాయి కల్లో. 60 సంవత్సరాల వరకు వెళ్ళిపోయాడు వాడు. నిద్రలేచి చూస్తాడు, రెండు నిముషాలు కూడా అయివుండదు. ఇదేంటీ స్వప్న స్థితిలో కాలము యొక్క ఎక్స్‌పాన్షన్ అనుకోండి కంట్రాక్షన్ అనుకోండి. మరి నిద్రా స్థితిలో మీకు రిపీటెడ్‌గా చెప్తున్నాను నేను. **నిద్రా స్థితి స్వప్న స్థితి కంటె చాలా వేగవంతమైనది.** ఆ ఫాస్ట్‌నెస్ వల్ల దాన్ని రికార్డు చేసుకోలేకపోతున్నారు. ఏం జరిగిందో మీకు ఎందుకు తెలీటం లేదంటే ఈ ఫాన్‌కి ఎన్ని బ్లేడులున్నాయీ అని అడిగాననుకోండి. ఫుల్ స్పీడు మీద తిరుగుతూ వుంటే మీరు లెక్కబెట్టలేరు. ఒక్క బ్లేడూ కనిపించదు. అంచేత నిద్రా స్థితి ఫాస్టెస్ట్ లైఫు. డల్ లైఫ్ కాదది. కోట్ల కోట్ల సవంత్సరాల పరిణామక్రమాన్ని ఒక్క నిద్రతో లాగించెయ్యొచ్చు. "యామిసా సర్వ భూతేషు. తస్యాం జాగ్రద్ధ సంయమి" సంయమి, సాధన చేసేవాడే సంయమాన్ ఇంద్రియాలను తన వశం చేసుకోదలచు కున్నవాడు ఎప్పుడూ కూడా రాత్రే సాధన చేసుకుంటాడు. ఎలా? అందరూ పడుకున్నప్పుడు, వీడు మెలుకువగా వుంటాడు. అందరూ పడుకున్నప్పుడు మేం మెలుకువగా వుండటం చాలా సులభం. టి.వి. పెట్టేసుకుంటే మెలకువగా వుండొచ్చు. అహ సంయమి సాధన చేస్తూ, మెలుకువగా వుండటం, ఆ నిద్రా స్థితిలోకి ప్రవేశించేటటువంటి విధానం. తరువాత

5. శ్లో॥ "వనవాసంహి సంఖ్యాయ వాసాంస్యా భరణానిచ
భర్తారమను గచ్ఛంత్యై సీతాయై శ్వశురో దదౌ."



నిద్రా స్థితిలో వున్నటువంటి మన ఆత్మ బంధువు, దశరధుడు ఏం చేస్తాడు? మీరు జాగ్రదావస్థలోకి వచ్చినపుడు ఇది వనవాసం అవుతుంది. అసలు నిజమైనటువంటి వనవాసం జాగ్రదావస్థ. అక్కడ కావలసి నటువంటి బట్టలు ఈ జాగ్రదావస్థలో ఉపయోగించుకునేటటువంటి ఆభరణాలు లెక్కబెట్టి మరీ ఇస్తాడు. నువ్వు ఇన్నాళ్ళు జాగ్రదావస్థలో వుంటున్నావు కదా, దీనిక్కావలసినటువంటి ఈ వనవాసం.... అంచేత నిజంగా నిద్రాస్థితిని ఉపయోగించుకో గలిగే వానికి ఎక్కడున్నా ఆహారం వస్తుంది. ఎక్కడున్నా ఋషులకి ఎక్కణ్ణుంచి ఆహారం వస్తున్నది? ఝోలేవాలా బాబా అని నేను ఒకసారి ఋషీకేష్ కెళ్ళాను. ఋషీకేష్‌కెళ్తే ఇంకాస్త పైకివెళితే కొంచెం అడవిలాంటి ప్రదేశం, అడవికాదది, ఋషీకేష్ యొక్క అవుట్ స్కర్ట్స్. అక్కడ ఝోలే వాలా బాబా వున్నాడూ అంటే వెళ్ళాను నేను. ఝోలే వాలా బాబా అంటే సంచి భుజాన వేసుకునే బాబా అనుకున్నాను నేను. అలాంటిదేం లేదు. మామూలుగానే వున్నాడు మనిషి. అక్కడ చిన్న పిల్లాడికి గుడ్డతో ఉయ్యాలకడతామే అలాగు ఒక సంచీలాగ కట్టి వుంది. ఎవరు ఎప్పుడు వెళ్ళినా ఆ సంచిలో మీక్కావలసింది, ఆహార పదార్థాలు తీసుకు తినెయ్యవచ్చు. ఎవరు ఏది కావలసివచ్చినా, అది ఆ దేశంలో, ఆ కాలంలో, ఆ ప్రాంతంలో వుంటుందా? వుండదా? అన్న ప్రసక్తే వుండదు. అంతా పైపింగ్ హాట్. వేడిగా బయటకు వస్తుంది. నువ్వు చెయ్యి పెడితే కాల్తుందా అన్నంత వేడితో, మళ్ళా అదేం లేదు మామూలు గుడ్డ సంచీయే. కాషాయబట్ట మట్టికొట్టుకుపోయివుంది. ఎన్నాళ్ళ బట్టి కట్టి వుందో అది. అంచేత మనక్కావలసినటువంటి ఆహారం మనం చెప్పుకుంటాం - అంతే నోటితో, "దానేదానేపర్ లిఖాహై ఖానే వాలేకా నామ్" అని. కాని నమ్మం మనం. కాని కారణజగత్తులో, నిద్రాస్థితిలోకి వెళ్ళిన వాళ్ళకి ఇది అనుభూతి వస్తుంది. అనుభూతి వచ్చాక ఇక్కడ ఈ ప్రపంచంలో నాకెలా గడుస్తుందో అనేటటు వంటిది ప్రశ్న రాదు వాడికి. ఎందుచేతనంటే ఇది లెక్కలోకి తీసుకోవలసినటు వంటి జీవితము కానే కాదు. కారణజగత్తు, 'భూర్ భువః స్వః' దాటి వెళ్ళిపోయన తరువాత అసలైనటువంటి జీవితం మొదలవుతుంది. ఆత్మ యొక్క మజిలీలు. ఇంతవరకు ఇదంతా వేస్టు (దండగ) . సింపుల్ వేస్టన్నమాట. కాలేజీలో యూనివర్సిటీ ఫస్టు వచ్చాడు. డిబేట్స్‌లో ఫస్టు వచ్చాడు. లాజిక్కులో ఫస్టు వచ్చాడు. మాక్ పార్లమెంటులో ప్రైం మినిష్టర్‌గా చేసాడు. ఇదంతా ఎక్కడ చేసాడూ? కారణ జగత్తులో

చేసాడు. బయటకొచ్చాక భగవంతుడికి తెలియాలి. అందుచేత ఇక్కడ మీరు ఎన్ని ప్రెసిడెంట్ షిప్పులు చేసినా ఎంత గొప్పదైనటువంటి స్థితిలో వున్నా, ఎంత నీచమైనటువంటి స్థితిలో వున్నా ఏం అవదు. అసలైన స్థితి ఎప్పుడు ఓం భూర్, భువ, స్వః, దీన్ని దాటేసి మీరు వెళ్ళిపోతే ఏమవుతుందప్పుడు

6. శ్లో॥ "రాజా సత్యంచధర్మశ్చ రాజా కులవతాం కులమే
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్"

అక్కడ, ఇక్కడ మనం పడుతున్నటువంటి కష్టాలు, ఇక్కడ మనకొచ్చినటువంటి బాధలు, ఇక్కడ మనకొచ్చినటువంటి రోగాలు, ఇవన్నీ కూడా మనకి హితకరమైనవే అని అర్థం అవుతుంది. తల్లీ, తండ్రీ ఎప్పుడూ ఎలాగ మంచిని కోరతారో, **ఈ భౌతిక జగత్తులో మనమున్నటువంటి ప్రతి పరిస్థితీ కూడా మనకి బంధువే. ప్రతి పరిస్థితీ కూడా మనకి తల్లితండ్రివలె పోషించేదే.** అదే సత్యము. అదే ధర్మము. అదే గుణవంతుని యొక్క కులము. అని గుర్తించుకున్నాక

7. శ్లో॥ "నిరీక్ష్య సముహూర్తంతు దదర్శ భరతో గురుమ్
ఉటజే రామమాసీనం జటామండల ధారిణం"

కాస్టీ ఎట్మాస్ఫియర్‌లో ప్రకృతికి మనం దూరం అయిపోతాం. అంతేగాక ఎంత మీరు కాస్టీ ఎట్మాస్ఫియర్ తయారుచేసుకుంటె మీరు ప్రకృతికి అంతదూరం అయిపోతారు. నిజమైనటువంటి రాముణ్ణి, నిజమైనటువంటి ఆత్మారాముణ్ణి దర్శనం చెయ్యాలీ - అనుకుంటే ఎవడు నిజమైనటువంటి ఆత్మారాముణ్ణి దర్శనం చేసుకోవాలీ అనుకుంటాడు. ఆత్మమీద మాత్రమే ప్రేమ వున్నవాడు, భరతుడు. మిగతావేం అక్కర్లా వాడికి. భరత అంటేనే అర్థం అది. మనది భారతదేశం అంటేనే అర్థం ఏంటి? అంటె **భగవంతుడనేటువంటి వెలుగుమీద తప్ప ఇంక దేని మీద రుచి లేనటువంటి వ్యక్తులు భారతీయులు.** ఆ నిర్వచనం గనక ఇచ్చుకున్నాం అనుకోండి భారతీయులకి ఎంతమంది భారతీయులమవుతాం '?' మార్కే అది. అంచేత ఆ భరత తత్వము, గురు పాదుకా పూజనము అసలు అక్కడ మంచి స్టార్ట్ అవుతుంది. రాముడి యొక్క పాదుకల్ని తీసుకెళ్ళి ఆ పాదుకలు సింహాసనంపై పెట్టి ఆ పాదుకలకు ప్రతిగా రాముడే వుండివుంటే ఏ విధంగా రాజ్యం చేస్తాడో అనుకుని 14 ఏళ్ళు రాజ్యం చేస్తాడు. మిమ్మల్ని



కూడా ఏం కోరుతున్నాను నేను. ప్రకృతికి దగ్గరగా వుండండి. ఏ ప్రకృతికి? ప్రకృతి మిమ్మల్ని ఎక్కడ వుంచితే అక్కడ. మీరందుచేత ఓ కుటీరం వేసేసుకోమంటారా మాష్టారు?

8. శ్లో॥ యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యంతం మహామునిం!
అద్యైన గమనే బుద్ధిం రోచయస్వ మహామతే॥

ఇదంతా విని బానే వుంది ఇది చేద్దాం అని అనిపిస్తే మంచి ముహూర్తం చూడండి మాష్టారూ నా జాతక చక్రం ఇస్తున్నాను నేను. దశ, అంతర్దశలు అవంతా కాలుక్యులేట్ చేసి ప్రస్తుతం శని మహర్దశ నడుస్తున్నది. ఈ 19 ఏండ్లు లాభం లేదు. అందుచేత ఈ 19 ఏళ్ళు ఏం చెప్పకండి, ఎందుచే అంటే శని మహర్దశ నడుస్తున్నది. దాంతరువాత బుధ మహర్దశ వస్తుంది. బుధుడు పవర్ ఫుల్ ప్లానెట్ కాదు. అందుచేత అతడో 17 ఏళ్ళు వుంటాడు. అందుచేత ఈ 19 ఏళ్ళు ఈ 17 ఏళ్ళు వదిలెయ్యండి సార్. తరువాత వీడుండడు. ఎందుచేత ఓ 40 ఏళ్ళూ 50 ఏళ్ళూ వచ్చాక కదా ఉడేట్ వస్తుంది. సాధన మొదలు బెడదామని. 50 ఏళ్ళ తరువాత 19 అంటే 70, దాంతరువాత 17 ఏళ్ళు అంటే ఫినిష్ వాడు. ఒక వేళ ఫినిష్ కాకపోయినా సాధనలేవీ చేసేటటువంటి స్థితిలో వుండడు. అప్పుడు నిజమైన ముహూర్తం ఎప్పుడొస్తుందీ ఇంకొజన్మలో వస్తుంది. అంచేత అలాంటి ముహూర్తాల వేటలో పడకుండా, "యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యంతం మహా మునిమ్" అగస్త్యుడు, ఆ కళ్యాణకరమైన ఆత్మను, నువ్వు దర్శించదలచుకుంటే "అద్యైవ గమనే బుద్ధిం" నీ బుద్ధిని **ఇవాళ నుంచే నేను సాధన చేస్తాను అని మొదలెట్టండి.** ఎప్పటి నుంచో కాదు, **ముహూర్తాలు అక్కరలేదు** ఏమీ **అక్కరలేదు** మీరు చేయదలచుకుంటే ఈ క్షణం నుంచే చేయండీ అని గాయత్రీ మంత్రం, గాయత్రీ రామాయణము యొక్క మొదటి పాదము తత్సవితుర్వరేణ్యం ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క సంఘటన ఆధారంగా గాయత్రీ రామాయణంలో మనం చదువుకున్నాం. ఇవాళ తరువాత శ్లోకాలు చూద్దాం. భర్గో దేవస్య ధీమహి, ఈ భర్గో దేవస్య ధీమహిలో మొదటి అక్షరం భ,

IX శ్లో "భరత స్యార్య పుత్రస్య శ్వశ్రూణాం మమచ ప్రభో
మృగః రూపమిదం దివ్యం విస్మయం జన యిష్యతి" (అరణ్యకాండ53/21)

సాధన మొదలెట్టాడు. ఎప్పటి నుండి మొదలెట్టాడూ, గాయత్రీ రామాయణంలో ఈ శ్లోకం 8వ శ్లోకం పూర్తి అయిపోగానే సాధకుడై పోయాడు. ఎంచేత అద్వైవ అన్నాడు కదా. అంచేత మనం అందరమూ సాధకులుగా స్టార్ట్ అయిపోయాం. స్టార్ట్ అయిపోగానే ఏమవుతుంది? సాధన చెయ్యగానే సూక్ష్మజగత్తులోకి ప్రవేశిస్తాం మనం అంతేగా. సూక్ష్మ జగత్తులో ప్రవేశించినప్పటి నుంచి అడుగు అడుగున గూడ గందరగోళమే. **సాధన అంత సులభంగా జరుగుతుంది అనుకోకండి. ఏం గందరగోళాలు వస్తాయో చెపుతున్నాడు** మొదటి శ్లోకంలోనే, భరతుడికి, మీకు, సీతాదేవి చెప్తూంది మొదట మీకు అన్లా మొదట ఎవరికంది? మరిదికి భరతుడికి, మీకు, భరతస్య ఆర్య పుత్రః శ్వశ్రూణాం, ఆవిడకి ఎంతమంది అత్తలున్నారు? ఒక అత్తతోనే ఇంత గందరగోళం పాపం!! అందుకే సీత వనవాసం వచ్చేస్తానందేమో. అందుచేత ఎంతమంది అత్తలున్నారు? ముగ్గురత్తులు, అందుచేత మా అత్తలకు, ఈ దివ్య మృగరూపమైనటువంటి అంటే ఎక్కడ సంఘటన చెప్తుందిది? బంగారు లేడిని చూసింది. అలా అలాగెంతుకుంటు వెళ్లిపోతోంది. అది నాకు కావాలీ అని చెప్తోంది. కాని తనకోసం కాదుట అది. ఎవరికోసం కావాలిట అది భరతుడికి ముందు, తరవాత ముగ్గురు అత్తలకి ఈ మృగరూపము, విచిత్రమైనటువంటి బంగారు లేడి చాలా ఆశ్చర్యం కలగజేస్తోంది. ఒక వేళ మీరు జీవించి ప్రాణాలతో పటుకో లేకపోతే దాని చర్మం ఒలిచి అయినా తీసుకొచ్చెయ్యండి. ఒక సంఘటన, **ఏం జరుగుతుంది సూక్ష్మ జగత్తులో సాధన మొదలెట్టే ముందు?** అదొక చిత్రమైనటువంటి అనుభూతులు వస్తాయి మొదట్లో, మొదట్లోనే తరువాత అనుభూతులు కంటిన్యూ కావు. తరువాత కంటిన్యూ అవటం మొదలెడితే, ఇంక మీరు సాధన మానేసి అవి చూస్తూ కూర్చుంటారు సినిమా చూస్తున్నట్టు. కాని మొదట్లో అనుభూతులెందుకు వస్తాయంటే బిగినర్స్ లక్‌లో లాగ గాంబ్లింగ్ వాట్లో, ఆ అనుభూతులొస్తే తప్ప మీకు చెయ్యాలీ అనిపించదు. ఒకసారి రుచితగిలాక మళ్ళీ తగుల్తుందేమో, మళ్ళీ తగుల్తుందేమో, ఇవాళ కాకపోయినా రేపైనా తగుల్తుందేమో?! మృగము, మృగము అంటే దేనికి సంకేతము. **అధ్యాత్మిక జగత్తులో లేడి మనస్సుకి సంకేతము. మనసు భౌతిక జగత్తులోనే.** సైంటిస్టులు వాళ్ళు మనస్సును వశం చేసుకునేకదా ఇన్ని అద్భుతాలు చెయ్యగలుగుతున్నారు. మరి సాధకుడు ఎప్పుడైతే మనస్సుని కంట్రోలు చేయగలుగుతాడో, సూక్ష్మజగత్తులో అత్యంత అద్భుతమైన అనుభవాలు లభిస్తాయి వాడికి. ఆ అనుభవాలు వాడికి



దగ్గరగా నున్న వాళ్ళతో పంచుకోవాలనిపిస్తుంది, సహజంగానే ఇంతేకదా! నువ్వేదో సాధన చేస్తున్నావ్, ఓ అద్భుతమైనటువంటి దృశ్యం కనిపించింది. మీకేమనిపిస్తుంది. మీకు చాలా దగ్గరగా నున్నవాళ్ళతో చెప్పుకోవాలనిపిస్తుంది. ఆ దగ్గరగా వున్నవాళ్ళ గురించి చెప్పింది. అత్తలతో ఆవిడికి కోపం లేదు. మరుదులు, అత్తలు చాలా దగ్గరగా వుండేవాళ్ళు ఆవిడికి, రాముడంత దగ్గరగా వుండేవాళ్ళు. అంచేత ముగ్గురికి ఆవిడ మార్కులు వేసింది. లక్ష్మణుడు పేరు ఎందుకని చెప్పలా. లక్ష్మణుడు అక్కడే వున్నాడు. లక్ష్మణుడు అక్కడే వున్నాడు గదా. మిగతా ఇద్దరు, ఇంకొకడెవడో మిగిలి పోయాడు. ఎందుకు చెప్పలేదు శతృఘ్నుడి గురించి. ఎక్కడ ఆలోచిద్దాం. శతృఘ్నుడు గురించి ఎందుకు చెప్పలేదు. **శతృఘ్నుడి కారెక్టరు నడత రామాయణంలో అత్యద్భుతమైనటువంటి క్యారక్టరు. సాధనా జగత్తులో వెళ్ళినటువంటి వాళ్ళకి శతృఘ్నుడి యొక్క విలువ తెలుస్తుంది** తప్ప మామూలుగా రామాయణం మీద లెక్చర్లు కొట్టే వాళ్ళకి ఆ శతృఘ్నుడి యొక్క విలువ తెలీదు. రామాయణంలో ఒక చిన్న సంఘటన చెప్తాను నేను మీకు. శతృఘ్నుడి యొక్క విలువ తెలీటానికి. అసలా రాజు అవ్వాల్సినవాడు అడవికి పోయాడు. ఎవరికోసం రాజ్యం అడిగాడో వాడు అడవిలో వున్నట్టేగా. నందిగావులో అయోధ్యకి దూరంగా ఒక పల్లెటూరులో ఒక కుటీరం వేసుకు కూర్చున్నాడు. ఇంకొకడు మిగిలాడు. వాడు అన్నగారికి స్నేహితుడుగా అన్నగారి వెనకాల తోకలాగ వెళ్ళిపోయాడు. మొత్తం బరువు ఎవరిమీద పడింది? బాధ్యత అంతా మోసింది శతృఘ్నుడే. పొద్దున్నే బ్రేక్‌ఫాస్టుకి కూర్చున్నాడట ఒక రోజు. రామాయణంలో ఒకసీను చెప్తాడు వాడు. అందరూ కలిసి తింటారు గదా? ఇక్కడలాగ మేం రాస్తున్నాం, అంచేత మీరు కాసేపు ఆగండి, మీరు తర్వాత తినండి. అదేంకాదు అంతా ఓ టైము ప్రకారం తింటారు. ఎందుకు మనం తినలేమో నాకు ఆశ్చర్యం వేస్తుంది. రాజులవ్వాలి గాబోలు తినాలంటే, ఆ! మరి రాజులవ్వదలచుకుంటె కలిసి మెలిసి తినండి. అంచేత ఎదురుగుండా ఆ ముగ్గురు అమ్మలు, మహారాణులు వచ్చి కూర్చున్నారు. మరి రాజుగారి బ్రేక్‌ఫాస్టాయె. వూహించుకోవచ్చుగదా? ఎలా వుంటుందో శతృఘ్నుడు, నోట్లో పెట్టుకోబోతుంటే రాముడు గుర్తొచ్చాడు. అడవిలో వున్నాడు. తిన్నాడో లేదో, ఎలాంటి పరిస్థితుల్లో వున్నాడో లేకపోతే ఏ సింహం ఏదో వెంటాడుతూ వుంటే ప్రాణభీతితో పరుగెడుతున్నారేమో, ఎన్నాళ్ళబట్టి తిండి లేదో, ఆ వెనకాతలే లక్ష్మణుడు. వుందోలేదో తిండి లక్ష్మణునికి, ఇంక నోట్లోకి వెళ్ళదు. పోనీ భరతడో, అన్న

తిననప్పుడు నేను మాత్రం ఇంత అద్భుతమైనటువంటి తిండి ఎందుకు తినాలీ అని పండ్లు ఫలాలు తిన్నాడు. పళ్ళు ఫలాలు ఇంకా రాయల్ ఫుడ్ అనిపిస్తుంది నాకు ఒక్కొక్కసారి ఇప్పుడున్న గందరగోళాల్లో చూస్తే. కాని వాళ్ళకు అనిపించదుకదా! రాజులకి, అని అలా దింపెయ్యబోయాట్ట. ఆ కళ్ళమ్మట నీళ్ళు వుబుకుతూ వున్నయ్. రాణులు వాళ్ళు వున్నారు గదా? ఎంత తల్లులు అయినా ప్రోటోకాల్ వుంటుంది. అందుకని రాజులవ్వాలని ఎవ్వరూ కోరుకోరు. ఆయన ముందు నోట్లో ముద్దపెడితే తప్ప మరి మిగతా వాళ్ళు తినరు. స్టార్ట్ చెయ్యరు. డిన్నరు కానీ బ్రేక్ ఫాస్టు కానీ. వాళ్ళు కూడా పెట్టుకోబోతున్న వాళ్ళు కిందకి దింపేసారు. అది చూసాడు. గబుక్కున నోట్లో పెట్టుకుని మింగేసాట్ట. **శతృఘ్నుని యొక్క తత్వము, శతృఘ్నుడు అలా జీవించాడు** పదునాలుగు ఏళ్ళు. అసలు కష్టం ఎవడు పడ్డాడు! మీకా ఉద్దేశము (ఐడియా) వుంటే సాధనలో ఇక్కడ వుండి ఆధ్యాత్మిక సాధన చేసుకోవటం గొప్ప, అడవికెళ్ళిపోయి చేసుకోవటం ఏ ముంది గొప్ప. అడవికెళ్ళిపోతే ఇడ్లీలు ఇచ్చే వాడుండడు సాంబారు ఇచ్చేవాడుండడు. చచ్చినట్లు వున్నదేదో తినాల్సిందే. కాని కేదారనాథ్, బదరీనాథ్ కెళ్తే నేను గ్యారంటీ ఇస్తున్నా - ఏం ప్రాబ్లం లేదు అక్కడ. ఇడ్లీ సాంబార్ దొరుకుతుందిట, వెళ్ళొచ్చిన వాళ్లందరూ చెప్తారు గ్యారంటీగా. వాళ్ళు వెళ్ళి వచ్చిందందుకే, ఇడ్లీ సాంబారు తింటానికే కేదార్‌నాథ్, బదరీనాథ్‌కి. సరే, అంచేత ఈ ఆధ్యాత్మిక సాధనలో మనకు వచ్చినటువంటి అనుభూతులు, మనకి దగ్గరగా వున్నవాళ్ళతో పంచుకోవాలనిపిస్తుంది. కాని నువ్వేం పంచుకోగలవు? అనుభూతిని పంచుకోగలవా? చర్మాన్ని పంచుకోగలవు. చనిపోయినటువంటి చర్మాన్ని. అంతేగా అర్థం అయిందా ఉదాహరణ ఎంతబాగా ఇచ్చాడో వాల్మీకి. ఆ అనుభూతి. నేను వెళ్ళాను. ఆ మహాబలిపురం దగ్గరో ఎక్కడో ఎంత అందంగా వుందో బీచ్, సూర్యోదయం ఎంత అందంగా వుందో, చల్లటి గాలి వస్తోంది. అసలా అందం, ఆ సూర్యకిరణాలు ఆనీటి మీద పడుతూవుంటే, బంగారంలా మెరుస్తున్నాయే అని రాసాడు ఇంటికి. వాళ్లమ్మ చెప్పింది. అవుతే పాక్ చేసి పంపించరా అని. తెలీదావిడికి ఇదంతా ఏంటో గందరగోళం. అంటె ఇప్పుడు పంపిచచ్చేమో వీడియో కాసెట్ వుందిగా పంపిచచ్చేమో ఇప్పుడు. కాని ఎంత పంపిచినా వీడియో కాసెట్లైనా మీరేం పంపిస్తారు బాహ్యమైన (External) ఆస్థితిలో వున్నటు వంటి, ఆ అంతర్గతమైనటువంటి ఆ అనుభూతి ఎప్పుడూ పంపిచలేరు. సజీవంగా వున్న ఆ మానసిక అనుభూతి పంపించలేక పోయినా,



సాధకుడిగా మనము ఇతరులతో పంచుకోలేకపోయినా, సాధ్యమైనంతవరకు, ఆ విచలితత్వాన్ని ఇతరులకు పంచుదాం. ఎందుకు పంచాలీ- భౌతిక జగత్తులోనే కాకుండా, సూక్ష్మజగత్తులో, ఆధ్యాత్మిక జగుత్తులో, మనకి కనిపించేటటువంటి విచిత్రాలు ఇప్పటికంటె కొన్ని కోట్ల రెట్ల విలువగా వుంటాయి అనే భావన మనకు తెలుస్తేగదా ఆదారమ్మట వెళ్ళాలని పిస్తుంది. అందుకు ఇంకోటేంటీ, చాలసార్లు మనకి చెప్పేది ఏంటీ అంటె - మీ సాధన యొక్క విశేషాలు ఇతరులతో చెప్పకోకండీ అని. బైటకి చెప్పకండి అది. ఈ శ్లోకం ఏం చెప్తోంది. చెప్పొచ్చు అని చెప్తోంది? చెప్పకూడదుఅని చెప్తోంది? ఎవరికి చెప్పమంటూంది. భరతుడికి చెప్పమంటూంది. భరతుడంటే సాధన మీద ఇంటరెస్టు వున్న వాళ్ళకి. తర్వాత తనకి భర్తకి అంటే ఎవరైతే నీ బాధ్యత వహిస్తున్నారో వాళ్ళకి చెప్పచ్చు. ఇంక మిగతా ముగ్గురున్నారు. అత్తలు వాళ్ళకి చెప్పచ్చు. అంటె ఎవరు వాళ్ళు? మదర్ ఇన్‌లాస్. నిజంగా మదర్స్‌కాదు వాళ్ళు. లాప్రకారం వాళ్ళు మాతృమూర్తులే. అంతేగా - అంచేత మీమీద తల్లివలె స్నేహం ఎవరికైతే వుంటుందో వాళ్ళకి చెప్పొచ్చు - కానీ, మిగతావాళ్ళందరికి చెప్పకుంటుకూర్చుంటే మాత్రం చాల ప్రమాదంలో పడతారు అని చెప్పవచ్చు. ఎవరికి చెప్పవచ్చోకూడ చెప్పాడు. సాధనలో వుండేటువంటి కొన్ని మెళుకువలు చెప్పాడు. తర్వాత

X "గచ్ఛ శ్రేమితో వీర సుగ్రీవంచ మహాబలమే.
వదుస్యం తం కరుక్షిప్రమితో గత్వాద్యరాఘవ"

రాఘవుడు లేకపోతే రామచంద్రుడితో చెప్పబడుతున్నాడు. హే రాఘవా, హే రామచంద్రా! నువ్వు ఇక్కడి నుండి తొందరగా సుగ్రీవుడి దగ్గరకు వెళ్ళు. ఈ రోజే అతన్ని స్నే హితుణ్ణి చేసుకో.

**సుగ్రీవుడు :** మామూలు అర్థం మీకు అర్థం అవుతోంది గదా. మామూలు అర్థం ఏం చెప్పకుంటాం మన సాధనలో కాని మనకి వచ్చినటువంటి కష్టాల్లో కాని, మీ అంతట మీరు సాల్వు చేసుకోలేక పోతే ఏం చెయ్యాలీ? మిత్రుల దగ్గరికివెళ్ళాలి. **కష్టాల్లో మిత్రుల దగ్గరికి వెళ్ళాలి గాని బంధువుల దగ్గరికి వెళ్ళకూడదనే సామెత కూడా** వుంది కదా. మిత్రుల దగ్గరికి వెళ్ళాం, మిత్రులయొక్క మిత్ర త్వాన్ని మళ్ళీ గుర్తుచేస సహజంగానే పరస్పరం సహాయపడుతూ వుంటాం. కాని ఇక్కడ సాధకుడు పరంగా.

**విశుద్ధి చక్ర జాగరణ ఎలా చేసుకోవాలో చెప్తున్నాడు.** సూటిగా సూచనలు (direct hints) చెప్పాడు. మళ్ళీ ఇనడైరెక్ట్‌గా ఇలా అవుతే అలా అవుతుంది కాబోలు ఏం అనడు. సాధన మొదలెట్టారు మీరు. అగస్త్యుడి యొక్క దర్శనముతో - అగస్త్యుడు అంటె కళ్యాణకరమైన అని అర్థం. మంగళకరమైన అంటె మంచి ఆలోచనలతో సాధన మొదలెట్టండి. స్వార్థపరంగా నాకీ లాభం కావాలి ఆ లాభం కావాలీ అనేటటువంటి భావనతో కాదు. మొదలెట్టగానే ఏమయింది. బంగారు మృగం కనిపించింది. రకరాలైనటువంటి మాజిక్కులు రకరకాలైనటువంటి దృశ్యాలు, రకరకాలైనటువంటి సిద్ధులు, మిమ్మల్ని ప్రలోభ పెడతాయి. వున్నదేదో వున్నట్లు చెయ్యగలిగిందేదో చేసుకుంటు నువ్వు సాధన కంట్రోలు చేస్తూ వుంటే సుగ్రీవుడి తో మైత్రి స్థాపించుకోవాలి. సుగ్రీవుడితో మైత్రి స్థాపించుకోవటం అంటె అర్థం ఏమిటో తెలుసా? గ్రావ **అంటె గొంతు, సు అంటె మంచి, మంచి ఆలోచనలు, మంచి వాక్కు మాత్రమే నీ నోట్లోంచి రావాలి సాధకుడి నోట్లోంచి** ఫస్టు పాయింటు. ఆధ్యాత్మికసాధకుడు ఎప్పుడూ కూడా, మంచిమాటల్నే ఉత్తమమైన మాటల్నే శుభకరమైనటువంటి మాటల్నే మాట్లాడాలి. మాట్లాట్టం మీకు రాలేదూ, ఏంచేసుకోవాలప్పుడు . సుగ్రీవుడితో మిత్రత్వం చేసుకోవాలప్పుడు. ఏరోజు? ఈరోజునుంచే. అది అక్కడ చెప్తున్నాడు. "గచ్ఛ శీఘ్రమితో వీర సుగ్రీవం చ మహాబలమ్ వయస్యం తంకురు క్షిప్రం ఇతీ గత్వాద్యరాఘవ "

వాక్కు, మనం మాట్లాడుతున్నాం గదా రకరకాల మాటలు, ఈ రకరకాలైనటువంటి మాటలు ఈ రెండు వోకల్ కార్డ్స్ అంతేగా, దీన్ని ఏమంటారు? అర్థం అవుతోందా? మీకు అర్థం అవుతే చాలు , లోపల వున్నాయే స్వరపేటికలు. అవి గాలికి కంపిస్తూ వుంటాయే. ఆ కంపనల వల్ల ఎన్ని రకాలైన శబ్దాలు ఏర్పడుతున్నాయో చూడండి. ఎన్ని రకాల శబ్దాలు ఏర్పడుతున్నా యో, మీరు లెక్క బెట్టలేరుగా. ఈ శబ్దాలు ఏర్పడుతున్నాయో అనే దాంట్లోనే ఎన్ని శబ్దాలు వున్నాయో చూడండి. శ అనే శబ్దం వుంది. సగం 'బ' వుంది, 'ద' వుండి , 'ఎ' వుండి 'ర' వుండి 'ర' క్రింద 'ప' వత్తుంది. ఇదంతా కూడా ఎంత తొందరగా మీరు చేసెయ్యగలుగుతున్నారూ. ఇదంతా గూడా మీరు చేసెయ్యగలుగుతున్నారూ అంటె మీలో వున్న విశుద్ధి చక్ర జాగృతం అయివుంది కనుక . మళ్ళీ విశుద్ధి చక్ర జాగరణకి మేం ఏ సాధనలు చెయ్యాలి మాష్టారు అని మాత్రం నన్ను అడగకండి. అడిగారంటే నేను చెప్పిందంతా వేస్టే. విశుద్ధి చక్రం **అంటే గొంతు దగ్గర నున్నటువంటి శబ్దము.** అకాశ తత్వానికి సంబంధించినది.



మనం అందరం మాట్లాడుకోగలుగుతున్నాం. మనం అందరం శబ్దాలను ఉచ్చారణ చేయగలుగుతూన్నం. మన శబ్దాలకి మిగతా ప్రాణుల శబ్దాలకి ఒక స్పష్టమైనటువంటి తేడా వుంది. మిగతా ప్రాణుల శబ్దాలు కేవలం కొన్ని రకాల భావాలను మాత్రమే స్పష్టీకరించగలవు. గాని భావపరంపరను తెల్పలేవు. మళ్ళీ అర్థం చేసుకోండి. ఆకలి వేసింది. అదో రకంగా అరుస్తుంది. ప్రేమ వచ్చేసింది. ఇంకో రకంగా అరుస్తుంది. లేకపోతే తల్లినో తండ్రినో పిలుస్తుంది ఇంకో రకంగా. కాని శబ్దం ఒకటే. ఆవు అవుతే అంబా అంటుంది. మేకయితే మే అంటుంది కదా. అనేది ఆ ఒక్క శబ్దాన్నే రకరకాల స్వరాలలోని మార్పువల్ల కొన్ని భావాలను మాత్రమే అది ప్రకటించగలదు. మీరు కష్టపడి ఆ భావాన్ని పట్టుకోగలరు. కానీ మనిషి, **వాడికి మాత్రమే పొందిన అనుభూతిని-ఎదుట వాళ్ళు అలాంటి జీవితం జీవించకుండా అనుభూతులు పొందగలుగుతాడు.** శబ్దాల ద్వారా శబ్ద చిత్రాలు చెయ్యగలిగినటువంటి వ్యక్తి - శబ్దాల మీద అధిపత్యం వున్నటువంటి వ్యక్తి - మీ మనసుల్ని పూర్తిగా మార్చెయ్యగలడు. జూలియస్ సీజర్ నాటకం ఎవరైనా షేక్ స్పియర్ లో చదివుంటే ఈ శబ్దాల యొక్క మానవసమూహం మీద ఒకరి మీద ఇద్దరి మీద కాదు, అసలు మానవ సమూహం మీద ఎంత బాగా పనిచేస్తుందో. జూలియస్ సీజర్ని వాళ్ళయొక్క పార్లమెంట్.హౌస్‌లో చంపేస్తారు. సెనేట్ మెంబర్స్ అంతా కలిసి పొడిచేస్తారు కత్తితోనే . హత్య చేసేస్తారు. బయటకు వస్తారు. జూలియస్ సీజరు అంటే ఆ కాలంలో రోమ్ నగరంలో అందరికీ చాలా ప్రేమ. చాలా మంచి రాజని. బ్రూటస్ అనేటటువంటి వాడు ఆ జూలియస్ సీజరుకు చాలా దగ్గర వాడు. వాడు చివరి పోటు పొడుస్తాడు హృదయం మీద. అప్పుడు జూలియస్ సీజరు అంటాడుట - నువ్వు కూడానా. ఇంతమంది పొడిచారు సరే నువ్వు కూడా నన్ను పొడిచావా అని. సరే ఆ శవాన్ని తీసుకుని బయటకు వస్తాడు బ్రూటస్. ఇప్పుడు ప్రజలకి తెలిసింది. జూలియస్ సీజర్ని చంపేశారు అని. చాలా ప్రేమ, అభిమానం సంపాదించుకున్న రాజు అతను. నియంత అయినప్పటికి కూడా పాజిటివ్ సైడులో. వేలకు వేలు లక్షలకు లక్షలు ఆ భవనం చుట్టూ వచ్చి చేరారు. అప్పుడు మాట్లాడుతాడు. జూలియస్ సీజరు వజ్ ఎ అనర్‌బుల్ మాన్. చాలా గొప్పరాజు. "కాని ఈ కారణాల వల్ల నేను చంపివేయాల్సి వచ్చింది." కరెక్టు, కరెక్టు అంటారు ఆడియన్స్ అందరు. నిజమే మాకు తెలీదు. ఇంతా అని. అప్పుడు యాంథోనీ అని మార్క్ యాంథోనీ ఇంకొ అతను సీజరు చచ్చిపోయాక వస్తాడు అక్కడికి. ఈ బ్రూటస్ చెప్పిందంతా వింటాడు.

బ్రూటస్ అందరికి లక్షలాది మంది బుర్రల్లోకి ఎక్కించేశాడు చాలా మంచిపని చేశారు వీళ్ళు. అసలు జూలియస్ సీజర్ బతికి వుంటే ఎంత ఘోరమైపోయేదో అని . వాళ్ళ మనస్సు మారుస్తాడు. మళ్ళీ ఎప్పుడైనా వీలుంటే జూలియస్ సీజరు చదవండసలు వీలుంటే. వాక్ శక్తి ఎంత ప్రభావకరమైనదో. ఆ ప్రభావకరమైన వాక్ శక్తిని మంత్రాల రూపంలో ఉపయోగించడం ఇంకా ప్రభావకారి అవుతుంది. మామూలు మాటలతో నే మీరు వేలమంది లక్షలాది మందిన మీరు కదిపిపారేయ కలుగుతే! చాత వచ్చినవాడు సుగ్రీవుడు. బాగా మాట్లాడగలిగేవాడు. ఈ సుగ్రీవుడి తత్వంతోనే మీరు మంత్రాన్ని వుపయోగించారనుకోండి - అప్పుడే మౌతుందది. పదునాలుగు భువనాల్ని కూడా మీరు కదిలించేయవచ్చు. అందుచేత ఆ సుగ్రీవుడితో మైత్రి చేయండి. వాక్ శుద్ధితో మైత్రి చేయండి. ఆ వాక్ శక్తి యొక్క పొటెన్సీని పెంచుకోండి. గాయత్రి మంత్రము యొక్క ఇరువదినాలుగు దేవతా శక్తులలో వాక్ శక్తికి సంబంధించినటువంటి స్పెషల్ దేవతాశక్తిని ఏదైనా మీరు గుర్తించారా? సరస్వతి, అంతేగా **వాగ్దేవత**. అంచేత సరస్వతికి అంత విలువ. **వామ దేవతే. తాంత్రిక దేవతే. తాంత్రిక పక్షమే. వామ మార్గాన్ని అనుసరించి చేయలసినటువంటి సాధనలో ఈ సరస్వతీ దేవ ఉపాసనంతా కూడ.** కాని అది చాలా మంచిది కనుక సరస్వతీ దేవి పూజ చేయకుండా అసలు మనము ఏ విధమైనటువంటి విద్యారంభ సంస్కారము మనము చెయ్యము. తరువాత -

XI **"దేశకాలౌ భజస్వాద్య క్షీయ మాణం ప్రియాప్రియే**
**సుఖదుఃఖ సహఃకాలే సుగ్రీవ వశగో భవ"** (కిష్కింధకాండ 22/20)

దేశము, కాలాన్ని అర్థం చేసుకో. నేనెప్పుడూ చెప్తుంటాగదా! నేచర్ ఈజ్ ఆల్వేస్‌రైట్. దేశాన్ని కాలాన్ని అర్థంచేసుకో. ప్రియమూ అప్రియమూ, సుఖము,దుఃఖాన్ని భరించు. నచ్చినా, నచ్చకపోయినా నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. సూత్రము (Formula) సుగ్రీవుడి యొక్క ఆధీనంలోనే వుండు. **సుగ్రీవుడు అంటె ఇక్కడ మనం ఏమని అర్థంచేసుకోవాలి. మంత్రము యొక్క అధీనంలో** . చాలా జాగ్రత్తగా అర్థంచేసుకొండి. ఆధ్యాత్మిక సాధనలో మీరు మంత్రం చెయ్యటం మొదలెట్టారు. మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా మీ మనస్సు ఏమవుతుంది. **మంత్రము యొక్క అధీనంలోకి వెళ్ళి పోతుంది.** అప్పుడు మీరుండరు. ఏముంటుంది అక్కడా? మంత్రం వుంటుంది. చివరి చివరికి మంత్రం కూడా వుండదు. అక్కడ మంత్రాధిదేవత వుంటుంది. ఆ మంత్రాధిదేవత మాత్రమే ఉన్నపుడు వీడు కూడ ఆ మంత్రాధిదేవత యొక్క దేవతా స్వరూపుడై



పోతాడు. కాని ఎప్పుడౌతాడు. భౌతిక జగత్తులో ఈ నియమాలు (conditions) దేశాన్ని, కాలాన్ని అర్థం చేసుకుని ప్రియమైనా అప్రియమైనా మీకు నచ్చినా నచ్చకపోయినా, సుఖమైనా, దుఃఖమైనా సహిస్తూ దాంట్లో ఈ విధమైనటువంటి మార్పులు కావాలనుకున్నారనుకోండి సాధన చేస్తున్నపుడు ఆ మార్పులొచ్చేస్తాయి. అక్కడ. శక్తి అలాంటిదది. కాని అలాంటి మార్పులో మీరాశక్తిని ఉపయోగించుకుంటు కూర్చుంటే 'పునర్మూషికోభవ.' నిన్న చెప్పాను కదా? మీరనుకున్నవి జరుగుతాయి. కాదంటల్లా ఏమి తప్పుకాదది. మీరనుకొండి, అనుకున్నవి జరుగుతాయే కాని దాని వల్ల జరిగేదేంటి అంటె- మీరెక్కడ వున్నారో మళ్ళీ అక్కడికే వస్తారు. మీరు గ్యారంటీగా. మరి మీ మంత్రశక్తి పోయింది. జపశక్తి పోయినది. ఎక్కడున్న వాళ్ళు మళ్ళా అక్కడికే వచ్చారు. అందువల్ల ఏం చెప్తున్నాడూ సాధకుడికి. **మీరేమి కోరుకోకండి.** ఆ స్థితి వచ్చాక నేను కోరుకునేది మానేస్తాను అన్నది జరగదు, నీకు శక్తి వచ్చాక నేను కోరుకోవటం మానేసాను అన్నా నువ్వు ఏదో ఒక మాట అంటావు. .ష్? అందుచేత ఇప్పటినుండి ప్రాక్టీసు చేసుకొండి. అది నేను మీకు చెప్పేది. ఇప్పటినుంచి మీరు కోరికలు వద్దు మీకు. **ప్రకృతి మిమ్మల్ని ఎక్కడ వుంచిందో ఎలా వుంచిందో మీరు ఎలా వున్నారో, ఏ బాధ్యతలతో వున్నారు.**మేము అంగీకరించుచున్నాము (we accept it). అసలు అక్కడే మీకు అద్భుతమైనటువంటి శాంతి వస్తుంది మీకు. ఇంక సాధన ఎందుకు సార్ అని సిస్తుంది. అంతా యాక్సెప్ట్ చేస్తే కానీ యాక్సెప్ట్ చేసిన స్థాయిలో మీరు మంత్ర జపాన్ని మొదలుపెడితే **ముందు మీరు మంత్రాన్ని చేస్తారు. ఆ తరువాత మంత్రము మిమ్మల్ని నడిపిస్తుంది.** ఆ స్థితికి వచ్చే వరకు కష్టపడాలంతే. ఆ స్థితి వచ్చాక గురువుగారు చెప్తారు. నేను మొదట సాధన మొదలెట్టారాయన కష్టపడేవారు. సాధన అంతా పూర్తి అయ్యాక ఆపేద్దామ నుకున్నాట్టాయన. చాతకాలా. 41 వ ఏట ఆపేయాలాయన. ఆయన 80 ఏళ్ళ వరకు జీవించాడు. ఆయన ఈ 40 ఏళ్ళు ఆపకుండా జరుగుతూనే వుంది. నిరంతరము ఆ గాయత్రీ సాధన 'సుగ్రీవ వశగోభవ' ఆ మంత్రము యొక్క వశానికి వెళ్ళిపో 'వా'

## నిరంతర గురుఅనుగ్రహ సాధనా శిబిరము, గుంటూరు
## ప్రసంగము : తేదీ 08-9-98

ఓం......

ఓం......

ఓం......

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం ఏన తస్మై శ్రీ గురవేనమః ॥

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాత బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

XII "వందిత వ్యాస్తత సిద్ధాస్తపసాం వీత కల్మషాః
ప్రష్టవ్యాచాపి సీతాయాః ప్రవృత్తి ర్వినయాన్వితైః" (కిష్కింధకాండ 43/31)

నిష్పాపులు, సిద్ధులు, తపస్సులు, వాళ్ళకి నమస్కరించి వాళ్ళను వినయపూర్వకముగా సీత ఎక్కడ వున్నదో తెలుసుకో. వెళ్తున్నారందరూ. సీతను వెతకటానికి, సుగ్రీవుడి యొక్క సైన్యం, వానరసైన్యం. అంతా బయలుదేరింది. ఫైనల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తూ న్నాడన్నమాట రాముడు. ఏం చెప్తున్నాడు? ఎవర్ని అడగాలీ.



ఎవర్ని పడితే వాళ్ళని అడక్కండి. నిష్పాపులని అడగండి. నిష్పాపుల తర్వాత మీకు దొరుకుతే సిద్ధ పురుషులు మీకంత తొందరగా దొరకరు. కనిపించరు. చాలామంది సిద్ధపురుషుల్ని వెతుకుతూ బయలుదేరుతారు. గురువుగారు కూడా "నేను వెతకటం మొదలుపెట్టాను హిమాలయ యాత్రలో సిద్ధపురుషుల్ని ఒక్కడు కనిపించలే" దన్నాడు. తర్వాత చాలామంది ఋషులు కనిపించారాయనకి. ఎవరి అనుగ్రహంతో? గురువు యొక్క అనుగ్రహంతో, సిద్ధపురుషుడి యొక్క అనుగ్రహంతో. ఆ సిద్ధ పురుషుడి యొక్క అనుగ్రహంలేక పోతే, ఇంకో సిద్ధపురుషుడు మీకు కనిపించడు. లేదా తపస్సు చేస్తాన్నటువంటి వాళ్ళు. వీళ్ళని మాత్రమే సీతయొక్క జాడ అడుగు. రామాయణంలో వున్నటువంటిది, పైకి మామూలుగా సాధనాత్మకంగా, సమాజ పరంగా మానవుడు ఆనందమయంగా జీవించాలీ అంటె - ఎవరి సలహా తీసుకోవాలీ. **నిష్పాపుల సలహా తీసుకోవాలి.** అంటె వాళ్ళకి స్వార్థం ఏం వుండదు కనుక. వాళ్ళు ఇచ్చేటటువంటి సలహా మీకు మంచిదైతే చేయండీ అంటాడు. లేకపోతే నిస్సంకోచంగా వద్దు అనేస్తాడు. అందుకే నేను మన సమాజంలో మన స్నేహితుంలందర్నీ చాలా కోప్పడుతూ వుంటాను నేను పిల్లలకి. పిల్లలు చేసే తప్పులు వాళ్ళ తల్లి దండ్రులకి చివర తెలుస్తాయి. వాళ్ళ తల్లి దండ్రుల యొక్క స్నేహితులకి, అందరికి తెలిసిపోతూ వుంటుంది. జరిగిపోయాక మాకు ముందే తెలుసుసార్, అయితే చెప్దామనుకున్నాను, మీరేమనుకుంటారో. పిల్లవాడు పాడైపోతూ వుంటె మీరు వాళ్ళ తల్లిదండ్రుల యొక్క స్నేహితులై వుండికూడ, మీ పిల్లవాడు తప్పుదార్లు తొక్కుతున్నాడు, తప్పుమార్గంలో వెళుతున్నాడని ముందే మీరు చెప్పకపోతే మీరేం బాధ్యత వహించినట్టు. ఏమైనా అంటే ఏమంటారు? మీరేమైనా అనుకుంటారని సార్. మీ స్నేహం పోతుందేమోనని అనుకున్నాను సార్. పోతే పోయింది స్నేహం. చెప్పే బాధ్యత వుంది గదా? అది నిష్పాపులు అంటె. తల్లి దండ్రులకి చివర ఎందుకు తెలుస్తుంది? వాళ్ళ పిల్లల చేస్తున్నటువంటి తప్పులు చివర ఎందుకు తెలుస్తున్నదీ అంటె సమాజమే కారణం. ధైర్యంగా ఆ పిల్లవాడు కూడ మన పిల్లవాడే. ఆ పిల్లలు కూడ చెడిపోకూడదు. పెద్దలు ఏమనుకుంటె అనుకుంటారు. పిల్లలు తప్పు చేస్తున్నారు కనుక ఆ తప్పుని ధైర్యంగా మీ స్నేహితుల దగ్గరికి వెళ్ళి చెప్పలేకపోతే, మీ పరిచితుల దగ్గరికి వెళ్ళి మీరు చెప్పలేకపోతే - మీకు అలాంటి పరిస్థితిరాదు అని ఎలా అనుకోగలరు. నేచర్ ఈజ్

ఆల్వేజ్‌రైట్. ఆ చక్రీయ క్రమంలో మళ్ళీ మీకు అదే పరిస్థితి ఎదురవుతూ వుంటుంది. ఎందుకు ఆ పరిస్థితి వచ్చిందో మనకి తెలీదు. ప్రతి కుటుంబంలోనూ, ఎన్ని కుటుంబాలలో చూశానో నేను. అవకాశం వచ్చింది కనక ఎత్తి చూపిస్తున్నాను. ఆ తప్పు చెయ్యకండి. **మీకు ఖచ్చింతంగా తెలిస్తే ఫలానా వాళ్ళ పిల్లవాడు తప్పుదార్ను పడ్డాడూ అని వెంటనే చెప్పేయండి. వాళ్ళు నమ్మితే నమ్మారు. నమ్మకపోతే నమ్మలదు.** మీరు మాత్రం నిశ్చింతగా ఒక మంచి పని చేసాను అనేటటువంటి భావనతో ఆ రోజు రాత్రి పడుకోగలుగుతారు. ఇక్కడ ఇది మామూలు పైకి చెప్పేటటువంటి అర్థం. లోపలి అర్థం. సీత తప్పి పోయింది. లేకపోతే సీతని రావణాసురుడు ఎత్తుకుపోయాడు. రావణాసురుడు అంటే ఎవరు? పది తలకాయలు గలవాడు. అంటే ఎన్ని మెడకాయలున్నాయి వాడికి? ఎది కంఠాలున్నాయి. అంతే కదా! వాక్ ఎక్కువగా మాట్లాడుతూ అర్థరహితమైనటువంటి మాటలు ఎక్కువగా మాట్లాడితే సీత మాయమై పోతుంది. మన మాటల్లో నిజంగా పనికొచ్చే మాటలు ఎన్ని మాట్లాడుతూన్నాం మనం అందరం గూడా. వున్నది ఒక గొంతుకే కాని ఎన్ని గొంతుకల తోటి మాట్లాడుతామో. మా స్టూడెంట్స్ దగ్గర మాకు చాలా అనుభవాలొస్తాయి. వాడేదో తీసుకు వచ్చి చూపిస్తాడు మాకు. ఇది ఎర్ర రంగులో వుంది మాష్టారు అంటారు. ఆ అంటాం. "ఎందుచేత వున్నది ఎర్రరంగులోనే వున్నదని మేం" ఆ అన్నాం. కంఠం వూగింది కాస్త మెడ నల్ల Precipitate రావాలే. నల్లగానే వుంది సార్. అప్పటికప్పుడే మాటమారుతుంది. మన మాటలలా మారటం లేదా? మీరు చూసుకోండి. ఎంత మారుస్తామో మనం మాటలు. దశ కంఠులం మనం. మనం అందరం దశకంఠులమే, వేరే రావణాసురత్వం ఎక్కడాలే. ఒక్కొక్కళ్ళతో ఒక్కొక్కమాట . తప్పుచెప్పేనేమో, మనం దశకంఠులమేంటి? సహస్ర కంఠులం. అన్ని రకాలుగా మాట్టాడుతాం. ఇంకా ఎన్నిరకాలుగా మాట్లాడేస్తామో. వాక్ శుద్ధియొక్క పైన చెప్పాడేంటి 'సుగ్రీవ వశగోభవ' వాక్ శక్తి. మంత్రానికి నువ్వు వశంకా అన్నాం. కాని మంత్రానికి వశం అయ్యేముందు జరిగేటటువంటి తతంగం చెప్తున్నాడు. మంత్రాధి దేవత దగ్గరికి వచ్చావు. మంత్రానికి కావలసినట్టు నువ్వు లొంగిపోవటానికి ప్రయత్నం చేస్తున్నావ్. ఈ లోగా నీలోనే ఇంకొకడు తలెత్తుతాడు. **దశ కంఠుడు తలెత్తుతాడు. వేరుగా ఎక్కడా వుండడు. నీలోనే, రాముడు నీలోనే వున్నాడు.** రావణాసురుడు నీ లోనే వున్నాడు. అందువల్ల ముందు మీకు. ఒక నెలముందు మీకు



ఇస్తున్నటు వంటి ట్రైనింగ్. మౌనంగా వుండండి, **మౌనంగా వుండండి. మాట్లాకండి మీరు.** అనవసరం మాటలు. మీరు కావాలంటే చూసుకోండి. ఎంత చెప్పినా అనవసరమైనటువంటి మాటలు ఇక్కతే ఎక్కువవుతూన్నాయే. అదీ అనవసరమైనటువంటి మాటలు మాట్లాడకుండా సీత యొక్క జాడతెలుసుకోవాలీ అంటె విశుద్ధి చక్రాన్ని దాటాలి. విశుద్ధి చక్రం దాటితే అజ్ఞా చక్రానికే వస్తాం. అంచేత ఆధ్యాత్మిక జగత్తులో సాధనామయ జగత్తులో, **సీతని ఆజ్ఞాచక్రము అంటాం.** ఆజ్ఞా చక్రం దగ్గరవున్నటువంటి క్రింద నించి ఐదు చక్రాలు కింద వున్నటువంటి ఐదు చక్రాలు ఏంటి? విశుద్ధి దాని కిందన అనాహతం దానికిందన మణిపూరకం, దానికిందన స్వాధిష్టానం, దానికింద నున్నటువంటి మూలాధారం. **వీటన్నింటిని కలిపి లక్ష్మణుడు అంటాం.** మనం లక్ష్మణుడు అంటె లక్షణాలు కలిగినటువంటి మూలాధారానికి ఏ లక్షణం వుందీ? **వాసనలు గమనించేటటువంటి లక్షణం.** ఏ వాసనలు? మల్లెపూవ్వు వాసన. అదేంటో చూపిస్తాడు ఏం సబ్బు అది. ఏదో సబ్బు అర్థం అయిందిగదా నేనేం చెప్తున్నానో ఆ వాసన, జాస్మిన్ ఏదో, ఏదైతే నేం ఆ వాసన, ఈ వాసన గురించి ఆధ్యాత్మిక జగత్తులో మాట్లాడరు. దీన్ని గురించి మాట్లాడటానికి ఫిలాసఫీ కావాలా ఏంటి? **జన్మ జన్మల యొక్క వాసనలు,** ఏ జన్మలో ఏ పనిచేయటం వల్ల, ఈ విధమైనటువంటి సంస్కారాలు మనకి ఏర్పడ్డయ్- ఆ వాసనలు గుర్తించగలిగేటటువంటి సామర్థ్యము లక్ష్మణుడు. లక్ష్మణుడు అంటె లక్షణాలు కలిగిన వాడూ అని . స్వాధిష్టాన చక్రానికి ఏ విధమైనటువంటి లక్షణాలున్నాయ్? రసము, రుచి. మీరు చేసేటటువంటి పన్లలో మీకు రుచి లేకపోతే, ఆ పన్లు మీరు చెయ్యలేరు. రుచి ఎలా కలుగుతుందీ ఏదైనా ఒక పనిమీద? నిరంతరము దాన్ని చెయ్యటం వల్ల? మీరు అలవాటు పడిపోతారు దానికి. అది లేకపోతే వుండలేని స్థితికి వస్తారు. అందుకని మనం ఏ చెప్తాం? **క్రమం తప్పకుండా, అభ్యాసం తప్పకుండా,** నిరంతరం మీరు సాధనలు **చేసుకుంటూ వుంటే ఇవాళ కాకపోయినా రేపు.** రేపు కాకపోయినా ఎల్లుండి, ఎల్లుండి కాకపోయినా ఇంకో జన్మలో, ఇంకో జన్మలో కాకపోతే ఇంకో ఎదిజన్మల తరువాతైనా మీకు ఆ రుచి కలుగుతుంది. ఇది జన్మజన్మల సంస్కారాలు మాట్లాడతాం సాధనలో. ఒక జన్మ, ఒక పూట విద్య కాదిది.

ఎలాగ అది (Cover) కవర్ అవుతుందో మణిపూరక చక్రంలో మనకి అర్థం

అవుతుంది. దాని తర్వాత అనాహత చక్రంలో 'స్పర్శ'. మెల్లిమెల్లిగా గురువు యొక్క స్పర్శ తగలటం మొదలుపెడుతుంది మనకి. విశుద్ధి చక్రంలో "వాక్కు" మంత్రము, మంత్రాధి దేవత. ఆ మంత్రాన్ని ఇచ్చినటువంటి ఆ గురువు యొక్క వాక్కు అర్థం అవ్వటం మొదలుపెడతాయి. ఇదంతా కూడా - "లక్ష్మణుడే" - వీటి నన్నింటినీ మించినటువంటి స్థితి - ఆజ్ఞా చక్రము. **వాక్ శక్తి ద్వారా కిందనున్నటువంటి వాసనలను, అభిరుచులను, రూపాలను, స్పర్శను వదిలెయ్యాలి. భౌతిక జగత్తులో ఉన్నటువంటి సంస్కారములు, సంబంధ బాంధవ్యాలు, వాటికి విలువ ఇవ్వకండి. ఉన్నది ఉంది, లేనిది లేదు.** అభిరుచులు, కారంగా ఉంటే బావుంటుందా, తియ్యగా ఉంటే బావుంటుందా? గీత ఫలానావాడు చదివితే బావుంది, ఫలానా వాడు చదివితే బాగాలేదు. వద్దు ఇవన్నీ. లతామంగేష్కర్ భగవద్గీత పాడింది. ఘంటసాలా భగవద్గీత పాడాడు. ఘంటసాల పాడింది మనకి నచ్చుతుంది. **అభిరుచులు** ఇవి. అందుచేత వీటి గురించి **పట్టించుకోకండి,** వాటినీ వదిలెయ్యండి. రూపాలు. క్రైస్ట్ బొమ్మ ఎంత మీరు చేసినా, దత్తాత్రేయుడికి, గాయత్రీ మాతకి పెట్టినంత ఆర్తితో అతనికి దణ్ణం పెట్టండి చూస్తాను. మీరేదయినా అంటారేమో కాని నేను పెట్టలేను. నాకు ఈ రూపాలమీద ఉన్నటువంటి మోహము, ఆ రూపాల మీద రాదు. అవీ సంస్కారములు. మణిపూరక చక్రం యొక్క సంస్కారం. ఒకొక్కరూపం మీద ఒకొక్క విధమైనటువంటి సంస్కారములు ఏర్పడుతూ ఉంటాయి. వాటిని వదులుకోవాలి. వదులుకోవలసిందే ఆ సంస్కారములను కూడా. ఇంకాస్త పైకి వెళ్ళాం. - స్పర్శ - ఆ గురువు యొక్క స్పర్శ ఒకసారి ఆ - "శిరస్సు" - మీద పడితే మరి మర్చిపోం మనం. కాని ఆ స్పర్శకోసమే తహతహలాడుతూ కూర్చున్నావు అనుకో. ప్రోగ్రెస్ ఉండదు. అందుకనే గురువు ఒకసారి ముట్టుకుని వదిలేస్తాడు. మళ్ళా ఇంకో గురువు దగ్గరికి మిమ్మల్ని తీసికెళ్ళేటప్పుడు తప్ప మరిరాడు మీ దగ్గరికి. ఎందుచేతంటే ఆ గురువు యొక్క స్పర్శలో ఉన్నటువంటి మాధుర్యం అలాంటిది. అది కూడా వదులుకోవాలి.

అది కూడా వదులుకున్నాక అసలైనటువంటివి ...... కొన్ని ఉన్నాయి. నువ్వు మంచి దానివి, నువ్వు చాలా గొప్పదానివి, నీవల్లే మేం జీవించి ఉన్నాం. ఇలా రకరకాలైనటువంటి మాటలు మనకు వినిపిస్తూంటాయి సాధనా జగత్తులో. వాటిని కూడా మనం వదులకోవాలి. రివర్స్ కూడా వినిపించవచ్చు. మోసగాడు. అంతా నటన.



దీనివల్ల ఏం జరుగుతుంది ఏదో కబుర్లు చెపుతారు. (+ve) పాజిటివ్ వినిపించవచ్చు, నెగెటివ్ (–ve) కూడా వినిపించవచ్చు. వాటిని కూడా వదిలెయ్యాలి. వీటన్నింటినీ వదిలేస్తే మొట్టమొదటసారి ఆకాశతత్వంలోంచి ఆజ్ఞకి వస్తాం. **ఆకాశతత్వం అంటే ఏంటి? విశుద్ధి చక్రం. మూలాధార చక్రం - పృథ్వీతత్వం - స్వాధిష్ఠాన చక్రం - జలతత్వం - మణిపూరక చక్రం - అగ్నితత్వం, అనాహత చక్రం - వాయుతత్వం - వాయుతత్వంపైన విశుద్ధి - ఆకాశతత్వం** - మనకున్నవి 5 కోశములే. ఈ 5 కోశములను దాటితే వచ్చేటటువంటి మనస్సు ద్వారా ఆకాశం ఏర్పడుతోంది. ఆ రహస్యాన్ని కనుక మీరు పట్టుకోగలిగితే, ఇంక ఈ కింద ఉన్నటువంటి లక్షణాలన్నీ ఇంక మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు క్రియేట్ చేసుకోగలరు. చేతుల్ని తిప్పి విబూది తయారుచేయవచ్చు, ద్రాక్షపళ్ళు తయారుచేయవచ్చు, బంగారు నగరాన్ని నిర్మించవచ్చు, ఆ క్షణంలోనే ఇవి చేయవచ్చు. **మనస్సు ద్వారా ఆకాశం ఏర్పడుతోంది** తప్ప........... మీరు కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఆ మాటల యొక్క పొందిక.

వాక్కు ద్వారా ఆకాశాన్ని ఎలాగూ చెప్పలేం. శూన్యాన్ని ఎలా చెపుతాను? కాని చెపుతూన్నదేదో అర్థం చేసుకోండి. అనంతమైన ఆకాశం మన చుట్టూరా ఉంది కదా? ఎంతపెద్ద ఆకాశం ఉంది? ఇక్కడ నుంచి మీరు నక్షత్ర మండలాలను కనుక చూసుకుంటే లైట్ యొక్క వేగంతో వెళ్ళటం మొదలుపెడితే, కాంతి యొక్క వేగం ఎంతో తెలుసుకదా మీకు 1, 86, 354 మైళ్ళు. చిటికవేశారు. ఎంతదూరం వెళ్ళిపోతారు? సుమారు 2,00,000. కాలిక్యులేషన్ కోసం చెపుతున్నాను. కరెక్ట్‌గా (Correct) గా చెప్పాలంటే 1,86,000 మైళ్ళు. 2వ సారి చిటికవేశారు. ఇలాగ ఓ సం॥ పాటు మీరు అంటూ కూర్చున్నారనుకోండి ఇంక ఏ పనీ చెయ్యకుండా. ఎంత దూరం మీరు వెళతారు మీరు? దాన్ని 1 కాంతి సం॥ అంటారు. వన్‌లైట్ ఇయర్ (One light year) చిటికెలు వేస్తూ ఉన్నారు ఇలా. ఎంతసేపు వేస్తూ ఉన్నారు మీరు? 1 సం॥ పాటు. మంచినీళ్ళు తాగలేదు, నిద్ర పోలేదు అనుకుందాం మనం. ఎంత దూరం వెళ్ళిపోతారు మీరు? అంతదూరంలో 1 కాంతి సంవత్సర దూరంలో ఉందని అర్థం. అలాంటివి కొన్ని వందల సం॥ల దూరంలో ఉన్నటువంటి "గెలాక్సీసను" సైంటిస్టులు పట్టుకున్నారు. ఎక్కడ ఉన్నాయి ఇవంతా? ఆకాశంలో. పరమాణువులోకి వెళ్ళిపోయారనుకోండి,

కేంద్రకంలోకి వెళ్ళిపోయారనుకోండి. అక్కడ 128 కణాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కణాలు ఉన్నాయో తెలీదని బుర్ర పట్టుక్కూర్చున్నారు సైంటిస్ట్లు. 128 కణాల పేర్లు నేనూ చెప్పలేను, ఫిజికల్ కెమిస్ట్రీ చదివినా. మళ్ళానేను పుస్తకం తీసి ఈ కణం పేరిది, ఈ కణం పేరిది అని చెప్పాలి. ఇది కూడా ఎక్కడ ఉంది? ఆకాశంలోనే ఉంది. కాని **ఈ అనంతమైనటువంటి ఆకాశం అంతా కూడా మీ ఒక్కరి మనస్సులోనే ఉంది. మీ మనస్సు దీన్ని సృష్టిస్తోంది అన్నది తెలుసుకోవటమే - సీతను గుర్తించటం.**

కేవలం మీ మనస్సు వల్ల ఈ స్పేస్ ఏర్పడుతోంది తప్ప మీ మనస్సువల్లే ఈ కాలం ఏర్పడుతోంది తప్ప, మీ మనస్సు పోతే కాలమూ లేదు, జాగాకూడా లేదు. మీరనుకుంటున్నారు జాగా లేదని. మరి ఏం వుందో జాగా బదులు, స్పేస్ బదులు? తెలుసుకోవాలి అంటే ఆజ్ఞా చక్రస్థాయికి వెళ్ళగలగాలి మనం. అందుకోసమే మనం ఎక్కువ సాధనలు ఇక్కడ ఉంచుకోమంటాం. **భృకుటి.** పైథాగరస్ థీరమ్ పేరు ఎప్పుడైనా విన్నారా మీరు? పైథాగరస్ థీరమ్ తెలియని వాళ్లంటూ ఎవరూ ఉండరు. 10వ Class Mathematics లో వచ్చేస్తుంది కదా? పైథాగరస్ థీరమ్ ఆజ్ఞాచక్ర జాగరణకి సంబంధించినది. కాని అది అదే అని చాలా మందికి తెలీదు. చాలా ఇంపార్టెంట్ థీరమ్ అంటాం. థీరమ్ చూస్తే ఏం లేదక్కడ. ఏం ఉంటుంది అక్కడ. ఒక త్రిభుజం ఉంటుంది, ఈ త్రిభుజం మీద ఇంకో 3 గీతలు గీస్తాం, ఈ గీత మీద ఇంకో 3 గీతలు ఈ గీతమీద ఇంకో 3 గీతలు గీస్తాం. ఇదీ ఇదీ కలిపితే అదీ అన్నాడు. సరే, మేథమేటికల్గా, జ్యామెట్రికల్గా అది కరెక్టేగాని దాని గురించి మనం చర్చించక్కర్లేదుకాని, మీలో కొంచెం అభిరుచి ఉంటే, మీరుకొంచెం మర్చిపోయినటువంటి ఆ పైథాగరస్ థీరమ్ని గుర్తుచేసుకుంటే మొత్తం ఆజ్ఞాచక్ర జాగరణ అందులో కనిపిస్తుంది మీకు. అది ఎలా కనిపిస్తుంది అన్నది ఇప్పుడు సబ్జెక్టు కాదుకాని సీతని మనం వెదుక్కోవాలి అనుకుంటే ఆజ్ఞాచక్రం వరకువెళ్ళాలి. **మొదట మనం నిష్పాపులం అవ్వాలి.** అసలు మన ద్వారా పాపకార్యం ఏదీ జరగకూడదు. పాపం అంటే? ఇక్కడ మనం చాలా కన్ఫ్యూజ్ అవుతాం. పాపం- పుణ్యంలో ఎవడూ చెప్పలేడు ఏది పాపమో, ఏది పుణ్యమో.

పండితులు కూడా చాలా దీన్ని లోతుగా (Deep) గా అర్థం చేసుకున్నా చెప్పలేరు. ఎవరు చెప్పగలరు? పరిణామక్రమాన్ని పూర్తిగా అర్థం చేసుకుని, పరిణామ



క్రమంలో మీరు ఉన్నటువంటి బిందువు దగ్గర నుంచి, అక్కడ మీరు ఏం చెయ్యాలి అన్నది నిర్ణయించుకోగలరు కాని దానికంటే ముందు మీరు నిర్ణయించుకోలేరు. ఆ జ్ఞానమే - ఆజ్ఞాచక్రం - ఎవరి ఆజ్ఞ? పరిణామక్రమంలో మిమ్మల్ని ఎవరు ఇంతవరకు తీసుకు వచ్చింది? మీరు ఎవరి ఆజ్ఞ ద్వారా రాగలిగారు? ఎవరు ఒప్పుకుంటే మీరు రాగలిగారు? మానవ శరీరం ఉందికదా మీకు? ప్రకృతి ఒప్పుకుంది కనుక ప్రకృతే కదా మిమ్మల్ని నెట్టుకుంటూ వచ్చింది? ఆ పరిస్థితులు కల్పించి, ఈ పరిస్థితులు కల్పించి; అందుచేత మొట్టమొదట మీరు దేనికి లొంగాలి? ప్రకృతికి **లొంగాలి. మొదటి ఆజ్ఞ.** తర్వాత మీరు ఏం చెయ్యాలి? ప్రకృతికి లొంగిపోయాక. **ప్రకృతి మిమ్మల్ని అలా ఎందుకు లొంగమంటోందో తెలుసుకోవాలి** ఆ తర్వాత మీరు. అంటే అప్పుడు ప్రకృతి మీకు ఏం అవుతుంది? **'గురువు' అవుతుంది.** ఈ రెండు సంఘటనలు జరిగిన తర్వాత **మీరే ప్రకృతికి అధిపతి అవ్వాలి.** మూడవ సంఘటన అది. ఆ మూడవ సంఘటన జరిగినప్పుడు పరిస్థితులన్నీ మీ ఆజ్ఞ ప్రకారమే జరుగుతాయి తప్ప, ఇతరుల ఆజ్ఞ ప్రకారం జరగదు. (President of India) ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, గవర్నమెంటు, ఏ చీఫ్ మినిష్టర్... ఏ ఆర్డరు ఇచ్చినా ఎవడి పేరు మీద ఇస్తాడు? "ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా" పేరుమీదే ఇస్తాడు. అతని పేరు మీదే అంతా నడుస్తూ ఉంటుంది. చివరికి మీ యొక్క పేరుమీదే ఈ సృష్టి అంతా నడవటం మొదలుపెడుతుంది.

ఆ ఆజ్ఞాచక్ర జాగరణ యొక్క స్థితి, మనస్సు యొక్క **అంతరాళాలలోకి వెళ్ళగలిగేటటువంటి స్థితి,** ఇంకాస్త జాగ్రత్తగా మీరు అర్థం చేసుకుంటే **"అగ్ని" తత్వంలో ప్రవేశించగలిగేటటువంటి "శక్తి".** మనం చేసేటటువంటి యజ్ఞ విధానంలో, మనం మామూలుగా భౌతికంగా యజ్ఞం చేసేస్తున్నాం, కాని ఆ యజ్ఞం ద్వారా అగ్ని లోపలికి మీరు ఎలా ప్రవేశిస్తారు? అందుచేతే సీత చివరికి ఎక్కడికి వెడుతుంది? అగ్ని ప్రవేశం చేస్తుంది. కాని పాపం రాముడు అంతా అది చేశాడు, ఇది చేశాడు అనుకుంటాం. కాని సాధనలో జరగాల్సిన పరిస్థితి. మేరేం చేస్తారు? అది అలా జరగాల్సిందే సాధనలో. దాన్ని తప్పించుకునేది లేదు. మనంకూడా ఆ నిష్పాప స్థితికి వెళ్ళాలి. దాని తర్వాత ఏం స్థితి? "సిద్ధ స్థితి", దాని తర్వాత "ఋషి స్థితి". ఈ మూడు స్థితులకు అగ్ని మార్గం ద్వారానే వెళ్ళగలం మనం. వీలయితే ఈ పంచాగ్ని విద్యలోని మూడు విద్యలు అగ్నులు - ప్రాణాగ్ని, యోగాగ్ని, కాలాగ్ని, గురించి మనం

నేర్చుకుందాం. అంటే ఈ అగ్ని మార్గానే "పంచాగ్ని విద్య" అంటారు. ఆ యజ్ఞ విధానం గురించి ఈ శ్లోకంలో చెపుతున్నాడు.

"నిష్పాప, సిద్ధ, ఋషులకి నమస్కరించి వినయపూర్వకముగా సీత ఎక్కడ ఉన్నదో తెలుసుకొనండి.

-"స నిర్జిత్య పురీం లకాం శ్రేష్ఠాం తాంకామ రూపిణీం
విక్రమేణ మహాతేజా హనుమాన్ కపిసత్తమః" - (సుందరకాండ 41వ శ్లో॥)

"కపిశ్రేష్ఠుడు అయినటువంటి, మహా తేజస్వి అయినటువంటి హనుమంతుడు తన పరాక్రమముతో కామరూపిణీ అయినటువంటి లంకను గెలిచాడు."

**"కామరూపిణి"** కోరికలు. మనం అంతా ఏ పనిచేసినా కోరికలతోనే కదా చేస్తాం? అంటే సాధనలో నెలరోజులు బట్టి మీకు నిరంతరం చెపుతూన్నదేంటి? **అసలు ఏ కోరికా వద్దు.** అని ఆ కోరికలను వదిలెయ్యటమే లంకా పురిని గెలవటం. కాని హనుమంతుడు ఆ కోరికల నగరంలో, లంకాపురిని, లంకా రాక్షసిని కలవటానికి ముందు మూడు ప్రయత్నాలు చేశాడు. ఏంటా మూడు ప్రయత్నములు? మొదటి ప్రయత్నం ఏంటి? **"ఎగిరాడు"**. ఎగిరే ముందు అతనికి అనుమానం వచ్చింది, ఆడుకుంటున్నాడుట కొండమీద. మిగతా సీనియర్ వానర లీడర్స్ ఉంటారు కదా, వాళ్ళు కూర్చుని మీటింగ్ వేసుకున్నారుట. ఎలా దాటాలి సముద్రాన్ని? ఒకొక్కడు ఒకోటి చెప్పాడు. నేను ఇంత దూరం వెళ్ళగలను, నేను అంతదూరం వెళ్ళగలను అని కాని జాంబవంతుడు మాత్రం ఒక మాట అన్నాడు.

నేను దాటేయటం అయితే దాటేస్తాను కాని, మళ్ళీ వెనక్కి రాగలనో లేదో నాకు తెలీదు అని. సరే అందరూ కూర్చున్నారు. కూర్చున్నాక వాళ్ళకి గుర్తొచ్చింది. హనుమంతుడు ఉన్నాడు కదా అని. ఉంటే ఎక్కడ ఉన్నాడు? ఎక్కడో ఉన్నాడు. అసలు మీటింగ్‌కి ఎవరూ పిలవలే హనుమంతుణ్ణి. మీటింగ్‌లో లేడు. బయట ఎక్కడో ఆడుకుంటున్నాడుట, కొండలు చెట్లు అవీ ఎక్కుతూ. రమ్మన్నారు. పెద్దలుపిలిచారు కదా అని వెళ్ళాడు చేతులు కట్టుకుని. నువ్వు సముద్రం దాటాలి అన్నారు. నావల్ల ఏం అవుతుంది? అన్నాడు. మీరు లీడర్స్, మహామహుల వల్లకానిది నా వల్ళ ఏం అవుతుంది అన్నాడు. వాడికి చెప్పాడు అప్పుడు - "నీవల్ల ఖచ్చితంగా అవుతుంది అని



సాధనాసేసిద్ధి - గురువుగారు నోటిమీద నిరంతరం ఉండేటటువంటి మాట ఏంటి అంటే **సాధనవల్ల సిద్ధి లభిస్తుంది. ఇప్పుడు కాకపోతే రేపు కాకపోతే ఎల్లుండి.** మీరు నిరంతరం ప్రయత్నం చేస్తూంటే ఖచ్చితంగా ఆ స్థితికి వెళ్ళగలము అనేటటువంటి **"శ్రద్ధ"**, రెండవది ఏం ఉండాలి? **"విశ్వాసము"**. దాంతో మొదలుపెట్టాడు హనుమంతుడు. ఎగిరాడు. ఎగరగానే ముందు ఒకడు అడ్డువచ్చాడు. ఎవడు అడ్డు వచ్చాడు? **"మైనాకుడు"**. మైనాకుడు అంటే ఎవరు? ఇదివరకు పర్వతాలకి రెక్కలు ఉండేవి. ఆధ్యాత్మిక జగత్తులో దీని అంతరార్థం, తర్వాత అర్థం చేసుకుందాం. ముందు మనం గాయత్రీ రామాయణం పూర్తిచేసేద్దాం. ఇదివరకు పర్వతాలకి రెక్కలు ఉండేవి. అందుచేత ఏమయ్యేది? ఎగిరి పెద్ద విశాలమయినటువంటి పర్వతం వచ్చి గుంటూరు మీద పడింది. ఏమవుతుంది? స్మాష్ (Smash) గుంటూరు మొత్తం. గుంటూరు కంటే ఎక్కువ విశాలంగా ఉంటుంది కదా దాని ఆవరణ. ఇంద్రుడుకి వెళ్ళి మొరపెట్టుకున్నారు ప్రజలు. వజ్రాయుధం పట్టుకుని పరిగెత్తాడు. రెక్కలు ఉన్నవి కదా ఇవీ పరిగెట్టాయి. కాని ఇంద్రుడు స్పీడ్ ముందు అవేం ఆగుతాయి. టపటపా కొట్టగలిగలినవి కొట్టాడు, అవి ఎక్కడి పర్వతాలు అక్కడ స్థిరంగా కూలబడిపోయాయి. మైనాకుడు కూడా పాపం ఎదుర్కొన్నాడు, ఎగిరాడు ఇంద్రుడు వెంటపడ్డాడు. వాయుదేవుడు సహాయం చేశాడు అతనికి. అంటే స్పీడ్ పెంచాడు. గాలి వాటం పెరిగి, ఇంకా తొందరగా ఎగిరి చివరికి సముద్రంలో దాక్కుంది. అదీకృతజ్ఞత. అప్పుడెప్పుడో నీ తండ్రి నాకు సహాయం చేశాడు. నువ్వు "రామ" కార్యానికి బయలుదేరుతున్నావు కదా? కొంచెం నా దగ్గిర రెస్ట్ (Rest) పుచ్చుకుని బయలుదేరు. ఇంకా మొదలుపెట్టలేదు ఎగరటం. ఇంకా మేం మొదలుపెట్టం రాయటం, "మాష్టారూ" కాఫీ తాగుతారా? నాకు భలే ఆనందం. అప్పుడే నేను పెన్ను, కాయితం అవీ తీసుకుని మొదలుపెట్టబోతూంటాను, మైనాకుడు వచ్చేస్తాడు. మాష్టారు మీరు చాలా అలసిపోతారు కనుక. ఉత్తినే నవ్వటానికి చెపుతున్నాను. మీరు కాఫీ ఇవ్వటం మానేస్తారేమో ఇవ్వండి. చాలా అవసరం నాకు. కాని ఉదాహరణకి చెపుతున్నా, మైనాకుడు ఎలా వస్తాడని. సాధన మొదలు పెట్టినప్పుడు మనలో ఉన్నటువంటి సంస్కారములు, సాధన మొదలు మనం దేని ఆధారంతో మొదలుపెడుతున్నామో గుర్తుంచుకోండి. "శ్వాసవల్ల" శ్వాస అంటే వాయువు. మనం అందరం ఎవరివల్ల

జీవించి ఉన్నాం? శ్వాసవల్లేకదా? వాయువువల్లే కదా? అందుచేత హనుమంతుడొక్కడే వాయుపుత్రుడు కాదు. **మనము కూడా వాయుపుత్రులమే.** మనకి కూడా హనుమంతుడిలాగే ఈ సాధనలు చెయ్యగలం అనేటటువంటి నమ్మకం లేదు. **గురువులు నిరంతరమూ చెప్పేది ఏంటంటే మీరందరూ సాధనల కోసమే పుట్టారు. మానవ శరీరం మీకు ఇవ్వబడిందే సాధన కోసం తప్ప, ఈ పిచ్చిపనులు అన్నీ చేసుకోవటానికి కాదు అని** నిరంతరం వాళ్ళు చెపుతూనే ఉంటారు, ఏ కొద్ది మందో విని ఎగరటానికి మొదలుపెడతారు. ఎగరటం మొదలు పెట్టగానే కాఫీ వస్తుంది. కాఫీ అయిపోగానే టిఫిన్ వస్తుంది. టిఫిన్ అయిపోగానే T.V. లో అన్వేషిత వస్తుంది. ఏం చేసేది? మా తొప్పేం కాదది. ఇంక అన్వేషిత సీరియల్ వస్తుంటే ఇంకేం చేస్తాం? ఇదంతా ఏంటి? **సంస్కారాలు. ఇది వరకు మనం ఏర్పరచుకున్నటువంటి కర్మ బంధాలు.** ఇదివరకు మనం ఏర్పరచుకున్నటు వంటి రుచులు. ఇప్పుడసలు కాఫీయే తాగం. గొడవే లేదుకదా? అయితే ఎవడూ కాఫీ ఇవ్వడు. టిఫెనే తినం. పళ్ళు ఇస్తారు. పళ్ళు ఎంతకని ఇస్తారు? వళ్ళు ఎవరూ ఇవ్వటం ఇంతవరకు చూడలే. ఇప్పుడివ్వటం మొదలుపెడతారేమో, ఇవ్వకండి, దయచేసి నాకు కాఫీయే ఇవ్వండి. సరే. మైనాకుడు **- ఇదివరకు ఉన్నటువంటి సంస్కారములు నిద్రలేస్తాయి. ఇదివరకు మీరు చేసినటువంటి పాపాలుకాని, ఇదివరకు మీరు చేసినటువంటి పుణ్యాలుకాని, ఇదివరకు మీలో ఉన్నటువంటి రకరకాలైనటువంటి ఆలోచనలు బయటకి వస్తాయి.** అందుకే చాలామంది నన్ను అడుగుతూ ఉంటారు, ఇదివరకు రానటువంటి పిచ్చిపిచ్చి ఆలోచనలు అన్నీకూడా ధ్యానానికి కూర్చుంటే వస్తాయని. "మైనాకుడు" మన ఆలోచనల స్థాయి అది. ఎవరేం చేస్తారు? కదిపాం. నివురుగప్పి ఉంటుందనుకో Problem లేదు. కాని, తవ్వావు. చూశారుగా ఎంత హాయిగా ఉండేదో? ఏం చేసుకున్నాం మనం? తవ్వాం. తవ్వేసరికి ఆ మట్టీ అదంతా వచ్చింది కదా, గందరగోళం. సహజం అది. గాభరాపడకండి. అంటే ఏంటి? **ఆధ్యాత్మిక స్థితిలో సాధన మొదలుపెట్టగానే మొట్టమొదట మైనాకుడు అడ్డు తగులుతాడు.** మీగతంలోని సంస్కారములు, అవి. కాని అవి మంచికోసమే పాపం.నెక్ట్స్ఎవరు అడ్డుతగిలారు? - సురస - ఇదికూడా మంచిదే. "ఎంత ఎక్కువ సిద్ధి **మీకు వస్తే మీరు అంత చిన్నవాళ్ళు అవ్వాలి**". హనుమంతుడు చేసింది ఏంటి? సురస నోరు తెరిచింది. ముందు హనుమ ఏం చేశాడు? ఇంకా ఎదిగాడు. అంటే Rs. 2 సిద్ధి



వచ్చిందనుకోండి. అలా పోల్చలేను నేను ఉత్తినే ఉదాహరణకి చెపుతున్నాను. అప్పుడు మీకు అనిపిస్తుంది? Rs. 8 సిద్ధి కావాలని పిస్తుంది. Rs. 8 సిద్ధివస్తే, తర్వాత Rs. 1,00,000 సిద్ధి, మధ్యలో అవంత ఎందుకు (direct) డైరెక్ట్ జంప్ చేద్దాం, లక్ష రూపాయల సిద్ధి వస్తే కోటి రూపాయల సిద్ధి కావాలని పిస్తుంది. అందుకని రాముడుకాని, సీతను వెతకటం, ఆజ్ఞాచక్రంలోకి మీరు ప్రవేశించాలి అంటే ఈ సిద్ధులు ఏం పనిచెయ్యవు మీకు. మీరు ఏం అయిపోవాలి? **దోమలాగ అయిపోవాలి.** దోమలాగ అయిపోయి సిద్ధులలోకి ప్రవేశిస్తామా? సిద్ధులని వదిలేస్తామా? సురసని **వదిలెయ్యలేదు.** నోటిలోకి వెళ్ళి బయటకి వచ్చాడు. తెలుసుకదా కథ. సిద్ధులని వదులుకోవఖ్ఖరలే మీరు. సిద్ధులని మీ దగ్గిర ఉంచుకోండి. ఎప్పుడైనా అవసరం వస్తే ఇంకోళ్ళకోసం, మీకోసం మాత్రం ఎప్పుడూ సిద్ధులని ఉపయోగించుకోకండి, చాలా ప్రమాదం మీకోసం మీరు సిద్ధులని ఉపయోగించుకుంటే. ఇంతవరకు ఏ అధ్యాత్మిక యోగి అయినాసరే ఉపయోగించలేదు. వెంకయ్యస్వామి అనేక రోగాలని నయం చేశాడు. అనుమానం లేదు కదా మన కెవరికి. కాని ఆయనకి కాళ్ళుపడిపోతే మందు వేసుకోమని చెపితే ఏం అన్నాడు ఆయన? అవుని కొట్టాను, ఎప్పుడు కొట్టాడో, ఏ జన్మలో కొట్టాడో నేను అనుభవించాల్సిందే ఎందుకు మందు అన్నాడు? రామకృష్ణ పరమహంసకి కేన్సర్ వచ్చింది. రమణ మహర్షికి కేన్సర్ (cancer) వచ్చింది. ఏం చేశారు వాళ్ళు?

ఏం మాట్లాడలేదు. మనం అంతదూరం ఎదగఖ్ఖరలే. ప్రకృతి మనల్ని ఎక్కడ ఉంచిందో ఆ కష్ట సుఖాలని ఆనందంగా అనుభవిస్తే 'మీరుకూడా ఆ స్థితిలో ఉన్నట్టే'. **మీ యొక్క శక్తి సామర్థ్యాలు భౌతిక సుఖాల కోసం ఉపయోగించుకోకండి. సాధనకి మీరు ఉపయోగించుకోండి. సురసని మీరు గెలిచినట్టే.** Small techniques. పెద్ద పెద్ద దూరాలు వెళ్ళిపోవఖ్ఖరలేదు. చిన్న చిన్న పనులలో చిన్న చిన్న సాధనా విధానాలలో మీరు కూడా సురసని గెలవొచ్చు.

సురస - అంటే ఇంకో అర్థం కూడా ఉందికదా? ఆనందం ఇచ్చేటటువంటి "రసం". **మీకు ఏది ఆనందాన్ని ఇస్తుందో దాన్ని వదిలేసుకోండి.** చాలామంది కాశీకి వెడతారు. కాకరకాయ వదిలేస్తారు. కాశిలో కాకరకాయ వదిలేశాం సార్. వాళ్ళకసలు కాకరకాయ ఇష్టం లేదు. అసలు మామూలుగా ఇంట్లో చేస్తే కొంచెం అయినా తినాల్సి

వస్తుంది. కాశీలో వదిలేస్తే అసలు తినక్ఖరలే.మీరు - సురసని వదిలెయ్యండి. మీకు ఏది చాలా ఇష్టమో దాన్ని వదిలెయ్యండి. అస్వాదవ్రతానికి Starting point అన్నమాట అది. కాశీలో, అలాంటి పుణ్యక్షేత్రానికి వెళ్ళినప్పుడు మీకిష్టమైన దానిని ఎందుకు వదిలెయ్యమంటామ్ అంటే - మెల్లి మెల్లిగా మెల్లి మెల్లిగా మీరు సురసని వదిలేయవచ్చు. దేవతా శక్తే అది. దేవతలందరూ కలసి పంపిస్తారు. దాన్ని మీరేం అవరోధం అనుకోకండి. సహజంగా, సాధన చేస్తున్నప్పుడు వస్తూన్నటువంటి శక్తులే. ఇదీ దాటాడు.

సముద్రంలో - సింహిక - అనేటటువంటి ఒక రాక్షసి ఉంది. ఆ రాక్షసి యొక్క సామర్ధ్యం ఏంటి? తెలుసా మీకు? మనం రామాయణం కూడా పూర్తిగా చదవం ఆయె? **నీడను పట్టుకొని లాగేస్తుంది.**

ఈయన పాపం సముద్రం మీద నుంచి ఎగురుకుంటు పోతున్నాడు. కాని "నీడ" సముద్రజలంలో పడుతోంది. ఆ నీడని పట్టింది. కిందకి లాగేసింది. సాధకుడు తన నీడని చూసికూడా జాగ్రత్తపడాలి. అంత జాగ్రత్తగా ఉండాలి. అంత అప్రమత్తతతో ఉండాలి. మీ నీడ ఎక్కడ పడుతోంది? నువ్వు ఎక్కడికి వెడుతున్నావని? నువ్వు మంచి మార్గంలోనే వెళ్తూండవచ్చు. కాని ఆ పక్కనే మార్గం - ఉండొచ్చు. నీ నీడ దాని మీద పడుతూండవచ్చు. చాలు ఆ ప్రమాదం. ఎప్పుడో అప్పుడు అది మిమ్మల్ని లాగేస్తుంది కిందికి.

నేనేం సిగిరెట్లు తాగటం లేదుకదా? మందు తాగటం లేదుకదా? మా స్నేహితుడు తాగుతున్నాడు, సిగరెట్టు తాగుతున్నారు అని మీరు పక్కనే ఉన్నారు. మీ నీడ ఎక్కడ పడింది. ఈ వ్యసనపరుడి మీద పడింది. చివరికి ఖచ్చితంగా ఏం అవుతారు మీరు? వాళ్ళని మీరు మంచివాళ్ళగా ఎలాగూ చేయలేరు. కాని మీరు ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు ఆ సిగరెట్టుకి, మందుకి బానిసై పోతారు. **మీ నీడని కూడా జాగ్రత్తగా కాపాడుకోండి.** అందుకే **'మడి'** అన్నాం. **'మడి' అంటేఅంతరార్థం** అది. 'మడి' **అంటే, ముట్టుకోకపోవటం, మైలపడిపోతాం అనికాదు.** అంత అప్రమత్తతతో జీవించకపోతే ఎక్కడో అక్కడ చివరికి తప్పటడుగు పడుతుంది తెలియకుండానే.

అదికూడా దాటాక లంకని జయించాడు. అంతకు ముందు లంకని



జయించలేదు. అందుచేత లంకని జయించడం అంటే సీతదగ్గరికి వెళ్ళిపోవడమే. అంతేకదా? ఆజ్ఞాచక్రంలోకి ప్రవేశించెయ్యడమే. అందుచేత ఆజ్ఞా చక్రసాధనలో ఈ మూడు గ్రంథులు చాలా Important. "బ్రహ్మ గ్రంథి" - "విష్ణు గ్రంథి" - "రుద్ర గ్రంథి' '. అని పేర్లు వీటికి. దీన్నే **"మైనాకుడు"** - "సురస" - **"సింహిక"** - అని కూడా అనవచ్చు. కాని అంతవరకు వచ్చినా కూడా 'లంక' కొంపముంచుతుంది. లంక అంటే తెలుసుకదా? "సూర్య లంక", ఆ లంక, ఈ లంకని అంటూంటాం మనం. లంక Island.

"శ్రీలంక" కూడా ఒక Island. **ఈ విశాలమైనటువంటి అంతరిక్షంలో మానవ శరీరం కూడా ఒక "లంకే".** మీరన్నింటిని వదులుకోగలుగుతారు కాని ఈ 'శరీరం నేను' అన్న భావన మాత్రం వదులకోలేరు. ఎంత అయినా చెప్పండి మీరు, ఎన్ని రకాలు అయినా మనం చెప్పుకుందాం ఎన్ని రకాలైన Speeches అయినా ఇచ్చుకోవచ్చు, ఎన్నిరకాలైన "Heights of Philosophy" అద్వైత వేదాంత పరంగా "అంతా ఆత్మ" అని, చెప్పవచ్చు, ఏమీ లేదు. ఇదంతా బ్రహ్మ. ఇదంతా "మాయ" అనవచ్చు.

**కాని ఈ "శరీరం నేను" అనేటటువంటి భ్రాంతి పోదు. దాన్ని కూడా గెలవగలగాలి.** అప్పుడు కాని 'సీతాదేవి' యొక్క దర్శనం కలుగదు. అందుచేత 'లంక'ని చంపడు. అంటే శరీరాన్ని త్యజించడు. లంకని అదుపు (control) చేస్తాడు. దేంతో అదుపు (control) చేస్తాడో తెలుసా?

ఎలా లంకని ఓడిస్తాడు? **'లంక'ని అంటే లంఖిణిని. అంటే ఈ శరీరాన్ని పరిపాలించేటటువంటి ఒక విశేష చేతనత్వం ఉంది.** అది ఆత్మకాదు. ఆత్మే దీన్ని పరిపాలిస్తూ ఉంటే ఇంక కావలసింది ఏం ఉది? లొంగిపోయినట్టేగా ఆత్మకి. **ఆత్మ పరిపాలించటం లేదు ఈ శరీరాన్ని. "లంఖిణి" పరిపాలిస్తోంది. ఈ శరీరానికి ఒక విశేషమైనటువంటి స్వయం ప్రతిపత్తి కూడా ఉంది.** ఎలా స్వయం ప్రతిపత్తి ఉంది అంటే? చెపుతాను అర్థం చేసుకోండి.

పని చెయ్యటానికి ఒక పని మనిషిని పెట్టుకున్నాం. పనిమనిషిని ఎందుకు పెట్టుకుంటాం మనం? మన ఇంట్లో మనం చెప్పిన పని చెయ్యటానికి. చేస్తుంది ఓ.కె. కాని దానికి కూడా ఒక విశేషమైనటువంటి వ్యక్తిత్వం ఉంది కదా? అలాగే "ఆత్మ ఈ శరీరాన్ని ఉపయోగించుకుంటోంది." ఈ శరీరాన్నేకాదు, ఇంకా ఇలాంటివి ఎన్నున్నాయి? నాలుగున్నాయి.

అన్నమయ్య కోశం నుంచి ఐదవది ఇది. వీటికి ప్రతీ దానికి కూడా దాని యొక్క ప్రతిపత్తి ఉంది. వాటిని గెలవటానికి రామాయణంలో ఒక అద్భుతమైనటువంటి సూత్రము (Formula) ఇచ్చారు. అది సాధనత్మాకమైనటువంటిది. హోమ్ వర్క్ లాగావదిలేస్తున్నాను అది. 'లంక'ని హనుమంతుడు ఎలా గెలిచాడు? చంపడు. "స్త్రీవి కదా" అని వదిలేశానంటాడు.

మన ఆధ్యాత్మిక జగత్తులో స్త్రీ అంటే ప్రకృతి. ఉన్నది పురుషుడొక్కడే. ప్రకృతిని మనం ఏం చెయ్యలేం. Atom (అణువు) ఉంది.

– "Matter cannot be created nor destroyed" -

పదార్థాన్ని సృష్టింపచెయ్యలేవు, నశింపచెయ్యలేవు. నువ్వేం చంపుతావ్. చంపుదామనుకున్నా చంపలేడు.

- "Energy can neither be created nor destroyed." -

శక్తి కూడా అంతే. శక్తిని ఉత్పాదన చెయ్యలేము, నశింపచెయనూలేము. అందువల్ల వదిలేశాడు. లేకపోతే చంపేసి ఉండేవాడేమో. సరే.

XIII "సనిర్జిత్య పురీం లంకాం శ్రేష్ఠాం తాం కామరూపిణీం

విక్రమేణ మహాతేజా హనుమాన్ కపిసత్తమః" (బాలకాండ 41వ శ్లో॥)

(ఇంకొక 3 శ్లోకాలు ఉన్నాయి. చెప్పుకుందాం అవి కూడా అయిపోతాయి. Time చూస్కోండి. మీ పనులు బాధ్యతలు సమంగా చెయ్యండి.)

((సుందరకాండ) 26/37.)

XIV "ధన్యా దేవాః సగంధర్వాం: సిద్ధాశ్చ యేమహర్షయః

మమ పశ్యంతి యే వీరం రామం రాజీవలోచనమ్" (సుందరాకాండ 26/37)

సాధకుడు ఏ స్థితికి వచ్చాడు ఇప్పుడు? ఆజ్ఞా చక్రంలోకి ప్రవేశించాడు. ఆజ్ఞా చక్రానికి మనం ఇంకోపేరు చెప్పుకున్నాం, 'శాంభవీ' సాధనలో'. అదే 'మూడవనేత్రం.'

మూడవ నేత్రం అంటే ఏం నేత్రం అన్నాం? జ్ఞాన నేత్రం. ఏది Correct? ఏది Correct కాదు? దివ్య చక్షువులు. ఈ దివ్య చక్షువులు ఎప్పుడైతే తెరచుకుంటాయో ఏం కనిపిస్తుంది మనకి?



విశ్వరూపం కనిపిస్తుంది. అంతేకదా? ఆజ్ఞాచక్ర జాగరణ జరిగితే 'విశ్వరూపం' కనిపిస్తుంది. ఆ విశ్వరూపం ఎలా కనిపించిందో ఇప్పుడు చెపుతున్నాడు.

"ధన్యా దేవాః సగంధర్వాః సిద్ధాశ్చ యేమహర్షయః

మమ పశ్యంతియే వీరం రామం రాజీవలోచనమ్"

దేవతలు, గంధర్వులు, సిద్ధులు, ఋషిగణులు ధన్యులు. ఎందువల్ల? వాళ్ళు రాజీవలోచనుడు అయినటువంటి రాముడిని చూస్తున్నారు. పైకి అర్థం చాలా సామాన్యంగా (Simple) గానే ఉందికదా? దాంట్లో మనకి విశేషమైనటువటి గందరగోళం ఏం లేదు. ఏమని చెపుతున్నాడు?

దేవతలు విశ్వరూపాన్ని చూడగలరు. గంధర్వులు 'విశ్వరూపాన్ని' చూడగలరు. సిద్ధులు 'విశ్వరూపాన్ని' చూడగలరు. ఋషిగణులు కూడా విశ్వరూపాన్ని చూడగలరు. వాళ్ళందరూ ధన్యులు. ఎందువల్ల వాళ్ళు ధన్యులు?

విశ్వరూపం కల్గి ఉన్నటువంటి, సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, ఆ అంతర్యామి అయినటువంటి ఆత్మారాముడిని "వాళ్ళు" దర్శించగలుగుతున్నారు. అందువల్ల మనం ఏం చెయ్యాలి?

**దేవతా ఉపాసన అయినా చెయ్యాలి.**

దేవతోపాసన అంటే ఏమిటి? దేవతల దగ్గిర కూర్చోవటం. **'ఉపాసనా'** అనే చిన్న రహస్యం మీరు తెలుసుకుంటే ప్రతీ నిత్యము మీ ఉపాసన అడుగడుగుకి ముందుకెళ్తుంది.

**ఉపాసన:** అంటే దగ్గిర కూర్చోవటం. దగ్గిర కూర్చోవటం అంటే? నిప్పు దగ్గిర కూర్చున్నాం మనం. ఏమవుతుంది? ఆ నిప్పు యొక్క వేడి మీకు తగులుతుంది. మీరు కూడా కొంచెం వేడెక్కుతారు. మీరు కాస్త బయటకి వెళ్ళారనుకోండి. అప్పుడు మిమ్మల్ని ముట్టుకుంటే కాసేపు వరకు ఆ వేడి ఉంటుంది. నిప్పు దగ్గిర కూర్చుంటే నిప్పు యొక్క వేడి మీ శరీరంలోకి ఎలా ప్రవేశించిందో, **అలాగే దేవత దగ్గర కూర్చుంటే, ఏమవ్వాలి మరి?**

**'ఆ దేవత యొక్క దైవత్వం మీలోకి కొంచెం కొంచెం ప్రవేశించాలి. నిప్పు యొక్క**

వేడి ఎంత సేపు ఉంటుంది మీ మీద? ఓ 5 ని॥లు, 10 ని॥లు ఉంటుంది. తర్వాత అయిపోతుంది. అంతే. నిరంతరం మీరు నిప్పు దగ్గిర కూర్చుంటే? ఎప్పుడూ వేడిగానే ఉంటారు. నిరంతరం దేవతదగ్గిర కూర్చుంటె? ఎప్పుడూ ఆ దేవత యొక్క లక్షణములు మీలో ప్రతిబింబించాలి. - ఉపాసనలో - ఉన్నటువంటి ఆ Point ని అర్థంచేసుకోండి. **- దేవతా ఉపాసన చేసాం అంటే ఆవిడకి పుష్పాలు ఇచ్చేశాం, నీళ్ళు పోసేశాం ... అదంతా కాదు.**

**- ఏ దేవతని మీరు ఉపాసన చేస్తున్నారో ఆ దేవతా లక్షణాలు మీలో ప్రతిబింబించాలి. ఎలా ప్రతిబింబించాలి అంటే?**

రామకృష్ణపరమహంస అన్ని దేవతల సాధనలు చేశాడు. హనుమత్ సాధన చేస్తున్నప్పుడు 6 అంగుళముల, తోకకూడా పెరిగింది ఆయనకి. అంత లాగ ఆయన ఆ శరీరంతో కూడా తాదాత్మ్యం చెందిపోయాడు. ఆ విధమైనటువంటి సాధనతో సాధకుడు సాధన మొదలుపెడతాడు. గాయత్రీ దేవి అనో, అగ్ని దేవుడనో, వాడిష్టం. వాడికి ఏ రూపం ఇష్టం అయితే అది. షిర్డీసాయి అనో, సత్యసాయి అనో, ఇవేమీ నచ్చ లేదు 'సంతోషీమా' అనో ఏదో ఒక దేవత. ఆ దేవతతో సాధన మొదలుపెడతాడు. మెల్లి మెల్లిగా వాడు ఆ సాధన దగ్గిరకి, దగ్గిరకి వస్తూంటే వాడు ఏ స్థితికి ఎక్కుతాడు అంటే- గంధర్వ స్థితికి - వెడతాడు. గంధర్వులు ఏ విద్యలో నిష్ణాతులో తెలుసుకదా మీకు?

గంధర్వులని దేనితో పోలుస్తాం మనం? 'గానము'తో పోలుస్తాం. దేవతోపాసనతో మొదలుపెట్టిన సాధన మెల్లిమెల్లిగా గంధర్వ లోకం వైపు వెడుతుంది. మీరు కూడా గంధర్వులవుతారు.

అడవిలో ఉన్నారు పాండవులు. దుర్యోధనుడికి Mood వచ్చింది. వాళ్ళు కష్టాలు పడుతూంటే సరిపోదు, కష్టపడుతున్నారని కళ్ళతో చూడాలి. అందుచేత ఈయనకూడా Camp వేసుకొని వెళ్ళాడు. ఎక్కడవాళ్ళు అడవిలో ఉన్నారో అక్కడికి వెళ్ళాడు.

దుర్యోధనుణ్ణి చిత్రరథుడు అనేటటువంటి గంధర్వలోకవాసి, అర్జునుడి స్నేహితుడు అయిన ఆ గంధర్వుడు, చితక్కొట్టి పంపిస్తాడు. అప్పుడు అద్భుతమైనటువంటి 'డైలాగ్' ఉంది సినిమాలో.



శ్వాసని గమనించమని చెప్పాను నిన్న. దేవతా ఉపాసన మీరు చేస్తూ ఉంటే మెల్లి మెల్లిగా మీరందరు గంధర్వలోకానికి వెడతారు. గంధర్వలోకానికి వెళ్ళినటువంటి వ్యక్తే ఎప్పుడో అప్పుడు 'దేవర్షి' స్థాయికి వెళ్ళగలడు. కాని నారదుడికి కూడా ఒకసారి తన గంధర్వ విద్యమీద చాలా అహంకారం వచ్చేసింది. నా అంత పండితుడు లేడు. నాలాగ వీణ వాయించే గంధర్వుడు లేడని. హాయిగా ఆ మహతీ వీణ వాయించుకుంటూ వెడుతున్నాడుట ఒకసారి. దారిలో అరువది నాలుగు గురు స్త్రీలు కళ్ళంబట నీళ్ళుకారుస్తూ, ఒళ్ళంతా నెత్తురు కారుస్తూ ఎదురయ్యారుట.

**ఋషి :** మామూలుగా ఋషి కరుణామూర్తి. అందులోనూ దేవర్షాయె. ఏం తల్లీ మీ పరిస్థితి ఇలా ఉంది, నెత్తురు వోడుతోంది ఏంటి అని అడిగాడు నారదుడు.

"మామూలు స్త్రీలం కాదు మేము. రాగరాగిణులం. ఎవడో నారదుడుట వీణ పట్టుకుని బాదేస్తున్నాడు రాగాల్ని. ఖూనీచేసి పెడుతున్నాడు. అందువల్ల మా పరిస్థితి ఇలా అయ్యింది అని" అన్నారుట.

అందుచేత మనకి వచ్చినటువంటి "నాదం" ఎంత? దాని గురించి మనం కంగారుపడక్ఖరలే. నారదుడుకి కూడా అలాంటి దెబ్బలు తగులుతూ ఉంటాయి. కాని ఇది ఎందుకు చెపుతున్నాను అంటే, 2, 3 పాటలు మనం పాడేసుకోగలిగి, 2, 3 రాగాలు పేర్లు తెలుసుకొని మనము కూడా నాదోపాసన చెయ్యగలం అనే భ్రమలో పడతామేమో అని. నాదోపాసన మనం చెయ్యం. Rules చెపుతున్నాడు అక్కడ. దేవతోపాసన మీరు చేస్తూ చేస్తూ ఉంటే, ఎప్పుడో అప్పుడు మీకు గంధర్వ లోకంతో సామీప్యం ఏర్పడుతుంది.

గంధర్వలోకంతో సామీప్యం ఏర్పడ్డాక ఏమవుతుంది? ఆ 'నాద' విద్యతో మీకు 'సిద్ధి' లభిస్తుంది. దేవతలు, గంధర్వులు, సిద్ధపురుషులు, సిద్ధ పురుషుల స్థాయి నుంచి ఋషుల స్థాయికి ఎదగాలి. అంటే- మన భారతీయ ఋషులు ఏ స్థాయిలో ఉండి మనకి వేదాలు అందించారో అర్థం చేసుకోండి. ఋషులే వీళ్ళు. మహర్షులు, ... తర్వాత కేటగిరీస్ ఏం చెప్పటంలే. అంటే అందరిని కలిపి generalised state లో చెపుతున్నాడు.

అందుచేత సాధన విధానం మీరు జాగ్రత్తగా గుర్తుంచుకోండి. సాధన యొక్క

4 స్థితులు. 1 దేవతా ఉపాసన. 2 గంధర్వ ఉపాసన. (దానికి ఏ పేరు పెట్టారో తెలీదు. మనం గంధర్వోపాసన అని అందాం.)

(1) దేవత యొక్క రూపాన్ని ఉపాసన.

(2) గాంధర్వోపాసన - అంటే దేవత యొక్క మంత్రం ఉపాసన చెయ్యటం. ఉదా: 'గణపతి' దేవతని తీసుకుందాం. ఆ దేవతని మనం కళ్ళారా చూశాం. మెల్లి మెల్లిగా ఆ దేవత యొక్క ఉపాసనా లక్షణములు మనం తెచ్చుకున్నాం. (వినాయక చవితినాడు గణపతి లక్షణములను నేను మీకు చెప్పాను.) తర్వాత ఎక్కడికి వెళ్ళాం మనం?

వాక్కు రూపంలోకి వెళ్ళాం. - ఇది నాద సాధన. 'ఓం గం గణపతయే నమః' - అనేది మంత్రసాధన. వాక్ సాధన. నాదం అంటే అంతే కదా? అంటే అది ఎన్నిరకాల నాదాలలో వెడితే ఎన్ని రకాలైనటువంటి సిద్ధులోస్తాయో మనకి తెలీదు. ప్రతీ మంత్రం అనంతమైనటువంటి సిద్ధుల నిస్తుందని ఋషులు చెపుతున్నారు. వాళ్ళు చెప్పిందంతా కూడా సత్యమైనటువంటి వాక్కే కదా?

అందుచేత దేవతోపాసన నుంచి మంత్రోపాసన, మంత్రోపాసన వల్ల లభించేటటువంటి సిద్ధి. ఆ సిద్ధులని 'ఋషివలె' ఉపయోగించాలి. ఋషి లక్షణములు ఏం ఉంటాయని చెప్పాను నేను?

**అయాచక వ్రతం**

**అపరిగ్రహ వ్రతం**

అంటే ఆ సిద్ధులు వాడికోసం మాత్రం వాడు ఉపయోగించుకోడు. ప్రకృతి వాడి ద్వారా ఆ సిద్ధులు ఉపయోగించుకుంటే వప్పుకుంటాడు. వాడేం చెయ్యడు. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

**సిద్ధులు :** నిజమైనటువంటి సిద్ధపురుషులైతే, నిజంగా ఆధ్యాత్మిక జ్ఞానంలో ఋషిత్వం వైపు వెడుతున్నటువంటి సిద్ధ పురుషులైతే, వాళ్ళు అడ్డుకోరు. ప్రకృతి, కర్మ, వాళ్ళదగ్గరికి వచ్చేటటువంటి వ్యక్తులు. వీళ్ళ యొక్క కర్మ అన్నీ కలసి- ఆ సిద్ధిని ఉపయోగించేటటువంటి పరిస్థితి తీసుకువస్తే ఉపయోగిస్తారు తప్ప తమకోసం ఉపయోగించుకోరు.



చాలా మంది నాస్తికులు ఉన్నారు. వాళ్ళలో కొంతమంది రాజమండ్రి నుంచి వచ్చి సత్యసాయి బాబాతో Challange చేశారు. కాని ఆయన ఒప్పుకోలా. **Challange ఒప్పుకుంటే ఆయన సిద్ధపురుషుడు ఎలా అవుతాడు? సిద్ధ పురుషుడు అంటే అర్థం కాలె వాళ్ళకి. సిద్ధ పురుషుడు Challange ఎప్పుడూ ఒప్పుకోడు. ఆ సిద్ధి వాడు చూపించుకోదలచుకోడుగా?** మరి అయితే ఆయన చేస్తున్నవన్నీ?

**సహజంగా దేశకాల పరిస్థితులని బట్టి, ఆయన దగ్గరికి వచ్చినటువంటి వాళ్ళ కర్మానుసారం ఆయన ద్వారా ఏవి పొందాల్సి ఉంటుందో అవి పొందుతారు అని.** అవి ఆయన ఏం ఇవ్వడు. ఇస్తే 'రాక్షసుడు' అవుతాడు. రావణాసురుడూ ఆ Magic లు చేయగలడు కదా? మరి ఆయనని 'మహర్షి' అని అనంకదా? ఋషులు అందరూ రావణాసురుడుచేసిన Magic లు అన్నీ చేయగలరు. మూడు లోకాలనీ గెలవగలరు. కాని వాళ్ళు గెలవలేదు. అర్థం అయ్యింది కదా? సిద్ధపురుషులు అంటే అది. ఆ సిద్ధ పురుషుల నుంచి 'ఋషిమయ' జీవితం వేపు వెళ్ళేటటువంటి ఆధ్యాత్మిక మార్గాన్ని ఈ శ్లోకం చెప్తోంది. ఏ స్థాయి తర్వాత ఈ స్థాయి వస్తోంది?

**ఆజ్ఞ తర్వాత, అంటే విశుద్ధితత్వ జాగరణ జరిగి, మనస్సు యొక్క తత్వాన్ని అర్థం చేసుకుని, మనోమయకోశంలో ఉన్నటువంటి 'సరూపా మనస్సు' అంటే దేవతా రూపం నుంచి అరూపాస్థితికి అంటే ఋషుల స్థాయికి వెళ్ళేటటువంటి సాధనని మనం అర్థం చేసుకుంటూ తర్వాత శ్లోకానికి వెడదాం.**

XV **"మంగళాభిముఖీ తస్యతదాసీన మహాకపేః**

**ఉపతస్థే విశాలాక్షీ ప్రయతీ హవ్యవాహనమ్"** (సుందరకాండ 53/27)

'హనుమ' సీతని చూశాడు. అంటే ఆజ్ఞాచక్ర జాగరణ అయిపోయింది. అయిపోగానే ఏం చేశాడు? అశోక వనాన్ని నాశనం చేసిపెట్టాడు హనుమంతుడు. నాశనం చేస్తే రావణాసురుడు ఊరుకుంటాడా? ఊరుకోడు. ఏదో కారణాలవల్ల బంధింపబడ్డాడు పవమానుడు. రావణుడి సభకి తెచ్చారు అతనిని. తోక ఉంటుందిగా తగలబెట్టమన్నాడు. అంటే

**'తోక' : అవశేషాలు మిగిలిపోతూ ఉంటాయి మనం ఎంత సాధన చేసినా, ఎంత అద్భుతమైనటువంటి జ్ఞానాన్ని సంపాదించుకున్నా ఆధ్యాత్మిక జగత్తులో, ఆజ్ఞాచక్రం వరకూ వెళ్ళిపోయినా ఏదో ఒక తోక మిగిలిపోతుంది.**

ఆ తోకకూడా కాలిపోవాలి. ఆ తోకని కావాలని కాల్చుకోవాలి. పోతే సిద్ధపురుషుణ్ణి ఎవరు కాల్చగలరు? అందుచేత హనుమ స్వయంగా బందీ అవుతాడు. లేకపోతే అతడు బంధింపబడడు. బ్రహ్మాస్త్రం యొక్క ఎఫెక్ట్ అతనిని ఎప్పుడైతే తాళ్ళతో కట్టారో అప్పుడే పోయినదని చెపుతారుకదా? కావాలని బందీ అయ్యాడు హనుమ. ఆ తోక కూడా మిగులుతుంది కొంచెం. కర్మ శేషం మిగిలిపోతుంది. సిద్ధపురుషుడు కనుక తన యొక్క సిద్ధుల ద్వారా ఆ ఋణాను బంధాన్ని గబగబా తీర్చేసుకుంటే, భగ్గుమని మండిపోతుంది ఆ తోక. ఆ తోక మండిపోతే ఏం కాలుతుంది?

"లంక", లంక అంటే ఏం చెప్పాను? మన శరీరమే. మన శరీరంలో ఉన్నటువంటి వాసనలు, మన శరీరంలో ఉన్నటువంటి కుసంస్కారములు, మన శరీరంలో ఉన్నటువంటి బంగారుతత్వం, అంటే మాయ, మోహం, ఇవన్నీ కూడా కాలిపోతాయి. కాని ఇవన్నీ కాలిపోవాలి అంటే సాధకుడు ఏమీ చెయ్యలేడు.

మరి ఎవడు చేయగలడు? ఆ శ్లోకం చూడండి.

- "మంగళాభిముఖీ తస్య తదాసీన మహాకపేః

ఉపతస్థే విశాలాక్షీ ప్రయతీ హవ్య వాహనమ్" -

తోక సాగదీశారు రాక్షసులు. గెంతులు వేస్తున్నాడు హనుమ. మంటలు అయితే ఏం చేస్తాడు? గెంతుతాడు గెంతులేస్తూ ఏం చేస్తున్నాడు? చూసిరమ్మంటే కాల్చివస్తాడని సామెత ఉందిగా. ఇంక అన్నీ కాల్చేస్తున్నాడు. **కావాలని అంటించుకోవాలి. లేకపోతే ఆ బంధాలు పోవు. మీరు వదులుకోవాలి.** ఇలా అంటిస్తున్నాడు అని సీతాదేవి దగ్గరికి వచ్చి ఆ రాక్షస జాతి స్త్రీలు చెప్పారు. అప్పుడు ఆవిడ

- ప్రకృతికి విరుద్ధంగా ఒక పనిచేసింది -

- మంగళాభి ముఖీతస్య -

హనుమంతుడుకి మంగళం కలగాలి. అగ్ని హనుమంతుణ్ణి కాల్చకూడదు. అంటుంది. ఆజ్ఞాచక్ర జాగరణ జరిగిన తర్వాత భౌతికమైనటువంటి ఏ పదార్థములు వాటిని ఏమీ చేయలేవు. అగ్నేకాదు. అగ్ని ఒక ఉదాహరణగా ఇచ్చారు. భౌతికంగా ఉండేటటువంటి ఏ తత్వమైనా, - 'పృధ్వీ తత్వానికి' సంబంధించిన కత్తులు, విషం పూసిన చాకులు కూడా ఏమీలేవు. 'జలతత్వంలో' వచ్చేటటువంటి 'బడబాగ్ని'



అయినా, లేకపోతే జలతత్వంలో ఉండేటటువంటి ఆ షార్క్స్, తిమింగలాలు మొసళ్ళు, అవైనా, - 'అగ్ని తత్వం' మంటైనా, వాయువు ఈ తత్వాలలో ఏ తత్వమూ కూడా అతనిని, సీతను దర్శించినటువంటి, సీత యొక్క అనుగ్రహం పొందినటువంటి, ఆజ్ఞాచక్రం జాగరణ అయి వివేకం పొందినటువంటి సాధకుడిని ఏమీచేయలేవు. వేడికూడా వాడికి చల్లగానే ఉంటుంది.

ఇప్పుడు గాయత్రీ మంత్రంలోని - భర్గో దేవస్య ధీమ-హి- last అక్షరం ఉన్న శ్లోకంలోకి వస్తాం మనం.



## నిరంతర గురుఅనుగ్రహ సాధనా శిబిరము, గుంటూరు
## ప్రసంగము : తేదీ 08-9-98

ఓం......

ఓం......

ఓం......

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం ఏన తస్మై శ్రీ గురవేనమః ॥

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాత బ్రహ్మయోనిర్నమోస్తుతే ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

XVI "హితం మహార్థం మృదు హేతుహితం అతీతకాలాయతి సుప్రతిక్షణమ్
నిశమ్యయ ద్వాక్యము పస్థిత జ్వరః ప్రసంగ వానుత్తరమే తద బ్రవీత్"

(లంకాకాండ 10/27)

మూడు కాలలోనూ, హితకారి, కోమలము, అర్థయుక్తమైనటువంటి విభీషణుని వచనములు విని రావణునికి చాలా కోపం వచ్చింది.

వచ్చాక ఏం చేశాడు? ఇలా అన్నాడని చుక్కలు.... పెట్టేశాడు శ్లోకంలో.



సాధనలో 'ఆజ్ఞా' చక్ర జాగరణ జరిగింది. ఇంకేం జరగాల్సింది ఆజ్ఞాకదా? వరకు వచ్చేశాం కదా! ఇంకేం మిగిలింది?

సహస్రార చక్రం జాగృతం అవ్వాలి.

ఈ సహస్రార చక్రం జాగృతం అవ్వటానికి ముందు ఒక Test పెడుతుంది ప్రకృతి ఎప్పుడూ. అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. 'కోపం' గనుక వస్తే సహస్రార చక్ర జాగరణకి వాడు పనికిరాడు. ఎందుకు పనికిరాడు అంటే?

ఉదా: ఒక రాజు "నేను ఏది ముట్టుకుంటే అది బంగారం" అయిపోవాలన్నాడు. తెలుసుకదా ఆ కథ మీకు? కూతురు పాపం ఆడుకుంటూ దగ్గరికి వస్తుంది. మర్చిపోయాడు రాజు పై విషయం. మర్చిపోయి దగ్గరికి తీసుకొని ముద్దుపెట్టుకున్నాడు. చెయ్యి పడగానే ఏం అయిపోయింది ఆ పాప? బంగారం అయిపోయింది. మనం ఇష్టపడతామా అలా మారటం?

ఆజ్ఞా చక్ర జాగరణ అయి, ప్రకృతి శక్తులు వాడిని ఏమీ చేయలేని స్థితిలో వాడికి కోపం వచ్చింది. ఏం అవుతుంది?

మొత్తం ప్రకృతి ఎగిరిపోతుంది. ప్రకృతి ఒప్పుకోదుగా దానికి. అందుచేత మధ్య ఓ Test పెడుతుంది.

**కోపం :** తమాషా ఏంటంటే మామూలుగా ఎవరైనా మనని తిడితే మనకి కోపం రాదు. మీరు చూస్కోండి కావాలంటే అది. అందులోనూ బాగా తిట్టేస్తే కోపం అసలు రాదు. కాని ఎప్పుడూ, మెల్లగా హితవచనములు చెప్పేవాడిని ఎక్కువగా పట్టించుకోం మనం. ఎప్పుడైనా గమనించారా మీరు? Bore కొడుతున్నాడు అంటాం.

అందుచేత 'రావణాసురుడు' కనుక ఉంటే సహస్రార జాగరణ జరగదు.

రావణాసురుడు అంటే ఏం చెప్పాను నేను మీకు? "వాక్కు యొక్క దురుపయోగం'". వాక్కు యొక్క శక్తిని దురుపయోగం చేసేటటువంటి వ్యక్తులు ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు వాడి మంచికోరి మంచి మాటలు చెప్పినా కూడా వినకుండా ఉంటే ఎప్పుడో అప్పుడు వాళ్ళు పడిపోతారు.

ఇది దశకంఠుని వధకు నాందీ ప్రస్తావన జరుగుతోంది. అంతే కదా?

ుసి, సీతనీ రాముణ్ణి కలిపేద్దాం అని ఆలోచన చేస్తూ

గో ఒక భారతీయ ఆధ్యాత్మిక నామకరణంలో

ం అంశములు (Technical aspects) మనం అర్థం

బాగా అర్థం అవుతాయి అవి.

**ుత :** అని దేనికైనా పేరు పెడితే జీవించే విధానం గురించి మాట్లాడతాయి అవి. జీవితం మీద మీ దృష్టికోనం ఎలా ఉండాలి? దాని గురించి చెపుతుంది అది.

**స్మృతి:** ఏది మీకు నిరంతరం జ్ఞప్తికుండాలి?

అంటే ఓ ఇంజనీర్ ఉన్నాడు. వాడు జీవించే విధానం ఎలా ఉంటుంది? మిలటరీ వాడు జీవించే విధానం లాగ ఉండదుకదా? మిలటరీ వాడు జీవించే విధానం ఎలా ఉంటుంది? Doctor జీవించే విధానం లాగ ఉండదు. ఒక రైతు యొక్క జీవన విధానం ఎలా ఉంటుంది? నేను చెప్పేది అర్థం అవుతోంది కదా? - గీత అనే పదం మనం వాడితే పారాయణ చేయవలసినటువంటి గ్రంధాలు కావు అవి. ఎక్కడ ఎక్కడ 'గీత అని' పేరు పెడతారో అవి జీవించే విధానం యొక్క(ధృక్కోణము) Angle అంటే అంతకంటే ఇంకో రకంగా వాడు జీవించలేడు అని.

**స్మృతి:** Doctor ఉన్నాడు. సినామా చూస్తున్నాడు ఇంట్లో కూర్చుని. అప్పుడు కూడా వాడు Doctor యే. **జీవించే విధానం వేరు స్మృతి వేరు.** ఆ తేడా అర్థం చేసుకోండి.

గాయత్రీ స్మృతికి, గాయత్రీ గీతకి ఉన్న ఆ తేడా తెలుసుకొని చరవకపోతే అంతా ఒకే లాగ ఉందనిపిస్తుంది. కాని ఒకేలాగ లేవు అవి రెండూ. Doctor నిద్రపోతాడు. రైతూ నిద్రపోతాడు, మిలటరీ వాడు కూడా నిద్రపోతాడు. నిద్రపోవటం అన్నది Common. కాని ఆ నిద్రపోయే విధానంలో తేడా ఉంటుంది.

Doctor నిద్ర పోయినప్పుడు గ్యారెంటీగా వాడికేంటంటే, ఏదైనా ఎమర్జెన్సీ కేసు వస్తే లేవాలి అని తెలుసు. అది వాడి జీవిత విధానంలో ఒక భాగం. మిలటరీ వాడికి ఆ బాధ ఏం ఉండదు. వాడు పడుకుంటే ఇంక పడుకోవటమే. Order అవి, మళ్ళా గ్యారెంటీగా మధ్యలో నన్ను లేపరు అని తెలుసు. అవసరం అయితే డ్యూటీ



వేసిన వాడిని లేపుతారు కాని వీడిని మాత్రం లేపరు. ఆ తేడా అర్థం అవుతోందికదా?

"గీత అంటే ఆ జీవించే విధానం చెప్తుంది."

**స్మృతి :** సెలవుల్లో మిలటరీ వాడు ఇంటికి వచ్చాడు. సరదాగా పిల్లలతో ఆడుకుంటున్నాడు. జీవిత విధానం మారుతుంది. కాని అతని స్మృతి మారదు.

గాయత్రీ స్మృతి, 2 గాయత్రీ గీత, దీని తర్వాత వచ్చేది "గాయత్రీ సంహిత."

**"సంహిత"**: అంటే ఏంటి? - ఆచార వ్యవహారముల code of conduct. ఈ విధంగా జీవించాలి, ఇలా ఉంటే ఇలా చెయ్యాలి, ఇలా ఉంటే ఇలా చెయ్యాలి. పూజ ఇలా చేసుకోవాలి. స్నానం ఇలా చెయ్యాలి. ఒక జీవిత విధానంలో మనం నిరంతరం ఆలోచించాల్సినటువంటి Practical Tips (ఆచరణీయమైన చిట్కాలు) "సంహిత" చెపుతుంది.

అలాగే రామాయణము, భారతము ఇవి రెండూ అసలు మొత్తం భారతీయ సంస్కృతికి పునాది వంటివి. ఇవి లేకపోతే అసలు భారతీయ సంస్కృతి లేదు. ఆ కథలో ఉన్నటువంటి అంతరార్థం **'రామాయణం'**- కుండలినీ జాగరణకి సంబంధించినది, ఇంకొకటి **'భారతం'** - పంచకోశ జాగరణకి సంబంధించిన పుస్తకాలు అని గుర్తుంచుకోండి. అప్పుడు మనం చదువుతూన్నటువంటి విషయాలు చాలా బాగా అర్థం అవుతాయి. అందుచేత రామాయణం అని ఎక్కడైనా పేరు కనిపిస్తే అది ఖచ్చితంగా - 'కుండలినీ' జాగరణకి సంబంధించినది అయి ఉంటుంది.

ఎక్కడ అయినా గాయత్రీ రామాయణం అంటాడు, ఆ రామాయణం అంటాడు, ఈ రామాయణం అంటాడు. ఏ రామాయణం గురించి మనం మాట్లాడుకున్నా **'రాముడి' గురించి మనం మాట్లాడుకోము. ఆ 'రామ' అనే పదం ఎప్పుడూ కూడా 'సహస్రారానికి' మాత్రమే ఉపయోగపడుతుంది. సీత - ఆజ్ఞా చక్రానికి మాత్రమే ఉపయోగపడుతుంది.** దాని కింద ఉన్నటువంటి తలాలు. అందుచేత ఈ ఆజ్ఞాచక్రం వరకు సాధకుడు తన ప్రయత్నాలతో వెళ్ళగలడు. వాడిన ప్రతి మాటను జాగ్రత్తగా గమనించుకోండి.

సైన్స్‌లో ఏదైనా ఒక మాటను వాడాం అనుకోండి- అదేదో అర్థం లేకుండా ఆ

మాటని వాడెయ్యం. చాలా విశేషమైనటువంటి భావసమూహం దాని వెనకాతల ఉంటుంది.

'ఆజ్ఞాచక్రం వరకు' అన్నాను నేను. ఆజ్ఞాచక్రం వరకు అంటే విశుద్ధిపైకి. ఆజ్ఞాచక్రం 'కాకుండా' వరకు సాధకుడు తన సొంత ప్రయత్నంతో వెళ్ళవచ్చు. ఆజ్ఞా చక్రం తర్వాత ఇంక సాధకుడి ప్రమేయం ఏం ఉండదు. - గురువు - యొక్క ప్రమేయం ఉంటుంది. ఒక విధంగా, ఒకవేళ ఆజ్ఞాచక్రం, సహస్రార చక్రము, సాధకుడు కింద ఉన్న 5 చక్రాల మీద ఎంత ఆధిపత్యం వహించాడు అనే దానిమీద test లాంటిది. ఆజ్ఞాచక్ర ప్రవేశం. ఎవడైనా చేసేయవచ్చు. రోజులో కనీసం ఒక సారయినా నాలిక మీద సరస్వతి ఉంటుంది అంటారు. మీకు ఆ Idea ఉందో లేదో నాకు తెలీదుకాని, North India లో ఎప్పుడూ ఏమీ అనకు, ఎప్పుడు సరస్వతి నీ నాలిక మీద ఉంటుందో తెలీదు కనుక. ఆ క్షణంలో నువ్వు ఏదైనా అంటే అది గ్యారెంటీగా జరిగిపోతుంది కనుక. నువ్వు నోరు జారకు అని అంటారు అక్కడ. అందుకని ఆజ్ఞాచక్రం ఎప్పుడో కాదు జాగృతం అవ్వటం, ఆజ్ఞాచక్రం యొక్క స్పందన మనకి నిరంతరం లభిస్తూనే ఉంటుంది. దానిని మనం ఆపుకోగలగాలి. కాని ఆపుకోగలగాలి మనం అని నేను చెపితే, మీకు ఏం అనిపిస్తుంది అంటే - దానికి మనం ప్రయత్నం ఉందని. మన ప్రయత్నం కుదరదు. అది వినాలి మీరు (ఆ మాటలు గమనించండి.)

అందుకే ఉపనిషత్తులలో కొన్ని మాటలు వాడితే వాళ్ళు దేని గురించి మాట్లాడుతున్నారో తెలియకుండా చాలా (Confuse) తికమక అవుతాం మనం. సాధనల వల్ల కాని, మీ ప్రతాపం వల్లకాని, మీ యజ్ఞ దానాల వల్లకాని ఏమీ మీకు లభించదు అంటారు. మరి అయితే ఇవంతా ఎందుకు? ఏది లభించదు అన్నారు అంటే 'ఆజ్ఞా చక్ర స్థితి' మరి అది ఎవరికి లభిస్తుంది?

అది ఎవరిని వరిస్తుందో వాళ్ళకి ఆ స్థితి లభిస్తుంది. అది వరించాలి స్వయముగా. "స్వయంవరం" అనేటటువంటి మాట అక్కడ నుంచి (Start) మొదలు అయ్యింది. నువ్వు ఏమీ ఎన్నుకోలేవు. నువ్వు ఏమీ చెయ్యలేవు. చెయ్యవలసిందేదో అదే ఆ ఆజ్ఞచక్రమే చేస్తుంది. ఎప్పుడు? "విశుద్ధి చక్రం" దాటిన



తర్వాత. అంతకు ముందు అసలు అది ఏమీ చెయ్యదు, మాట్లాడదు, ఉలకదు, పలకదు. దీనినే ఉపనిషత్తులలో ఓ అతిచిన్న ఉదాహరణలతో చెప్పారు.

"ఒక చెట్టుమీద రెండు పక్షులున్నాయి. ఒక పక్షేమో పళ్ళు తింటోంది. ఇంకో పక్షి చూస్తూ ఉంది."

**ఆజ్ఞా చక్రంలో ఉన్నటువంటి చేతనత్వం చూడగలదు.** 'పశ్యంతీ స్థితి' కంటే కిందకి దిగి రాలేదు అది. అది కిందకి దిగిరాలేదు కనుక ఏం చెయ్యలేదు అది. కాని చూడకపోతే అసలేమీ జరగదు ప్రకృతిలో. 'పశ్యంతీ' స్థాయే లేకపోతే, ఊహే లేకపోతే సాధనలో, విద్యార్థి దశలో చాలా కష్టం. సాధనా దశలో ఊహ చాలా ముఖ్యం.

వాడు ఊహించుకుంటూ ఉంటాడు, "నేను ఇది చదివితే, ఈ డిగ్రీ వస్తే, నా జీవిత విధానం ఇలా ఉంటుంది.(or) నాగీత ఇలా ఉంటుంది" అని. నా ఆలోచనా సరణిలో నిరంతరం ఒక విషయం జ్ఞప్తికి ఉంచుకుంటాను. స్మృతి ఇలా ఉంటుంది. అప్పుడు నేను చెయ్యవలసినటువంటి కార్యక్రమాలు, పనులు, స్థాయి మారుతుంది అని ఊహించుకుంటాడు.

లెక్చరర్ మిగతా వాళ్ళు వెళ్ళినంత Free గా సినిమాకి వెళ్ళలేడు. అన్ని సినిమాలకు వెళ్ళలేడు. వెళ్తున్నారు అది వేరే విషయం. కాని లోపల అదో రకమైన బెరుకు ఉంటుంది. ఎందుచేత? అతని 'సంహిత' అలా ఉండదు.

'ఆచార్య సంహిత' అంటాం కదా. 'సంహిత' అనేటటువంటి పదానికి అర్థం అది. ఈ పదాలు అర్థం చేసుకోండి మీరు. క్యాజుయెల్‌గా పెట్టినవి కావు ఇవి.

**"గాయత్రి గీత"** : జీవిత విధానం చెపుతుంది.

**"గాయత్రీస్మృతి"**: - నీ జీవిత విధానంలో నిరంతరం గుర్తుంచుకోవలసినవి.

**'సంహిత'** : కొన్ని పనులు చెయ్యలేం ఒకొక్కసారి. గుడికెళ్ళాం సిగరెట్టు కాల్చండి ఒకసారి చూద్దాం? సిగరెట్టు కాల్చలేరు. ఒకసారి జవహర్ లాల్ నెహ్రూని కూడా గుడికి వెళితే పంచ, కండువా లేనిదే గుడిలోకి రానివ్వం అన్నారు. దానికి ఎవరూఏం అనలే. P.M. కదా ఎందుకు రానివ్వలేదు ఎందుకని ? అని ఎవరూ అడగలేదు.

"అచార్య సంహిత ఇది". అదే విధంగా రామాయణం అంటే కుండలినీ జాగరణ గురించే మనం మాట్లాడుకుంటాం అన్నది గుర్తుంచుకోండి. ఋషులు ఆ పేర్లు పెట్టటానికి కారణం అది. ముందు పేరు ఏది పెట్టినా దాని ద్వారా ఆ విషయాన్ని తెలపటం. 'రామగీత' 'అనుగీత' 'ఉద్ధవగీత' ఇలాగ 24 గీతలు ఉన్నాయి మనకి. మళ్ళా గీతలు కూడా ఇరవైనాల్గే వస్తాయక్కడ. ఎందుచేత? ప్రకృతిలో ఇరవైనాల్గు శక్తులు ఉన్నాయి. అలాగే 24 స్మృతులు అలాగే వేదాల యొక్క అంగ, ఉప అంగాలను మనం కనుక గుర్తుంచుకుంటే, గమనిస్తే 24 వస్తాయవి. ఈ 24, ఇరువది నాలుగు విధానాలని మొత్తంవాటిని మొత్తంగాయత్రీలో పొందుపరచారు. కనుక గాయత్రీ మంత్రానికి అంత అద్భుతమైనటువంటి పేరు. ఈ గాయత్రీ రామాయణంలో మొదటి 8 శ్లోకాలు మనం చదువకున్నాం. ఈ '8' శ్లోకాలు మనిషి జాగృత చేతనత్వ స్థాయిలో కుండలిని జాగరణకి చేయవలసిన విధానాలు. అది ఆ దృష్టితో మీరు నిరంతరం గాయత్రీ రామాయణాన్ని ఉపాసన చెయ్యాలి. ఉత్తినే చదివెయ్యటం కాదు. ఇది ఒక్క Laboratory manual లాంటిది. ఒక Practical Manual Record book ఉంది. మేం కూడా Practicals చేసే ముందు ఇన్ని సం॥లు అయినా మళ్ళీ తీస్తాం ఆ book ని. ఇది వరకు చేసిన Laboratory Manual యేగా అనుకోం. చూడాల్సి వస్తుంది.

అదే విధంగా గాయత్రీ రామాయణం మీకు జాగ్రదావస్థలో కుండలినీ జాగరణ చెయ్యదలచుకున్న సాధకుడు ఏ పనులు చెయ్యాలి చెపుతాయి. అన్నీ పనులే. గాయత్రీ రామాయణంలోని ఒక్కొక్క శ్లోకాన్ని మీరు తీసి చూడండి. సిద్ధాంతం ఎక్కడా లేదు. వాడు వీడిని చూశాడు. లేకపోతే వాడు వీడిని అడిగాడడు. ఇవే తప్ప ఒక సిద్ధాంతపరంగా ఇది చాలా అద్భుతంగా ఉంది. ఇది చాలా అందంగా ఉంది అని ఏం ఉండదు. లేకపోతే సీత ఒక మృగాన్ని చూసి అది అందంగా ఉంది, దాని యొక్క చర్మం దొరికినా అత్తలుకాని, రాణులు కాని, భరతుడుకాని, నువ్వుకాని ఆనందిస్తారు అంటుంది. అంటే

- Statement of acts -

8 యే ఎందుకున్నాయి? అవి



**"భూమిరాపోనలోవాయుః ఖం మనోబుద్ధి రేవచ"**

**అహంకారయ తీయంమే భిన్నా ప్రకృతి అష్టః.**

ప్రకృతి 8 రకాలుగానే ఉంటుంది కనుక. ప్రకృతిని చూసి మనం నియమం ఏర్పరచుకుంటున్నాం తప్ప, మనకి కావలసివచ్చినట్టు మనం ఏం చెయ్యలేం కదా?

| | | |
|---|---|---|
| భూమి | - | మూలాధారం |
| అపః | - | స్వాధిష్టానం |
| అనిలః | - | మణిపూరకం |
| వాయు : | - | అనాహతం |
| ఖం | - | ఆకాశం |

ఇది లక్ష్మణ స్థితిని చూపిస్తాయి. మరి విష్ణువు ఏం చేస్తాడు? ఆదిశేషువు అంటే లక్ష్మణుడు అని కదా మనం Symbolise చేస్తాం, గీత గీస్తాం. మరి విష్ణువు ఏం చేస్తాడు?

వాటిమీద పడుకుంటాడు. - ఈ ఐదు మీద పడుకుంటాడు. అంటే వీటి మీద, ఈ ఐదు చక్రాల మీద పరిపూర్ణమైనటువంటి ఆధిపత్యం ఉంది. ఈ పరిపూర్ణమైన ఆధిపత్యం ఉన్నటువంటి వాడికాళ్ళ దగ్గిర, అంటే ఆచరణలో కాళ్ళుపట్టటం అంటే పడుకోవటం కాదు- కాళ్ళు కర్మకి ప్రతీక, ఆచరణకి ప్రతీక, అగ్ని తత్వం యొక్క కర్మకు ప్రతీక కనుక- సీతకాళ్ళు పడుతోంది రాముడికి అంటారు. అంటే అజ్ఞాచక్రం ఏది అయితే ప్రకృతికి తననితాను లుప్తం అయిఉండదో, అంటే అజ్ఞాచక్రం మన చేతిలో లేదని చెప్పకుంటున్నాం కదా? అది కూడా సహస్రారచక్ర జాగరణ - అంటే రాముడి స్థితికి వెళ్ళినటువంటి వాడి యొక్క కాళ్ళు పడుతూ ఉంటుంది.

అంటే ఆ స్థితి, ఆ సహస్రార చక్ర జాగరణ ఎంత అద్భుతమైనటువంటి, అందమైన స్థితో మనకి తెలిస్తే, ఆ గాయత్రీ రామాయణం దగ్గరికి వెళ్ళినప్పుడు ఆ పులకింత వస్తుంది. దాంట్లో ఉన్న విశేషం తెలియాలి - ఎంత అద్భుతమైనది చదువుతున్నాం అని. సరే జాగ్రదావస్థలో మనకి అర్థం అవుతుంది. ఏంటా విషయాలు అంటే మూలధార చక్రం - పూర్వజన్మ వాసనలు, సంస్కారములు మంచివీకావచ్చు,

చెడుపీ కావచ్చు. కాని **ఆధ్యాత్మిక జగత్తులో మంచి సంస్కారములు లేవు, చెడు సంస్కారములూ లేవు.** ఆధ్యాత్మిక జగత్తులో మాత్రం ఆ మాటవాదం మనం. ఎందుచేత?

మన దృష్టిలో మంచి అయినది, చెడు అయినది ఆధ్యాత్మిక జగత్తులో మంచి చెడు అనే మాటలు లేకుండా పరిణామక్రమంలో ఉపయోగపడేదా? ఉపయోగపడనిదా? అదీ మంచి చెడు. 'Evolution' అంటే పరిణామక్రమం ఎలా వచ్చిందో పంచకోశ సాధనలో తెలుసుకుంటాడు. అది మీరు జాగ్రత్తగా మనస్సులో జ్ఞప్తి ఉంచుకొని ఇది చెయ్యొచ్చా, ఇది చెయ్యకూడదా? ఇది తినొచ్చా? ఇది తినకూడదా? వీటి గురించి మనం ఆలోచించం. మరి వేనిని గురించి మనం ఆలోచిస్తాం?

భూతత్వం మీద మనకి ఆధిపత్యం రావటానికి ఏం చెయ్యాలి? జలతత్వం మీద మనకి ఆధిపత్యం రావటానికి ఏం చెయ్యాలి? వాయుతత్వం మీద మనకి ఆధిపత్యం రావటానికి ఏం చెయ్యాలి? **ఈ పంచతత్వాల మీద ఆధిపత్యం రావటానికి ఏం చెయ్యాలి? అది తెలుసుకోవటానికి భారతం ఉపయోగపడుతుంది.** రామాయణంలో కుండలినీ జాగరణ గురించి ఉన్నదని ఎలా మాట్లాడుకుంటామో, మహాభారతంలో ఈ ఐదు ఈ తత్వాల జాగరణ గురించి ఉన్నది.

యుధిష్ఠిరుడు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు. వీళ్ళు ఐదుగురూ ఐదు తత్వాలకి ప్రతీక.

బొటనవేలుని తినేయాలి. ఏ బొటనవేలుని? తెలుసుకదా! మహాభారతంలో కథ. పాండు రాజు చనిపోతాడు. చనిపోయేముందు చెప్తాడు. నా శరీరాన్ని తినేయండి. మొదలుపెడతారు శరీరాన్ని తినటం. బొటనవేలు మాత్రమే తినగలుగుతాడు, సహదేవుడు. కృష్ణుడు తినకుండా అడ్డు తగుల్తాడు. కాని ఆ మాత్రం తిన్నందుకే సహదేవునికి ఏం లభించింది? పేరేంటి అతనిది? **సహ-దేవుడు, దేవునితో సమానంగా.** ఆ పేర్లోనే ఉంది అర్థం. అందుచేత మొట్టమొదట పంచకోశ జాగరణకి, కుండలినీ జాగరణకి కావలసినటువంటి లక్షణం ఏంటి? బొటనవేలు లేకుండా మనం ఏ పనీ చేయలేము. అందుచేత, **ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్ళాలి అంటే, సహదేవత్వం ఉండాలి. దేవతలవలె మీరు ఆచరించాలి.** గాయత్రీమంత్రం కూడా అదే చెప్తోంది. సరే! గాయత్రీ మంత్రాన్ని ఆచరిస్తున్నాము. తరువాత, నకులుడు- 'కులము' లేనివాడు. గాయత్రీ మంత్ర సాధకులకి, ఆధ్యాత్మిక సాధకులకి, ఒకటే కులము - **"ఆధ్యాత్మిక సాధన". ఇంక మిగతా కులములేమీ లేవు.** ఈ బ్రాహ్మణత్వము, ఈ క్షత్రియత్వము ఏమీ ఉండవు. ఒకటే **'కులము' ఏమిటంటే- మన పంచకోశ జాగరణ, కుండలినీ జాగరణ జరగాలి.** అవి అన్నీ ప్రకృతి యొక్క శక్తులు కనుక వేరు వేరు నియమాలు ఉండవు. అమెరికాలో ఉన్న పృధ్వీతత్వం వశం చేసుకోవడానికి ఒక విధంగాను, భారతీయ భూమి- విశేషమైనటువంటి భూమి కనుక, దీని తత్వం మీద ఆధిపత్యం చేసుకోవడానికి ఇంకొక విధంగాను, మనం సాధనలు చేయనక్కర్లేదు. భూమి భూమే. దున్నటం దున్నటమే. భూమి యొక్క సంస్కారాలను బట్టి, వేసేటటువంటి బీజాలు మార్చుకుంటూ ఉంటాము. 'కులము' ఉండదు. కులము లేకపోయాక, అర్జునుడు వస్తాడు. **అర్జున స్థితి** - నిష్పాప స్థితి. ఎవరి మీద బాణం వెయ్యాలి? ఎవరి మీద బాణం వెయ్యకూడదు? అనే శాస్త్ర జ్ఞానంతో కనుక మీరు చేస్తే అన్నీ తప్పులే. ఆధ్యాత్మిక సాధకుని దృష్టితో చూస్తే తాతమీద బాణం వేయకూడదుగా? కుటుంబ సభ్యులను చంపకూడదుగా? గురువుని చంపుతామా? అప్పుడు సహదేవ స్థితి నుంచి, కులము లేని స్థితికి వెళ్ళాక వచ్చే స్థితి. అప్పుడు, అతనేం చేస్తాడు? గాండీవం సంపాదించడానికి ఖాండవ వనము దహనం చేస్తాడు. 'ఖాండవము' అంటే ఖండ, ఖండాలుగా ఉన్నటువంటిది. **ఆ ఖండ, ఖండాలుగా ఉన్నటువంటి మీ దృష్టికోణము, అఖండంగా మారాలి.**

"అఖండ మండలాకారం, వ్యాప్తం యేన చరా చరమ్".

అది ఎలా మారుతుంది? ఏ విధంగా మారుతుంది? అనేది మీకు అక్కడ తెలుస్తుంది. ఆ చదివే విధానం. మహాభారతం కనుక మనం జాగ్రత్తగా చదివితే, ఎప్పుడో జరిగిన సంఘటన గురించి మనం చదవటం లేదు. నువ్వు మారాలి. **అర్జునుడుగా మారాలి. కాని ఎక్కడ నుంచి? సహదేవ స్థితి నుంచి రావాలి నువ్వు. సహదేవ స్థితి నుంచి నకుల స్థితి, నకుల స్థితి నుంచి అర్జున స్థితి. అర్జున స్థితి** - ఖండ ఖండాలుగా రూపాలని చూస్తాం మనం. ఖండ ఖండాలుగా చూస్తున్న రూపాలని అఖండంగా చూడాలంటే, 'అరూపా' మానసిక స్థితికి వెళ్ళాలి. త్రిభుజము. ▲ మూడు గీతలు

గీస్తాం. ఎన్ని రకాలుగా త్రిభుజాలని గీయొచ్చు? చిన్నవి, పెద్దవి కలిపి- మీరు ఊహించండి. అఖండం - అనంతమైనటువంటి త్రిభుజాలని గీయొచ్చు కదా! మీరు గీస్తూ వెళ్ళొచ్చు, ఒకసారి గీసినటువంటి త్రిభుజం రెండోసారి రాదు. ఒకొక్కసారి రావచ్చు కూడా. అందుచేత, త్రిభుజము అనే **అఖండ స్థితి నుంచి,** త్రిభుజము అనే **'రూపమైన' స్థితి.** రెండింటికి తేడా అర్థమైంది కదా? త్రిభుజము అని నేను ఎప్పుడైతే చెప్పానో, మీరు ఏ త్రిభుజమునైనా పట్టుకోవచ్చు ప్రపంచంలో. అన్నీ ఆ త్రిభుజము అనేటటువంటి మాటలో వస్తుంది. అది అఖండము. మీరు గీసారు. అన్ని, అనంతమైన త్రిభుజాలనుంచి, మీరు గీసినటువంటి ఆ మూడు గీతలు దిగింది. కాని రెండూ ఏ స్థితిలో ఉన్నాయి? మానసిక స్థితిలో ఉన్నాయి. అగ్ని యొక్క స్థితిలో ఉన్నాయి. **అర్జున** స్థితిలో ఉన్నాయి- అంటే మనోమయ కోశ జాగరణ. **సహదేవ స్థితి** - పృధ్వీతత్వము. **స్థూల శరీర జాగరణ.** స్థూల శరీరాన్ని కూడా ఎలా చెప్తున్నాడు? **మీ కోరికల కోసం, మీ కోసం, వాడకండి.** 'సహదేవః' - దేవునితోపాటు జీవించండి. దేవతలు ఎలా జీవిస్తారో - 'నిరంతరం ఇస్తూ ఉంటారు.' అలా నిరంతరం ఇస్తూ ఉండేటటువంటి స్థితి. **నకులుడు** - కులమేమీ చూసుకోడు, జీవిత విధానంలో. వీళ్ళకే సహాయం చేస్తాను, మిగతా వాళ్ళకి సహాయం చేయను అనడు. ఇంక అక్కడ నుంచి **'అఖండ మండలాకారం' - అగ్నితత్వ జాగరణ.** ఇంక అక్కడ పైకి వెళ్ళేసరికి, **వాయుతత్వ జాగరణ - విజ్ఞానమయ** కోశం. వాయుతత్వం యొక్క జాగరణ. దానిపైన **ఆకాశతత్వం యొక్క జాగరణ - యుధిష్ఠరుడు.** అందుచేత ఈ రామాయణ, మహాభారతాలను కలిపి చదుకోవాలి మనం కాని ఎలా? కథల్లా కాదు. **మీ జీవితంలో అవి ఎలా ఉపయోగపడతాయి? నిరంతరం ఉపయోగపడతాయి.** ఆ పేర్లు అలా పెట్టారు ఋషులు. ఆ సంఘటనలు అలా కుదిరాయి. వీటిని మనం గుర్తుంచుకుంటూ గాయత్రీ రామాయణం యొక్క రెండవ చరణం నిన్న చదువుకున్నాం. ఈ రెండవ చరణం కూడా చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సూక్ష్మ శరీరంలో ఉన్నటువంటి 'షట్చక్ర జాగరణ' అది. మనకి మూడు రకాలైనటువంటి శరీరాలున్నాయి - **స్థూల శరీరము, సూక్ష్మ శరీరము, కారణ శరీరము.** ఇది త్రిగుణాలకి సంబంధించిన విభజన. తమోగుణమైనటువంటి శరీరము, రజో గుణమైనటువంటి శరీరము, సత్వ గుణ ప్రధానమైన శరీరము. తమోగుణ ప్రధానమైనటువంటి ఈ భౌతిక శరీరము - "భూమి రాపోఽనలో వాయుః ఖం



మనోబుద్ధి అహంకారైతీయం మే భినౌః ప్రకృతి రష్టః" అనే ఎనిమిది ప్రకృతులతో నిర్మించబడుతుంది. ఇదే శరీరం సూక్ష్మ జగత్తులో కూడా మనకి వస్తుంది. సూక్ష్మ జగత్తులో కూడా మనని మనం చూసుకుంటాము కదా! దాని యొక్క జాగరణ, దానిలో ఉన్న షట్చక్రజాగరణ, "భర్గో దేవస్య ధీమహి" - ఆ సూక్ష్మ జగత్తులోకి మనం ఎలా ప్రవేశిస్తాం? ప్రవేశించిన దగ్గరనుంచి ఆ సూక్ష్మ చక్రంలో ఉన్నటువంటి, షట్చక్రాలను మళ్ళా ఈ భౌతిక జగత్తులో మనం ఏ విధమైనటువంటి పద్ధతులను ఉపయోగించామో, అవే పద్ధతులను ఉపయోగిస్తాము. దాని తర్వాత కారణ జగత్తులోకి వెళ్ళాలి. **కారణ శరీరంలో ఉన్నటువంటి షట్చక్రాలను జాగృతం చేసుకోవాలి. అది మనసులో పెట్టుకుని ఈ శ్లోకాలను అర్థం చేసుకుందాం.** ఏదైనా మనకి మూలాధార చక్రము ఆధారము. పేరే మూలాధరం కదా? అందుచేత స్థూల శరీరంలో మూలాధార చక్ర జాగరణకి కావలసిన లక్షణాలు, మొదటి శ్లోకంలో ఉన్నాయి. ఈ వివరణ అర్థం అయింది కదా! స్పష్టంగా.

స్థూల జగత్తులో ఈ భౌతిక శరీరధారి అయినటువంటి సాధకుడు, తన కుండలినీ జాగరణ పద్ధతి (Process) లో, మూలాధార చక్రాన్ని ఎలా జాగరణ చేసుకుంటాడు అంటే

**తప స్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్**
**నారదం పరిప్రపచ్ఛ వాల్మీకిర్ముని పుంగవమ్.**

మౌనంగా ఉండటంలో ప్రవీణుడు (expert) అయిన తర్వాత, ఎలాంటి మౌనమో చెప్పాను కదా? ఉత్తినే మౌనం కాదు. ప్రకృతికి పూర్తిగా లొంగిపోయి, ఏ కోరికలు లేకుండా అంటే 'సహదేవ' స్థితి. అప్పుడు ఏమవ్వాలి? 'వాగ్విదాం వరమ్' అనే స్థితి మీకు వస్తుంది. మీయొక్క 'వాక్కు' యొక్క ఉపయోగము మీకు అర్థమవుతుంది. అక్కడ నుంచి మీరు తపస్వులవుతారు. తపస్వులయిన తర్వాత, స్వాధ్యాయ నిరతులు అవుతారు. స్వాధ్యాయ నిరతులు అయిన తరువాత- ఆ తపస్సు యొక్క శక్తి మీ ద్వారా ప్రతిబింబించి, మీరు కూడా చివరికి ఏ స్థితికి వెళ్ళాలి? దేవర్షి స్థితి వరకు వెళ్ళాలి ఈ మూలాధార చక్ర జాగరణలో. అదీ **మూలాధార చక్రము యొక్క సాధన.** ఆ సాధనకి ఆ పేర్లలోనే చెప్పాడు - తపస్సు చేస్తూ ఉండాలి మీరు. తపస్సు అంటే? ఏంటి మనం చేయవలసినటువంటి తపస్సు? - నిరంతరమూ ప్రకృతికి లొంగిపోయి.

మౌనంగా ఉంటూ, 'ప్రకృతి మనకేమి చెప్తోంది'? అది మన తపస్సు. అందుచేత మనం ఏమి చేసినా ఆ లక్ష్యం ఉండాలి. మంచా? చెడా? అనే ప్రశ్నే లేదు. మీరు ఎక్కడున్నారు? మీరు ఏం చేస్తున్నారు? మౌనంగా ఉన్నారు మీరు. అక్కడకి ఎలా వెళ్ళారు మీరు? మీ కోరికల వల్ల వెళ్ళలేదు మీరు అక్కడకి. మీరు కోరుకోలేదు అక్కడకి వెళ్ళటానికి. గాలి వాటానికి వెళ్ళారు. మీ పుట్టుక, మీ చావు కూడా అంతేగా? పుట్టుక గాలివాటంగా వచ్చి, చావు గాలివాటంగా వెళ్తే- మధ్యది మీ ఇష్ట ప్రకారం జరుగుతుందని ఎలా అనుకుంటున్నారు మీరు? మన అజ్ఞానం అంటే ఇదే. ఆ భావన తెలియటం తపస్సు. లేనిది ఉందనుకుని, ఉన్నది లేదనుకునేటటువంటి మానసిక భ్రమకు మనం లోను అవుతున్నాం. సింపుల్‌గా ఋషులు చెప్పేది - పుట్టుకనీ చేతిలో లేదుకదా? చావుకూడా గ్యారంటీగా నీ చేతిలో లేదు. **అది నీ చేతిలో లేదు. అంతము నీ చేతిలో లేదు. మరి ఈ మధ్య నున్నది నీది అని ఎలా అనుకుంటున్నావు? నువ్వు ఎలా చేయగలవు అసలు? అది ఎప్పుడైతే వస్తుందో, ఇంక దేనికి బాధ ఉండదు. అది అంతే అంటే అంతే. ఇంక చేసేదేముంది అక్కడ? ఆ మానసిక స్థితి తపస్సు.** 'శీతోష్ణ సుఃఖ దుఃఖేషు', 'లాభాలాభో జయాజమో'. ఈ స్థితి వస్తే, అంతా ఆటోమేటిక్‌గా వస్తుంది. ప్రకృతికి పరిపూర్ణంగా సమర్పణ. పరిపూర్ణంగా దాసోహం. కాని ఆదాసత్వంతో పాటు ఇంకొక మాన సిక స్థితి ఉంది. ప్రకృతి మన నందరినీ గుడ్డిగా పెంచటంలే. తల్లిలాగ పెంచుతోంది. తల్లి గర్భంలో మనం ఎలా పెరుగుతున్నామో, అలా పెంచుతోంది. మననే కాదు, ప్రతీ ప్రాణిని ఎందుకు పెంచుతోంది? తనకేదో లక్ష్యం ఉంది. ఆ లక్ష్యాన్ని దాటి కూడా నువ్వు వెళ్ళలేవు. ప్రకృతి ఎక్కడికో తీసుకెళ్ళాలి అని నిన్ను ఇక్కడ పుట్టిస్తే, ఇంకో చోటకి వెళ్తాను అంటే కుద రదు. మనిషి జీవితంలో వచ్చే బాధలన్నిటికి కారణం ఏంటి అంటే - వాడు ఎక్కడున్నాడో అక్కడ తప్ప, ఇంకోచోట బాగుంటుంది అనుకుంటాడు. "పునర్మూషికో భవ". నిజంగా ఆలోచిస్తే, ఎక్కడున్నామో అక్కడ **ఉంటేనే మంచిదని తెలుస్తుది. అక్కడ నుంచి ప్రకృతి, ఏ లక్ష్యంవైపు తీసుకెళుతోందో కనుక నీకు తెలియగలిగితే, ప్రకృతి నిన్ను గబగబా దాటించేస్తుంది.** ఏడవ క్లాసు చదువుతున్నాం, కాసేపు పోతే ఎనిమిదవ క్లాసుకెళ్ళిపోతాం. పాస్ అవకపోతే ఏడవ క్లాసులోనే ఉంటాం. అది, రెండవ స్థితి. మౌనంతో పాటు ప్రకృతి యొక్క గురుత్వాన్ని తీసుకెళ్ళడం, అది తపస్సు.



స్వాధ్యాయం అంటే? అందులో ఎంత సాధించ గల్గారు మీరు? దాని తర్వాత **'వాక్ శక్తి'** మీద నియంత్రణ. ఇది మూలాధార చక్ర జాగరణకి కావలసిన ముఖ్యసూత్రము (Principles). సూక్ష్మ శరీరంలో మూలాధారచక్రం. ఏ అక్షరం చెప్తుంది మీ ఉద్దేశ్యంలో? గాయత్రీ మంత్రంలో తొమ్మిదవ అక్షరం. **మొదటి ఎనిమిదక్షరాలు స్థూల శరీరం. తొమ్మిదవ అక్షరం సూక్ష్మ శరీరంలో మూలాధార చక్రం గురించి చెప్తుంది.** లెక్కపెట్టండి. కంసుడికి కూడా ఇదే అనుమానం (doubt) వచ్చింది. లెక్కపెట్టడం రాలేదు. ఎనిమిదవ పుత్రుడు నిన్ను చంపేస్తాడు. అంటే, పాపం కంసుడు చాలా మంచివాడు. ఏడుగుర్ని వదిలేస్తాలే. ఎనిమిదవవాడ్ని చంపుతానన్నాడు అంటే, నారదుడికి ఖంగారొచ్చింది. నీకు లెఖ్కపెట్టడం రాదయ్యా, ఎనిమిదవపుత్రుడు అన్నారు- ఈ ఋషులతో చాలా గందరగోళం, ఎటువైపు నుంచి ఎనిమిది? ఆ పుట్టిన వాళ్ళందర్నీ నించోపెడతాడు. ఎనిమిదో వాడినుంచి మొదలుపెడితే మొదటివాడు, ఎనిమిదోవాడు అవుతాడు, కొంపలంటుకుపోతాయి అన్నాడు. అంటించాల్సింది అంటించేసి వెళ్ళిపోతాడు. ఇపుడు మీరు ఆ సంశయంలో పడ్డారేమో అని సందేహము (doubt) వద్దు. నారదుడి స్థితి అక్కర్లేదు మనకి. మామూలు స్థూల జగత్తులోనే గాయత్రీ మంత్రం యొక్క తొమ్మిదవ అక్షరం 'భ'.

**"భరత స్యార్య పుత్రస్య శ్వ శ్రూణాం మమ చప్రభో**
**మృగంః రూపమిదం దివ్యం విస్మయం జనయిష్యతి".**

'భ' అనే అక్షరంతో మొదలయ్యేటటువంటి - సూక్ష్మ జగత్తులో మూలాధార చక్రం. ఇక్కడెలాగయితే స్థూల జగత్తులో మనం ఇవన్నీ చూడగలుగుతున్నామో, సూక్ష్మ జగత్తులో ఉండేటటువంటి లోకాలు కూడా మీరు చూడగలరు. ఇది అర్థం చేసుకోండి మీరు. సూక్ష్మ జగత్తు ప్రవేశం అన్నది అంత కష్టమైనదేమీ కాదు. ఆ విధానము తెలియాలి మీకు. ఆ చూడటం. ఇపుడు ఒక బోటనిస్ట్ ఉన్నాడు - వాడూ ఈ కళ్ళతోనే చూస్తాడు. ఆ ఆకుల్నే చూస్తాడు. కాని ఆ ఆకులు వాడికి ఏదో విశేషమైనటువంటి విజ్ఞానాన్ని తెలుపుతుంది. కదా! మామూలు విజ్ఞానాన్ని కాదు వాడు పధ్నాలుగు, పదిహేను ఏళ్ళు పరిశ్రమ చేసి దాంట్లో- బోటనిస్టు అవుతాడు. ఎక్కడ నుంచి అయ్యాడు? ఈ స్థూల జగత్తు నుంచే. ఈ స్థూల జగత్తులో వచ్చినటువంటి

విజ్ఞానాన్ని ఉపయోగించుకునే. అక్కడ మూలాధార చక్రంలో నేర్చుకున్నటువంటి విజ్ఞానాన్ని ఇక్కడ సూక్ష్మ జగత్తులో ఉన్నటువంటి మూలాధార చక్రంలో పెట్టుకుంటే, మొట్టమొదటి లక్షణం ఏం చెప్పామక్కడ

'తప స్స్వాధ్యాయ నిరతం' అనగానే ఇక్కడేంటి? 'భరత'.

**సూక్ష్మ జగత్తులోకి ముందు మీరు ప్రవేశించాలి అంటే, భగవంతుని యొక్క వెలుగు మీద నిరంతరము ప్రేమ ఉండాలి.** అది నేర్చుకోవాలి అనే తపన ఉండాలి. ఏ పని మీరు చేస్తున్నా కూడా, భగవంతుని యొక్క వెలుగు అందులోంచి ఎలా వస్తోందో చూడాలి. **వ్యక్తిని చూడడు. ఆ వ్యక్తిలో ఉన్నటువంటి దేవత్వాన్ని చూస్తాడు.** జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అందుకే ఈ ఆధ్యాత్మిక సాధనలో, సూక్ష్మ జగత్తులో ఉండేటటువంటి వ్యక్తులకి, ఎవరు ఏమాట చెప్తున్నా గురువు చెప్తున్నట్టే ఉంటుంది. గురువు చెప్పినటువంటి ఫలితాలే వస్తాయి. ఓ చిన్నఉదాహరణ - నిన్న బెంగుళూరు నుంచి ఒక ఉత్తరం వచ్చింది. చెముడుకి సంబంధించినటువంటిది. పుట్టుకతోనే చెముడు ఉంది అని, ఏమి చేయాలి మాష్టారు? అని. సరే మనకి తెలిసనటువంటి బీజమంత్రాలు అవీ వ్రాసి మీరు ఇవి వ్రాసుకుని చేయండి అని చెప్పి, పోస్టు చేయడానికి జేబులో పెట్టుకున్నా. కాలేజి నుంచి 4 గంIIలకి వచ్చాను. ఆ లెటర్ వచ్చింది. చదివాను. దానికి రిప్లయ్ (Reply) వ్రాసి జేబులో పెట్టుకున్నా. తరువాత, కళ్ళు చూపించుకోవడానికి డాక్టరు దగ్గరకి వెళ్ళాను. టెస్ట్ చేద్దాం మీకు ఎందుకంత ఇబ్బందిగా ఉందో? అని అరగంటసేపు ఆ లెన్సులు పెట్టి, చదువుకోండి అని పేపరు ఇచ్చారు. నిన్నటి 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' . అందులో పుట్టుకతో మూగ, గ్రుడ్డిగా ఉన్నటువంటి వ్యక్తులకి మాటలు ఎలా వచ్చాయో, అది ఏ విధంగా వైజాగ్‌లో ఉన్నటువంటి ఒక వ్యక్తి సాధించాడో ఉంది. ఇప్పుడు అది నాకు ఉపయోగపడిందా లేదా? అది. ఆ పేపరు కటింగ్, పోస్ట్ చేయమని చెప్పాను నేను. ప్రకృతి ఎలా చెప్తుంది? ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపరు. ఎక్కడుందది? కంటి డాక్టరు దగ్గర. **ఎప్పుడు మీకు ఏది, అవసరమో అది ప్రకృతి అందచేస్తుంది.. 'భరత్' ఆ దృష్టి ఉండాలి.** మీరు ఏది చేసినా దృష్టి దానిమీదుంటే, పేపరంతా చదువుతున్నాను నేను. ఆర్టికల్ వచ్చేటప్పటికి ఆగాను. దాన్ని పట్టుకుని మూడు, నాలుగు సార్లు చదివాను. ఆ మెథడ్ ఏమీ లేదు, మీకు కావాలన్నా మీరు చేసుకోవచ్చు. ఒక ట్యూబ్ పట్టుకుని, ఆ చెముడున్నటువంటి వాళ్ళు, మాటలు



రానివాళ్ళచేత ఊదించటం, నీళ్ళలోకి బుడగలు వచ్చేంతవరకు. చెముడు మూగ, ఉన్నవాళ్ళకి లేని వాళ్ళకంటే తక్కువగా బుడగలొస్తాయి. పూర్తిగా వాళ్ళకి మాటలు రావు అనుకోండి, బుడగలు రావు నీళ్ళల్లో. ఊదిస్తూ ఉండటమే వాళ్ళచేత, ఎప్పుడు వీలుపడితే అప్పుడు. ఎప్పుడో, అప్పుడు మాటలొచ్చేస్తాయి వాళ్ళకి. సింపుల్ టెక్నిక్. అది అక్కడ హాస్పటల్స్‌లో వైజాగ్‌లో ఉన్న హాస్పటల్స్‌లో చెపితే, పోవయ్యా అన్నారు. పోవోయ్, అంటే ఏంటిట? అసలు ఎలా జరిగింది ఇదంతా? అతని భార్య పుట్టుమూగ. పిల్లలు పుట్టారు. ఇద్దరు పిల్లలు మూగ. బాధ. ఎంతమంది డాక్టర్ల దగ్గరకి వెళ్ళాలో అంతమంది దగ్గరకి వెళ్ళారు. ఇదంతా కొన్ని సంవత్సరాలు పట్టి ఉంటుంది. పెళ్ళి అవ్వాలి. పిల్లలు పుట్టాలి, పిల్లలు పెరిగి పెద్దవాళ్ళవ్వాలి, డాక్టర్ల దగ్గరకి తిరగాలి. కొన్ని వేల రూపాయలు ఒదిలించుకున్నాడు. ఒదిలించుకున్న తర్వాత ఏక్సిడెంటల్‌గా (accidental), ప్రమాదవశాత్తు, ఇది కనిపెట్టాడు. అబ్బాయో, అమ్మాయో, ఏడుస్తూ ఉంటే ఒకరోజు - ఆ ప్రక్కన పడిఉన్న 'స్ట్రా' పడి ఉంది. అది ఊదుతూ ఉంటే బుడగలు పైకి వస్తాయి కదా! ఆ బుడగలు పైకి వస్తూఉంటే, ఆ ఏడుపు ఆపేశాడు. ఏడుపు ఆపేసాడు కదా అని, నువ్వు ఊదు అన్నాడుట. బుడగలు రాలేదు. పక్కన ఉన్న పిల్లవాడితో ఊదిస్తే బుడగలు వచ్చాయి. అపుడు, ఈ లక్షణాలున్న వాళ్ళచేత ఊదిస్తే, ఏర్పడినటువంటి బుడగల పరిమాణంలో తగ్గుదల కనిపించింది. అర్థమైంది కదా? అదే టెక్నిక్, ఇంక. **ఇదీ 'భరత్' అంటే.**

'భరత్' అంటే దేవుడి మీదే 'రతి' కాదు. దేవుడంటే ఏమిటో తెలిస్తే కదా! అసలు. దృష్టి కోణం అటుండాలి. లక్ష్యం అటుండాలి. 'భరతః' దేనిమీద? మళ్ళీ doubt వస్తుందేమో? 'ఆర్యపుత్రః' - **రాముని మీద లక్ష్యం ఉండాలి** నీకు. మిగతా వాళ్ళమీద కాదు. అందువల్ల 'భరతః' బాగానే ఉంది. కాని ప్రకృతిలో అనేక దేవ శక్తులున్నాయి మీకు. ఆ దేవతా శక్తుల యొక్క మోహంలో కనుక మీరు పడిపోతే, రాముడెగిరిపోతాడు. భగవద్గీతలో చాలా విచిత్రమైనటువంటి మాటను వాడతాడు. **మీరు ఏదేవతని ఉపాసన చేసినా, నన్ను అవిధి పూర్వకంగా పూజ చేసిన వాళ్ళే అంటాడు.** 'భజన అవధి పూర్వక' ఏ దేవతని పూజ చేసిన అంటే దేవతలని పూజ చేయాలనా? వద్దనా? దేవతల కొరకు పూజచేస్తే తప్పు చేస్తున్నారు మీరు. ఆ దేవతల ద్వారా, ఆ రాముడ్ని, ఆ కృష్ణుడ్ని, ఆ ఆత్మ తత్వాన్ని పట్టుకోవడానికి. అందుచేత ఏమంటాడు -

"భరతః, ఆర్యపుత్రః". ఇది చేస్తే ఏమౌతుంది. అమృతత్వ స్థితిలో ఉన్నటువంటి మూడు వాక్కు లక్షణాలు మీకు అర్థమవుతాయి. మనకు వైఖరీ అర్థమౌతోంది కదా! కాని వైఖరీ వాక్కు కాదు. తరువాత మూడు వాక్కుల గురించి చెప్పుకున్నాం. మధ్యమ, పశ్యంతి, పర. అవి మూడు 'అత్త'లు సీతకి. రామాయణంలో దేనికైనా ఒక ఉదాహరణిచ్చేస్తే, ఇంక ఆ ఉదాహరణ వరుసగా (Continuous) గా ఉంటుంది. ఏంటి ఆ ఉదాహరణ అక్కడ? చెప్పుకుంటున్నది? రాముడుకి అవి మూడు, సీతకి అవి మూడు అత్తలు. రామ స్థితి 'సహస్రార' స్థితి, సీత స్థితి 'ఆజ్ఞ' స్థితి. అది గుర్తుంచుకోండి. అందుచేత ఆ ఉదాహరణలు ఇచ్చినది. సూక్ష్మ జగత్తులో మీరు ప్రవేశించినపుడు, ఈ దేవతా శక్తుల తళుకు బెళుకులు - బంగారు లేడి. బంగారు లేడి ప్రకృతిలో ఉండదు. అది గుర్తుంచుకోమని వాళ్ళు బంగారు లేడి అన్నారు. కాకపోతే మళ్ళా నీవు మర్చిపోతావు. మళ్ళా స్థూల జగత్తులోకి వచ్చేస్తావు. ఋషులకి తెలుసు-మన ఆలోచనా విధానంలో ఉండేటటువంటి లోటు. ఎప్పుడైతే బంగారు లేడి అన్నారో- నువ్వు ఖచ్చితంగా వాళ్ళు స్థూల జగత్తు గురించి చెప్పటం లేదు అని. ఆ మూలాధార చక్రం యొక్క జాగరణకి భరతుడు - రామతత్వం మీద నిరంతరము దృష్టి, వైఖరీ వాక్కుని ఒదిలేసి, మధ్యమా పశ్యంతి పరా వాక్కుల మీద ఆధిపత్యం సంపాదించడానికి ప్రయత్నంచేస్తే, సూక్ష్మ శరీరంలో ఉన్నటువంటి మూలాధార చక్రం యొక్క జాగరణ జరుగుతుందని చెప్పా. ఇప్పుడు కారణ జగత్తులో మూలాధార చక్ర జాగరణ ఏవిధంగా జరుగుతుందో చూద్దాం. ఎన్నో అక్షరం అవుతుందది? పదిహేడవ అక్షరం అవుతుంది.

XVII "ధర్మాత్మా రాక్షస శ్రేష్ఠః సంప్రాప్తో యం విభీషణః

లంకా శ్రేయమిదం శ్రీమాన్ ధ్రువం ప్రాప్నోత్య కంటకం". (లంకాకాండ 42/69)

రాక్షసులలో శ్రేష్ఠుడు. ఆ పదము సైంటిఫిక్‌గా ఎంత జాగ్రత్తగా వాడతారో ఋషులు. మనం పారాయణలాగ చదివేసుకుంటూ ఆ మాటల యొక్క పొందికను పోగొట్టుకుంటాం. రాక్షసులలో శ్రేష్ఠుడు అన్నాడు. రాక్షసులంటే ఏం చెప్పుకున్నాం మనం? భౌతిక సుఖాల కోసం వెంపర్లాడే వాడు. ఇంకా - మనము 'గాయత్రీ రామాయణం'లో రాక్షసుడుకి ఒకటే ఒక క్వాలిటీ ఇచ్చాడు. 'యజ్ఞఘ్నాన్' అంతే. మళ్ళీ మీరు అటూ ఇటూ వెళ్ళిపోతే ఈ సైన్సు ఎగిరిపోతుంది. 'యజ్ఞఘ్నాన్'. యజ్ఞం అంటే



ఏంటి? చక్రీయ క్రమము. ఏ చక్రీయ క్రమమైనా కావచ్చు అది. ప్రకృతిలో ఉన్నటువంటి ఏ చక్రీయ క్రమమైనా యజ్ఞమే. రాక్షసులలో శ్రేష్ఠుడు. మరి ఏం చెయ్యాలి? అందులో శ్రేష్ఠుడు. అంటే - యజ్ఞాలను నాశనం చేయటంలో వాడు శ్రేష్ఠుడై ఉండాలి. "రాక్షస శ్రేష్ఠ". మనం ఏ పదానికి ఏ అర్థం ఇచ్చుకున్నామో ఆ అర్థం దాటి వెళ్ళక్కర్లే. మన సొంత తెలివితేటలు ఉపయోగించవలసిన పనిలేదు, అసలు ఏ గురువు దగ్గంకి వెళ్ళక్కర్లేదు. ఎవర్నీ అడగక్కరేదు. "రాక్షస శ్రేష్ఠః".

'ధర్మాత్మా' ఇక్కడ కొంపమునిగింది.రాక్షస శ్రేష్ఠుడు అంటే ఎవరు? యజ్ఞాలని నాశనం చేసేవాడు. మరి యజ్ఞాలను నాశనం చేసేవాడు ధర్మాత్ముడు ఎలా అవుతాడు? అవలేడు కదా! అసంభవం కదా! నీకు అనుమానం వస్తుందేమో! ఎలా అవుతాడని? 'విభీషణః' అనే అక్షరం పాజిటివ్‌గాను వాడతాం, నెగెటివ్‌గాను వాడతాం. కృతి - వికృతి. అంటే కృతికి వ్యతిరేకం. జయము - విజయము, పాజిటివ్‌గా వాడాము. కృ - విజయము, అంటే పాజిటివ్‌గా వాడాము. అందుచేత రెండు రకాలుగాను వాడొచ్చు. 'భీషణః'. భీషణః అంటే - భయంకరంగా ఉండేవాడు. విభీషణః - మీ ఇష్టం. రాక్షస శ్రేష్ఠుడు అన్నపుడు ఆ 'వి'ని భీషణంలో గొప్పవాడు అని అన్నా. లేకపోతే 'భీషణంగా' పనిచేయడు. విభీషణుని స్వభావము (Character) ఏంటి? భీషణం లేదుకదా! సాధుత్వం ఉంది కదా! అందుచేత రాక్షస గుణాలలో పూర్వజన్మ పురాకృత ప్రారబ్ధవశాత్తు వాడు పుట్టినా, ధర్మము మీద కనుక వాడికి ఆపేక్ష ఉంటే, వాడు ఖచ్చితంగా అతి త్వరలో ధర్మాత్మ అయిపోతాడు. అందుకే భగవద్గీతలో కూడా, ఇలాంటి పదమే వాడతాడు. 'క్షిప్రం భవతి ధర్మాత్మా' - చాలా తొందరగా అతను ధర్మాత్మ అవుతాడు. 'సుదురాచారో' - దురాచారి అంటే? - దురాచారులలో 'సు' దురాచారి. అందులో ఎక్స్‌పర్ట్ అన్నమాట. దురాచారం చేయటంలో కూడా, మామూలు దురాచారి కాడు వాడు, ఎక్స్‌పర్ట్ దురాచారి వాడు. వాడు కూడా 'సు' దురాచారి అయినప్పటికీ కూడా, వాడు ఈ విధమైన భావన ఉంచుకున్నాడు కనుక ఏ విధమైనటువంటి భావన? రాముడి మీద, భరతుడు, ఆ నిరంతర దృష్టి ఉండి - మధ్యమ, పశ్యంతి, పరా వాక్కమీద ఆధిపత్యం సంపాదించడానికి అక్కడ మూలాధార చక్రంలో ప్రయత్నము చేస్తే. నేను మీతో ఏం చెప్పాను? ఒక స్థితిలో, పాపము లేదు పుణ్యాము లేదు. సుఖము లేదు దుఃఖము లేదు. ఎందుచేత? వాడు ఏం చేస్తూ ఉంటాడు? చూస్తూ ఉంటాడు.

సినిమా తెరమీద నిప్పు అంటుకు పోయింది. నిజంగా కాదు. సినిమా సీన్‌లో. లేకపోతే ఆ సినిమాలో వర్షం కురిసేస్తోంది. విలన్, హీరో కొట్టేసుకుంటున్నారు. తెరకి ఏమౌతుంది? ఏమీ అవదు కదా! అంటే తెర ఏమైంది? 'ధర్మాత్మా' - అంటే తన స్థితిలో, తన ధర్మంలో నిరంతరంగా ఉంది. పశ్యంతి స్థితిలో, కేవలము గమనిస్తూ ఉంటే, 'రాక్షస శ్రేష్ఠః'. బ్రేక్ అయింది యజ్ఞవిధానం. వీడేమో చేయడు. ఎందుచేత? కారణజగత్తులో ఉన్నాడు. అర్థమైంది కదా! కాని 'విభీషణ స్థితి', రావణ స్థితి కాదు అది. విభీషణుని వలె. ధర్మాత్మే ఉన్నాడు. వాడే ఈ లంకానగరంలో శత్రుహీనుడైనటువంటి రాజ్యాన్ని పరిపాలించగలడు. పొందుతాడు. శత్రుహీనము అంటే ఏంటన్నమాట? మిగతా రాక్షసులు. రావణాసురుడిని చంపేసాక, రాముడు రాజ్యాన్ని ఎవరికిస్తాడు? విభీషణుడికి. 'శ్లోకం' చెప్పేటటువంటి మార్గం ఏంటి? ద్రష్టగా. **ఏమీ చేయకండి. ప్రతీ దానిని గమనిస్తూ ఉండడం.** మళ్ళా ఎక్కడకి వెళ్ళాం? ప్రకృతిలో జీవించు. ప్రకృతి నీకు ఏమి ఇచ్చినా, ఎలా చేసినా కూడా, నువ్వు ఏమీ దానికి చెదరకు. చలించావంటే ఆ స్థితిలో లేవు. ప్రాక్టీసు చేయి.

XVIII **యో వజ్రపాతా నగ్ని సన్నిపాతాన్న చుక్షభం నాపి చచాల రాజా**

**రాజా సరామణాభిహతో భృశార్తశ్చచాల చాపంచ ముమోచవీరః (లంకాకాండ 59/39)**

ఏ రావణాసురుడైతే, 'వజ్రపాతము', అగ్ని యొక్క ప్రహారవల్ల కూడా చలించలేదో యుద్ధంలో, అనేక రకాలైనటువంటి పరిస్థితులను ఎదుర్కొని ఉంటాడు కదా! రావణాసురుడు. కాని ఎప్పుడు ఏవిధంగా ఎదుర్కొన్నాకూడా, అలానిలబడేవాడు మేరు పర్వతంలాగ. చలించేవాడు కాదు. అలాంటి రావణాసురుడు, రాముడి యొక్క బాణాలు తగుల్తూ ఉంటే చాలా బాధపడి, బాణాలు అర్జున విషాద స్థితి. సాధన చెయ్యాలి. ఉపాసనా విధానాలు నేర్చుకోవాలి. లోపల కోరిక ఉంది. కాని బాహ్య పరిస్థితి అనుకూలించటం లేదు. చాలామంది చెప్పేది ఇదే. దానికి ఇక్కడ జవాబు ఏంటంటున్నాడు అంటే - మూలాధార చక్రజాగరణ దాని ముందు చెప్పేదేంటంటే - నువ్వు ఎక్కడ ఉంటే అక్కడ ద్రష్టగా ఉండు. పరిస్థితి అనుకూలించటం లేదు అనే మాట వచ్చింది అంటే అర్థం ఏంటి? చెప్పింది అర్థం కాలేదు. ఇంక పరిస్థితి అనుకూలించడం ఏంటి అక్కడ? నువ్వు ఎక్కడ ఉన్నావో అక్కడ చూస్తూ ఉండు అన్నాము - ద్రష్టగా. ఇంక ఆ పరిస్థితితో నీకు సంబంధం ఏంటి? కదా! కాని **పరిస్థితితో సంబంధం పెట్టుకుంటే ఏమౌతుంది** ఆ పరిస్థితి నీకు? బాధకలగచేస్తుంది. బాణము -



**పరిస్థితులు అనేటటువంటి బాణాలు.** ఎప్పుడైతే నువ్వు ద్రష్టా స్థితిలో, కారణ జగత్తు స్థితిలో ఉండకుండా, కొంచెం క్రిందకు జారావో, ఆ బాణాలు ఏం చేస్తాయి నిన్ను? ఆ పరిస్థితులు బాధ కలుగచేస్తాయి. కాని ఆ బాధకూడా మంచిదే. ఎందుచేత? నేను, ద్రష్టా స్థితిలో లేను అనే విచారం కలుగచేస్తుంది. కాకపోతే ఆ 'బాధ' బాధలాగ బాధపడకండి. ఆ బాధ గురించి పట్టించుకోకండి. నేను దిగజారిపోయానే. ఈ పరిస్థితి నాకు ఎందుకు బాధ కల్గించింది? కాని, ఎన్నిసార్లు మనం, ఆ బాధ అనే పదం వాడతాంతప్ప దాని 'రివర్స్' కూడా గుర్తుంచుకోండి. ఆనందం వచ్చిన మీకు బాణం తగిలినట్టే. మీరు ఆనందించేసారనుకోండి లోపల మీకు తెలుస్తుంది కదా! మీరు ఆనందించారనుకోండి. ఏదైనా ఒక పరిస్థితిలో- మళ్ళా దెబ్బతిన్నారే. ద్రష్టకి **ఆనందం ఉండదు. బాధ ఉండదు.** ఆధీరత్వం తెచ్చుకోవాలి మీరు. రావణాసురుడు- నిజంగా కష్టాలు వచ్చినపుడు, నిజంగా దేవతలతో యుద్ధం చేయవలసి వచ్చినపుడు, తనకంటే చాలా ప్రబలమైనటువంటి శత్రువులతో వచ్చినపుడు కూడా చాలా దెబ్బలు తిన్నాడు కాని- మామూలు తపస్వికాదు కదా- చలించలేదు.

నిరంతరం నేను చెప్తూ ఉంటాను కదా! **దేవతలకి కూడా మానవ శరీరం కావాలి. మానవ శరీరం లేకపోతే మీరు, అసలు ఆ జీవన్ముక్త స్థితికి వెళ్ళలేరు.** అసంభవం అది ప్రకృతిలో. ప్రకృతి యొక్క నియమం అలా ఏర్పడింది. అందుచేత మామూలు పరిస్థితుల నుంచి రావణాసురుడు 'ఫేస్' చేసి నటువంటి, రావణాసురుడు చేసినటువంటి యుద్ధాలు, వాటన్ని స్థితులలో కూడా- మీరు ద్రష్టగానే ఉండాలి. అన్నం తింటున్నప్పుడు ద్రష్టగానే ఉండాలి. యుద్ధం చేస్తున్నప్పుడు ద్రష్టగానే ఉండాలి. మనం ఏమనుకుంటాం? యుద్ధం చేస్తున్నప్పుడు మాత్రమే ద్రష్టా స్థితి గుర్తుకొస్తుంది బాధ ఎక్కువయ్యింది కనుక. చిన్న - చిన్న పనులలో అసలు ద్రష్టా స్థితి ఉండదు. ఆ ద్రష్టా స్థితిని ఎప్పుడు మనం గుర్తుంచుకుంటాము అంటే, రాముడి యొక్క బాణాలు మీకు తగుల్తే. రాముడి యొక్క బాణాలు మీకు తగలటం అంటే? నేను చెప్పాను. ఈ స్థితి - సహస్రార స్థితి కదా! రాముడంటే సహస్రార స్థితి. దానికంటె కిందనున్నటువంటి స్థితి ఏంటి? 'ఆజ్ఞ' చక్రం స్థితి. మీ ప్రయత్నం వల్ల రాదు. అది కలపాలి ఆత్మజ్ఞానము. అందుకే పాల్ బ్రంటన్ రమణ మహర్షిమీద, రమణ మహర్షిని ప్రపంచానికి అందచేసి - ఫార్ములాని మార్చేసాడు. రమణ మహర్షి ఇచ్చిన ఫార్ములా ఏంటి? who am I ?

నేనెవర్ని? నువ్వు మననం చేసుకో అన్నాడు. Who am I లాభం లేదు. What am I అన్నాడు. పాల్ బ్రంటన్ - రమణ మహర్షికంటే చాలా ముందుకు వెళ్ళాడు. ఆ ప్రశ్నను మార్చటంలో. కాని మనకిప్పుడు అది ముఖ్యం కాదు. ముఖ్యం ఏంటి? సాధకుడు సాధన చేస్తున్నాడు. ద్రష్టా స్థితికోసం ప్రయత్నం చేస్తున్నాడు. మధ్య మధ్యలో, ద్రష్టా స్థితి నుంచి జారిపోతూ ఉంటాడు. అపుడు రాముడి నుంచి ఒక బాణం వస్తుంది. మీరేం చేయరు అది. రాముడి నుంచి ఒక బాణం వస్తుంది. పాల్ బ్రంటన్, తన పుస్తకాల్లో ఏం రాస్తాడంటే - "నేను ఇన్ని పుస్తకాలు వ్రాసాను. దీనిని బట్టి కళ్ళు మూసుకుని, నేనెవర్ని? నేనెవర్ని? అని నిరంతరం ధ్యానం చేసుకుంటూ ఉంటే' ', చాలా పుస్తకాలు వ్రాసాడు. అందులో అద్భుతమైనటువంటి రెండు పుస్తకాలు ఉన్నాయి. రెండూ Companion Volumes, Part I, Part II లాగ. ఒకటి The hidden teaching behind yoga. యోగా వెనకాల ఉన్నటువంటి రహస్యం నియమాలు - రెండవది "The wisdom of the overself." సమాధి స్థితిలో ఉన్నటువంటి ఆత్మయొక్క జ్ఞానము. ఆ రెండు పుస్తకాలు వ్రాస్తూ, ఆ పుస్తకాల యొక్క (introduction) పరిచయంలో, "ఈ పుస్తకాలు నేను వ్రాసాను, ఇది ఎవరూ చదువుతారని నేననుకోవటం లేదు". ఎందుచేత అనుకోవటం లేదు? చదివినా అర్థం కాదు కనుక. ఆ మాట వ్రాయలేదు. నేను చెప్తున్నాను. అతడు ఏం రాశాడు అంటే - "ఇది ఎవరూ చదవరు. కాని, కాల చక్రగమనంలో, గాలి వాటానికి, ఇందులోని కొన్ని కాగితాలు, ఎగురుతూ, కిటికీ ద్వారా ప్రవేశించి, ఎవరి టేబుల్ మీదైనా కొన్ని క్షణాలు ఈ కాగితాలు, అలా పడితే, మళ్ళా ఎగిరిపోతాయి గాలివాటానికి, నాకు చాలు" అన్నాడు. రామబాణాలు అలానే వస్తాయి. ఎప్పుడూ మీరు ఊహించనపుడు, మీరు గమనించనపుడు- ఠకామని వస్తుంది. "ఏంటి నేను ఇలా జీవిస్తున్నాను?" మళ్ళా మర్చిపోతాం. రామబాణం తగిలినపుడు మాత్రమే చాలా బాధగా ఉంటుంది. ఎందుకసలు? ఏం చేస్తున్నాం? ఎందుకీ గందరగోళం అంతా? ఏంటి ఈ పిచ్చిపన్లు అంతా? ఎన్ని సార్లు చెప్పినా మనం ఎందుకు బైట పడలేకపోతున్నాం? బైటపడలేక పోవడానికి కారణంఏంటి? రాక్షస శ్రేష్ఠులం కనుక. యజ్ఞాలను మనం సంహరిస్తున్నాము కనుక. కాని రాక్షసులవలె సంహరించటం లేదు మనం. సాధకులమే. కాని ప్రకృతికి లొంగిపోయి సంహరిస్తున్నాము. 'ధర్మాత్మా' కాని, ధర్మం మీదే కనుక



**మనసు ఉంటే, 'విభీషణత్వం' - క్రూరత్వం లేకుండా, సాత్వికత మనలో తెచ్చుకుంటే ఎప్పుడో అప్పుడు ఈ లంకానగరం, ఈ శరీరంలో ఉన్నటువంటి షట్చక్రాలు, ఈ శరీరాన్ని అవరించినటువంటి పంచకోశాల యొక్క రాజ్యము నాదే అవుతుంది.** అంతా బాగానే ఉంది. మళ్ళా మర్చిపోతాం. మళ్ళా రాముడి యొక్క బాణం తగుల్తోంది నీకు. యుగ యుగాల తర్వాత కోట్ల కోట్ల సంవత్సరాల తర్వాతకదా తగిలింది. రావణాసురుడు ఎన్ని వేల కోట్ల సంవత్సరాలు జీవించాక రామబాణం తగిలింది? అంటే మాకు చాలా టైముంది మాష్టారూ. నాకు 40 ఏళ్ళే కదా! 60 ఏళ్ళే కదా!" ఈ 40 ఏళ్ళా నువ్వు లెక్కచూసుకోవలసింది? ఎప్పటి నుంచి మానవజన్మ ఎత్తావో ఎన్నివేల సంవత్సరాలు వెళ్ళిపోయాయో. రామబాణం తగుల్తూ ఉంటే మీరు లొంగిపొండి ఆ బాధకి. నేను సాధకుడిని కాలేకపోతున్నానే, సాధకతలో నిలబడలేకపోతున్నానే, అనే - సాధన అనేటటువంటి రామబాణాలు మిమ్మల్ని 'ఆహతం' చేయగల్గితే, మిమ్మల్ని బాధపెట్టగల్గితే చాలు. ఆ బాధ మనని లాక్కెళ్ళిపోతుంది. **యోగ విద్యాప్రవేశంలో విషాదమే ముఖ్యం.** అందుకే భగవద్గీతలో కూడా, మొదటి మెట్టు యోగ సాధనకి 'అర్జున విషాద యోగము'. మీకు ఆ బాధ, విషాదము - అది రాలేదే అనే తపన ఉంటే తప్ప అసలు వెళ్ళలేం మనం. కాని ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి. నేను ఎన్నిరకాలుగా చెప్పటానికి ప్రయత్నం చేసినా, ఈ చివరి ఎనిమిది శ్లోకాలు గందరగోళమే. అవి కారణ జగత్తుకి సంబంధించినవి. మీరు ద్రష్టా స్థితిలో ఉండి కర్తగా వ్యవహరించగల్గాలి. కొంచెం కష్టం. ద్రష్ట అంటే ఏంటి? చూస్తూ ఉండమని కదా! చూస్తూ ఉన్నపుడు ఎలా చేయగల్గుతారు? **రెండు పనులు ఎలా చేస్తారు?** ఆ రెండు పనులు ఎలా చేయాలో కృష్ణుడు చూపించాడు. రథ సారథిగా ఉన్నాడు. అంటే పనిచేస్తున్నాడా? లేదా? రథసారథిగా మాత్రమే లేదు. అవసరం వచ్చినపుడు ఉచిత సలహాలు చాలా ఇచ్చాడు. ఆ సలహాలకి కావలసినటువంటి సహాయము చేసాడు మళ్ళా. ఆ ఉచిత సలహా పాటించడానికి సాధకుడు అవస్థపడుతుంటే, చక్రాన్ని అడ్డువేసో, దాన్నడ్డువేసో ఏదో విధంగా, అయినా ద్రష్టగానే ఉన్నాడు. ఆస్థితిలో ఉండి చేయవలసినటువంటి సాధనలు ఇవి. అందుచేత కొంచెం గందరగోళంగా ఉన్నా, ముందు ఆ స్థితికి వెళ్ళిపోతే ద్రష్టా స్థితికి- మిగతా వన్నీ దానంతటవే వస్తాయి. తరువాత.

XIX యస్య వక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః
తం మన్యే రాఘవం వీరం నారాయణ మపాతకమ్.

ఎవరి పరాక్రమం వల్ల రాక్షసుల యొక్క మృత్యువైనదో, ఆ నిష్కల్మషమైన, వీరుడైనటువంటి రాముడు ధన్యుడు. **సాధనా స్థితిలో** - ఎన్నో రకాలుగా చెప్పుకుంటున్నాం మనం. కుండలినీ జాగరణ అంటున్నాం - స్థూల శరీరంలో కుండలినీ జాగరణ అంటున్నాం, సూక్ష్మ శరీరంలో కుండలినీ జాగరణ అంటున్నాం, కారణ శరీరంలో కుండలినీ జాగరణ అంటున్నాం. ఐదుకోశాలు అంటున్నాం. ఇలా ఎన్నెన్నో మాట్లాడుకుంటున్నాం మనం. కాని సాధనలన్నింటి యొక్క లక్ష్యం ఏంటి? రాక్షసులని చంపటమే. మనం ఒకొక్క సాధన చేసుకుని, ఒకొక్క విధానంలో. ఏదో విధానంలో రాక్షసుడు చనిపోతాడు. చనిపోతే ఏమని పిస్తుంది? "నేను చంపాను." నువ్వు చంపలేదు. ఎక్కడ నీలో ఉన్నటువంటి ఏ దుర్గుణమైనా, సాధకునకు అడ్డొచ్చేటటువంటి రాక్షసగుణం ఏదైనా చంపబడితే-అది కేవలము సహస్రారం నుంచి వచ్చే రాముడి యొక్క కిరణం వల్ల కానీ, నా వల్లకాదు అనేది మీకు అనుభూతిలోకి వస్తుంది. ఇక్కడ మాటలు చెప్తున్నాం మనం! ఆ మాటలు అవసరమే. దీని ద్వారా అక్కడకి వెళ్తాం. కాని ఈ మాటలు మాట్లాడుతున్నప్పుడు,( చాలాసార్లు నేను గమనిస్తా.) హృదయం లోంచి ఆ మాటలు రావు చాలామందికి. అదొక యాక్షన్ అయిపోయింది. మనం ఆ స్థితికి దిగజారొద్దు. నిజంగా మనం ఫీల్ అవుదాం. ఏమని ఫీల్ అవుదాం? "ఎవరి పరాక్రమం వల్ల అవుతే- రాక్షసుల యొక్క మృతి సంభవించినదో, దాని కంతటికీ ఏకైక కారణము సహస్రారంలోంచి వెదజల్లబడుచున్న ఆత్మయొక్క, ఆత్మారాముని యొక్క కిరణాలు. అవి చంపుతాయి. **మీకేమనిపిస్తుంది? నేను చంపానని.**

నాకు చాలా స్పందన కల్గించినటువంటి ఒక ఉదాహరణ ఉంది. హరిద్వార్‌లో కాంప్‌లో మాట్లాడుతూ గురువుగారన్నారొక సారి "మైక్"అనుకుంటుందిట. "ఇంతమంది నామాటలు వింటున్నారని"- కాని మైకు వెకాతల ఉన్నటువంటి గొంతుక ఆగిపోతే ఈ మైకుని ఎవరూ పట్టించుకోరు. పక్కకి తీసి పడేస్తారు. సాధకుడు కూడా నేను సాధన చేసాను నావల్ల ఇదంతా జరుగుతోంది. **సాధన చేయడానికి కావలసినటువంటి శక్తి ఆ రాముడు ఇవ్వకపోతే సాధన మీరు చెయ్యలేరు.** నిజంగా మీరు చేయగల్గితే చేయండి. చిన్న చిన్న విషయాలు. ఒక టైమ్ టేబుల్ వేసుకుని నిర్ణీతకాలం అందులో ఇంకాస్త



కన్సెషన్సు ఇచ్చాను నేను. ఏ రోజు టైమ్ టేబుల్ ఆ రోజు వేసుకోండి అన్నాం. ఆఖరికి ఏం చెప్పాను నేను? ఈ వేళ ప్రొద్దున 10 గం॥ నుంచి సాయంత్రం 4 గం॥ వరకు పడుకునే ఉంటాను. నిద్రపోతానంటం లేదు. నిద్రమీ చేతుల్లో లేదు పడుకునే ఉంటాను నేను. ఇంక మంచం దిగను. చేయండి చూస్తా. అలాంటి టైమ్ టేబుల్ కూడా మనం వేసుకోలేకపోతున్నాం. ఎందుచేత? ఇంకా ఆ ఆత్మారాముని యొక్క శక్తి మనమీదకి రావటం లేదు. సింపులే అనిపిస్తుంది. ఏముంది? మీ ఇష్టం వచ్చినట్లు జీవించమన్నాను నేను. కాగితం మీద పెట్టుకోండి. ఈ వేళ ప్రొద్దున 9 గం॥కు ఇంట్లోంచి బయలదేరుతే. ఇంక సినిమా హాళ్లచుట్టూ తిరుగుతే. అన్ని సినిమాలు ఖాళీ అయిపోయాక చూడటం ఇంటికి వస్తా. చేసాను నేను ఇదంతా కూడా, నార్త్ ఇండియాలో షోలు 9 to 12, 2 to 5, 6 to 9, 9 to 12. చాలాసార్లు టైమ్ టేబుల్ అలా వేసుకుని, 5 షోలు చూడటానికి ప్రయత్నం చేస్తే ఏదోఒక షోకి టికెట్ దొరికేది కాదు. అక్కడ కూడా వాడు ఒప్పుకోఅలి. కాని వేస్కొని చేయండి. మీకు తెలియాలి ఎలా చెప్పగల్గాను? నేను అప్పుడు కూడా చేసాను కనుక. అచరణ. ఒక కాగితంపై 'నేను ఈ వేళ ఇలా జీవిస్తాను'. మిమ్మల్ని సాధన చేయమని నేనటంలేదే? ఇలా చేస్తాను. అది ముందు కావాలి. ఆ కాలంమీద మీకు కంట్రోల్. దాన్ని ట్రై చేసుకోవడానికి ఇక్కడ చెప్తున్నాడు. నువ్వు ఏమీ చేయటంలేదు. అది మీకు ఇక్కడే అర్థమయిపోయిందిగా. నిజంగా రాముడి యొక్క బాణమే మీకు తగిల్తే ఇది చేయగల్గుతారు మీరు. అందుచేత రామ బాణానికి అడ్డులేదు. ప్రపంచంలో ప్రకృతిలో, ఆధ్యాత్మిక జగత్తులో, దేనికీ ఎదురు లేనిదేమిటి? రామబాణమే. తీసాడంటే అంతే! పడాల్సిందే ఎక్కడో అక్కడ. ఆ స్థాయి యొక్క బాణాన్ని, కారణ జగత్తులో ఉన్న అజ్ఞానాన్ని ఈ శ్లోకం చెప్తోంది.

XIX యస్య విక్రమ మా సాద్యరాక్షసా నిధనంగతాః
తం మన్యేరాఘవం వీరం నారాయణమపాతకమ్.

ఎవరి పరాక్రమంతో మనలో ఉన్నటువంటి రాక్షసులు-ఆలస్యము, ప్రమాదము, ఇంకా జాగ్రత్తగా అర్థం చేసుకుంటే-**అరుచక్రాలకి సంబంధించిన ఆరు రాక్షసీ గుణాలు ఉన్నాయి. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు.**ఇవి, అసలైన రాక్షసులు., మీరు ఎవరినైతే వధించాలో అవి. హిరణ్యకశిపుడుతో అంటాడు ప్రహ్లాదుడు, -

నువ్వేదో మూడు లోకాలను జయించేసానంటావు. నీమీద నీకు ఆధిపత్యం లేదు. నీ షట్చక్రాల మీద నీకు ఆధిపత్యం లేదు. లాభం లేదం"టాడు. ఈ శ్లోకం యొక్క అంతరార్థము మీరు అలా మననం చేసుకుంటూ వెడితే-దీని మీద కూడ ధ్యానాలుచేయొచ్చు. గాయత్రీ రామాయణంలో ఉన్నటువంటి ఒకొక్క శ్లోకం ఎప్పుడైనా వీలు దొరికితే చేసుకుంటూ ఉండండి. కాని ఆ మానసిక స్థితి మాత్రం ఇక్కడ తెచ్చుకోండి. "నా వల్ల ఏమీ జరగటం లేదు. ప్రకృతి వల్ల జరుగుతోంది". రైలులో విజయవాడ నుంచి గుంటూరుకి ఎంత సేపట్లో వస్తాం. Maximum ఒకగంట. కాని ఒక రోజు ప్రొద్దున 6 గం॥ కి బయలుదేరాం. రాత్రి 8గం॥ అయింది. ఇంకా మధ్యలో ఉన్నాం. strike బంద్. అందుచేత అఖరికి విజయవాడ నుంచి గుంటూరు కూడ మీ ఇష్టం వచ్చినపుడు రాలేదు. వస్తే మాత్రం మీ ప్రతాపం అనుకుంటారు. మీ ప్రతాపం కాదు అది. రాముడు ఒప్పుకున్నాడు. అంటే ప్రకృతి ఒప్పుకుంది. అది గమనించుకోవాలి. అర్థం చేసుకోవాలి. **ఎక్కడ ప్రకృతి ఒప్పుకుందో, ఎక్కడ ఒప్పుకోలేదో,దానినే మనం Nature is always right** అన్నాం. ప్రకృతి మధ్యలో మార్చేస్తే చాలా confuse అయిపోయి మాస్టారుకి చాలా కోపం వచ్చేసింది. తవ్వించమన్నారు. మేము టైముకి తవ్వించలేదు కాబోలు. అందుకు మూసేయమన్నారు. త్రవ్వమంది ప్రకృతి. తవ్వాము. మూసేయమంది, మూసేసాము. ఎందుకు వద్దందో, ఎందుకు త్రవ్వమందో మనకెందుకట? ఆ మానసిక స్థితి. తరువాత

**XX నతేదదృశిరే రామం దహన్తమపి వాహినీమ్**

**మోహితాః పరమాస్త్రేణ గంధర్వేణ మహాత్మనః (లంకాకాండ 94/26)**

**గంధర్వము అనేది ఒక సాధనాస్థితి.** తపస్సు చేస్తూ ఉండగా ఒక గాంధర్వ స్థితి వస్తుంది మనకి- మంత్రము యొక్క నాదమును ఉపయోగించుకునే స్థితి. అంతేకాకుండా ప్రకృతిలో కొన్ని విశేషమైనటువంటి శబ్దాలు ఉన్నాయి. దీన్ని మీరు మనసులో పెట్టుకోండి. గమనించుకోండి ఎప్పుడైనా మీరు. దాన్ని బీజాక్షరాలు అంటాం. ప్రపంచంలో ఐదు తత్వాలకి సంబంధించినటువంటి, విశేషమైనటువంటి శబ్దాలు ఉన్నాయి. ఆ శబ్దాలను నేర్చుకుని, అర్థంచేసుకుని, ప్రాక్టీసు చేసుకుని ఉపయోగించుకుంటే ముందు ఆ శబ్దాలు ఏంటో తెలియాలి, దాని తర్వాత అభ్యాసం ఉండాలి. అభ్యాసం ఉన్నాక ఎప్పుడు ఉపయోగించుకోవాలి ఎప్పుడు



ఉపయోగించుకోకూడదో కూడ తెలియాలి. తెలుస్తే ప్రకృతిలో ఉన్నటువంటి ఏ శక్తినైనా మీరు మార్చేయచ్చు. వర్షం కురుస్తోంది. మీకా శబ్దం తెలిస్తే వర్షం ఆపేయవచ్చు. మనకి తెలియాలా? ద్రష్టా స్థితిలో ఉంటే మనకి తెలియాల్సిన పనిలే, చేసేదేదో గురువే చేసుకుంటాడు. మన అనుభవం కదా ఈ 18 ఏళ్ళల్లో. ఎప్పుడైనా,ఎలాంటి పరిస్థితుల్లోనైనా, వర్షంవల్లకాని, ప్రాకృతికమైనటువంటి శక్తుల వల్ల గాని కార్యక్రమాలు ఆగాయా? ఎప్పుడైనా, ఎక్కడైనా? ఆగుతాయని భయం మాత్రం చాల సార్లు వేసింది. ఒకసారి కాదు చాలసార్లు. దానికి కారణం **గాయత్రీ మంత్రంలో, మనకి తెలీకుండానే, ప్రకృతి శక్తులను వశం చేసేటటువంటి కొన్ని శబ్ద సమూహాలు ఉన్నాయి.** మీకు తెలియదు. తెలియాల్సిన అవసరం లేదు. మీకు ఉంటేచాలు అది. **దాన్ని గంధర్వాస్త్రం అంటాం.** ఇక్కడ ఆ అస్త్రాన్ని ఉపయోగించాడుట రాముడు. అందుకని చెప్పింది ఇది. అందుచేత గంధర్వాస్త్ర ప్రయోగంలో కూడ మీరు నిష్ణాతులే. అందుచే మీరు గాయత్రీ సాధకులని చెప్పుకోకండి. ఇప్పట్నుంచి గంధర్వాస్త్ర ప్రయోగాన్ని నేర్చుకుంటున్నామని చెప్పారనుకోండి, గాభరా పడతారు మనుష్యులు. ఏంటి అని అడుగుతారు. అది మాత్రం చెప్పకండి. చెప్తే, ఇంతేనా? అంటారు. గంధర్వాస్త్ర ప్రయోగం ఎలా చేసాడుట? 'మహాత్మారాముడు' విశేషణాలున్నాయే, సైన్సులో చాల ముఖ్యం అది. రాముడే. ఆ రాముడే అనేక రూపాలు ధరిస్తూ ఉంటాడు. స్థూల శరీరంలో ఒకలాగ ప్రవర్తిస్తాం. మనయొక్క సూక్ష్మ శరీరంలోనే ఇంకొకలాగ ప్రవర్తిస్తాం. మనయొక్క కారణ శరీరంలోనే ఇంకోలా ప్రవేశిస్తాం. 'మహాత్మా' రాముడు-అంటే ఆత్మతత్వం ఏ స్థాయితో ఉంది. మహః స్థాయిలో. భూః, భువః, స్వః దాటాక వచ్చే స్థితి మహాత్మా స్థితి. ఆ స్థితిలో మాత్రమే మీరు ఈ గంధర్వాస్త్రాన్ని ప్రయోగించగలరు. అది కండిషన్ చెప్తున్నాడు సాధనలో. మహాత్మా రాముడు దివ్య గంధర్వాస్త్ర ప్రయోగం ద్వార రాక్షసులను మోహితులను చేసాడు. స్వః స్థితి దాటాక మృత్యువు ఉండదు. అందుకని అక్కడ వాడిన పదం ఏంటి? మోహితుని చేశాడు. అది మనం చాల జాగ్రత్తగా గమనించి, ఆ శాస్త్ర సంబంధమైన అంశము (Scientific aspects) మన జీవిత విధానాన్ని మార్చుకోవలసి వస్తుంది.

మహాత్మారాముడు గంధర్వాస్త్ర ప్రయోగం చేసి రాక్షసుల్ని మోహితుల్ని చేసాడు. అందువల్ల ఆ రాక్షసులు, రాముడుని గుర్తించ లేదు. మనం కూడ గంధర్వాస్త్ర

బాధాతులమే, రాక్షసులే కాదు. ఎందుచేత? నీకు కూడ రాముడు కనిపించటం లేదు. ప్రకృతి శక్తులు కనిపిస్తున్నాయి. మీరు రామాయణంలోకి వెళ్ళిపోకండి. ఇది గాయత్రీ రామాయణం. రామాయణం చదవటంలేదు మనం. **గాయత్రీ సాధనలో రామాయణం ఎలా ఉపయోగ పడుతుందో చూసుకుంటున్నాము.** ప్రకృతి వల్ల నేను బాధాతుడ్ని అయ్యాను అనే బాధ వచ్చింది అనుకో- గంధర్వాస్త్రమే. వర్షం కురిసింది కనుక నేను క్లాసుకి రాలేకపోయాను గంధర్వాస్త్ర ప్రయోగమే. నేను ఎప్పుడూ చెప్తాను-భయంకరమైన వర్షం కురుస్తోంది. అయితే ఏంటట? "యజ్ఞం ఎలా చేస్తాం మాస్టారు?" మానసికయజ్ఞం చేస్తాము. వర్షం మనని ఆపకూడదు, అప్పుడేమయింది? గంధర్వాస్త్ర ప్రయోగం నుంచి మీరు ముక్తు లయ్యారు. ఆ మోహంనుంచి బైట పడ్డారు. ఆ విధానాన్నే ఉపయోగించుకోండి జీవితంలో. దాన్నే మళ్ళా మనము Nature is always right అని చెప్పాం. అందుకే నేను జూలై నుంచి మొత్తుకుంటున్నది- ఈ మూడు ఫార్ములాలు మీకు అర్థమైపోతే, యోగ సాధన యొక్క మూడు ఆధారాలు మీరు పట్టేసుకున్నట్టే. **ప్రకృతి ఎక్కడ ఉంచిందో అది కరెక్టే.** మౌనంగా ఉండటం. ఆ మౌనంలోంచి ఆ పరిస్థితిని గురువుగా స్వీకరించడం. గంధర్వ ప్రయోగం. గంధర్వాస్త్రం నుంచి మీరు ముక్తులౌతారు. ముక్తులయ్యారు అని ఎలా తెలు స్తుంది? మాతాతగారు చెప్పేవారు- పురిటి నెప్పులు వచ్చాయి అని ఎలా తెలుస్తుంది? పక్క వాడు చెప్పక్కర్లే నీకు. మీరు మోహంలో లేకపోతే, బాహ్య పరిస్థితులు ఖచ్చితంగా మిమ్మల్ని బాధ పెట్టక పోతే, కబుర్లు చెప్పటం కాదు-"నన్నేమి చేయటంలేదండి అని". మంటెత్తి పోతోంది ఇక్కడ. పైకేమంటాడు, మరి ఎట్లాగ గురువాయే, వీడు బాధపడుతున్నట్లు నటిస్తే చాల కష్టాలు వస్తాయి. కాని ఆనటనా గొప్పే. చేయగలగాలికదా అంతవరకు. కాని గంధర్వాస్త్ర ప్రయోగంనుంచి, ప్రకృతి యొక్క శక్తుల వశం నుంచి మీరు బైటపడాలి అంటే- ఆ ప్రకృతి శక్తుల వెనకాతల ఉన్నటువంటి కామతత్వం, ఆత్మతత్వం అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేసుకుంటే, ఎలా చేసుకుంటాం? ఆత్మ-భూః భువః స్వః దాటి మహఃర్లోకానకి వెళ్ళండి. అందుచేత మనం మూడు వ్యాహృతుల్ని ఉపయోగిస్తాం. ఈ మూడే మనకి తెలుసు. ఈ మూడింటిలో కూడ 'భూః' ఒక్కటే తెలుసు. స్థూల జగత్తు ఒక్కటే. మిగతా సూక్ష్మ కారణ జగత్తులు తెలియవు కనుక, ఋషులు **"గాయత్రీ మంత్రాన్ని ఈ మూడు వ్యాహృతులతోనే ఉపయోగించుకోండి. ఈ మూడు వ్యాహృతుల**



**తర్వాత మహాత్ములు మీరు అయినప్పుడు ఆ నాలుగవ వ్యాహృతిని ఉపయోగించుకోవచ్చు'** ఉచ్ఛారణ ఎప్పుడూ చేసుకోవచ్చు మీరు. ఉపయోగించుకోవడం గురించి మాట్లాడుతున్నాను.

XXI ప్రణమ్య దైవతేభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ
బద్ధాంజలి పుటా చేదమువాచాగ్ని-సమీపతః (లంకాకాండ 119/3)

అప్పుడు మొట్ట మొదటసారి అగ్ని యొక్కమూడు రూపాల సాక్షాత్కారం జరుగుతుంది మీకు. శ్లోకం అర్థం చూడండి. దేవతలు, బ్రాహ్మణులకు నమస్కరించి సీత చేతులను కలిపి అంటే సమస్కరించి - అగ్ని వద్దకు వెళ్ళి ఇలా అన్నది. రామాయణంలో ఉన్న ప్రతీ శ్లోకము ఒక సంఘటనే. ప్రాక్టికల్‌గా చెప్తాడు. అగ్ని ప్రవేశం చెయబోతోంది సీత! అగ్ని ప్రవేశానికి ముందు ఇరువురి సహకారం కోరింది. దేవతలు, బ్రాహ్మణులు. బ్రాహ్మణులు అంటే గురువనుకోండి. **దేవతలంటే** ప్రకృతియొక్క శక్తులు. మొత్తం మీద ప్రకృతి యొక్క శక్తుల యొక్క రకరకాలైన ఉపయోగాలు. బ్రాహ్మణులు - రకరకాలైన గురువులున్నారు. ఈ అందరి గురువుల యొక్క విద్యని మనం తీసుకోవాలి. ఒక M.Sc.Degree తీసుకోవడానికి ఎంతమంది గురువుల సహకారం తీసుకున్నాం. చూస్కోండి. ఎలిమెంటరీ స్కూల్లో టీచర్స్, హైస్కూల్‌లో టీచర్స్, ఇంటర్మీడియట్‌లో టీచర్స్, డిగ్రీ కాలేజీలో టీచర్స్, ఇది కాకుండా ట్యూషన్ మాస్టర్స్, ఇదంతా కాకుండా - ఇలా చదవాలి అని సలహా ఇచ్చే స్నేహితులు. ఇదంతా చేసాక, మళ్ళా M.Sc. లోనో M.A. లెవెల్ లోనో వచ్చేటటువంటి టీచర్స్, ఇంకా మీరు కాస్త ముందుకి వెళ్ళే రీసెర్చికి ఏదో ఒక టీచర్ దగ్గరకి చేరుతారు. మరి అధ్యాత్మిక జగత్తులో ఒక్క గురువుతో సరిపోతుందా? సరిపోదు. స్థూల విద్య నేర్చుకోవడానికే మీకు ఇంతమంది గురువులు కావలసి వస్తే, మరి ఆధ్యాత్మికకి జగత్తులో ఒక గురువుతో సరిపోతుందా మీకు? సరిపోదు. అందుచేత బ్రాహ్మణులు, దేవతలు, గురువులకి **చేతులు కలిపి నమస్కరించటం. అంటే-"కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు నావికావు. నీవు ఎలా చెప్తే నేను అలాగ ఉపయోగించుకుంటాను".** విద్యకూడ అలాగే కదా నేర్చుకుంటాం. కాలేజికి వెళ్ళి వాళ్ళ కర్మేంద్రియాలు జ్ఞానేంద్రియాలు టీచరు చెప్పినట్టు కాక వాళ్ళకి నచ్చినట్టు ఉపయోగించుకున్నాడనుకోండి? వాడికి ఏమి విద్య వస్తుంది? అందుచేత అగ్ని ప్రవేశము, **అంటే మనోమయకోశ ప్రవేశము.**

మనోమయకోశ ప్రవేశములో సాధకుడు ఏమి నేర్చుకోవాలో అర్థం చేసుకోండి. దృశ్యం ఇలాగే కనిపిస్తుంది, ఏమీ తేడా లేదు. కాని ఈ కనిపిస్తున్నటువంటి రూపాలలో, అఖండంగా ఉన్నటువంటి ఆ మండలాకారుడిని, ఆ ఆత్మారాముడ్ని కనుక మనం దర్శనం చేసుకోగల్గితే నిష్పాపులం అవుతాం. అంతవరకు ఏమి చేసినా పాపమే. మంచి పని చేసినా మీకు పరిణామక్రమంలో ఏమి చేయాలో తెలీదుకదా! అందుచేత 'నేనేమీ పాపం చేయలేదు' అనే స్థితి మీకు రావాలి అంటే - లంకా కాలి పోయింది, మీలో ఉన్న అన్ని రకాల రాక్షసత్వాలు పోయాయి. ఆఖరికి రాక్షసత్వానికి అధిపతి అయినటువంటి రావణాసు రుడు కూడ చనిపోయాడు. ఎలా చనిపోయాడు? బాణం ఎక్కడ తగిల్తేచనిపోయాడు? నాభి, అంటే 'అగ్ని'. మణిపూరక చక్రం అగ్నే కదా! ఆ అగ్ని మొత్తం శరారాన్ని కాలుస్తుంది. సాధకుడి యొక్క శరీరంను కాలిస్తే, కాలిపోయింది రాక్షసత్వం. అందుచేత సీతాదేవి అగ్నిలోకి వెళితే కాలిపోతే రాక్షసత్వం ఉన్నట్లేగా? కాలకపోతే-సాధకుడి యొక్క టెస్ట్. సాధకుడు సమస్త దేవతా శక్తులను నేను తెలుసుకున్నాను అని అంటాడు. సమస్త గురువుల యొక్క జ్ఞానాన్ని నేను తెలుసుకున్నాను అంటాడు. కాని ఆచరణలో పెట్టరు దాన్ని తెలుసుకుంటే ఏంటి లాభం? తెలుసు. ఆ చరణలోకి వచ్చే సరికల్లా దెబ్బతింటాం. అలా దెబ్బ తినకుండా చేసే సాధన యొక్క రహస్యాలు చెపుతున్నాడు. "నువ్వు నేర్చుకున్నటువంటి జ్ఞానాన్ని, నీ దగ్గర వశీకృతమైనటువంటి దేవతాశక్తులను, నేను చేస్తున్నాను అనేటటువంటి భావన లేకుండా, ప్రకృతి యొక్క పరిణామ క్రమంలో నాద్వారా జరగవలిసిన పని జరుగుతోందేమో". మాటలతో కాదు ఇది చెప్పడం. కాని మాటలతో ఇది అనుకోక పోతే, అసలు ఆ స్థితి రాదు. అనుకోవద్దు అని నేననటం లేదు. నటన అయిపోయి, ఇంక ఎప్పుడు మాట్లాడినా అంతా అమ్మే చేస్తోంది, అనుకోండి. కాని అది గ్రహించండి. నిజంగా అమ్మే చేస్తోంది అంతా, అన్నపుడు మీకు ఆవేదనరాదు బాధరాదు. కాని అంతా అమ్మే చేస్తోంది అనుకుంటూ, "నేను ఇలా బాధపడ్డాను, నేను అలా బాధ పడ్డాను" అని చెప్తారు అనుకోండి. వింటానికి ఎంత బాగున్నా-అంతా అమ్మే చేసేటపుడు ఇంక చేసేదేముంది? ఇదీ రైటే, అదీ రైటే అన్న మానసిక స్థితి.

"ప్రణమ్య దైవతేభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ
బద్ధాంజలిపుటా చేదమువాచాగ్ని-సమీపతః"



సీత అగ్ని దగ్గరకి వెళ్లి ఇలా అన్నది. తరువాత-

XXII **చాలనాత్పర్వత స్యైతే గణా దేవస్య కంపితాః**
**చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్.** ఉత్తరకాండ - 13/26

పర్వతము కదిలింది. పర్వతము కదలటము వల్ల కైలాస పర్వతం మీద ఉన్నటువంటి శివగణాలు కూడ కదిలారు. శివగణాలేకాదు, పార్వతీ దేవి కూడ కదిలింది. పార్వతీ దేవి కదిలి, ఆధారం కోసం శివుడ్ని పెనవేసుకుంది. ఆత్మ పరమాత్మతో కలయిక యొక్క విశేషమైనటువంటి డైరక్ట్‌గా, అనుభూతి ఎలా ఉంటుందో చెప్పాడు. మొట్ట మొదట ఏం చెప్పాడు? ముందు పర్వతం కదలాలి. ఏ పర్వతం? మన శరీరంలో? పర్వతాలన్నీ పృధ్వీతత్వమేకదా! అందుచేత ముందు మూలాధారం కదలాలి. ఆధారం కదలాలి. బేస్ (base) మీరు కదిపితే, అన్ని గణాలు కదుల్తాయి. కాని ఎలాంటి గణాలు కదలాలి? శివగణాలు మనలో ఉన్నటువంటి మిగతావన్నీ కాలిపోయాయి. మీరు గుర్తుంచుకోండి. అగ్ని ప్రవేశం అయిపోయింది సీతది. రాక్షసులు నాశనం అయిపోయారు. పరిపూర్ణమైనటువంటి పవిత్రతతో నిలబడి ఉంటే ఇంకా మిగిలేది ఏంటి అక్కడ? **శివత్వమే.** మంగళకరమైనటువంటి గణాలే మిగుల్తాయి తప్ప,అమంగళకరమైనటువంటి గణాలు మిగలవు. అందుచేత అక్కడ వేసిన పదము ఏంటి? పర్వతము కడలడము వల్ల, శివగణములు కూడ కదిలాయి. ఆ మంచి గణాలు కూడ కదిలాయి. కదిల్నప్పుడు స్థిరత్వం కావాలి. మూలాధారం కదిలి పోయిందాయే.ఇంక ఎవడు పట్టు కుంటాడు? కింద కొమ్మ కదిలింది. అప్పుడేంచేస్తాం మనం? పై కొమ్మని పట్టుకొంటాం. నించున్నాం చెట్టుమీద. బాగా మొద్దుగా ఉందని దాని మీదకాలు పెట్టాం. కదిలింది అది. అప్పుడు మనం ఏం చేస్తాం? పై కొమ్మను పెనవేసుకుపోతాం. పార్వతి - మనలో ఉన్నటువంటి ప్రాకృతిక శక్తులు, ఈ ఐదు కూడ, ఎప్పుడైతే మనం మూలాధానాన్ని తీసేసామో, ఏ ఆధారాన్ని తీసేసాం ? ప్రకృతి ఇలా చేస్తోంది అనే ఆధారాన్ని పూర్తి గా తీనే సరికి, ఇంక ఆధారం ఎక్కడ దొరుకుతుంది పంచతత్వాలకి? - శివుడు. పరమేశ్వరుడుని పెనవేసుకుపోతుంది. **ఆ పెనవేసుకుపోయేటటువంటి ప్రక్రియనే అర్ధనారీశ్వర తత్వం** అన్నాం. ఆత్మల పరిణయమన్నాం. రకరకాల పేర్లు పెట్టుకున్నాం. కాని ప్రతి పేరుకీ అంతరార్థం ఉంది. ఉత్తినే ఆపేర్లు పెట్టలేదు వాళ్ళక్కడ? తరువాత ఆలోచిద్దాం ఏంటో అది.

### XXIII దారాః పుత్రః పురం రాష్ట్రం భోగాచ్ఛాదన - భోజనమ్

**సర్వమేవా విభక్తంనో భవిష్యతి హరీశ్వరః.** (ఉత్తరకాండ - 34/41 )

సుగ్రీవుడికి రాజ్యాభిషేకం చేస్తూ, చెప్పినటువంటి మాటలు ఇవి. హే వానర రాజా! వానరులలో శ్రేష్ఠుడు. వానరుడంటే కోతి. కోతులలో శ్రేష్ఠుడు సుగ్రీవుడు. వానరరాజు. సుగ్రీవుడు అంటే కంఠం. వాక్ శక్తిని అర్థం చేసుకున్నవాడు. వాక్ శక్తికి, ఆజ్ఞా శక్తికి మధ్య ఉన్నటువంటి వాడు. విశుద్ధికి, ఆజ్ఞా చక్రానికి మధ్య ఉన్నటు వంటివాడు. స్త్రీ, పుత్రులు, నగరము, రాష్ట్రము, భోగము, వస్త్రము, భోజనము, అభివ్యక్తమైనటువంటి సంపత్తి అన్నాడు. ఏ సంపత్తిని మనం పంచుకుందా మనుకుంటాం? మనదగ్గర ఉన్నటువంటి భోజనం, మన దగ్గర ఉన్నటువంటి బట్టలు, నగరాన్ని. ఎలా పంచుకుంటారు దాన్ని? ఖచ్చితంగా. అక్కడ వాడినటు వంటి మాటలకు వేరే అర్థాలు ఉన్నాయి. అర్థాలను మనం వాడేటపుడు- నేను చెప్పాను కదా! 'మత్సమ పాతకమునాస్తి' అని వాడేటపుడు- నిజంగా హత్య చేసినవాడు ఆమాట అనడం, శంకరాచార్యులవారు ఆమాట అనడానికి- చాల తేడా ఉంది. శంకరాచార్యులవారు ఆమాట అనటంఏంటి? అప్పుడప్పుడు నేనుకూడ, ఆత్మను అని మర్చిపోతాను అనే బాధ, మహాపాతకంగా కనిపించింది ఆయనకు. మనకు ఒక దోమను చంపేస్తే పాపం వస్తుందేమో అని దోమను చంపం. మనుష్యులని చంపుతూ ఉంటాం మాటలతో. **తేడా** రామాయణంలో, కారణ జగత్తుయొక్కసాధనలో. మణిపూరక చక్రం జాగృతం అయిపోయింది కారణ జగత్తులో. అగ్ని తత్వం గురించి ప్రవేశించాక, అనాహత చక్ర జాగరణ అయిపోయి, విశుద్ధి తత్వజాగరణలోకి ప్రవేశిస్తున్నాం మనం. విశుద్ధి చక్ర జాగరణ - ప్రకృతి వల్ల ఏర్పడినటువంటి అనుభవాలు, నగరము - అనుభవాల యొక్క కలయిక, రాష్ట్రము. ఒకొక్క శరీరానికి, ఒకొక్క అనుభవం వస్తుంది. మీరు మీ దృష్టితో చూస్తున్నారు. నేను? ఈ దృష్టితో. మన అందరికీ ఒకే అనుభవం వస్తోందా? అనుభవాల రుచి ఒకటే అయినప్పటికీ కూడ, అభిరుచులు మారతాయి. అంటే మీరు ఒకవిధంగా దాన్ని స్వీకరిస్తారు. ఇంకొకళ్ళు ఇంకోవిధంగా స్వీకరిస్తారు. వాటిని 'రాష్ట్రము అంటాం. విషయం ఒకటే. మీదృష్టి కోణాన్ని బట్టి మారిపోతుంది.

భోగము - అనుభూతిని ఉపయోగించుకోవడము, మామూలు 'భోగలాలస' ఉండదు. కారణజగత్తులో, కుండలినీ జాగరణ చేసేవాడికి ఇది తినాలి అది తినాలి



అనే భోగలాలస ఉండదు కాని, వేరు వేరు 'రాష్ట్రాలు'గా విభజింపబడినపుడు, వచ్చేటటువంటి భోగము. వస్త్రము - శరీరము, భోజనము? - ఆకారణ శరీరాన్ని మనము నిర్వహించడానికి, ఆకారణ శరీరములో ప్రాణము కంటిన్యుమేషన్ అవడానికి కావలసిన ఆహార పదార్థము. మామూలు ఆహారం అక్కడ పనికిరాదు కాదా! మామూలు ఆహారం సూక్ష్మ జగత్తులోనే అక్కర్లేదు మీకు. ఎందుచేత? సూక్ష్మ జగత్తులో కడుపునిండా తిని, అబ్బా! ఇంక తినలేము. వాంతి చేసుకోవాలి అని ఉంటుంది. కల చూస్తున్నవాడు. ఎవడు? మూడు రోజులనుండి ఆకలిగా ఉన్న ఒక భిక్షుకుడు. ఇంతకీ ఏది రైటు? అని. ఆ తినటం రైటా? తినకండా ఆకలితో పడుకోవడం రైటా? ఆ స్థాయీ బేధం. ఏ స్థాయిలో నువ్వు చూసావు? సూక్ష్మ జగత్తులో ఆ విందు భోజనం చేయడం కరక్ట్. స్థూల జగత్తులో మూడురోజుల నుండి ఆకలితో పడుక్కుని, ఆ ఆకలివల్ల చూసిన కల రైట్. ఈ రెండింటికి అతీత మైనటువంటి కారణ జగత్తుఉంది అక్కడ. దాని గురించి మాట్లాడుకుంటాం. అంటే స్థూల జగత్‌లో, ఆకలిగా ఉండటానికి కారణం, సూక్ష్మ జగత్‌లో ఆకలివల్ల వచ్చినటువంటి విందు భోజనం. ఒకడికి ఆకలివల్ల ఎవరినో చంపేశానని రావచ్చు కల సూక్ష్మ జగత్‌లో. లేకపోతే ఎవడో వెళ్ళిపోతున్నాడు. వాడి దగ్గనుంచి నేను లాగేసుకున్నాను అని కల రావచ్చు. దీనికి కూడ వేరు వేరు కారణాలు ఉంటాయి. ఈ కారణా లన్నిటిని చేయగల్గేటటువంటి, విశదీకరించేటటువంటి భోజనము - ఇది మనసులో పెట్టుకుని, స్త్రీ - ప్రకృతి, పుత్రుడు - ప్రకృతి వల్ల వచ్చేటటువంటి అనుభవాలు, నగరము - ఆ అనుభవాలన్నిటిని క్రోడీకరించడం. క్రోడీకరించనటువంటి వ్యక్తులందరూ కలసి తీసుకున్నటు వంటి నిర్ణయము - రాష్ట్రము. దానివల్ల వచ్చేటటువంటి భోగము, దానివల్ల వచ్చేటటువంట శరీర నిర్మాణము, ఆ శరీర నిర్మాణమునకు కావలసినటువంటి భోజనము. ఇది మనసులో పెట్టుకుని ఆశ్లోకాన్ని మీరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి.

ఇలాగ కారణ జగత్తులో కనుక సాధన చేస్తే ఒక అద్భుతం జరుగుతుంది. ఆ అద్భుతమే గాయత్రీ మంత్రం యొక్క పరిపూర్ణత. దానితో 24వ అక్షరం పూర్తయి

పోతుంది.

XXIII **యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్**

**తామేవ రాత్రిం సీతాపి ప్రసూతా దారకద్వయమ్"**

"యా మేవరాత్రిం శత్రుఘ్నః"

ఇక్కడ శత్రుఘ్నుడు ప్రవేశించాడు. శత్రుఘ్నుడి యొక్క గొప్పదనం అర్థం చేసుకోవడానికి, ఆ సాధకుడి స్థితి వస్తే తప్ప అర్థం కాదు. శోకం అర్థం చూసుకోండి.

'రాత్రిం' - ఏరాత్రి అయితే శత్రుఘ్నుడు వాల్మీకి ఆశ్రమం యొక్క పర్ణశాలలో ప్రవేశించాడో - ఆరాత్రే సీత ఇద్దరు పుత్రులకు జన్మ నిచ్చింది. గాయత్రి యొక్క ఇరువది నాలుగు శక్తులలో జ్ఞానపక్షమైనటువంటి చివరి రెండు శక్తుల పేర్లేంటి? బుద్ధి, సిద్ధి. శత్రుఘ్నుడు అన్ని రకాలైనటువంటి శక్తులను చంపేసుకున్నవాడు. రాక్షసత్వం పూర్తిగా పోయింది అంటే ప్రకృతియొక్క అధీనత్వం పూర్తిగా పోయింది. ఆజ్ఞా చక్రం వరకూ వచ్చేసాడు. **ఆజ్ఞాచక్రం వరకు వచ్చేసిన సాధకుడ్ని శత్రుఘ్నుడు అంటారు.** అందువల్లే లక్ష్మణుడితోపాటు శత్రుఘ్నుడు ఉండడు. లక్ష్మణుడు, శత్రుఘ్నుడు ఏం అన్నదమ్ములు? వేరు వేరుగా ఉన్నారు? లక్ష్మణుడితో, శత్రుఘ్నుడు ఎందుకు రాలేదు? అనే ప్రశ్నరాదు, వచ్చాడంటే మొత్తం సైన్సు తప్పిందన్న మాట. అందుచేత మనయొక్క ఆలోచనా విధానాలు కావు, కావల్సింది ప్రకృతిలో ఉన్నటువంటి సైన్సు ఏంచెపుతోంది? ఆ లక్ష్మణుడు రకరకాలైనటువంటి రాక్షసులతో, రకరకాలైన వనవాసంలో ఉన్నటువంటి బాధను, ఆజ్ఞాచక్ర, సహస్రారచక్ర సాన్నిధ్యంలో అనుభవిస్తాడు. వనవాసం అంటే అంతేకాదా! లక్ష్మణుడు పూర్తిగా అనుభవించాడు. రాముడు, సీత కూర్చున్నారు, చేసిందంతా లక్ష్మణుడే కదా! అఖరికి శూర్పణఖ ముక్కు, చెవులు కోసింది కూడా లక్ష్మణుడే. రాముడేం చేయడు. చూస్తూ కూర్చుంటాడు. సహస్రారం కదా! ఎప్పుడైతే లక్ష్మణుడు, సీత దగ్గరకి వెళ్ళిపోతాడో, అప్పుడు అక్కడ లక్ష్మణుడు ఉండడు, శత్రుఘ్నుడు ఉంటాడు. లక్ష్మణుడే శత్రుఘ్నుడు, శత్రుఘ్నుడే లక్ష్మణుడు. విశుద్ధి చక్రము, దానికంటే కిందన, లక్ష్మణ స్థితి అంటాము. ఎప్పుడైతే విశుద్ధి నుంచి



పైకి ఎక్కుతారో, ఆజ్ఞచక్రంలోకి ఎప్పుడైతే వెళతాడో, ఈ స్థితిలో, కారణ జగత్తులో, ఆజ్ఞాచక్రం నుంచి రెండు విశేషమైన శక్తులు బహిర్గతమౌతాయి. అందుకే రెండుదళాలు చూపిస్తాం. ఆజ్ఞచక్రం దగ్గర కదా! **ఆ రెండు శక్తులనే కుశలవులన్నారు.** లేకపోతే మనం గాయత్రీ భాషలో బుద్ధి, సిద్ధి అంటాం. ఈ బుద్ధి - సిద్ధి యొక్క ప్రయత్నాలలో ఆరాముడి యొక్క అనుగ్రహం నిరంతరమూ లభిస్తుందని కోరుకుంటూ

- స్వస్తి -

# ఆహ్వానము సాధకులకు మాత్రమే

ప్రపంచమంతా ఒకే కుటుంబము, ఒకే భాష, ఒకే ధర్మము అనే నవయుగ నిర్మాణమునకు మాస్టర్ డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణగారిచే బీజములు వేయబడి జాగృతమవుతున్న సిద్ధ క్షేత్రాల వివరాలు.

## 1. నిరంతరగురు అనుగ్రహ అనుభూతి - సాధనాశిబిరము

(నిర్వహణ : దేవమాత గౌతమి ట్రస్టు)

50- సుకృతవిల్లా, వేణుగోపాల్‌నగర్, గుంటూరు.

ఆధునిక కాలంలో, ఆధ్యాత్మికతను, దానిమీద ఉన్న అనేక ఆచ్ఛాదనలను తొలగించి, విశుద్ధమైన ఆధ్యాత్మికతను సాధకులకు అందించవలసిన బాధ్యత ఈనాడు ఆధ్యాత్మికతలో అభిరుచి ఉన్న ప్రతి ఒక్కరికి ఉన్నది. సద్గురువు యొక్క అనుగ్రహము లేనిదే ఏ విద్యా ఫలించదు. సద్గురు అనుగ్రహము పొందుటకు కావల్సిన మానసిక స్థితి, పరిస్థితులను గూర్చి పై శిబిరములో వివరించబడుతాయి.

## 2. శ్రీ హంసరామ ఆశ్రమము - కాకివాయి

నెల్లూరుకు 65 కి.మీ దూరములో కాకివాయి (వేబెర్ల మండలం)వద్ద 1996 గురుపౌర్ణమివారు ఈ కేంద్రము స్థాపించబడినది.

ఉద్దేశము : అగ్నివిద్యను ప్రపంచానికి అందించుట.

## 3. స్మర్తుగామి సిద్ధక్షేత్రము. కాకివాయి.

(భగవాన్ వెంకయ్యస్వామి, శ్రీసారకాయ స్వామి, శ్రీషిర్డిసాయి) గురుత్రయ అనుగ్రహ క్షేత్రము.

ఆధునిక కాలములో మానవుల శారీరక మానసిక వ్యథలను తీర్చే సిద్ధక్షేత్రము. కేవలము ద్రవాహారము మీద ఉంటూ, ఈ సిద్ధక్షేత్రములో కనీసము మూడు రోజులు గురు చరిత్రల పారాయణ తప్పక ఫలితాన్నిస్తుంది.

## 4. సూర్య విద్యాకేంద్రము - నంబూరు (నిర్వహణ : విశ్వమాత ట్రస్ట్)

గుంటూరుకు సమీపంలోని నంబూరు వద్ద 1998 వసంత పంచమినాడు ఈ సూర్య విద్యాకేంద్రము స్థాపించబడినది.

ఉద్దేశము : సూర్య విద్యను ప్రపంచానికి అందించుట.

## 5. చంద్రవిద్యాకేంద్రము - కొత్తపాలెం

(నిర్వహణ : శ్రీ కలానిధి ట్రస్ట్)

రేపల్లెకు సమీపంలోని కొత్తపాలెం వద్ద 24-4-98న చంద్ర విద్యాపరముగ శ్రీ విద్యకు బీజారోపణ జరిగింది.

ఉద్దేశము : చంద్రవిద్యను ప్రపంచానికి అందించుట

## 6. గురు సాంప్రదాయ కేంద్రము - వేటపాలెం నిర్వహణ : జ్ఞాన సాగర ట్రస్ట్

చీరాలకు సమీపంలోని వేటపాలెం వద్ద 25-4-98 న ఈ దత్త సాంప్రదాయ కేంద్రము స్థాపించబడినది.

ఉద్దేశము : గురు సాంప్రదాయము ద్వారా నూతన విశ్వధర్మ స్థాపనకు మతాలన్నిటి ఏకీకరణ చేయుటకు అనుసంధాన కార్యక్రమములు నిర్వహించుట.

## 7. అంతర్జాతీయ సమన్వయ కేంద్రము - మేదరమెట్ల

నిర్వహణ : ధ్రువ నక్షత్ర సమాఖ్య

ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద 26-4-98న అంతర్జాతీయ కార్యాలయానికి 'సమర్పణ' అనే పేరుతో పునాది వేయబడినది.

ఉద్దేశము : అంతర్జాతీయంగా వచ్చేటటువంటి వ్యక్తులకు వసతి మరియు సమాచార సౌకర్యాలను అందించటం.

## 8. సూర్యకిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రము - ఎర్రబాలెం

నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య

మేదరమెట్లకు సుమారు 5కి.మీ.దూరంలో ఉన్న ఎర్రబాలెం వద్ద 26-4-98న సూర్యకిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రమునకు (సప్తరశ్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగింది.

ఉద్దేశము : సప్తర్షిమండలం నుంచి వచ్చే విశుద్ధ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించుట.

## 9. శ్రీ జగన్మాతృకా పీఠము - సింగరాయకొండ

నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య

ఒంగోలుకు సమీపంలోని సింగరకొండ వద్ద 26-4-98న పద్నాలుగు భువనాల అనుసంధాన కేంద్రము ఏర్పడినది.

ఉద్దేశము : శ్వాస ద్వారా మన శరీరంతో పద్నాలుగు భువనాలతోను సంబంధాన్ని ఏర్పరచుకునే విధానాన్ని అందించుట.

## 10. శ్రీ జగద్గురు పాదుకా క్షేత్రము - చిన్న గొల్లపాలెం

భీమవరానికి 22 కి.మీ. దూరంలో ఉన్న చిన్న గొల్లపాలెం వద్ద 21-5-98న ఈ క్షేత్రమునకు బీజారోపణ జరిగినది.

ఉద్దేశము : జగద్గురు పాదుకల అనుగ్రహంతో సాధనాల ద్వారా సిద్ధిని పొందే విధానాన్ని అందించటం.

## 11. శ్రీసహ్యాద్రి దత్తాశ్రమము - వాడ్రేవు (నిర్వహణ : దత్తాత్రేయట్రస్టు)

చీరాలకు 7కి.మీ దూరంలో ఉన్న వాడ్రేవు వద్ద దత్తసాంప్రదాయ కేంద్రము స్థాపించబడినది.

ఉద్దేశము : గురుసాంప్రదాయము ద్వారా నూతన విశ్వధర్మస్థాపనకు మతాలన్నిటినీ ఏకీకరణ చేయుటకు అనుసంధాన కార్యక్రమములు నిర్వహించుట.

## 12. ఋషికల్ప సాధనా కేంద్రము - అనుగ్రహనగర్ - ఎర్రబాలెం

కొరిసిపాడు మండలం, ప్రకాశం జిల్లా, నిర్వహణ : VIBGYOR VEDIC TRUST

ఉద్దేశము : 360 ఆదర్శవంతమైన కుటుంబాలకు సాధనాకుటీరములను నిర్మించి. సాధకులను తయారు చేయుట 24,000 కుండీయ యజ్ఞమును నిర్మించుటకు వలయు ఏర్పాట్లు చేయుటం.

## ఒకే భాష....? ఒకే ధర్మము....? ఒకే ప్రపంచము?

"సనాతనధర్మము, యోగము సంపూర్ణమానవ చేతనత్వము యొక్క పరమావధి (Ultimate Aim) తెలుపుతుంది. రకరకాల దేశకాలపరిస్థితుల వలన దాని నిజస్వరూపము మరుగునపడినది. కర్మకాండలు అభిమతముల ప్రభావముల నుంచి, శాశ్వత సత్యాన్ని ఏ విధమైన ముసుగు లేకుండా తెలుసుకొనుటకు"

ధరణీదీక్షాద్రష్ట, అనుగ్రహమాలా మంత్రదీక్షాద్రష్ట, సప్తఋషి - మండలి ఆగమదర్శి పూజ్యులు శ్రీమారెళ్ళ శ్రీరామకృష్ణగారి నేతృత్వములో ప్రకటితమౌచున్న ఈ క్రింది పత్రికలు చదవండి. ఆశ్రమములు దర్శించండి.

### COSMIC VISION

(English) Monthly

Editor : Dr.M.Srirama Krishna M.Sc.Ph.d.

Copies can be had from :

K.S.R.C. SrikaraMurthi

Smarthugami Publications (Pvt) Ltd.

IInd Flour. Gita Nivas.
G.T.Road. Guntur : 522 003.

Per copy Rs. 10/- Annual :
Rs. 120/- D.D or M.O

### ఋషిదర్శనము

ఋతుంభరా ప్రజ్ఞావతరణ మాసపత్రిక

(Cosmic Vision కు తెలుగు అనువాదము)

ఎడిటర్ : **ఎ.వి.శివరామకృష్ణారావు**, B.E.

40-5-8/బి, టిక్కిల్ రోడ్ వెంకటేశ్వరపురం,

లబ్బీపేట, విజయవాడ - 520 010

విడిప్రతి రూ. 7-00 సంవత్సర చందా

రూ. 84/- లు డి.డి లేదా మనియార్డరు

ద్వారా పంపగలరు:

### యుగసంధి ప్రబోధము

(యుగ సృజేతల సింహనాదము - మాసపత్రిక)

ఎడిటర్ : ఐ. విజయభాస్కర రెడ్డి

అడ్డరోడ్డు, సంతమాగులూరు,

ప్రకాశం జిల్లా - 523302.

విడిప్రతి రూ.3/-

సంవత్సరచందా రూ.36/- డి.డి. లేదా

మనియార్డర్ ద్వారా పంపగలరు.

### స్వర్ణయుగము

(వైజ్ఞానిక ఆధ్యాత్మిక మానపత్రిక)

ఎడిటర్ : **శ్రీ వి.సీతారాముడు**

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,

డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,

నటరాజ్ థియేటర్ వద్ద, భీమవరం -

534202. (ప.గో.జిల్లా)

కాపీ రూ.10/- సంవత్సర చందా రూ.125/-

డి.డి.లేదా మనియార్డర్ ద్వారా పంపగలరు.

mission SRK
SSS-Hyderabad.
Phone: 23834474